అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ


సమగ్ర తెలుగు దినపత్రిక

బుధవారం 06-11-2024

సంపుటి : 10 | సంచిక : 307 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50

అన్ని ప్రయివేటు ఆస్తులు సమాజ వనరులు కావు

వాటిని పంచే హక్కు ప్రభుత్వాలకు లేదు : సుప్రీం ధర్మాసనం తీర్పు



3లో

కులం పోతేనే భారత్‌కు బలం

తెలంగాణలో కులగణన దేశానికే ఆదర్శం

దేశ ఆర్థిక ఎదుగుదలకు అంటరానితనమే పెద్ద ఆటంకం



కులగణనపై మేధావులతో రాహుల్, సీఎం రేవంత్‌రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి , పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

- అన్ని రంగాల్లో పాతుకుపోయిన కుల వివక్ష
- అగ్రకులాలకు ఇది కనిపించదు

దళిత, ఆదివాసీల ఆత్మవిశ్వాసం దెబ్బతిని రాణించలేకపోతున్నారు

కులగణనతో ఎవరి వద్ద ఎంత ఆస్తి ఉందో తేలుతుంది

ఈ నిజం బయటకు రాకుండా మోడీ దాచిపెడుతున్నారు : సదస్సులో రాహుల్‌గాంధీ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కులవివక్ష పోతేనే భారతదేశం ఆర్థికంగా శక్తివంతమవుతుందని ఏఐసీసీ అగ్రనేత, పార్లమెంటులో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ అభిప్రాయపడ్డారు. దేశ ఆర్థిక ఎదుగుదలకు అంటరానితనమే పెద్ద ఆటంకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రంగాల్లోనూ కులవ్యవస్థ పాతుకుపోయిందనీ, దానికి న్యాయ, ఆర్థిక, రాజకీయ వ్యవస్థలు కూడా అతీతం కాదని స్పష్టం చేశారు. ఈ నిజాలు తెలిసినా ప్రధాని మోడీ బయటకు రానివ్వకుండా దాచిపెడుతున్నారని విమర్శించారు. అసమానతల భారతంలో ప్రజలు ఎలా సంతోషంగా ఉంటారని ప్రశ్నించారు. కులగణనతో ఎవరి వద్ద ఎంత ఆస్తి ఉందో తేలుతుందనీ, ఆ సంపద అందరికీ సమానంగా పంపిణీ జరగాలని ఆకాంక్షించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టనున్న కులగణన కార్యక్రమం దేశానికే రోల్ మోడల్ కాబోతున్నదని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే జాతీయస్థాయిలో కులగణన చేపడతామని హామీ ఇచ్చారు. మంగళవారం హైదరాబాద్ బోయిన్‌పల్లిలోని గాంధీ ఐడియాలజీ కేంద్రంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన కులగణన సదస్సులో రాహుల్‌గాంధీ మాట్లాడారు. అంతకు ముందు మేధావులు, ప్రజాసంఘాల ప్రతినిధులతో ఆయన ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. 250 మంది ప్రతినిధులు పాల్గొన్న సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేని ఈ కులవ్యవస్థ ఇండియాలోనే ఉందని ...6లో



అమెరికా అధ్యక్షులు ఎవరు ?

కమల వర్సెస్ ట్రంప్..కొనసాగుతోన్న ఓటింగ్

ఆలస్యం కానున్న ఎన్నికల ఫలితాలు

అమెరికా ఎన్నికలు ముగిశాయి. ఇక అధ్యక్షుడు ఎవరనే ఉత్కంఠ మొదలైంది. డొనాల్డ్ ట్రంప్, కమలా హారిస్ మధ్య హెూరాహెూరీ పోటీ ఉన్నట్టు సర్వేలు చెబుతున్నాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికతో పాటు సెనేట్‌లో 34 సీట్లు, ప్రతినిధుల సభలో 435 సీట్లు ఉన్నాయి. ఇందులో 270 సీట్లు సాధిస్తే వారు అధ్యక్ష పీఠాన్ని అందుకున్నట్టే. 13లో

ఇక గ్రామీణ బ్యాంక్‌ల విలీనం

43 నుంచి 28కి కుదింపు..!

కేంద్ర ఆర్థిక శాఖ కసరత్తు

ఏపీలోని నాలుగింటిపై దృష్టి



కోల్‌కత్తా : గత పదేండ్లలో పలు వాణిజ్య బ్యాంక్‌లను విలీనం చేసి వేల సంఖ్యలో ఉద్యోగాలకు ఎసరు పెట్టిన మోడీ సర్కార్.. తాజాగా గ్రామీణ బ్యాంక్‌లను కుదించడానికి కసరత్తు చేస్తోంది. పల్లెల్లోని ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తున్న 43 ప్రాంతీయ గ్రామీణ బ్యాంక్ (రీజినల్ రూరల్ బ్యాంక్)లను 28కి తగ్గించాలని ఆర్థిక శాఖ ...6లో

నేటి నుంచి సమగ్ర కుటుంబ సర్వే

75 ప్రశ్నలతో వివరాలు సేకరణ

ఈబీల వారిగా గణకుల నియామకం

సమాచార గోప్యతపై సర్కార్ జాగ్రత్తలు

సర్వే పూర్తయిన ఇండ్లకు స్టిక్కర్లు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర కుటుంబ సర్వే నేటి నుంచి ప్రారంభం కానున్నది. మొత్తం 75 ప్రశ్నలతో ఈ నెలాఖరు వరకు సర్వే చేయనున్నారు. సర్వేలో కుటుంబ యజమాని, సభ్యుల వివరాలు నమోదు చేస్తారు. కుటుంబంలోని ప్రతి ఒక్కరి ఫోన్ నంబర్, పని నమోదు చేయనున్నారు. విదేశాలు, ఇతర రాష్ట్రాల్లో ఉన్న కుటుంబసభ్యుల వివరాలూ నమోదు చేస్తారు. ఏ కారణంతో వలస వెళ్లారనే సమగ్ర సమాచారం సేకరించేలా ప్రశ్నలు రూపొందించారు. ప్రజలు తీసుకున్న రుణాలపై ప్రత్యేకంగా మూడు ప్రశ్నలు వేయనున్నారు. కుటుంబ సభ్యులందరి స్థిర, చరాస్తుల వివరాలు సేకరించనున్నారు. సర్వే పూర్తయిన ఇంటిగోడపై స్టిక్కర్ అంటిస్తారు.

విదేశాల్లో ఉన్న వారికి ప్రత్యేక కోడ్

కుటుంబంలో ఎవరైనా విదేశాలకు లేదా ఇతర రాష్ట్రాలకు వెళ్లినట్లయితే, వారు ఎందుకు వెళ్లారో ప్రత్యేకంగా తెలుసుకుంటారు. చదువు, ఉద్యోగం, వ్యాపారం వంటి కారణాలతో బయటకు వెళ్లినవారికి ప్రత్యేక కోడ్లను ఉపయోగిస్తారు. కుటుంబ సభ్యుల స్థిరాస్తులు, చరాస్తుల వివరాలు, వారు తీసుకున్న రుణాలు, ఎందుకు తీసుకున్నారు తదితర సమాచారాన్ని సేకరించనున్నారు. కుటుంబంలో ఎవరైనా ప్రజాప్రతినిధిగా ఎన్నికై ఉంటే వారి వివరాలు సేకరిస్తారు. వార్డు సభ్యుల నుంచి ముఖ్యమంత్రి స్థాయి వరకు వారి ఎన్నిక తదితర వివరాలను నమోదు చేస్తారు.

నోడల్ విభాగంగా ప్రణాళికశాఖ

సమగ్ర కుటుంబ సర్వేకు ప్రణాళికశాఖను నోడల్ విభాగంగా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో చేపడుతున్న సర్వేలో జిల్లా, మండల నోడల్ అధికారులు ఎన్యూమరేషన్ బ్లాక్‌ల గుర్తింపు, గణకుల నియామకం, ఇండ్ల జాబితా తయారీ, డేటా ఎంట్రీకి అవసరమైన మౌలిక సదుపాయాలను పర్యవేక్షిస్తారు. సెన్సెస్ డైరెక్టరేట్ నుంచి ఈబీ మ్యాపులను పొందడం, లేని ప్రాంతాల్లో కొత్త మ్యాపులను రూపొందిస్తారు. సర్వేలో పాల్గొంటున్న 80 వేల మంది ఉద్యోగుల్లో 48,229 మంది విద్యాశాఖకు చెందిన వారు కాగా, మిగతా వారిని ఇతర శాఖల నుంచి తీసుకున్నారు. సర్వే సమయంలో ఇండ్లను ఈబీలుగా విభజించారు. ఒక గ్రామంలో కనీసం 175 కుటుంబాలుంటే, వాటిని ఒక ఈబీగా నిర్ణయించి, ఒక గణకుడికి అప్పగించారు. కుటుంబాల సంఖ్య 175 కంటే ఎక్కువ ఉంటే వాటిని చిన్న యూనిట్లుగా విభజించి, ప్రతి ఈబీలో కనీసం 150 ఇండ్లు ఉండేలా పని విభజన చేశారు.

సర్వే పూర్తయిన ఇండ్లకు స్టిక్కర్

సర్వే పూర్తయిన ఇంటి గోడలపై గణకులు స్టిక్కర్లను అంటిస్తారు. అనంతరం, ఫారాల్లో నమోదు చేసిన వివరాలను కంప్యూటర్లో ...13లో

సందేహాలెన్నో..!

ఉమ్మడి కుటుంబ

ఆస్తుల వివరాలు చెప్పేదెట్లా

వలసల్ని నమోదు చేస్తే స్థానిక బెనిఫిట్స్

పోతాయన్న ఆందోళన

వార్షికాదాయం చెబితే పథకాలు,

చదువులకు తిప్పలు

లబ్దిదారులైతే మళ్లీ ఇవ్వరనే భయం

అసైన్డ్, అటవీ భూములకు

హక్కుల్లేని వారి పరిస్థితి ఏమిటీ..?

ఈఎంఐలో కొన్న వాహనాలు..

ఆస్తి కింద లెక్కిస్తారా

కౌలు వివరాలకు

భూ యజమానుల ధ్రువీకరణ కష్టం

నేటి నుంచి జరిగే సర్వేపై జనం మధ్య చర్చ

ప్రభుత్వ పథకాలకు సర్వేనే

ప్రామాణికమంటున్న సర్కార్

వివరాలు 5లో



26న దేశవ్యాప్త నిరసనలు

కేంద్ర కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల పిలుపు

వివరాలు 13లో

ఫీజు కట్టేదెలా?

ఇంటర్ విద్యార్థుల్లో అయోమయం

304 ప్రయివేటు జూనియర్ కాలేజీలకు గుర్తింపు రాని వైనం

వాటిలో ప్రవేశాలు పొందిన వారి భవిష్యత్తు అగమ్యగోచరం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



రాష్ట్రంలో వచ్చే ఏడాది మార్చిలో నిర్వహించబోయే వార్షిక పరీక్షల ఫీజు చెల్లింపు ప్రక్రియ బుధవారం నుంచి ప్రారంభం కానుంది. ఫీజు చెల్లించే గడువు ఈనెల 26 వరకు ఉన్నది. అయితే ప్రయివేటు జూనియర్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులు అయోమయంలో ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంకా 304 ప్రయివేటు జూనియర్ కాలేజీలకు అనుబంధ గుర్తింపు రాలేదు. ఫైర్ ఎన్వోసీ రాకపోవడం, ఇతర కారణాలతో వాటికి గుర్తింపును ఇంటర్ బోర్డు ఇవ్వలేదు. దీంతో వాటిలో చదువుతున్న విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ఫీజు కట్టేదెలా?అని మనోవేదనకు గురవుతున్నారు. గుర్తింపు వస్తుందంటూ ఆయా కాలేజీల యాజమాన్యాలు విద్యార్థులు, వారి తల్లిదండ్రులను నమ్మించి ప్రవేశాలు చేపట్టాయి. నవంబర్ వచ్చినా వాటికి గుర్తింపు రాలేదు. ఇప్పుడు ఫీజు చెల్లింపు తేదీలనే ఇంటర్ బోర్డు ప్రకటించింది. గుర్తింపు ఉన్న కాలేజీల్లో చదువుతున్న విద్యార్థుల ఫీజులనే అంగీకరిస్తుంది. గుర్తింపు లేని కాలేజీల్లో చదివే విద్యార్థుల ఫీజులను అధికారులు తీసుకోరు. రాష్ట్రంలో 304 ప్రయివేటు జూనియర్ కాలేజీలకు గుర్తింపు రాకపోవడం వల్ల వాటిలో చదివే విద్యార్థుల భవిష్యత్తు ఆగమ్యగోచరంగా మారింది. గుర్తింపు ఉన్న కాలేజీల్లోనే చేరాలంటూ ఇంటర్ బోర్డు పలుమార్లు ప్రకటించింది. విద్యార్థులు, తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేసింది. గుర్తింపు ఉన్న కాలేజీల వివరాలను ఇంటర్ బోర్డు వెబ్‌సైట్‌లో పొందుపర్చింది. అయినప్పటికీ వేలాది మంది విద్యార్థులు గుర్తింపు లేని కాలేజీల్లో చేరడం గమనార్హం. ఆయా కాలేజీల గురించి, విద్యార్థుల భవిష్యత్తు గురించి రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచిచూడాల్సిందే.

రాష్ట్రంలో 3,961 ప్రభుత్వ, ప్రయివేటు, ఎయిడెడ్ జూనియర్ కాలేజీలున్నాయి. ప్రస్తుత విద్యాసంవత్సరంలో వాటిలో ...3లో



పదెకరాలలకే రైతు భరోసా

మార్గదర్శకాలు సిద్ధం 3లో

అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకోనున్న సర్కారు

నెలాఖరులోపు పెట్టుబడి సాయం షురూ





గిరిజన సమ్మేళనంలో మాట్లాడుతున్న తమ్మినేని, వేదికపై పోతినేని, జూలకంటి

గిరిజనుల హక్కులు కాలరాసే కుట్ర

అందరం కలిసి బీజేపీ చర్యలను తిప్పికొట్టాలి

అదే గుగులోత్ ధర్మాకు ఇచ్చే నిజమైన నివాళి :

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

ప్రజా సమస్యలపై పోరాడిన

నిబద్ధ నాయకుడు ధర్మానాయక్ :

జూలకంటి రంగారెడ్డి

ఖమ్మంలో రాష్ట్రస్థాయి

గిరిజన సమ్మేళనం

భారీ ఎత్తున తరలివచ్చిన గిరిజనులు

గిరిజన సంప్రదాయ ఆట,పాటలతో

కళా ప్రదర్శనలు

నవతెలంగాణ-ఖమ్మం

భారత రాజ్యాంగంలో గిరిజనులకు ఉన్న హక్కులను కాలరాసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని, అందుకు ప్రజాస్వామికవాదులు, గిరిజన సంఘాలు ఐక్యంగా తిప్పికొట్టాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. తెలంగాణ గిరిజన సంఘం వ్యవస్థాపక నాయకులు గుగులోత్ ధర్మానాయక్ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా వీరభద్రం అధ్యక్షతన రాష్ట్రస్థాయి గిరిజన సమ్మేళనం నిర్వహించారు. అంతకుముందు ఖమ్మం పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. గిరిజన సంప్రదాయ నృత్యరూపాలు, పాటలతో ప్రదర్శన సాగింది. ప్రదర్శన అగ్రభాగాన గిరిజన సంఘాల నేతలు పాల్గొన్నారు. అనంతరం జరిగిన సభలో తమ్మినేని మాట్లాడుతూ.. గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలపై మనువాదాన్ని బలవంతంగా రుద్ది గిరిజనుల ఉనికికే ప్రమాదం వచ్చేలా నేటి పాలకులు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సనాతన ధర్మం పేరుతో కులాల నిచ్చెన మెట్ల వ్యవస్థను ప్రతిష్ఠించే ప్రయత్నం జరుగుతున్నదని, అందరం కలిసి తిప్పి కొట్టాలన్నారు. గిరిజనుల హక్కుల సాధనకు గుగులోత్ ధర్మా పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని, అదే ఆయనకిచ్చే నిజమైన నివాళి అని తెలిపారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ.. గుగులోత్ ధర్మా ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా గిరిజన సమస్యలు, ప్రజా సమస్యలపై పోరాడిన గొప్ప నాయకుడని కొనియాడారు. విద్యార్థి దశలోనే వామపక్ష భావాలవైపు ఆకర్షితులై 1973 నుంచి విద్యార్థి, యువజన సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్వహించారని అన్నారు. మార్క్సిస్టు పార్టీలో అంచలంచెలుగా ఎదుగుతూ ప్రజానాయకునిగా, అందరివాడిగా గుర్తింపు పొందారని తెలిపారు. తెలంగాణ గిరిజన సంఘం ...14లో

సమస్యలపై ఆటో డ్రైవర్ల మహాధర్నా

ఉచిత బస్సు ప్రయాణంతో చితికిపోయామని ఆవేదన



- ఇచ్చిన హామీలు నెరవేర్చాలని నినాదాలు
- రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి : కేటీఆర్
- ఏ రాజకీయ పార్టీనీ ఆహ్వానించలేదని ఆటో యూనియన్ రాష్ట్ర జేఏసీ నేతల వెల్లడి
- బీఆర్ఎస్ నాయకులకు చేదు అనుభవం

నవతెలంగాణ - ముషీరాబాద్

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆటో యూనియన్ రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు ఆందోళనకు దిగారు. హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద మంగళవారం మహాధర్నా చేపట్టారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కారణంగా తాము నష్టపోతున్నామని, తమను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ...13లో

జార్ఖండ్‌లో ఏడు గ్యారంటీలు

రూ.15 లక్షల బీమా, మహిళలకు రూ.2500 హామీలు

ప్రకటించిన ఇండియా బ్లాక్



వివరాలు 13లో



8న సీఎం పర్యటనకు సన్నాహాలు

యాదాద్రిలో పుట్టిన రోజు వేడుకలు చేసుకోనున్న రేవంత్ రెడ్డి

అదే రోజు వలిగొండలో మూసీ భరోసా ప్రజాచైతన్య యాత్ర ప్రారంభం

మూసీ పరివాహకంలో ఎంపీ, ఎమ్మెల్యేలు, అధికార యంత్రాంగం పరిశీలన

వివరాలు 6లో

బోరుమంటున్న బిల్డర్లు

పడకేసిన రియల్ ఎస్టేట్
పెట్టుబడులు పెట్టి నేలచూపులు చూస్తున్న ప్రజలు : రియల్టర్ల సమావేశంలో మాజీమంత్రి కేటీఆర్



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలో రియల్ ఎస్టేట్‌రంగం పడకేసిందనీ, హైడ్రా పేరుతో హెచ్ఎమ్‌డీఏ పరిధిలో రిజిస్ట్రేషన్లు నిలుపుదల చేసి, ప్రభుత్వం ప్రజల్ని నానా అవస్థలకు గురిచేస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే తారకరామారావు అన్నారు. రేవంత్ సర్కార్ హైడ్రాను ఏర్పాటు చేసింది బిల్డర్లను బ్లాక్‌మెయిల్ డబ్బు దండుకోవడం కోసమేనని విమర్శించారు. అలా వసూలు చేసిన సొమ్మును సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీలోని కాంగ్రెస్ అధిష్టానానికి పంపుతున్నారని ఆరోపించారు. మంగళవారంనాడిక్కడి శ్రీనగర్ కాలనీ సత్యసాయి నిగమాగమనంలో తెలంగాణ రియల్టర్స్ ఫోరమ్ నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నో భూ ఉద్యమాలకు తెలంగాణ రాష్ట్రం కేంద్రంగా ఉందనీ, ఇక్కడి ప్రజల జీవితం భూమి చుట్టూనే తిరుగుతుందని వివరించారు. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలో భూమి విలువ భారీగా పెరిగిందనీ, దీనికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టి, అనుభవం కారణమని చెప్పారు. రాష్ట్రాన్ని నడిపే సమర్థత కాంగ్రెస్‌పార్టీకి ఉందో లేదో అనే సందేహాలు వస్తున్నాయన్నారు. ఇప్పటికే ప్రజలు అనేక సమస్యలపై స్పందిస్తూ, తాము కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చి తప్పు చేశామని పశ్చాత్తాపపడుతున్నారని అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ సమయంలో పరిపాలనా అనుభవం లేదనీ, హిందూ, ముస్లిం పంచాయితీ, నక్సలిజం, భూముల ధరలు పడిపోతాయంటూ ప్రచారాలు చేశారని గుర్తుచేశారు. తెలంగాణ ఏర్పడిన వెంటనే పొట్టి కూటి కోసం వచ్చిన వారితో తమకు ఎలాంటి పంచాయితీ లేదని కేసీఆర్ తేల్చిచెప్పారన్నారు. నీటి సౌకర్యం లేనందువల్లే రాష్ట్రంలో వందల ఎకరాల భూములు ఉన్న భూస్వాములు కూడా బంగారాన్ని బ్యాంకుల్లో తాకట్టు పెట్టేవారనీ, కానీ కేసీఆర్ హయాంలో భూముల ధరలు పెరగడంతో రైతులు సంతోషంగా ఉన్నారని అన్నారు. గడచిన 20 ఏండ్లుగా మధ్య ఎగువ మధ్యతరగతి ప్రజలు భూమి మీద పెట్టుబడి పెట్టారనీ, ఇప్పుడు వాటి ధరలు పాతాళాన్ని చూస్తుండటంతో ఆర్థిక ఆందోళనలకు గురువుతున్నారని తెలిపారు. కేసీఆర్ రైతు బంధు, సాగు నీళ్లు, 24 గంటల ఉచిత కరెంట్ వంటి విధానపరమైన నిర్ణయాలు తీసుకోవడం వల్లే బీఆర్ఎస్ హయాంలో భూముల ధరలు పెరిగాయని వివరించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై పెట్టుబడిదారులకు నమ్మకం లేదనీ, ఆపార్టీ సమావేశాల్లో, ఆపార్టీ నేతలే కాంగ్రెస్ పెద్దల మోసాల్ని ఎండగడుతూ, నిలదీస్తున్నారంటూ, నల్గొండలో జరిగిన కాంగ్రెస్ సమావేశ గందరగోళాన్ని ఉదాహరణగా చెప్పారు. బిల్డర్లకు అనుమతులు తీసుకోవటం కష్టమవుతున్నదనీ, ఇదే పరిస్థితి కొనసాగితే చిన్న బిల్డర్లు చితికిపోయే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. రియల్టర్లు శక్తికి మించి పెట్టుబడులు పెట్టారనీ, ఇప్పుడు ఆ భూములు అమ్ముడు పోవట్లేదని వారు బాధపడుతున్నారని చెప్పారు. ప్రభుత్వం ప్రజల చేతుల్లో డబ్బులు లేకుండా చేస్తున్నందువల్లే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయని విమర్శించారు. 11 నెలల కాంగ్రెస్ పాలనలో ఇప్పటి వరకు రియల్ ఎస్టేట్‌కు సంబంధించి ఒక్క మంచి నిర్ణయం కూడా తీసుకోలేదన్నారు. ప్రాజెక్టుకు లేక్ వ్యూ అని పేరు పెట్టాలంటే రియల్టర్లు భయపడుతున్నారని చెప్పారు. ఉన్న ప్రభుత్వ ప్రాజెక్టులు రద్దు చేస్తున్నారనీ, కొత్త ప్రాజెక్టుల్లు ఏకపోగా, బిల్డర్లను బెదిరించి డబ్బులు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో ఎల్ఆర్ఎస్, బీఆర్ఎస్ రద్దు చేస్తామని ప్రచారం చేశారనీ, ఇప్పుడు ముక్కు పిండి మరీ ఎల్ఆర్ఎస్ వసూలు చేస్తున్నారని అన్నారు. రియల్టర్లు, ఏజెంట్లు ప్రభుత్వ నిర్ణయాలను ప్రశ్నించాలనీ, వారికి తమపార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. దీనిపై శాసనసభలో తాము ప్రభుత్వంపై పోరాటం చేస్తామన్నారు. ప్రభుత్వం తన ఆలోచనలు మార్చుకొని ప్రజలకు మంచి చేస్తే నిర్మాణాత్మక ప్రతిపక్షంగా సహకరిస్తామనీ, మొండిగా వ్యవహరిస్తే ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల పక్షాన పోరాడతామని స్పష్టం చేశారు. సమావేశంలో ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

జాతిని జాగృతం చేసిన దాశరథి రచనలు

- తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి చైర్మెన్ నందిని సిధారెడ్డి
- రవీంద్రభారతిలో దాశరథి కృష్ణమాచార్య 37వ వర్ధంతి



నవతెలంగాణ-కల్చరల్

దాశరథి కృష్ణమాచార్య రచనలు జాతిని జాగృతం చేశాయని తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి చైర్మెన్ నందిని సిధారెడ్డి అన్నారు. మంగళవారం దాశరథి 37వ వర్ధంతి కార్యక్రమాన్ని హైదరాబాద్ రవీంద్రభారతి ప్రాంగణంలోని సాహిత్య అకాడమీ కార్యాలయంలో నిర్వహించారు. కార్యదర్శి నామోజు బాలాచారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో దాశరథితో అనుబంధం ఉన్న వారు పాల్గొన్నారు. దాశరథి రాసిన కథల సంపుటి "నిప్పు పూలు" పుస్తకాన్ని సిధారెడ్డి ఆవిష్కరించి మాట్లాడారు. దాశరథి సంస్మరణగా స్మారక భవనం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు డాక్టర్ నలేశ్వరం శంకరం.. సంపుటిలోని కథల విశిష్టతను వివరించారు. దాశరథితో తనకున్న అనుబంధాన్ని సీనియర్ జర్నలిస్ట్ ఉదయవర్లు గుర్తు చేసుకున్నారు. తెలంగాణ సాహితీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనందాచారి మాట్లాడుతూ.. దాశరథి కథలలోని ధిక్కార తత్వాన్ని విశ్లేషించారు. శరత్ చంద్ర ప్రసంగిస్తూ.. దాశరథి సినీ గేయాల వైశిష్ట్యాన్ని అద్భుతంగా ఆవిష్కరించారు. ఆచార్య పిల్లలమర్రి రాములు మాట్లాడుతూ.. సంస్కృతంలో వల్లభాచార్య రాసిన కీర్తనలను సినీ గేయాలుగా దాశరథి ఎంత అద్భుతంగా మలిచారో సోదాహరణంగా వివరించారు. దాశరథి కుమార్తె ఇందిర, అల్లుడు గౌరీశంకర్ మాట్లాడుతూ.. సచివాలయంలో ఏర్పాటు చేయబోయే తెలంగాణ తల్లి విగ్రహం శిలా ఫలకంలో "నా తెలంగాణ కోటి రత్నాల వీణ" మాటలను పొందు పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రఘు, ఘంటా మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు వెన్నుపోటు పొడిచేందుకే కులగణన

- సీఎంకు దమ్ముంటే గాంధీ ఘాట్ నుంచి మూసారాంబాగ్ వరకు పాదయాత్ర చేయాలి : బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీసీలకు వెన్నుపోటు పొడిచేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన సర్వే చేయిస్తున్నదని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు విమర్శించారు. రిజర్వేషన్లు, సంక్షేమ పథకాల ప్రయోజనాలను రద్దు చేయడానికి ఈ సర్వే చేస్తున్నారనే అనుమానం కలుగుతుందనే ప్రశ్నను లేవనెత్తారు. ప్రజల వ్యక్తిగత వివరాలు, గోప్యతకు సంబంధించి వివరాలను సర్వే ప్రొఫార్మాలో అడగటాన్ని తప్పుబట్టారు. సీఎం రేవంత్‌రెడ్డి భువనగిరి జిల్లా నుంచి పాదయాత్ర చేయడంగాదు.. దమ్ముంటే మూసీ నది ఒడ్డున ఉన్న గాంధీ ఘాట్ నుంచి ముసారాంబాగ్ వరకు చేయాలని సూచించారు. అప్పుడే ప్రజల ఆక్రోశం ఏంటో తెలుస్తుందన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్రాంతి కిరణ్, తదితరులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలను మభ్యపెడుతున్నారనీ, మేధావుల అభిప్రాయాలు, సలహాలు, సూచనలు తీసుకునే పేరిట విచిత్రమైన సమావేశాన్ని నిర్వహిస్తున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజలపైనా, బీసీలపైనా రాహుల్ గాంధీకి నిజంగా చిత్తశుద్ధి, ప్రేమ ఉంటే ఉదయ్‌పూర్ డిక్లరేషన్ ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. కార్పొరేషన్ చైర్మెన్ల నియామకాల్లో బీసీలకు అన్యాయం చేసిన మాట వాస్తవం కాదా? అని నిలదీశారు. రేవంత్‌రెడ్డి కుటుం బానికి లబ్ది చేకూర్చడానికే ఈ సర్వే అని ఆరోపించారు. జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఏమ య్యాయని నిలదీశారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రక్తంలో తెలంగాణ డీఎన్ఏ లేదని మంత్రి పొన్నం మాట్లాడటాన్ని తప్పుబట్టారు.

నిమ్స్‌లో... 10 నెలల్లో 1000 ఫిస్టుల ఆర్టీరియావెనస్ సర్జరీలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో 10 నెలల్లో 1000 ఫిస్టుల ఆర్టీరియావెనస్ సర్జరీలు చేశారు. ఆ ఆస్పత్రి చరిత్రలో 10 నెలల వ్యవధిలో వెయ్యి శస్త్రచికిత్సలు చేయడం ఇదే తొలిసారి అని నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప తెలిపారు. ఈ నేపథ్యంలో మంగళవారం వాస్కులర్ విభాగం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ బీరప్ప మాట్లాడుతూ గతేడాది జనవరి నుంచి డిసెంబర్ నాటికి వెయ్యి సర్జరీలు చేస్తే, ఈ ఏడాది అక్టోబర్ నాటికే రికార్డు స్థాయిలో వెయ్యి సర్జరీలు చేసినట్టు చెప్పారు. వాస్కులర్ సర్జరీ విభాగాధిపతి ప్రొఫెసర్ సందీప్ మహాపాత్ర, డాక్టర్లు అనూష, వైద్యులు, నర్సింగ్ సిబ్బందిని డాక్టర్ బీరప్ప అభినందించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ నిమ్మ సత్యనారాయణ, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ కృష్ణారెడ్డి, ఆ విభాగంలోని వైద్యులు పాల్గొన్నారు.

తెలంగాణ పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టండి

- వరల్డ్ ట్రావెల్ ఈవెంట్‌లో మంత్రి జూపల్లి పిలుపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ పర్యాటక రంగంలో విరివిగా పెట్టుబడులు పెట్టాలని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. మంగళవారం లండన్‌లో ప్రారంభమైన వరల్డ్ ట్రావెల్ మార్కెట్ ఈవెంట్‌లో యూకేలో భారత హై కమిషనర్ విక్రమ్ దురైస్వామి, కేంద్ర పర్యాటక శాఖ డీజీ ముగ్ధ సిన్హాతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నో చారిత్రక, సహజ సిద్ధ పర్యాటక కేంద్రాలను గుర్తించి అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని కోరారు. లండన్ టీ ఎక్స్ఛేంజ్ చైర్మెన్ ఆల్యూర్ రెహమాన్‌తో మంత్రి జూపల్లి ఈ సందర్భంగా ప్రత్యేకంగా భేటీ అయ్యారు. పెట్టుబడులు, హైదరాబాద్ లో టీ ఎక్స్ఛేంజ్ ఔట్‌లెట్, లండన్ ఐ తరహాలో హైదరా బాద్‌లో జాయింట్ వీల్ ఏర్పాటు తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మెన్ పటేల్ రమేష్‌రెడ్డి, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, డా.వంశీకృష్ణ, డా.రాజేష్‌రెడ్డి, అనిరుద్‌రెడ్డి పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్ శ్రీధర్, మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పదెకరాలకే రైతు భరోసా!

మార్గదర్శకాలు సిద్ధం

అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకోనున్న సర్కార్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుభరోసాపై దృష్టి సారించింది. పెట్టుబడి సాయం కోసం ఎదురు చూస్తున్న అన్నదాతలకు తీపి కబురు చెప్పింది. రైతు భరోసాకు పదెకరాల వరకు కటాఫ్ విధించాలని నిర్ణయించింది. ఈమేరకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలోని మంత్రివర్గ ఉప సంఘం నివేదికను సమర్పించినట్టు తెలిసింది. నివేదికలోని కీలకమైన మార్గదర్శకాలపై వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నది. గత బీఆర్ఎస్ సర్కారు ఐదేండ్లలో రైతు బంధు పేరిట దాదాపు రూ.20వేల కోట్లను వ్యవసాయేతర భూములకు ఇచ్చి ప్రజా సొమ్మును వృధా చేసిందని పెట్టుబడి సాయంలో 96శాతం రైతులకు మేలు చేసేందుకు సర్కారు సిద్ధమవుతున్నదని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇప్పుడు గత సర్కార్ హయాంలో రాళ్లు, రప్పల భూములు, గుట్టలు, హైవేలు, రోడ్లు, వెంచర్లు, భూసేకరణ కింద పోయిన భూములకు వేల కోట్ల రూపాయలు రైతుభరోసా కింద వథాగా చెల్లించినట్లు తేల్చింది.



నెలాఖరులోపు పెట్టుబడి సాయం షురూ

వానాకాలం నుంచా? యాసంగి నుంచా?

రైతులకు పంట పెట్టుబడి సాయం ఈ నెలాఖరు నుంచి పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. కానీ దాన్ని వానాకాలం నుంచి లెక్కగట్టి ఇస్తారా? లేక ఈ యాసంగి నుంచి రైతు భరోసా జమ చేస్తారా? అనే విషయంలో స్పష్టత లేదు. అయితే రైతు భరోసాకు నిధులను సర్దుబాటు చేయాలంటూ ఆర్థిక శాఖను సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే ఆదేశించినట్టు సమాచారం.ఎప్పటి మాదిరిగానే ఒక ఎకరా నుంచి మొదలుపెట్టాలనీ, డిసెంబర్ నెలాఖరు వరకైనా సరే రైతుల ఖాతాలకు నిధుల జమ ప్రక్రియను పూర్తి చేయాలని భావిస్తున్నట్టు అధికారిక వర్గాలు తెలిపాయి. వాస్తవానికి దసరా తర్వాత నుంచే రైతు భరోసా పంపిణీ చేయాలని తొలుత ప్రభుత్వం భావించింది. కానీ, అప్పటికే రుణమాఫీ కోసం రూ.18 వేల కోట్లు రైతులకు విడుదల చేసింది. దీంతోపాటు మరికొన్ని స్కీములకు నిధులు సర్దుబాటు చేయాల్సి వచ్చిందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. దీంతో రైతు భరోసా వాయిదా పడుతూ వస్తున్నది. అయితే డిసెంబర్ నెలలో జరగనున్న స్థానిక ఎన్నికల కంటే ముందే రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం జమ చేయనున్నట్టు సమాచారం. ప్రతి 10 రోజులకు రూ.1,500 కోట్ల నుంచి రూ. 2 వేల కోట్ల చొప్పున జమ చేసేలా 45 రోజుల్లో కనీసం రూ.7 వేల కోట్లు జమ చేసేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నది. రాష్ట్ర వ్యవసాయ శాఖ సాగు లెక్కల ప్రకారం 1.39 కోట్ల ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. ఈ నేపథ్యంలో రైతు భరోసాలో దుబారాను కట్టడి చేసినా పెట్టుబడి సాయం కోసం దాదాపు రూ. 7వేల కోట్లు అవసరమవుతాయని అధికారులు అంచనా వేశారు.

విస్తృత అభిప్రాయ సేకరణ పూర్తి

ఇప్పుడున్న లెక్కల ప్రకారం ఏడెనిమిది ఎకరాల రైతులకు అంటే దాదాపు 96 శాతం మందికి రైతుభరోసా అందుతుంది. దీనిపై ప్రభుత్వం ఇప్పటికే క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసి, ఎన్ని ఎకరాల వరకు ఇవ్వాలనే దానిపై జిల్లాల్లో సభలు నిర్వహించి అభిప్రాయ సేకరణ పూర్తి చేసింది. చాలా మంది రైతులు 10 ఎకరాల వరకు పెట్టుబడి సాయం ఇస్తే సరిపోతుందని అభిప్రాయపడ్డారు. మరికొంతమంది రైతులు ఏడున్నర ఎకరాల వరకు ఇవ్వాలని సూచించారు. అందరి అభిప్రాయాలు తీసుకున్న మంత్రివర్గ ఉపసంఘం ఇప్పటికే కటాఫ్ ఎంతవరకు పెట్టాలనే దానిపై మార్గదర్శకాలకు సంబంధించిన ముసాయిదాను సిద్ధం చేసినట్టు సమాచారం. రైతులు, రైతు సంఘాలు, వివిధ పార్టీల అభిప్రాయాలు ఇప్పటికే తెలుసుకున్నందున, అవసరమైతేనే అసెంబ్లీలో చర్చించాలని ప్రభుత్వం భావిస్తున్నది. అసెంబ్లీ సమావేశాలను కూడా ఈ నెల మొదటి వారంలో నిర్వహించాలని అనుకున్నప్పటికీ శాసనమండలి చైర్మెన్, అసెంబ్లీ స్పీకర్ విదేశీ పర్యటనలో ఉండటంతో వారు తిరిగిరాగానే ఆ సమావేశాలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోనున్నారు. ఈ సమావేశాల్లో రైతు భరోసా మార్గదర్శకాలపై చర్చించే అవకాశం ఉంది. మొత్తానికి వ్యవసాయేతర భూములకు ఎట్టిపరిస్థితుల్లోనూ రైతుభరోసా ఇవ్వొద్దని ప్రభుత్వం గట్టిగా నిర్ణయించినట్టు వినికిడి. వ్యవసాయ భూముల్లో వెంచర్లు చేసి ప్లాట్లుగా మార్చిన వాటికి నాలా కిందనే పరిగణించనున్నారు. రోడ్లు, ఇరిగేషన్, ఇండ్లు ఇతరత్రా వ్యవసాయేతర భూములకు మళ్లిన వాటిని రైతు భరోసా జాబితా నుంచి తీసేయాలని నిర్ణయించారు. దీంతో చాలా వరకు నిధుల దుర్వినియోగం తగ్గుతుందని ప్రభుత్వం భావిస్తున్నది.



వికీపీడియాకు కేంద్రం హెచ్చరిక?

న్యూఢిల్లీ : పక్షపాతంతో వ్యవహరిస్తోందని, తప్పిదాలకు పాల్పడుతోందని ఫిర్యాదులు రావడంతో పాటు సంపాదకీయంపై ఓ చిన్న గ్రూపు పెత్తనం చెలాయిస్తోందన్న ఆరోపణలు వినవస్తుండడంతో వికీపీడియాకు కేంద్ర ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసిందంటూ మీడియాలో వార్తలు వచ్చాయి. వికీపీడియాకు వ్యతిరేకంగా ఆసియన్ న్యూస్ ఇంటర్నేషనల్ (ఏఎస్ఐ) వేసిన పరువునష్టం కేసుపై ఢిల్లీ హైకోర్టులో విచారణ జరుగుతున్న సమయంలో ఈ వార్తలు వెలు వడ్డాయి. ప్రభుత్వం వికీపీడియాకు లేఖ రాసిం దని, దానిని మధ్యవర్తిగా పిలవడానికి బదులు ప్రచురణకర్తగా ఎందుకు పిలవకూడదని అందులో ప్రశ్నించిందని ఏఎస్ఐ తెలిపింది. ఎన్డీటీవీ సహా కొన్ని పోర్టల్స్‌లో కూడా ఈ వార్తలు వచ్చాయి.

వికీపీడియా పక్షపాతంతో వ్యవహరిస్తోందని, తన పేజీలను ఎడిట్ చేసే యూజర్ల గుర్తింపును బయటపెట్టడం లేదని ఆరోపణలు రావడంతో న్యాయస్థానంలో వాదనలు వినిపించేందుకు ఆ ఎన్‌సైక్లోపీడియా సిద్ధపడుతోంది. ఈ తరుణంలో కేంద్ర ప్రభుత్వ హెచ్చరికపై మీడియాలో వార్తలు వచ్చాయి. పరువునష్టం కలిగించేలా తన పేజీని ఎడిట్ చేసేందుకు వికీపీడియా అనుమతిస్తోం దంటూ ఏఎస్ఐ దావా వేసింది. ప్రభుత్వ ప్రచారానికి ఏఎస్ఐ వార్తా సంస్థ ఓ బాకాగా మారిందంటూ వికీపీడియాలో వ్యాఖ్యలు వచ్చాయి.

ఏఎస్ఐ పేజీని ఎడిట్ చేసిన ముగ్గురు వ్యక్తులకు సంబంధించిన సమాచారాన్ని బహిర్గతం చేయాలని న్యాయస్థానం వికీపీడియాని ఆదేశించింది. అయితే దీనిపై వికీపీడియా ఫౌండేషన్ అప్పీలు చేసింది. ఇది ప్రస్తుతం డివిజన్ బెంచ్ ఎదుట విచారణలో ఉంది. వికీపీడియా తాను ఎన్‌సైక్లోపీడియానని చెప్పుకుంటోందని, కానీ తన పేజీలో రాసిన దానిని ఆమోదించనని అంటోందని విచారణ సందర్భంగా న్యాయమూర్తి వ్యాఖ్యానించారు.

యూపీ మదర్సా చట్టం

రాజ్యాంగబద్ధమే

రాజ్యాంగ విరుద్ధమంటూ హైకోర్టు తీర్పు సరికాదు : సుప్రీంకోర్టు

- ప్రస్తుత తీర్పుతో యథావిధిగా 16వేల మదర్సాల కార్యకలాపాలు



న్యూఢిల్లీ: ఉత్తర్‌ప్రదేశ్ లో వేల సంఖ్యలో ఉన్న మదర్సాలకు భారీ ఊరట లభించింది. యూపీ మదర్సా ఎడ్యుకేషన్ చట్టం రాజ్యాంగబద్ధమేనని మంగళవారం సుప్రీంకోర్టు కీలకతీర్పు వెలువరించింది. ఈ చట్టాన్ని సమర్థించిన అత్యున్నత న్యాయస్థానం.. గతంలో అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పును కొట్టివేసింది. ఉత్తరప్రదేశ్ మదర్సా చట్టం రాజ్యాంగ వ్యతిరేకమని పేర్కొంటూ గతంలో అలహాబాద్ హైకోర్టు దానిని రద్దు చేసిన సంగతి తెలిసిందే. అది లౌకికవాద భావనకు విరుద్ధమైనదని ఆ సందర్భంగా తెలిపింది. దాంతో ఆ అంశం సుప్రీంకోర్టుకు చేరింది. ఇది రాజ్యంగ విరుద్ధమంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పు సరైనది కాదని తెలిపింది. ఈ తీర్పు 10వేల మదర్సా టీచర్లు, 17 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు పైనా ప్రభావం చూపుతోందని అప్పట్లో పేర్కొంది. ప్రస్తుత తీర్పుతో 16వేల మదర్సాల కార్యకలాపాలు యథావిధిగా కొనసాగనున్నాయి.

నేడు లోకాయుక్త విచారణకు

సిద్ధరామయ్య

బెంగళూరు : భూ కుంభకోణానికి సంబంధించిన కేసులో కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య బుధవారం మైసూరులో లోకాయుక్త ఎదుట హాజరవుతారు. లోకాయుక్త తనకు జారీ చేసిన సమన్లపై ముఖ్యమంత్రి స్పందిస్తూ 'నేను వెళతాను' అని బదులిచ్చారు. మైసూరులోని విజయనగర్ ప్రాంతంలో అత్యంత ఖరీదైన 14 ఇంటి స్థలాలను 2021లో మైసూరు పట్టణాభివృద్ధి సంస్థ సిద్ధరామయ్య భార్య పార్వతికి కేటాయించింది. మైసూరు నగరంలో మరో ప్రాంతంలో పార్వతికి ఉన్న 3.1 ఎకరాల భూమి బదలాయింపునకు ప్రతిఫలంగా ఇంటి స్థలాల కేటాయింపు జరిగింది. అయితే ఈ భూమిని దళితుల నుండి అక్రమంగా సేకరించారన్న ఆరోపణలు ఉన్నాయి.



ఈ వ్యవహారంలో సిద్ధరామయ్యపై లోకాయుక్త విచారణకు సెప్టెంబర్ 25న బెంగళూరులోని ప్రత్యేక కోర్టు ఆదేశాలు జారీ చేసింది. సిద్ధరామయ్యను ప్రాసిక్యూట్ చేసేందుకు రాష్ట్ర గవర్నర్ తావర్‌చంద్ గెహ్లాట్ అనుమతించడాన్ని కర్నాటక హైకోర్టు సమర్థించడంతో లోకాయుక్త విచారణకు మార్గం సుగమమైంది.

స్పీకర్‌పై అనుచిత విమర్శలు

పార్టీ ఫిరాయింపులపై సింగిల్ జడ్జి ఆదేశాలు రద్దు చేయండి : హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏజీ వాదనలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ తరపున గెలుపొందిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారంటూ దాఖలైన పిటిషన్లపై కోర్టులు న్యాయ సమీక్ష చేసేందుకు విధివిధానాలు ఉన్నాయనీ, స్పీకర్ నిర్ణయం తీసుకున్న తర్వాతే కోర్టులు న్యాయసమీక్షకు వీలుందని రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏజీ ఎ.సుదర్శన్‌రెడ్డి హైకోర్టులో వాదించారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లలో ఫలానా తేదీలోపు నిర్ణయం తీసుకోవాలని గడువు విధించే అధికారం కోర్టులకు లేదన్నారు. స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన పది రోజులకే బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించిందని తప్పుపట్టారు. స్పీకర్ నిర్ణయం తీసుకోవడానికి కనీస గడువు కూడా ఇవ్వలేదన్నారు. దీనికితోడు తమ పిటిషన్లను స్వీకరించడం లేదంటూ స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని చెప్పారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై నాలుగు వారాలు గడువిస్తున్నామనీ, అప్పటిలోగా విచారణ అంశంపై తగిన నిర్ణయం తీసుకోని పక్షంలో తామే ఉత్తర్వులు జారీ చేయాల్సి వస్తుందని సెప్టెంబర్ 9న స్పీకర్ కార్యదర్శికి హైకోర్టు సింగిల్ జడ్జి ఆదేశాలు జారీ చేశారు. ఆ ఉత్తర్వులను రద్దు చేయాలంటూ అసెంబ్లీ కార్యదర్శి దాఖలు చేసిన అప్పీల్ పిటిషన్లను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్‌అరాధే, జస్టిస్ జె.శ్రీనివాస్‌రావు ధర్మాసనం మంగళవారం మరోసారి విచారణ చేపట్టింది. ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనల తర్వాత ఫిరాయింపు ఎమ్మెల్యే దానం నాగేందర్ తరపు సీనియర్ న్యాయవాది జంధ్యాల రవిశంకర్ కూడా వాదించారు. వాదనలు బుధవారం కొనసాగనున్నాయి.

ఫీజు కట్టేదెలా?

(మొదటి పేజీ తరువాయి)

3,311 కాలేజీ యాజమాన్యాలు అనుబంధ గుర్తింపు కోసం దరఖాస్తు చేశాయి. 650 కాలేజీలు గుర్తింపు కోసం దరఖాస్తు చేసుకోలేదు. ఇప్పటివరకు 3,007 జూనియర్ కాలేజీలకు మాత్రమే అనుబంధ గుర్తింపు వచ్చింది. ఈ వివరాలు ఇంటర్ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లోనే ఉన్నాయి. వాటిలో ప్రభుత్వ జూనియర్ కాలేజీలు 423, ఎయిడెడ్ కాలేజీలు 33, ప్రయివేటు కాలేజీలు 1,186, టీఎస్‌ఆర్జేసీ 35, ఎస్సీ గురుకులాలు 236, గిరిజన గురుకులాలు 127, మోడల్ స్కూల్స్ 194, కోఆపరేటివ్ 15, బీసీ గురుకులాలు 261, ఇన్సెంటివ్ కాలేజీలు 5, కాంపొజిట్ కాలేజీ ఒకటి, రైల్వే కాలేజీలు రెండు, మైనార్టీ గురుకులాలు 204, కేజీబీవీలు 283, స్పోర్ట్స్ స్కూల్ జూనియర్ కాలేజీ ఒకటి, టీఎస్ఆర్టీసీ ఒకేషనల్ కాలేజీ ఒకటి చొప్పున 3,007 కాలేజీలకు గుర్తింపు వచ్చింది. ఇంకా 304 జూనియర్ కాలేజీలకు అనుబంధ గుర్తింపు రాలేదు. ఇందులో ఎక్కువ కాలేజీలు మిక్స్‌డ్ ఆక్యుపెన్సీలోనే ఉన్నట్టు సమాచారం. 15 మీటర్ల కంటే తక్కువ ఎత్తులో ఉండి మిక్స్‌డ్ ఆక్యుపెన్సీ (ఒకే భవనంలో పాఠశాల, కాలేజీ) ఉంటే సొంతంగా అఫిడవిట్ ఇచ్చి కాలేజీని నడపొచ్చని ఇంటర్ బోర్డు ప్రకటించింది. 15 మీటర్ల కంటే తక్కువ ఎత్తులో ఉండి మిక్స్‌డ్ ఆక్యుపెన్సీ (వాణిజ్య భవనం, గృహ సముదాయంలో కాలేజీ) ఉంటే ఫైర్ ఎన్‌వోసీ తప్పనిసరి అని స్పష్టం చేసింది. 15 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తులో ఉన్న జూనియర్ కాలేజీలు తప్పనిసరిగా ఫైర్ ఎన్‌వోసీ సమర్పించాలని కోరింది. మిక్స్‌డ్ ఆక్యుపెన్సీలో ఉన్న కాలేజీలు, 15 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తులో ఉండే కాలేజీలు ఫైర్ ఎన్‌వోసీని సమర్పించకపోవడం వల్లే అనుబంధ గుర్తింపు ఇంటర్ బోర్డు ప్రకటించలేదని తెలిసింది.

కులం, మతం చెప్పని వారికి

ప్రత్యేక కాలమ్

పిటిషనర్ల విజ్ఞప్తులపై చర్యలు తీసుకోవాలి : రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సమగ్ర కుటుంబ సర్వేలో కులం,మతం చెప్పడానికి ఆసక్తి చూపని వారికి ప్రత్యేక కాలమ్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్న పిటిషనర్ల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. నో క్యాస్ట్, నో రిలీజియన్ కాలమ్స్ ఏర్పాటు చేయాలని వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం చర్యలు తీసుకోలేదంటూ కుల నిర్మూలన సంఘం ప్రధాన కార్యదర్శి డివిఎల్ కృష్ణ, మహమ్మద్ వహీద్ వేసిన పిటిషన్లను మంగళవారం హైకోర్టు విచారించింది. పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని జీఏడీ, సామాజిక సంక్షేమ శాఖ, బీసీ సంక్షేమ శాఖల ముఖ్యకార్యదర్శులు, బీసీ కమిషన్లకు జస్టిస్ ఎస్.నంద నోటీసులు జారీ చేశారు. విచారణను వచ్చే నెల మొదటి వారానికి వాయిదా వేశారు. తొలుత పిటిషనర్ల న్యాయవాది వాదిస్తూ, కులం. మతం వెల్లడించని వారి పిల్లలకు పాఠశాలల్లో అడ్మిషన్లు నిరాకరించరాదని ఇదే హైకోర్టు తీర్పు చెప్పిందన్నారు. ఆ మాదిరిగానే సమగ్ర కుటుంబ సర్వేలో కులం, మతం వద్దనుకునేవారి వివరాల సేకరణకు ప్రత్యేక కాలమ్స్ ఉండేలా ప్రభుత్వానికి ఆదేశాలివ్వాలని కోరారు

వక్ఫ్ జేపీసీ చైర్మెన్

ఏకపక్ష నిర్ణయాలు

స్పీకర్‌తో భేటీలో ప్రతిపక్ష సభ్యుల ఫిర్యాదు

న్యూఢిల్లీ : వక్ఫ్ బిల్లుపై ఏర్పాటు చేసిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) చైర్మెన్, బీజేపీ ఎంపీ జగదాంబికా పాల్ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నారంటూ జేపీసీలోని ప్రతిపక్ష సభ్యులు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు మంగళవారం ఫిర్యాదు చేశారు. స్పీకర్‌ను కలిసి మాట్లాడిన తర్వాత ఆప్ ఎంపీ సంజయ్ సింగ్, తృణమూల్ ఎంపీ కల్యాణ్ బెనర్జీ, డీఎంకే ఎంపీ ఎ.రాజా విలేకర్లతో మాట్లాడారు. తాము చెప్పినదంతా స్పీకర్ చాలా ఓపికగా విన్నారని, త్వరలో నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారని వారు తెలిపారు. తాము చెప్పిన అంశాలను స్పీకర్ పరిశీలిస్తామని హామీ ఇచ్చినందున జేపీసీ సమావేశాలకు తాము హాజరవుతూనే వుంటామని వారు చెప్పారు.

తమతో పాటు కాంగ్రెస్ సభ్యులు మహ్మద్ జావేద్, ఇమ్రాన్ మసూద్, ఏఐఎంఐఎం సభ్యుడు అసదుద్దీన్ ఒవైసి సంతకాలు చేసిన సంయుక్త మెమోరాండాన్ని ఎంపీలు స్పీకర్‌కు అందజేశారు. సభ్యులను సంప్రదించకుండానే సమావేశాల తేదీలను నిర్ణయిస్తారని, సాక్షుల సాక్ష్యాధారాలను పరిశీలించేందుకు తమకు అసలు సమయం ఇవ్వడం లేదని వారు చెప్పారు. తమను పూర్తిగా పక్కకుబెడుతున్నందున ప్యానెల్ నుంచి తాము దూరమవుతున్నామని చెప్పారు. చైర్మెన్ పక్షపాత, ఏకపక్ష ధోరణి నేపథ్యంలో... అనేక అంశాలపై ప్రతిపక్ష సభ్యులు తరచుగా నిరసనలు వ్యక్తం చేయడంతో కమిటీ సమావేశాలు వాడిగా వేడిగా, గందరగోళంగా తయారవుతున్నాయి.



బుల్లెట్ ట్రైన్ పనుల్లో విషాదం

గుజరాత్‌లో కూలిన నాలుగు పిల్లర్లు.. ఒకరు మృతి

గాంధీనగర్: ముంబయి-అహ్మదాబాద్ మధ్య చేపడుతోన్న బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు పనుల్లో అపశ్రుతి చోటుచేసుకుంది. గుజరాత్‌లోని ఆనంద్ జిల్లాలో నిర్మాణంలో ఉన్న తాత్కాలిక కట్టడం కూలిపోయింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. ఘటనా స్థలికి చేరుకున్న రెస్క్యూ బృందాలు.. శిథిలాల్లో చిక్కుకున్న కార్మికులను వెలికితీసే ప్రయత్నాలు చేపట్టాయి. "ఆనంద్ జిల్లాలోని వల్సాద్ గ్రామంలో ఈ ప్రమాదం జరిగింది. కాంక్రీట్ దిమ్మెల మధ్య నలుగురు చిక్కుకున్నట్టు ప్రాథమికంగా గుర్తించాం. శిథిలాల కింద నుంచి వెలికితీసిన ఇద్దర్ని ఆస్పత్రికి తరలించాం. అందులో ఒకరు చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు" అని జిల్లా ఎస్పీ గౌరవ్ జాసాని వెల్లడించారు. స్టీల్, కాంక్రీటుతో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన నిర్మాణం కూలిపోయిందని నేషనల్ హైస్పీడ్ రైల్ కార్పొరేషన్ (ఎన్‌హెచ్ఎస్ఆర్‌సీఎల్) వెల్లడించింది. వడోదరా సమీపంలో ఉన్న మహీ నదికి దగ్గరలో ఈ ప్రమాదం చోటుచేసుకుందని, సహాయక కార్యక్రమాలు చేపట్టామని పేర్కొంది.

డీజీపీ అఫిడవిట్‌లోని అంశాల అమలును పర్యవేక్షిస్తాం

వట్టి జానయ్య కేసులో సుప్రీం వెల్లడి

- తదుపరి విచారణ మూడు నెలలకు వాయిదా


నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

మాజీ బీఆర్ఎస్ నేత వట్టి జానయ్యపై నమోదైన కేసులపై తెలంగాణ డీజీపీ దాఖలు చేసిన అఫిడవిట్‌లో అంశాల అమలు తీరును తాము పర్యవేక్షిస్తామని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్ట చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తనపై ఒకే సారి తెలంగాణ పోలీసులు పెద్ద సంఖ్యలో కేసులు నమోదు చేయడాన్ని సవాల్ చేస్తూ సూర్యాపేటకు చెందిన వట్టి జానయ్య గతేడాది సెప్టెంబర్ 20న సుప్రీంకోర్టును ఆశ్రయించారు. బెయిల్, మధ్యంతర బెయిల్, ముందస్తు బెయిల్ కోరుతూ మొత్తం ఆరు స్పెషల్ లీవ్ పిటిషన్లు(ఎస్ఎల్పీ) దాఖలు చేశారు. తెలంగాణ ప్రభుత్వం (గత బీఆర్ఎస్ సర్కార్) తన పై ఒకేసారి అక్రమాస్తులు, నేరపూరిత బెదిరింపులు, దొంగతనం, దోపిడీ కేసులకు సంబంధించి పదుల సంఖ్యలో కేసులు నమోదు చేసిందని ఇందులో పేర్కొన్నారు. ప్రాసిక్యూషన్, ప్రభుత్వ న్యాయవాది మధ్య డిస్‌కనెక్ట్ కారణంగా... గత విచారణ సందర్భంగా కోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర డీజీపీ వర్చువల్ మోడ్ లో ధర్మాసనం ముందు హాజరయ్యారు. మరోసారి ఎలాంటి పొరపాట్లు జరగనీయబోమని, సంబంధిత అధికారులపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని ధర్మాసనానికి విజ్ఞప్తి చేశారు. ఈ వినతితో సంతప్తి చెందని కోర్టు... ఈ అసమానతలపై నాలుగు వారాల్లో అఫిడవిట్ దాఖలు చేయాలని స్పష్టం చేసింది. ఈ ఆదేశాలకు అనుగుణంగా వట్టి జానయ్య కేసులకు సంబంధించి డీజీపీ అఫిడవిట్ దాఖలు చేశారు. మంగళవారం మరోసారి వట్టి జానయ్య పై దాఖలు చేసిన పిటిషన్లపై జరిపిన జస్టిస్ హృషికేశ్ రాయ్, జస్టిస్ ఎస్వీఎన్ భట్టిల ధర్మాసనం విచారణ చేపట్టింది. రాష్ట్ర పోలీసుల తరపు సీనియర్ అడ్వొకేట్ వాదనలు వినిపిస్తూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జానయ్యపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లు, తీసుకున్న చర్యలు, తదుపరి తీసుకోబోయే చర్యలపై సవివరంగా అఫిడవిట్‌లో పొందుపరిచినట్లు కోర్టుకు తెలిపారు. ఈ అఫిడవిట్‌ను పరిగణనలోకి తీసుకున్నట్టు ధర్మాసనం తెలిపింది. అలాగే అఫిడవిట్‌ను పరిశీలించి, అందులో పేర్కొన్న అంశాల అమలు తీరును పర్యవేక్షిస్తామని తేల్చి చెప్పింది. తదుపరి విచారణను మూడు నెలలకు వాయిదా వేస్తున్నట్టు వెల్లడించింది. కాగా వట్టి జానయ్య దాఖలైన కేసుల్లో ఇప్పటికే సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది.

25 నుంచి పార్లమెంట్

- 75 ఏండ్ల రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా 26న ఉభయ సభల సంయుక్త భేటీ
- వక్ఫ్, జమిలీ వంటి కీలక, వివాదాస్పద బిల్లులపై చర్చ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో




ఈ నెల 25 నుంచి డిసెంబర్ 20 వరకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరగనున్నాయి. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనలను రాష్ట్రపతి ఆమోదించినట్టు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏండ్లైన సందర్భంగా నవంబర్ 26న (రాజ్యాంగ దినోత్సవం) పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో ఉభయ సభల సంయుక్త సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.

శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో పలు కీలక అంశాలపై లోకసభ, రాజ్యసభ సభ్యులు చర్చించనున్నారు. అలాగే పలు బిల్లులను సైతం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు కేంద్రం సిద్ధమవుతోంది. ఈ సమావేశాల్లో వక్ఫ్ సవరణ బిల్లుపై జేపీసీ నివేదిక పార్లమెంట్ ముందుకు రానుంది. అనంతరం బిల్లును సభలో ప్రవేశపెడతారు. జమిలీ ఎన్నికలకు సంబంధించిన బిల్లును కూడా తీసుకువచ్చేందుకు ప్రభుత్వం యోచిస్తోంది. జమ్మూకాశ్మీర్‌కు రాష్ట్ర హోదా తీర్మానాన్ని కూడా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు.

అన్ని ప్రయివేటు ఆస్తులు

సమాజ వనరులు కావు

వాటిని పంచే హక్కు ప్రభుత్వాలకు లేదు : సుప్రీం ధర్మాసనం తీర్పు



న్యూఢిల్లీ : ఉమ్మడి ప్రయోజనాల కోసం పంపిణీ చేసేందుకు అన్ని రకాల ప్రయివేటు వనరులనూ స్వాధీనం చేసుకునే హక్కు ప్రభుత్వాలకు లేదని సుప్రీంకోర్టు మంగళవారం చారిత్రక తీర్పు ఇచ్చింది. ప్రయివేటు ఆస్తులపై ప్రభుత్వాలకు ఉన్న హక్కుల పరిధిని ఈ తీర్పు స్పష్టం చేసింది. అన్ని ప్రయివేటు ఆస్తులపై రాష్ట్రాలకు హక్కులు ఉండబోవని అత్యున్నత న్యాయస్థానం తేల్చి చెప్పింది. ఈ మేరకు తొమ్మిది మంది న్యాయమూర్తులతో కూడిన సుప్రీం ధర్మాసనం 7:2 మెజారిటీతో తీర్పు వెలువరించింది.

ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ తీర్పును చదివి వినిపించారు. రాజ్యాంగంలోని 39 (బీ) అధికరణ ప్రకారం ప్రయివేటు యాజమాన్యంలోని వనరులన్నింటినీ రాష్ట్రాలు స్వాధీనం చేసుకోజాలవని ఆయన తెలిపారు. దీనిపై గతంలో జస్టిస్ కృష్ణయ్యర్ బెంచ్ ఇచ్చిన తీర్పును విస్తృత ధర్మాసనం తోసిపుచ్చింది. ఆ తీర్పు నిర్దిష్ట భావజాలానికి లోబడిందని వ్యాఖ్యానించింది. ఆర్టికల్ 39 (బీ) ప్రకారం ప్రయివేటు ఆస్తులను సమాజ వనరులుగా పరిగణించ వచ్చునా ? వాటిని పంపిణీ చేసేందుకు ప్రభుత్వాధికారులు స్వాధీనం చేసుకోవచ్చా? అనే న్యాయపరమైన సందేహాలపై చంద్ర చూడ్ సహా ఏడుగురు న్యాయమూర్తులు ఏకాభిప్రాయంతో తీర్పు వెలువరించారు. ఉమ్మడి ప్రయోజనాల కోసం అన్ని రకాల ప్రయివేటు ఆస్తులను రాష్ట్రాలు స్వాధీనం చేసుకోవచ్చునంటూ గతంతో వెలువడిన తీర్పులను వారు తోసిపుచ్చారు. భౌతిక అవసరాల పేరిట ఒక వ్యక్తికి చెందిన ప్రైవేటు వనరులను కమ్యూనిటీ మెటీరియల్ రిసోర్స్‌గా పరిగణించరాదని, వనరుల స్వభావం, వాటి లక్షణాలు, సమాజానికి ఏ మేరకు ఉపయోగపడతాయి, వనరుల కొరత వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని అభిప్రాయపడ్డారు.

ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ నేతృత్వంలో న్యాయమూర్తులు హృషీకేశ్ రాయ్, బీవీ నాగరత్న, సుధాన్షు ధూలియా, జేబీ పార్దీవాలా, మనోజ్ మిశ్రా, రాజేష్ బిందాల్, సతీష్ చంద్ర శర్మ, అగస్టీన్ జార్జ్ మసిహ్‌తో కూడిన ధర్మాసనం ఈ కీలక తీర్పు ఇచ్చింది. '1960, 1970 దశకాలలో సోషలిస్ట్ సంస్కరణలు, విధానాల వైపు పయనం సాగింది. సరళీకరణ కాలంలో మార్కెట్ ఆధారిత సంస్కరణలు చేపట్టారు. అయితే ఈ రోజు ఆర్థిక వ్యవస్థ ప్రభుత్వ పెట్టుబడుల నుండి ప్రభుత్వ, ప్రయివేటు పెట్టుబడుల వైపు మళ్లింది. ఈ రెండూ సహజీవనం చేస్తున్నాయి' అని చంద్రచూడ్ చెప్పారు. రాజ్యాంగాన్ని రచించిన వారు భవిష్యత్ ప్రభుత్వాల సామాజిక నిర్మాణం, ఆర్థిక విధానాల కోసం నిర్దిష్ట రూపం ఏదీ ఇవ్వలేదని ఆయన తెలిపారు. కాగా మెజారిటీ తీర్పుతో జస్టిస్ నాగరత్న, జస్టిస్ ధూలియా విభేదించారు.

సంపాదకీయం

బాలిక భారం కాదు-భవితకు ఆధారం

'బాల్యం.. ఓ తీపి జ్ఞాపకం. పసితనం కాదది పసిడి వనం' అంటారు ఓ కవి. కానీ ఆ మధుర జ్ఞాపకాలకు చాలా మంది అమ్మాయిలు దూరమవుతున్నారు. బాలికలకు సరైన వయసు రాకముందే పెండ్లి చేసి తమ భారం దించుకోవాలని కొందరు తల్లిదండ్రులు ఈనాటికీ ఆలోచిస్తున్నారు. జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎన్‌సీపీసీఆర్) ఇటీవలె విడుదల చేసిన రిపోర్టు ఈ విషయాలను వెల్లడిస్తున్నది.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం. కానీ అవి యథేచ్ఛగా ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ముక్కుపచ్చలారని వయసులోనే కుటుంబ భారం అమ్మాయిల భుజాలపై పడుతోంది. కొందరైతే అదనపుకట్నం దాహానికి బలైపోతున్నారు. దేశ వ్యాప్తంగా ఏటా పదిహేను లక్షల మందికి బాల్య వివాహాలు జరుగుతున్నాయని కమిషన్ ఆందోళన వ్యక్తం చేసింది. దీని కారణంగా వారంతా చదువుకు దూరమవుతున్నారని, ఆర్థిక స్వాతంత్ర్యం లేకపోవడంతో పేదరికం నుంచి బయటకు రాలేకపోతున్నారని ఆవేదన చెందుతోంది. ఒకపక్క బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి బాలికల సంరక్షణే తమ ధ్యేయం అన్నట్టు ఉపన్యాసాల్లో తెగ ఊదరగొడు తున్నారు. మరో పక్క ప్రతి ఏటా బాల్య వివాహాల సంఖ్య పెరిగిపోతోంది. ఇదేనా మోడీగారు పదే పదే వల్లెవేస్తున్న 'బేటీ బచావో-బేటీ పడావో'నినాద ఫలితం.

> తెలంగాణ విషయానికి వస్తే 9,202 మంది చిన్నారులు ప్రమాదంలో ఉన్నట్టు ఈ లెక్కలు చెబుతున్నాయి. దేశవ్యాప్తంగా ఆరు లక్షల పాఠశాలల నుంచి తీసుకున్న గణాంకాల ప్రకారం సుమారు పదకొండు లక్షల మంది బాలికలు తీవ్ర ప్రమాదంలో ఉన్నట్టు తెలుస్తోంది. ఈ విధంగా బాల్యవివాహాలు పెద్ద ఎత్తున జరుగుతున్నా, ఎవరైనా ఫిర్యాదు చేస్తే తప్ప వెలుగులోకి రాకపోవడం శోచనీయం. 2022లో దేశవ్యాప్తంగా సుమారు వెయ్యి కేసులు నమోదైతే అందులో తెలంగాణ నుంచి యాభై ఐదు ఉన్నాయి.



ఇక ఎన్‌సీపీసీఆర్ ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి 23 వరకు దేశవ్యాప్తంగా రాష్ట్రాల శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శులు, జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించి బాల్యవివాహాల నిరోధక చట్టంలోని నిబంధనల ప్రకారం వివరాలు సేకరించింది. వాటిని క్రోడీకరించి ఇటీవలె తన నివేదికను ప్రపంచం ముందు పెట్టింది. సామాజిక దురాచారం, అవిద్య, ఆడపిల్లలపై వివక్ష, తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితులు, బాల్య వివాహాల వల్ల సంభవించే నష్టాలు, సమస్యలపై, చట్టంపై అవగాహన లేకపోవడం బాల్య వివాహాలకు ముఖ్య కారణంగా చెప్పుకోవచ్చు. బాల్య వివాహాలతో అమ్మాయిల చదువులు మధ్యలోనే అటకెక్కు తున్నాయి. ఇంటి పనికే పరిమితమై ఆర్థిక స్వాతంత్ర్యానికి దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. ఇది వారి వ్యక్తిగత వృద్ధికే కాక దేశ ఆర్థిక వృద్ధికి సైతం ఆటం కం కలిగిస్తుందనేది ఎవ్వరూ కాదలేని సత్యం.

ఇలా చదువుకోవల్సిన వయసులో కుటుంబ భారాన్ని మోయాల్సిన దుస్థితిలోకి అమ్మాయిలు నెట్టివేయబడుతున్నారు. అంతేకాక వారిపై గృహహింస, వేధింపులు కూడా పెరిగిపో తున్నాయి. ఆరోగ్యం, సంరక్షణ సైతం వీరికి ఉండటం లేదు. రక్తహీనతతో బాధపడు తున్నారు. చిన్నతనంలోనే గర్భం ధరించి నెలలు నిండని శిశువులకు జన్మనిస్తున్నారు. ఇది తల్లీ, పిల్లల ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుంది. ప్రస్తుతం 15-19 ఏండ్లలోపు బాలికల్లో పదహారు శాతం మందికి అప్పటికే వివాహాలైనట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ముప్పు పరిధిలో ఉన్న చిన్నారులు అత్యధికంగా ఉన్న రాష్ట్రాల్లో ఉత్తరప్రదేశ్, అస్సాం, మధ్యప్రదేశ్, బీహార్, జార్ఖండ్, ఆంధ్రప్రదేశ్ ఉన్నాయి.

ఇక తెలంగాణ విషయానికి వస్తే 9,202 మంది చిన్నారులు ప్రమాదంలో ఉన్నట్టు ఈ లెక్కలు చెబుతున్నాయి. దేశవ్యాప్తంగా ఆరు లక్షల పాఠశాలల నుంచి తీసుకున్న గణాంకాల ప్రకారం సుమారు పదకొండు లక్షల మంది బాలికలు తీవ్ర ప్రమాదంలో ఉన్నట్టు తెలుస్తోంది. ఈ విధంగా బాల్యవివాహాలు పెద్ద ఎత్తున జరుగుతున్నా, ఎవరైనా ఫిర్యాదు చేస్తే తప్ప వెలుగులోకి రాకపోవడం శోచనీయం. 2022లో దేశవ్యాప్తంగా సుమారు వెయ్యి కేసులు నమోదైతే అందులో తెలంగాణ నుంచి యాభై ఐదు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్ని పరిశీలించగా నెల రోజులపాటు ముందస్తు సమాచారం లేకుండా వేల మంది బాలికలు పాఠశాలకు రావడం లేదని వెల్లడైంది. మరో 6,551 మంది తరగతులకు సక్రమంగా హాజరుకావడం లేదని పేర్కొంది.

ఈ లెక్కలన్నీ పరిశీలిస్తే దేశంలో బాల్య వివాహల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు ఎంత తీవ్రంగా ఉన్నాయో స్పష్టంగా అర్థమవుతోంది. ముఖ్యంగా బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కషాయదళం మహిళలను, ఆడ పిల్లలను ఇంటికే పరిమితం చేసే విధానాలను పక్కా ప్రణాళికతో రూపొందిస్తోంది. మనువాదం, సనాతన ధర్మాలను ముందుకు తెచ్చి మహిళల పరిస్థితి మరింత దిగజారేలా చేస్తోంది. వీరి పాలనలో అమ్మాయిల అభివృద్ధి కోరుకోవడం అంటే ఎడారిలో నీటి చెలిమకై వెతకడమే. ఇప్పటికైనా బాల్య వివాహాలపై తమ తమ రాష్ట్రాలలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు మరింత శ్రద్ధ పెట్టాలి. ఆడపిల్ల భారం కాదు భవితకు ఆధారం అని ప్రతి ఒక్కరూ గుర్తించేలా చేయాలి. చిన్న వయసులోనే పెండ్లి చేయడం వల్ల కలిగే అనార్థాలపై నిరంతరాయంగా ప్రజల్లో అవగాహన కల్పించాలి. తమ అమ్మాయిల తల్లిదండ్రుల్లోనూ చైతన్యం పెంచాలి.

ఇంకా యుద్ధం మిగిలే ఉంది
ఆహారవేటకు ఆయుధాలు కానీ
మనుషుల వేటకు ఎందుకు?

ఎంతగా తరచి చూసినా...
సాటి మనిషిని
వేటాడే యుద్ధమూలం
ఆధిపత్యమే... జాత్యాహంకారమే
మత విద్వేషమే...
క్రూరదోపిడీ ముసుగే

యుద్ధవేట



సరిహద్దుల పరిధిదాటి
పౌరసమాజ ప్రాణహననం
యుద్ధవేట కాదా?

మనుషుల మధ్య సయోధ్యకు
ఉత్పత్తి సాధపమైతే
దోపిడీకి సాధనం యుద్ధవేటే

బానిసయుగం కన్నా ఘోరం
ఆధునిక ముసుగు క్రౌర్యం

జాగులేదిక
ఉగ్గు పాలతోనే
శాంతిని సామరస్యాన్ని
రంగరించి పోయాలి
యుద్ధవేటకు
చరమగీతం పాడాలి
విశ్వమానవులుగా
మనం మిగలాలి.

- కె.శాంతారావు,
9959745723

మాతృదేశమే ముద్దంటున్న చైనా విద్యాధికులు!



ఎం కోటేశ్వరరావు
8331013288

అంతరిక్షరంగంలో అమెరికాకు ధీటుగా 2050నాటికి అగ్రదేశంగా మారేందుకు చైనా మూడు దశల ప్రణాళికలు రూపొందించింది.వివిధ గ్రహాల గురించి పరిశోధన, ఒక అంతర్జాతీయ లూనార్ పరిశోధనా కేంద్ర నిర్మాణం వంటివి దీనిలో ఉన్నాయి.చంద్రుడి మీదకు 2030నాటికి వ్యోమగాములను పంపే లక్ష్యం కూడా ఉంది. ఆర్థికంగా చైనా ఇబ్బందుల్లో ఉందని చెబుతున్నవారే ఈ పరిశోధనలకు భారీ మొత్తాలను ఎలా ఖర్చు పెడుతున్నదంటూ ఆశ్చర్య పోతున్నారు. దేశ చరిత్రను చూసినపుడు లక్ష్యాలను ప్రకటించిన నిర్ణీత కాలంలో పూర్తిచేసిన చరిత్ర ఉందని కూడా అంటున్నారు. తొలిసారిగా చంద్రుడికి ఆవలి వైపున రోవర్‌ను దించిన చైనా ఘనత తెలిసిందే.అంతరిక్ష లక్ష్యాల రోడ్ మాప్‌ను కేంద్ర కాబినెట్ స్థాయి కార్యాలయం పర్యవేక్షించనుంది.2028 నుంచి 2035వరకు మానవులను పంపే కార్యక్రమాలతో పాటు చంద్రుడిపై పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తారు.మూడోదశలో 30మిషన్‌లను ప్రయోగిస్తారు. ఐరోపా స్పేస్ ఏజన్సీతో భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేస్తారు.తమ అంతరిక్ష పరిశోధన ఇప్పటికీ ప్రారంభదశలోనే ఉందని, ప్రపంచస్థాయికి తీసుకువెళ్లే లక్ష్యంతో ముందుకు పోతున్నట్లు చైనా అధికారులు చెప్పారు

పశ్చిమ దేశాల్లో పరిశోధనలు చేయటం, చేతినిండా సంపాదించటం ఎంతోమంది కనే కల. అది తప్పేం కాదు. స్వదేశంలో తమ మేధకు పదును పెట్టే అవకాశాలు, దానికి తగిన ప్రతిఫలం పొందే పరిస్థితి లేనపుడు ఎవరైనా ఇదే విధంగా ఆలోచిస్తారు. గతంలో విదేశాలకు వెళ్లి అక్కడే స్థిరపడి సంపాదించిన వారిని చూస్తే మరింత ఆకర్షణీయంగా ఉంటుంది. ప్రపంచమంతటా ఇలాంటి " డాలరు కలలు " కనేవారు ఉన్నారు. దీన్నే మరో విధంగా మేధోవలస అనేవారు. ధనికదేశాలన్నీ ఇలాంటి వలసలను ప్రోత్సహించి సొమ్ము చేసుకున్నాయి. చైనా తాజాగా వెల్లడించిన సర్వే సమాచారం ప్రకారం "స్టెమ్" (సైన్సు, టెక్నాలజీ, ఇంజనీరింగ్, గణిత శాస్త్రాలకు పెట్టిన పొట్టి పేరు) పరిశోధనకు (పిహెచ్‌డి) విదేశాలకు వెళ్లిన చైనీయులలో 80శాతం మంది తిరిగి వస్తున్నారట. 1987లో కేవలం ఐదుశాతమే ఉండగా 2007లో 30.6శాతం నుంచి ఇప్పుడు 80శాతానికి చేరారు. ధనికదేశాల్లో అకడమిక్ అవకాశాల కోసం ఇప్పటికీ పెద్ద ఎత్తున పోటీ ఉంది. ఎందుకు చైనీయుల్లో ఇలాంటి మార్పు అని చూస్తే ప్రపంచ భూ భౌతిక-ఆర్థిక శక్తిగా చైనా ఎదగటం తప్ప మరొక కారణం లేదు. స్టెమ్ గ్రాడ్యుయేట్లకు చైనాలో అవకాశాలు, ఆర్థిక ప్రతిఫలాలు కూడా ఏటేటా పెరుగుతున్నాయి.అయితే విదేశాల్లో ఇంకా ఆకర్షణ కొనసాగుతూ ఉంటే వలసలు మరోసారి కొనసాగవని చెప్పలేము. చైనాలో పెరుగుతున్న ఆర్థిక లబ్ధితో పాటు, ఒకే బిడ్డ అన్న విధానం అమల్లోకి వచ్చిన తరువాత పుట్టిన తరానికి



చెందిన వారు వృద్ధ తలిదండ్రులను చూసుకోవాల్సిన కుటుంబ సంబంధాలు కూడా పరిశోధకులు తిరిగి రావటం వెనుక కారణాలుగా తేలాయి. పశ్చిమదేశాల్లో సంపాదించిన దానికి దగ్గరగా చైనాలో కూడా ఉండటంతో తిరిగి వచ్చేవారి వేగం పెరుగుతున్నది.

> ఎందుకు చైనీయుల్లో ఇలాంటి మార్పు అని చూస్తే ప్రపంచ భూ భౌతిక-ఆర్థిక శక్తిగా చైనా ఎదగటం తప్ప మరొక కారణం లేదు. స్టెమ్ గ్రాడ్యుయేట్లకు చైనాలో అవకాశాలు, ఆర్థిక ప్రతిఫలాలు కూడా ఏటేటా పెరుగుతున్నాయి.అయితే విదేశాల్లో ఇంకా ఆకర్షణ కొనసాగుతూ ఉంటే వలసలు మరోసారి కొనసాగవని చెప్పలేము.చైనాలో పెరుగుతున్న ఆర్థిక లబ్ధితో పాటు, ఒకే బిడ్డ అన్న విధానం అమల్లోకి వచ్చిన తరువాత పుట్టిన తరానికి చెందిన వారు వృద్ధ తలిదండ్రులను చూసుకోవాల్సిన కుటుంబ సంబంధాలు కూడా పరిశోధకులు తిరిగి రావటం వెనుక కారణాలుగా తేలాయి. పశ్చిమదేశాల్లో సంపాదించిన దానికి దగ్గరగా చైనాలో కూడా ఉండటంతో తిరిగి వచ్చేవారి వేగం పెరుగుతున్నది.

చైనాలో విద్య, పరిశోధనలకు పెద్దపీటవేస్తున్న కారణంగా అక్కడి నుంచి పెద్ద సంఖ్యలో జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్(జన్ఏఐ) పేటెంట్లకు దరఖాస్తున్నట్లు ప్రపంచ పేటెంట్ సంస్థ(డబ్ల్యుఐపిఓ) తాజా సమాచారం వెల్లడిస్తున్నది. ఈరంగంలో అగ్రశ్రేణిలో ఉన్న అమెరికా, దక్షిణ కొరియా,జపాన్, భారత్‌ను చైనా అధిగమించింది.2023తో ముగిసిన దశాబ్దిలో దాఖలైన 54వేల దరఖాస్తుల్లో నాలుగోవంతు గతేడాదిలోనే ఉన్నాయి.చైనా నుంచి 2014-23 సంవత్సరాలలో 38వేల దరఖాస్తులు వచ్చాయి.వేగంగా దూసుకువస్తున్న కృత్రిమమేధ సాంకేతిక పరిజ్ఞానం ఆటతీరునే మార్చివేయనుంది. ఇదే కాలంలో 54వేల పేటెంట్ దరఖాస్తులతో పాటు 75వేల శాస్త్రీయ పత్రాల ప్రచురణ కూడా చోటుచేసుకుంది. ఇప్పటి వరకు ప్రపంచంలో జారీచేసిన అన్ని రకాల పేటెంట్లలో ఏఐ వాటా కేవలం ఆరుశాతమే. పది అగ్రశ్రేణి సంస్థలలో టెన్‌సెంట్(2,074, పింగ్ యాన్ ఇన్సూరెన్స్(1,564), బైదు(1,234), చైనీస్ సైన్స్ అకాడమీ(607), అలీబాబా (571) శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ (468),ఆల్ఫాబెట్(443), బైట్‌డాన్స్(418), మైక్రోసాఫ్ట్ 377 ఉన్నాయి. మొత్తం దేశాల వారీ చూస్తే చైనా 38,210, అమెరికా 6,276, దక్షిణ కొరియా 4,155, జపాన్ 3,409, భారత్ 1,350 ఉన్నాయి. రంగాల వారీగా ఇమేజ్, వీడియో డేటా, 17,996,టెక్స్ట్ 13,494, మాటలు లేదా సంగీతం 13,480 ఉన్నాయి.విదేశాల్లో చదివి భారత్‌కు తిరిగొచ్చే విద్యార్థులకు తగిన ఉపాధి అవకాశాలు ఉండటం లేదని కెనడా విద్యాసంస్థ ఎం స్క్వేర్ మీడియా (ఎంఎస్‌ఎం) తన సర్వేలో తేలినట్లు 2023 ఫిబ్రవరిలో ప్రకటించింది. విదేశీ డిగ్రీల గుర్తింపుతో సహా అనేక సవాళ్లు ఎదుర్కొంటున్నారని తెలిపింది. 2022లో 7.7లక్షల మంది భారతీయ విద్యార్థులు విదేశాల్లో చదువుకున్నారు. 2015-19 మధ్య విదేశాల్లో చదువుకొని స్వదేశం తిరిగొచ్చిన వారిలో 22శాతం మాత్రమే ఉపాధి పొందినట్లు తేలింది. విదేశీ డిగ్రీలు, డిప్లొమాలకు భారత్‌లో గుర్తింపు లేకపోవటం ఒక ప్రధాన సమస్య.

ప్రపంచ ఫ్యాక్టరీగా పేరు తెచ్చుకున్న చైనా తన సత్తాను ఇతర రంగాలకూ విస్తరిస్తున్నది. 2035 నాటికి అగ్రశ్రేణి విద్యాశక్తిగా మారేందుకు పథకాలను రూపొందించింది. ప్రపంచాన్ని ప్రభావితం చేసే ముఖ్యమైన విద్యాకేంద్రంగా మారేందుకు చూస్తున్నట్లు చైనా విద్యామంత్రి హువెయ్ జిన్‌పెంగ్ ఇటీవల ప్రకటించాడు. సైన్సు, ఇంజనీరింగ్ రంగాలలో అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలతో సంయుక్త డిగ్రీ కోర్సులతో సహా వివిధ కార్యక్రమాలను చేపట్టనున్నట్లు చెప్పాడు. అనేక ఇబ్బందులు, సవాళ్లు ఉన్నప్పటికీ అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మార్గదర్శకత్వంలో రూపొందించిన ప్రణాళికను అమలు జరపనున్నట్లు వెల్లడించాడు. పెద్ద విద్యాశక్తిగా ఉన్నస్థితి నుంచి బలమైన శక్తిగా మారేందుకు 2010లో నిర్ణయించామని, తాజా లక్ష్యాన్ని 2020లోనే ప్రకటించి నప్పటికీ ప్రస్తుతం ఆచరణలో పెట్టినట్లు జిన్‌పెంగ్ చెప్పాడు.ఆర్థికంగా కొన్ని సమస్యలున్నప్పటికీ విద్యారంగ పథకాలను కొనసాగించాల్సిందేనని షీ జిన్‌పింగ్ నిర్దేశించాడు. వరల్డ్ పాపులేషన్ రివ్యూ సమాచారం 2024 ప్రకారం 207 దేశాల విద్యారంగ సమాచారాన్ని విశ్లేషించగా చైనా 13వ ర్యాంక్‌లో ఉండగా భారత్ 101. మనకంటే ఎగువన శ్రీలంక 61,నేపాల్ 56, దిగువన మయన్మార్ 109, బంగ్లాదేశ్ 122,పాకిస్తాన్ 136 స్థానాలలో ఉన్నాయి. విద్యార్థుల్లో 18-23 సంవత్సరాల వయస్సు వారిలో ఉన్నత విద్యకు వెళ్లే వారు ప్రస్తుతం చైనాలో(జిఇఆర్) 60శాతం దాటారు, ఇది ఉన్నత మధ్యతరగతి ఆదాయ దేశాలకు సమానం. 2012లో ఇది 30శాతం మాత్రమే ఉండేది. అందరికీ ఉన్నత విద్యలో చైనా ప్రపంచ స్థాయికి ఎదిగింది. రానున్న ఐదేండ్లలో అమెరికా నుంచి 50వేలు, ఫ్రాన్సునుంచి మూడేండ్లలో పదివేల మంది విద్యార్థులను మార్పిడి కార్యక్రమం కింద ఆహ్వానించాలని చైనా లక్ష్యంగా పెట్టుకుంది.

విశ్వవిద్యాలయాలు పరిశోధనా కేంద్రాలుగా మారేట్లు చైనా చూస్తున్నది. అక్కడ జరిగే పరిశోధనా ఫలితాలను ఉత్పత్తి, సేవారంగాల్లో వినియోగించే విధంగా వాణిజ్యస్థాయిలో విక్రయించేందుకు కూడా ప్రోత్సహిస్తున్నది తద్వారా ప్రభుత్వం కేటాయించే నిధులతో పాటు అదనంగా వచ్చే ఆదాయంతో మరింతగా పరిశోధకులను ప్రోత్సహించేందుకు వీలుకలుగుతుంది.

> చైనా విద్యను కూడా ఎగుమతి చేయాలని చూస్తున్నది.దీనిలో భాగంగా అనేక దేశాల్లో ఇంటర్నేషనల్ స్కూళ్ల స్థాపనకు పూనుకుంది. చైనీయులు అనేక దేశాల్లో పెద్ద సంఖ్యలో పనిచేస్తున్నారు.వారి కుటుంబాలు తిరిగి రావాలంటే చైనా విద్య అవసరం ఎంతో ఉంది.చైనా స్కూళ్లలో ఏ పాఠ్యాంశాలనైతే బోధిస్తున్నారో వాటి నకలుతో దుబాయ్‌లో 500 చైనా కుటుంబాల విద్యార్థులతో స్కూలు నడుస్తున్నది. రానున్న రోజుల్లో అనేక దేశాల్లో ఇలాంటి వాటిని ఏర్పాటు చేసేం దుకు పూనుకుంది. దుబాయ్‌లో ప్రయోగాత్మకంగా 2020 నుంచి నడుస్తున్నది. అమెరికా,బ్రిటన్‌తో సహా 45 దేశాలలో వీటిని ఏర్పాటు చేసేందుకు అవకాశాలను చూడాలని చైనా కమ్యూనిస్టు పార్టీ తన దౌత్యవేత్తలను కోరింది.

ఇప్పటికే అమల్లో ఉన్న పథకాలు, సాంకేతిక పరిజ్ఞానం అమల్లో వచ్చే ఆచరణాత్మక సమస్యలను పరిష్కరించటం, నవీకరించే పరిశోధలను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నది.ఫలితంగా ఈ పరిశోధనల విలువ 2019-23 కాలంలో 150 నుంచి 290 కోట్ల డాలర్లకు పెరిగింది.దీనికి అనుగుణంగానే వార్షిక నివేదికలను విడుదల చేసే విశ్వ విద్యాలయాలు, పరిశోధనా సంస్థల సంఖ్య 3,447 నుంచి 4,028కి పెరిగింది. మార్కెట్లో తమ పరిశోధన ఫలితాలను అందచేసేందుకు చేసుకున్న ఒప్పందాలు కూడా 3,34 నుంచి 6.4లక్షలకు పెరిగాయి. వీటిలో 60శాతం స్థానిక సంస్థలవే కావటంతో ప్రాంతీయ అభివృద్ధికి ఎక్కువగా దోహదం చేస్తున్నాయన్నది స్పష్టం.

చైనా విద్యను కూడా ఎగుమతి చేయాలని చూస్తున్నది.దీనిలో భాగంగా అనేక దేశాల్లో ఇంటర్నేషనల్ స్కూళ్ల స్థాపనకు పూనుకుంది. చైనీయులు అనేక దేశాల్లో పెద్ద సంఖ్యలో పనిచేస్తున్నారు.వారి కుటుంబాలు తిరిగి రావాలంటే చైనా విద్య అవసరం ఎంతో ఉంది.చైనా స్కూళ్లలో ఏ పాఠ్యాంశాలనైతే బోధిస్తున్నారో వాటి నకలుతో దుబాయ్‌లో 500 చైనా కుటుంబాల విద్యార్థులతో స్కూలు నడుస్తున్నది. రానున్న రోజుల్లో అనేక దేశాల్లో ఇలాంటి వాటిని ఏర్పాటు చేసేం దుకు పూనుకుంది. దుబాయ్‌లో ప్రయోగాత్మకంగా 2020 నుంచి నడుస్తున్నది. అమెరికా,బ్రిటన్‌తో సహా 45 దేశాలలో వీటిని ఏర్పాటు చేసేందుకు అవకాశాలను చూడాలని చైనా కమ్యూనిస్టు పార్టీ తన దౌత్యవేత్తలను కోరింది. ప్రపంచంలో కోటి మంది చైనీయులు ఆ దేశానికి చెందిన కంపెనీలలో పనిచేస్తున్నారు.

స్వదేశానికి తిరిగి వచ్చిన తరువాత స్థానికులతో అలాంటి వారి పిల్లలు పోటీపడలేకపోతున్నారు. అందువలన చైనా భాష, సిలబస్‌తో ఆ లోపాన్ని అధిగమించేం దుకు స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నారు. ఇతర దేశాల వారిని కూడా ఈ స్కూళ్లకు ఆకర్షించేలక్ష్యం కూడా దీని వెనుక ఉంది. ఉదాహరణకు విదేశాల్లో నడిపే ఫ్రెంచి స్కూళ్లలో కేవలం నలభైశాతం మందే ఆ దేశానికి చెందిన వారుంటుండగా మిగతావారందరూ ఇతర దేశీయులే.అమెరికన్ స్కూళ్లలో పరిస్థితి కూడా ఇదే. చైనాలో కొన్ని ప్రైవేటు సంస్థలు స్కూళ్లను నడుపుతున్నాయి. ఇవి విదేశాల్లో కూడా చైనా స్కూళ్లను ప్రారంభిస్తే ప్రభుత్వం మద్దతు ఇచ్చే అవకాశాలున్నాయి. ■

ధర్మాసనాల్లో న్యాయదేవత, న్యాయవాదులే పూజారులు



ప్రొ.మాడభూషి శ్రీధర్

ఆ దేవత నిన్న రాత్రి ఎక్కడున్నారో గాని మరునాడు న్యాయదేవత ప్రత్యక్షమై "నాకెందుకురా ఈ న్యాయగంతలు ఎందుకు రా" అని కాళోజీ చెప్పినట్టు అనిపించింది, "ఇన్నాళ్లెందుకు పెడితివి, ఇప్పుడెందుకు తీస్తివి, అని బోలెడు తిట్లు తిట్టేవాడు". ఆ దేవత కనీసం కలలోనైనా కనపడి చెప్పారని ఎవరికైనా చెప్పినట్టు తెలియలేదే. అయినా సరే లేదా న్యాయమాత రూపుమారింది. పాత దేవత రూపురేఖలు ఏమిటి, కొత్త మార్పుల గురించి అధికారికంగా సంప్రదింపులు అవసరం. నిజానికి ఎవరూ కోర్టుకు రాగానే న్యాయదేవతలను చూడగానే దండం పెట్టుకుని తరువాత మాకు ఎట్లా అయినా సరే న్యాయం దక్కించండి అని మొక్కులు చేసుకోవలసిందే. అన్నింటికన్న ముఖ్యమైంది, ఓ దేవుడా, న్యాయ దేవతా, కోర్టు తల్లీ, పెద్ద కోర్టు తండ్రి మీరే చల్లగా మమ్మల్ని దయచేయండి అని ప్రార్థన చేసుకోవడంలో తప్పులేదు. పని అవుతుందో లేదో చెప్పలేము. కనీసం కొంచెం తొందరగా తేల్చండి సార్లూ తెల్ల అంగీ, నల్ల కోటు వాళ్లే మాకు దేవళ్లు. దేవతలు, వారి దయ.

విగ్రహానికి ఏకపక్షంగా సమూల మార్పులు చేయడం ఎందుకు? సంప్రదింపులు లేవని ఎవరూ రాయకుండా, పేపర్లలో రాకుండా, వీడియోలు, సినిమాలు న్యాయదేవతకు తాటికాయంత హెడ్ లైన్లలో రాకుండా ఫొటోలు లేకుండా, ఈ కొత్త సమస్య ఎందుకు?ఈ ఎమర్జెన్సీ రాజ్యాంగానికి సంబంధం లేకుండా హఠాత్తుగా ఓ కనీసం ఒక ఈ-మెయిల్ ద్వారా సంప్రదింపులు జరగకుండా ఈ మార్పులేమిటి? మమ్మల్ని అడగకుండా న్యాయమూర్తుల లైబ్రరీ ప్రతిపాదిత మ్యూజియం కూడా "సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ అభ్యంతరం వ్యక్తం చేసింది, ప్రస్తుత ఫలహారశాల వారి అవసరాలను తీర్చడానికి సరిపోనందున వారి సభ్యుల అవసరాలకు అనుగుణంగా ఒక కేఫ్-కమ్ లాంజ్ కోసం అసోసియేషన్ అభ్యర్థించిందని తీర్మానం ఆమోదించింది. నిర్మిస్తున్న మ్యూజియంపై అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ పనులు ప్రారంభించామని అయితే మా ఫలహారశాలకు సంబంధించి ఎలాంటి విచారణ జరగపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు".

తారీఖ్ పే తారీఖ్

నిజంగా మంచి వాదన చేసి ఆ వాదనను న్యాయమూర్తులు విని తీర్పులు ఇస్తే అంతకన్న కావలసింది ఏముంది? వెంటనే అనకపోయినా ఏ ఏడాదికన్నా రెండేళ్లయినా అని గరిష్ఠ అమిత, అపరిమిత, పరిమిత దండాలు పెట్టినా పెట్టకపోయినా ముగించండి సార్. తారీఖ్ పే తారీఖ్ అంటే భయపడతారు.నిజంగా మంచి వాదన చేసి ఆ వాదనను న్యాయమూర్తులు విని తీర్పులు ఇస్తే అంతకన్న కావలసింది ఏముంది? సరే అవన్నీ తరువాత. అసలు మాకు దాని, సంప్రదింపులు ఉండాలా అవసరం లేదా? అటూ ఇటూ విని, ఇంకా పదో ఇరవై మందో పిటిషనర్లు ఉంటే ఒక్కొక్కరినీ, వారి ప్రతివాదులలో ఒక్కొక్కరినీ విని శ్రద్ధగా కదా తీర్పు చెప్పేది. అదే కదా శతాబ్దాల నుంచి భారతదేశంలోనైనా, ప్రపంచమొత్తం అంతా కూడా ఇదే మంచి పని అని న్యాయశాస్త్ర విజ్ఞాన భాండారంలో కూడా అదే అంటారు కదా.

పాశ్చాత్య భావన అనే భారతీయీకరణ అనుకుందాం. రాజ్యాంగ లక్ష్యం, న్యాయమైన దృష్టి, కారుణ్యం, అణచివేతకు వ్యతిరేకంగా, బెదిరింపు లేని గొప్ప వ్యవస్థ కావాలి. కానీ సాక్ష్యం మునుపటిలాగే అదే, న్యాయమూర్తుల విచక్షణకు సంబంధిం చినవి. న్యాయం అనేది చట్టం యాంత్రికం కాదు. చట్టం తనపని తానే చేసుకుంటుంది అంటారు. కాని చేయదు. ఎవరో లేపాలి, అడగాలి, అడుక్కోవాలి. కోర్టు రానివ్వాలి, ప్రశ్నించాలి. కేసును సరిగ్గా అర్థం చేసుకోవాలి. మేలుకో అంటూ పాటలు పాడి, మమ్మేలుకోవయ్య రాగాలు పాడగా అని ఆనందంగా పాటలు పాడుకుండా ప్రభుత్వం వలె రాజ్యాంగాన్ని అడగకుండా, పాపం భారత రాష్ట్రపతికి కూడా ఓమాటయినా చెప్పకుండా మన ప్రియతమ ప్రధానిని పిలవకుండా, క్యాబినెట్, పార్లమెంట్లు లేకుండా, చాయ్ బిస్కెట్లు ఇవ్వకుండా, చెప్పకుండా మా న్యాయదేవతను మార్చేస్తే ఏమార్చేస్తే ఏం బాగుంటుంది?

రోమన్ జస్టిటియా

దాదాపు 14వ శతాబ్దంలో రోమన్, ఈజిప్షియన్ పాలనలో న్యాయం అందరికీ సరిసమానం అనే భావనతో న్యాయాన్ని గ్రీకులు, "థెటిస్" గా, ఈజిప్షియన్లు 'మాట్' పేర్లతో న్యాయదేవత విగ్రహం జుట్టును పైకి బ్రెయిడ్ లా మడిచి ఉంటుంది.రోమన్లు, గ్రీకుల వస్త్రధారణలో పొడవైన రోబ్స్(తెలుపు నలుపు వస్త్రాలు) ధరిస్తుంది.ఇప్పుడు 17వ శతాబ్దం గురించి.. ఒక బ్రిటిష్ కోర్టు అధికారి ఈ జస్టియా విగ్రహాన్ని మొట్టమొదటిసారిగా మన దేశానికి తీసుకొచ్చారు. (ఇంతకాలం బ్రిటిష్ వారి విగ్రహానికి మనం పూజ చేస్తున్నామంటే మన సనాతన ధర్మం గతి ఏమిటి?) ఆ తర్వాత 18వ శతాబ్దంలో బ్రిటిష్ కాలంలో న్యాయదేవత గారు, అదే విగ్రహం కొనసాగుతూ వచ్చింది అని పెద్దలు వివరించారు.



> చట్టం తనపని తానే చేసుకుంటుంది అంటారు. కాని చేయదు. ఎవరో లేపాలి, అడగాలి, అడుక్కోవాలి. కోర్టు రానివ్వాలి, ప్రశ్నించాలి. కేసును సరిగ్గా అర్థం చేసుకోవాలి. మేలుకో అంటూ పాటలు పాడి, మమ్మేలుకోవయ్య రాగాలు పాడగా అని ఆనందంగా పాటలు పాడుకుండా ప్రభుత్వం వలె రాజ్యాంగాన్ని అడగకుండా, పాపం భారత రాష్ట్రపతికి కూడా ఓమాటయినా చెప్పకుండా మన ప్రియతమ ప్రధానిని పిలవకుండా, క్యాబినెట్, పార్లమెంట్లు లేకుండా, చాయ్ బిస్కెట్లు ఇవ్వకుండా, చెప్పకుండా మా న్యాయదేవతను మార్చేస్తే ఏమార్చేస్తే ఏం బాగుంటుంది?

కండ్లకు గంతలు ఓ వ్యంగ్యం, మూర్ఖత్వం

నాకు మాత్రం కండ్లగంతలు తీసేయడం చాలా చాలా బాగుంది. చట్టానికి కండ్లులేవు, కాళ్లు లేవు అని సినిమాలు బోలెడు వచ్చాయి కదా. అయినా ఈ గంతలు ఎందుకు, ప్రత్యేకంగా విగ్రహాలు కట్టడం, దానికి గంతలు కట్టడం, అవసరమా లాయర్? (పాపం లా మంత్రిగారికి తెలియదేమో) ఈ చట్టం, ఈ గంతలు కట్టుకోవడం, కొన్ని సిద్ధాంతాలు, దాని నేపథ్యం అద్భుతంగా ఉన్నాయి. మేం కూడా ఎప్పుడూ న్యాయకళాశాల, జాతీయ లా స్కూల్, విశ్వవిద్యాలయాల్లో నాకు తెలిసినంత వరకు పాఠాల్లో చెప్పలేదు. కనీసం ఇప్పుడు ఈ గంతలు లేని దేవతాదేవిని ఆ దేవదేవుడు వివరిస్తే విని తరించే అవకాశం ఉంటుంది. న్యాయశాస్త్రం, చట్టం ముందు అందరూ సమానమే అని ప్రవచిస్తుంది Equality Before Lawను అనుసరించి న్యాయదేవతకు కండ్లకు గంతలు ఉంటాయి.న్యాయం చెప్పేటప్పుడు, వాదనలు వినేటప్పుడు, తీర్పులు చెప్పేటప్పుడు నిందితుడు, బాధితుడు ఈ రెండే చూడాలని, వాళ్లు ఎవరు పేద, ఎవరు గొప్ప జాతి, ప్రాంతమూ ఏవీ చూడకుండా ఉండేందుకు, తప్పుచేసిన వాళ్లకు కఠిన శిక్ష అమలుచేయడానికి ఈ కండ్లకు గంతలు సంకేతం. (principle of Impartiality ఇటువంటి మంచి మాటలు రాజ్యాంగంలో ఉండవు మరి)

కండ్లు తెరుచుకున్నాయి

న్యాయ దేవత మన ప్రపంచానికి కనబడం కూడా ముఖ్యమే కదా. కండ్లకు గంతలు తీసేసి కుడిచేతిలో ఉండే త్రాసును అదేవిధంగా ఉంచారు. అందువల్ల కండ్లు తెరుచుకున్నాయి. ఇప్పుడు చట్టం, న్యాయం స్పష్టంగా చూడవచ్చు. (అనవసరంగా ఇన్నాళ్లు గంతలు పెట్టుకున్నామే.) కండ్లకు గంతలు ఉన్నప్పటి అస్పష్టత లేదని కొందరు విమర్శించారు. న్యాయదేవత, రోమన్ జస్టిటియా అంటాం, దాని అర్థం గుడ్డిది అని కాదు. ఇది పాశ్చాత్య దుస్తులలో ఒక చేతిలో త్రాసు(తరాజూ, తక్కెడ) ఉంటాయి. న్యాయదేవత ఒక చేతిలో స్కేల్స్ అంటే త్రాసు అని గ్రాంథిక మాట, మామూలు మాట తక్కెడ, పట్టుకొని ఉంటుంది. మరోచేతిలో కత్తితో కండ్లకు గంతలు కట్టుకున్న న్యాయం వలస(కలోనియల్యుగ)ఆయన ప్రతీకవాదాన్ని తిరస్కరిస్తుంది. కొత్త విగ్రహం చీరలో కట్టింది అమ్మ.

వివక్ష ఉండకూడదనే

కండ్లకు గంతలతో ఎవరి పట్లా ఏరకమైన వివక్ష లేదనే సింబలిజం అర్థం.అప్పుడే పేదలకు మహిళలకు పీడితులకు న్యాయం అందని ద్రాక్ష అనీ ఇప్పుడు కిరీటధారణి అనీ కండ్లు తెరిచిన ఈ సాఫ్ట్ న్యాయదేవత ఎవరి పక్షం వహిస్తుందో ఊహించడం కష్టమేమీ కాదు. అధ్యాపకులు కూడా ఎప్పుడూ న్యాయకళాశాల, జాతీయ లా స్కూల్‌లు విశ్వవిద్యాలయాలలో న్యాయదేవత గురించి పాఠాల్లో చెప్పలేదు. దేవత కరుణించి ఆమె కండ్లు తెరవాలని కోరుతున్నాం. అగస్ట్ చక్రవర్తిచే పూజించే గ్రీకు పురాణాల్లో థెమిస్ నుండి జస్టిటియా పుట్టింది. "ది షిప్ ఆఫ్ ఫూల్స్" అనే వ్యంగ్య పద్యాన్ని వివరించే 15వ శతాబ్దపు చెక్కపై మొదటిసారిగా దేవత కళ్లకు గంతలు కట్టింది. 17వ శతాబ్దానికి వ్యంగ్య భావం కనుమరుగైంది కండ్లకు గంతలు అంటే చట్టం నిష్పాక్షికత అని అర్థం.

కత్తి స్థానంలో రాజ్యాంగం

న్యాయదేవత ఇంకో చేతిలో పొడవైన ఖడ్గం ధరిస్తుంది.శిక్షను అమలు పరిచే అధికారానికి సంకేతం.అంతే కాదు, ఎడమ చేతిలో ఉండే పొడవైన కత్తిని తీసేసి ఆ స్థానంలో రాజ్యాంగాన్ని పెట్టారు. (హిందూ దేవతలకు ఉండే కిరీటం పెట్టారు.ఆభరణాలు వేశారు.చేతులకు గాజులు ఉన్నాయనీ లేదని, సరిపోలేదనీ వాదాలు భేదాలు రావచ్చు) కాని రాజ్యాంగం ప్రకారం అందరికీ సమానంగా న్యాయం జరుగుతుందని తెలియజేయడానికి ఆశాభావం ఉండాలి. బ్రిటీష్‌కాలంలో ప్రవేశపెట్టారనీ, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా మార్పులు అవసరమని భావించి ఈ నిర్ణయం తీసుకున్నారు.అయితే సుప్రీంకోర్టులో భారత ప్రధాన న్యాయమూర్తి ఆవిష్కరించిన జస్టిస్ కొత్త విగ్రహం గతాన్ని కాదు, వర్తమానం, భవిష్యత్తును సూచిస్తుందని అన్నారు. సమానత్వభావన, సమయం, సందర్భం, ప్రదేశాలను బట్టి న్యాయం, ధర్మం సూక్ష్మంగా ఉంటాయి. మనదేశ ఆచారాలు, సమాజం వేరు. ఆర్థిక ప్రమాణాలు వేరు. అవి పూర్తిగా విభిన్నమైనవి.భారతదేశంలో సమానత్వ, నిష్పాక్షికతతో, భేదభావన లేనిది కావాలి. అవగాహన: అందుకే న్యాయ దేవత కండ్లు తెరవాలి. అణగారిన వర్గాలకు చట్టంపై అవగాహన లేకపోవటం వల్ల లేదా తమకు సరైన ప్రాతినిధ్యాన్ని కనుగొనలేకపోవడం వల్ల తరచుగా నష్టపోయే దేశంలో, న్యాయం సున్నితంగా దయతో ఉండాలి. ఇది న్యాయం భావన, నవీనత: న్యాయం చేయమని ప్రార్థించి అర్థించి వచ్చిన వాళ్లలో ఇరు వైపులా వాదన పూర్తిగా వినాలని, (పూర్తిగా బ్రదర్) తరువాత వివాదం సమసిపోయేలా తీర్పు(కనీసం ఆర్నెలల్లో) ఇవ్వాలని ఈ త్రాసు ఉద్దేశ్యం. ■

కాంగ్రెస్ పేదల పక్షమే...

- బీఆర్ఎస్‌కు మంత్రి శ్రీధర్‌బాబు పది ప్రశ్నలు
- ఇప్పటికైనా సమాధానాలు చెప్పాలని బహిరంగ లేఖ



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఎవరు అవునన్నా...కాదన్నా...కాంగ్రెస్‌పార్టీ పేదలు, అట్టడుగు వర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసమే పనిచేస్తుందని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చెప్పారు. బీఆర్ఎస్ పార్టీకి మంగళవారంనాడాయన పది ప్రశ్నలతో బహిరంగ లేఖ రాసారు. ఇప్పటికైనా ఆపార్టీ ఈ ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని కోరారు. మలిదశ తెలంగాణా ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన 1,200 మంది విద్యార్థులు, యువకుల కుటుంబాలను బీఆర్ఎస్ పెద్దలు ఎందుకు విస్మరించారో ఇప్పటికైనా జవాబు చెప్పాలని కోరారు. 2014 జూన్ 14న ముఖ్యమంత్రి హెూదాలో అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన తీర్మానంలో 1,200 బలిదానాలు జరిగినట్టు అప్పటి సీఎం కేసీఆర్ స్వయంగా పేర్కొన్నారనీ, ఆ తర్వాత అనేక సార్లు మాట మార్చి అమరుల సంఖ్యను 585కు కుదిస్తూ వేర్వేరు ఉత్తర్వుల్లో పేర్కొన్నారనీ, మిగిలిన 615 మంది ఏమై పోయారో పదేండ్ల విధ్వంస పాలనలో ఏనాడైనా ఆత్మ విమర్శ చేసుకున్నారా?అని ప్రశ్నించారు. అమరుల కుటుంబాలకు రూ.10 లక్షల నగదు, గృహ వసతి, సాగు భూమి, కుటుంబానికో ఉద్యోగం, ఉచిత విద్య, వైద్యం ఇప్పిస్తామని ఎన్నో హామీలిచ్చారనీ, చివరకు కొద్ది మందికి నగదు, ఉద్యోగాలు ఇచ్చి, మిగిలిన హామీలను ఇప్పటికీ నెరవేర్చలేదన్నారు.

బిడ్డలను, కుటుంబ పెద్దలను కోల్పోయిన ఆ కుటుంబాల గురించి 'కారు పార్టీ' పెద్దలు ఎందుకు మాట్లాడటం లేదని అడిగారు. దళిత ముఖ్యమంత్రి హామీ ఏమైందన్నారు. తెలంగాణా తల్లిగా సోనియమ్మను పొగిడిన నోళ్లతోనే, ఆ కుటుంబాన్ని కించ పరుస్తున్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారనీ, రాజకీయంగా అదృశ్యమైపోతామన్న భయంతోనే ఇలాంటి పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారని విమర్శించారు. నిరుద్యోగులు, గ్రూప్-1 పేపర్ లీకేజ్, డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలు, కాళేశ్వరం అవినీతిపై ఆయన ఆ లేఖలో ప్రశ్నలు సంధించారు.

విద్యాశాఖ నిర్లక్ష్యం...

- ప్రారంభం కాని టెట్ దరఖాస్తుల స్వీకరణ
- సాంకేతిక సమస్య వచ్చిందన్న అధికారులు
- రేపటినుంచి దరఖాస్తుల స్వీకరణ షురూ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నోటిఫికేషన్‌ను పాఠశాల విద్యాశాఖ సోమవారం విడుదల చేసింది. మంగళవారం నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని ప్రకటించింది. దీంతో ఉపాధ్యాయ అభ్యర్థులంతా ఎంతో ఆశగా దరఖాస్తు చేయాలని భావించారు. కానీ వారికి నిరాశే ఎదురైంది. మంగళవారం సాయంత్రం వరకు టెట్ వెబ్‌సైట్ తెరుచుకోలేదు. ఉపాధ్యాయ అభ్యర్థులు విద్యాశాఖ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. లక్షలాది మంది అభ్యర్థులకు సంబంధించిన టెట్ నిర్వహణపై విద్యాశాఖ నిర్లక్ష్యంగా వ్యవహరించింది. టెట్ సమాచార బులెటిన్, పూర్తిస్థాయి నోటిఫికేషన్ అప్‌లోడ్ చేసేందుకు సాంకేతిక సమస్యలు వచ్చాయంటూ ఎస్‌సీఈఆర్టీ డైరెక్టర్ రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ వివరాలను గురువారం వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని వివరించారు. ఆదేరోజు నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఈ అసౌకర్యానికి చింతిస్తున్నామని తెలిపారు. దరఖాస్తుల సమర్పణకు తుది గడువు ఈనెల 20 వరకు ఉందని ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) విధానంలో వచ్చే ఏడాది జనవరి ఒకటి నుంచి 20వ తేదీ వరకు రాతపరీక్షలను నిర్వహిస్తామని వెల్లడించింది. ఇతర వివరాల కోసం https://schooledu.telangana.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

మహిళపై సామూహిక లైంగికదాడి

- బట్టలు ఉతకాలని తీసుకెళ్లిన దుండగులు
- పరారీలో ముగ్గురు నిందితులు

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

బట్టలు ఉతకడానికని తీసుకెళ్లి ఓ మహిళపై ముగ్గురు వ్యక్తులు సామూహిక లైంగికదాడి చేశారు. ఈ దారుణ ఘటన హైదరాబాద్ మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగుచూసింది. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ వర్మ తెలిపిన వివరాలు ప్రకారం.. సోమవారం రాత్రి హైటెక్ సిటీ వద్ద నడుచుకుంటూ వెళ్తున్న ఓ మహిళ(50)ను ముగ్గురు వ్యక్తులు ఆపారు. తమ గదిలో బట్టలు ఉతికి వెళ్లాలని, డబ్బులు ఇస్తామని చెప్పి ఆమెను మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల హెూంనగర్‌కు తీసుకెళ్లారు. గదిలో నిర్బంధించి ముగ్గురు లైంగికదాడి చేశారు. అనంతరం ఆమెను బయటకు పంపించి.. దుండగులు పరారయ్యారు. సోమవారం రాత్రి 11:30 గంటలకు బాధిత మహిళ మధురానగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి వెళ్లి విచారణ చేపట్టారు. ముగ్గురు వ్యక్తులు భోలక్‌పూర్ నుంచి వచ్చి ఇక్కడ కిరాయికి ఇల్లు తీసుకున్నారని ఇంటి యజమాని తెలిపాడు. వారు పెయింటింగ్ పని చేస్తున్నట్టు చెప్పారని, వారి వద్ద ఆధార్ కార్డులు తీసుకోలేదని పోలీసుల ఎదుట వివరించాడు. బాధితురాలిని భరోసా కేంద్రానికి తరలించారు. నిందితుల కోసం మూడు పోలీస్ టీంలతో గాలిస్తున్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించండి

- గిరిజన సంక్షేమ శాఖలోని ఔట్‌సోర్సింగ్ కార్మికులు, ఏఎన్ఎమ్‌ల డిమాండ్ :ప్రజాభవన్ నోడల్ అధికారి, గిరిజన సంక్షేమ కార్యదర్శికి సీఐటీయూ వినతి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, ఏఎన్ఎమ్‌ల పెండింగ్‌లో ఉన్న 22 నెలల వేతనాలను తక్షణం చెల్లించాలని తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో నోడల్ అధికారి దివ్యకు, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి, కమిషనర్ శరత్‌కు వినతిపత్రాలు అందజేశారు. రాష్ట్రంలోని పీఎంహెచ్ వర్కర్లకు 22 నెలలుగా వేతనాలు చెల్లించడం లేదనీ, పీఎంహెచ్ వర్కర్ల వేతనాల కోసం రూ.8 కోట్ల చెక్కులు జూలై రెండో తేదీ నుంచి ఫైనాన్స్ శాఖ వద్ద పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. ఏఎన్ఎమ్‌లకు 10 నెలల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయనీ,వారికి వేతనాల బడ్జెట్‌ను కూడా రిలీజ్ చేయలేదని వారి దృష్టికి తీసుకెళ్లారు.ఫలితంగా ఉద్యోగుల కుటుంబాలు అనేక ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నాయని చెప్పారు.

వేతనాలు ఆలస్యం కావడంతో పీఎఫ్,ఈఎస్ఐ చెల్లింపుల్లో పెనాల్టీల సమస్యలు వస్తున్నాయనీ, దాన్ని సాకుచూపెట్టి ఏజెన్సీలు వాటిని కట్టడం లేదని వారి దృష్టికి తీసుకెళ్లారు.వినతిపత్రంపై స్పందించిన నోడల్ అధికారి దివ్య మాట్లాడుతూ..ఆర్థిక శాఖ అధికారులతో మాట్లాడి చెక్కులను క్లియర్ చేయిస్తామని ఏఎన్ఎంల జీతాల చెల్లింపునకు చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు.

సందేహాలెన్నో..!

- ఉమ్మడి కుటుంబ ఆస్తుల వివరాలు చెప్పేదెట్లా
- వలసల్ని నమోదు చేస్తే స్థానిక బెనిఫిట్స్ పోతాయన్న ఆందోళన
- వార్షికాదాయం చెబితే పథకాలు, చదువులకు తిప్పలు
- లబ్ధిదారులైతే మళ్లీ ఇవ్వరనే భయం
- అసైన్డ్, అటవీ భూములకు హక్కుల్లేని వారి పరిస్థితి ఏమిటీ..?
- ఈఎంఐలో కొన్న వాహనాలు.. ఆస్తి కింద లెక్కిస్తారా
- కౌలు వివరాలకు భూ యజమానుల ధృవీకరణ కష్టమే
- నేటి నుంచి జరిగే సర్వేపై జనం మధ్య చర్చ
- ప్రభుత్వ పథకాలకు సర్వేనే ప్రామాణికమంటున్న సర్కార్

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

కుల గణన పేరిట నిర్వహించే సామాజిక, ఆర్థిక, రాజకీయ, కుల.. సమగ్ర కుటుంబ సర్వేకు రాష్ట్ర ప్రభుత్వం సర్వం సిద్ధం చేసింది. బీసీ కుల గణన చేసి జనాభా లెక్కలు తేలిస్తే సామాజిక న్యాయం చేకూరుతుందన్న సానుకూలత ఒక వైపు అయితే, సర్వేతో కుటుంబ సమాచారమంతా కూపీ లాగి సంక్షేమ పథకాలు, సబ్సిడీలు, చదువులకు దూరం చేస్తారా.. అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. సర్వే ఫార్మెట్‌లో అడిగిన 56 ప్రధాన ప్రశ్నలు, మరికొన్ని ఉప ప్రశ్నల్లో ఆస్తులు, లబ్ధిపొందిన సంక్షేమ పథకాలు, వలసలు, రాజకీయ ప్రస్తావన, కుల వృత్తులు, పడావు భూములు, కౌలు సాగు వివరాల విషయంలో పేద, దిగువ మధ్య తరగతి కుటుంబాల్లో అనేక అనుమానాలు, భయాందోళనలున్నాయి. సమాచార సేకరణ పేరిట రాబోయే కాలంలో ప్రభుత్వ పథకాలకు దూరం చేసే కుట్ర ఏమైనా ఉందా.. అనే ప్రశ్నలు జనంలో మొదలయ్యాయి.

నేటి నుంచి ఇంటింటి కుటుంబ సర్వే

రాష్ట్రంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపట్టాలని మంత్రి మండలి నిర్ణయం మేరకు 2024 ఫిబ్రవరి 4న శాసనసభ తీర్మానం చేసింది. ప్రణాళిక శాఖ ద్వారా నిర్వహించే ఈ కుటుంబ సర్వే ఈ నెల 6 నుంచి 18 వరకు రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగనుంది. 2011 జనాభా లెక్కల ప్రకారం గ్రామం, మున్సిపాలిటీలు, నగరాల్లో ఉన్న కుటుంబాల సంఖ్యను బట్టి బ్లాకులుగా విభజించారు. 150 కుటుంబాలకు ఒక బ్లాక్, బ్లాక్‌కు ఒక ఇన్యుమరేటర్, పది మంది ఇన్యుమరేటర్లకు ఒక సూపర్‌వైజర్ చొప్పున ప్రభుత్వ యంత్రాంగం సర్వే విధుల్లో పాల్గొననుంది. ఇప్పటికే సమగ్ర సర్వే నిర్వహణకు సంబంధించి శిక్షణ పూర్తి చేసి బుధవారం నుంచి ఫీల్డ్‌లోకి వెళ్లనున్నారు. ఇన్యుమరేటర్ కేటాయించిన బ్లాక్‌లో ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి సర్వే ఫార్మెట్‌లో పేర్కొన్న ప్రధాన, ఉప ప్రశ్నలన్నింటికీ వివరాల్ని సేకరిస్తారు. పార్ట్-1లో కుటుంబ యజమాని, సభ్యుల వ్యక్తిగత వివరాలు, విద్య, ఉద్యోగ, ఉపాధి, భూమి, రిజర్వేషన్లు, రాజకీయ, వలస వెళ్లిన వివరాలుంటాయి. పార్ట్-2లో కుటుంబ వివరాల్లో ఐదేండ్లలో తీసుకున్న రుణాలు, పొందిన పథకాలు, పశు సంపద, స్థిర, చరాస్తి, భూములు, ఇండ్లు, ప్లాట్లు, వాహనాలు, కులం, ఉపకులం, మతం, భాష, వ్యాధులు, విద్యార్హతలు, పొందిన రిజర్వేషన్లు, వ్యాపారాలు, వార్షికాదాయం, కుల వృత్తులు, రాజకీయ సమాచారం కోసం ప్రశ్నల వివరాల్ని నమోదు చేస్తారు.

ప్రశ్నల పట్ల సందేహాలు

సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే కోసం రూపొందించిన ప్రశ్నావళి ఫార్మెట్‌లో పేర్కొన్న పలు అంశాల పట్ల ప్రజల్లో అనేక సందేహాలు, అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సర్వే ద్వారా సేకరించిన సమాచారం ప్రభుత్వానికి సరైన నిర్ణయాలు తీసుకోవడానికి సహాయ పడుతుందని సీఎం ప్రకటించినా.. ప్రజల్లో అనుమానాలు మాత్రం పోలేదు. సర్వేలో పేర్కొన్న ప్రశ్నల ద్వారా రాష్ట్రంలో ఉన్న కుటుంబాల్లో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నది ఎవరు..? దారిద్ర్య రేఖకు ఎగువన ఉన్నదెవరు..? అనేది స్పష్టంగా తేలుద్ది. ఎందుకంటే కుటుంబం వారిగా భూములు, స్థిరాస్తులు, పథకాల్లో లబ్ధిపొందిన వివరాలు, దేశ, విదేశీ వలసలు, ప్రభుత్వ, ప్రయివేట్ అప్పులు, వాహనాలు, రియల్ ఎస్టేట్ వంటి వ్యాపారాలు, కుల వృత్తిలో కొనసాగుతున్నది.. లేనిది..? ఇప్పటికే రిజర్వేషన్లు పొందింది, వార్షికాదాయం వంటి వివరాల్ని చెబితే తమ కుటుంబాలకు ప్రభుత్వాల నుంచి సహాయం అందుతుందో లేదో అన్న భయాందోళనలు నెలకొన్నాయి. ఉమ్మడి కుటుంబానికి చెందిన భూములు, స్థిరాస్తులుంటే పెండ్లై ఒకే ఇంట్లో ఉన్న అన్నదమ్ముల్లో ఏ కుటుంబం కింద ఆ ఆస్తుల వివరాల్ని పొందుపర్చాలనేది అనుమానంగా ఉంది. ఆ కుటుంబంలో ఒకరు ఉద్యోగ, వ్యాపారం చేసి ఆర్థిక స్థితి మెరుగైతే, మరొకరు పేదరికంలోనే మగ్గుతుంటే.. ఉమ్మడిగా ఆస్తులున్నాయని నమోదు చేస్తే నష్టపోయేది ఎవరు..? వాహనాల వివరాల్లో బైక్, ట్రాక్టర్, టిల్లర్, వ్యాన్ వంటివి ఈఎంఐ పద్ధతిలో కొంటారు. కానీ..! వాటి విలువ లెక్కించి ఆర్థిక స్థోమత కలిగిన వాళ్లగా నమోదు చేస్తే నష్టం తప్ప లాభమేంటి..? ఇంట్లో వాషింగ్ మిషన్లు, స్మార్ట్‌ఫోన్స్, కంప్యూటర్‌లుంటే స్థితిమంతులవుతారా..? ఐదేండ్ల కాలంలో ప్రభుత్వ పథకాల్లో లబ్ధిపొందితే రాబోయే కాలంలో ఆ కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందకుండా పోతాయనే భయం ఏర్పడుతుంది. రైతు భరోసా, ఇండ్లు, రైతు బీమా అస్సలు ఇవ్వలేదు. వాటి సమాచారం అడిగారు. అసైన్డ్, అటవీ భూముల్లో ఉన్నా పట్టాల్లేవు. వాటిని ఎలా నమోదు చేయాలి. ఇక విదేశాలకు చదువుల రీత్యా, తాత్కాలిక అవసరాల రీత్యా వలసలు వెళ్లే వాళున్నారు. హైదరాబాద్, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్, బెంగాల్, ఏపీ వంటి రాష్ట్రాలకు సీజన్ల వారీగా ఉపాధి కోసం తాత్కాలికంగా వలస వెళ్లి బతికి వస్తారు. వారి వివరాల్ని నమోదు చేస్తే స్థానికంగా వస్తున్న బెనిఫిట్స్ పోతాయనే గుబులు నెలకొంది. స్థానికత్వం కోల్పోతే పిల్లల చదువు, ఉద్యోగ అవకాశాలకు నష్టమనే భావనా ఉంది. ఇక వార్షికాదాయం రెండు లక్షలు దాటితే పిల్లలకు ఉపకార వేతనాలు, ఇతర బెనిఫిట్స్ ఉండవు. భూముల వివరాల్లో పడావు కాలముంది. పడావు ఉందని పేర్కొంటే రాబోయే కాలంలో రైతు భరోసా ఇవ్వరనే అనుమానమూ ఉంది. అలాగే కుల వృత్తి చేసే వాళ్లు, చేయని వాళ్ల గురించీ అడిగారు. కల్లుగీత, చేనేత వృత్తి గిట్టుబాటు కాక చేయని వాళ్లున్నారు. వారికి సర్కార్ ఇస్తున్న వృత్తిదారుల పింఛన్లు రద్దు చేస్తారనే బెంగ పట్టుకుంది. అలాగే కౌలుదారులు సాగు చేస్తున్న భూముల వివరాలూ అడిగారు. భూ యజమానులు కౌలుదారులకు ఎలాంటి ధృవీకరణ ఇవ్వట్లేదు. అప్పుడు సర్కార్ ఇచ్చిన హామీలో కౌలుదారులకు రైతు భరోసా ఎలా ఇస్తారనే సందేహాలున్నాయి. రియల్ ఎస్టేట్, స్థిరాస్తుల వ్యాపారాల గురించీ అడిగారు. అవి సీజనల్‌గా నడిచేవి తప్ప స్థిరంగా కొనసాగవు. వాటిని ఎలా ధృవీకరిస్తారనేది స్పష్టతలేదు. ప్రభుత్వ, ప్రయివేట్ అప్పుల కాలంలో సమభావన రుణాలడిగారు. మహిళలు అప్పు తీసుకుని తిరిగి చెల్లిస్తారు. అలాంటి వాళ్ల వివరాలు బ్యాంకు వద్ద తప్ప ఎక్కడా ఉండవు. అవి సర్కార్ సేకరిస్తే మహిళలంతా ఆర్థిక లావాదేవీలు నిర్వహిస్తున్నట్టుగా భావించి వారి కుటుంబాలను రాయితీ పథకాలకు అనర్హుల్ని చేసే ప్రమాదం లేకపోలేదన్న అనుమానం ప్రజల్లో ఉంది. రాజకీయ సమాచారంలో పార్టీల ప్రస్తావనెందుకు..? ఎంపీటీసీ, సర్పంచ్‌గా చేసినా అనేక మంది కూలినాలి చేస్తున్నారు. గోప్యంగా ఉంచాల్సిన వ్యాధులెలా చెప్పాలనే డౌట్ ఉంది. ఒక్క ఇంట్లో రెండు మూడు కుటుంబాలుంటాయి. వారి వివరాల నమోదులోనూ ఇబ్బందులుంటాయి.



సర్వే కోసం పరుగులు

ఈ నెల 6 నుంచి 18 వరకు నిర్వహించే సర్వే కోసం పరుగులు పెట్టాల్సి వస్తుంది. మొదటి మూడు రోజుల్లోనే సర్వే పట్టిష్టంగా సాగనుంది. గ్రామాల నుంచి 45 శాతం మంది తాత్కాలిక వలసవెళ్లి పట్టణాల్లో ఉంటున్నారు. వాళ్లంతా ఊరికెళ్లాలి. 80 శాతం కుటుంబాల నుంచి పిల్లలు చదువుల కోసం, యువతీయువకులు ఉపాధి, ఉద్యోగం కోసం రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో ఉంటున్నారు. ఇతర రాష్ట్రాల్లో ఉన్నోళ్లంతా సొంతూరి బాట పట్టాల్సి వస్తుంది. బీఆర్ఎస్ సర్వే అప్పుడూ ఇవే తిప్పలొచ్చాయి. ఇప్పుడూ అవే తిప్పలతో ప్రజలు బెంబెలెత్తుతున్న పరిస్థితి.

వరంగల్ మాస్టర్ ప్లాన్ రెడీ

- యుద్ధప్రాతిపదికన ఎయిర్ పోర్ట్ పనులు
- 2050 నాటి జనాభా దృష్ట్యా ప్రణాళికలు : వరంగల్ అభివృద్ధి విస్తృత స్థాయి సమావేశంలో మంత్రి పొంగులేటి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వరంగల్ సిటీ మాస్టర్ ప్లాన్ సిద్ధమైందని ఆ జిల్లా ఇంచార్జి మంత్రి, రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాలశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. 2050 నాటికి ఈ నగరం జనాభాను దృష్టిలో ఉంచుకొని మాస్టర్ ప్లాన్ తుది దశకు చేరుకుందని త్వరలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మాస్టర్ ప్లాన్‌కు రూపకల్పన చేశామన్నారు. స్వల్ప మార్పులతో త్వరలో దీనికి చట్టబద్ధత కల్పిస్తామన్నారు. మంగళవారంనాడిక్కడి మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో వరంగల్, హన్మకొండ జిల్లాల అభివృద్ధి కార్యక్రమాలపై ఆయన అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఆయా జిల్లాల ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. నూతన మాస్టర్ ప్లాన్, వరంగల్ ఇన్నర్ రింగ్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్, భద్రకాళి టెంపుల్ అభివృద్ధి, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ, మెగా టెక్స్‌టైల్ పార్క్, మామునూరు ఎయిర్‌పోర్ట్, ఎకో టూరిజం తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ నగరానికి ధీటుగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఏండ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న వరంగల్ మాస్టర్ ప్లాన్‌ను తమ ప్రభుత్వం కొలిక్కి తీసుకువచ్చిందని తెలిపారు. ఇన్నర్ రింగ్‌రోడ్, ఔటర్ రింగ్‌రోడ్‌కు అవసరమైన భూసేకరణను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. 41 కిలోమీటర్ల వరంగల్ ఔటర్ రింగ్ రోడ్డును మూడు దశల్లో చేపట్టాలనీ, మొదటి దశలో 20 కిలో మీటర్లు, రెండవ దశలో 11 కిలోమీటర్లు, మూడవ దశలో 9 కిలోమీటర్లు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించినట్టు తెలిపారు. హైదరాబాద్ మినహా రాష్ట్రంలో మరెక్కడా ఎయిర్‌పోర్ట్ లేదనీ, వరంగల్ జిల్లాలో సాధ్యమైనంత త్వరగా ఎయిర్‌పోర్ట్ పనులను ప్రారంభించి, ఏడాదిలోపే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనీ, దీనికి అవసరమైన కార్యాచరణను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. 382 ఎకరాల్లో విస్తరించి ఉన్న చారిత్రాత్మక భద్రకాళి చెరువులో పూడికను తీయాలనీ, దీనికి సంబంధించిన పనులు బుధవారం నుంచే మొదలు పెట్టాలని చెప్పారు. ఈ చెరువు 40 శాతం గుర్రపుడెక్కతో నిండిపోయిందన్నారు. మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో ఏర్పాటు చేసిన కంపెనీలు తప్పనిసరిగా స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వరంగల్ నగరంలో అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనులను త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. సమావేశంలో పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య, శాసనసభ్యులు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కే నాగరాజు, నాయిని రాజేందర్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, సీఎం ప్రత్యేక కార్యదర్శి బీ అజిత్‌రెడ్డి, పురపాలకశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్, రోడ్లు, భవనాలశాఖ కార్యదర్శి హరిచందన, హన్మకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు సత్యశారద, పీ ప్రావీణ్య తదితరులు పాల్గొన్నారు.



చర్చలకు యూనియన్‌ను ఆహ్వానించకపోవడం అప్రజాస్వామికం

- గత ప్రభుత్వం కంటే మెరుగైన పాలన అంటే ఇదేనా?
- క్రచ్ కేంద్రాల ఏర్పాటును వ్యతిరేకిస్తున్నాం : జయలక్ష్మి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లతో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, ఐసీడీఎస్ అధికారులు సచివాలయంలో సోమవారం సమావేశమైనట్టు మీడియాలో వచ్చిందనీ, వారి హక్కుల కోసం పోరాడుతున్న అతిపెద్ద సంఘమైన తెలంగాణ అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ అనుబంధం)ను ఆ చర్చలకు ఆహ్వానించకపోవడం అప్రజాస్వామిక చర్య అని ఆ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి, రాష్ట్ర అధ్యక్షులు కె.సునీత, రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.కవిత అని అన్నారు. క్రచ్ కేంద్రాలను తమ యూనియన్ వ్యతిరేకిస్తున్నదని స్పష్టం చేశారు. అన్ని సంఘాలతోనూ చర్చలు జరపాలని కోరుతూ మంగళవారం హైదరాబాద్‌లో ఐసీడీఎస్ డైరెక్టర్ కాంతివెస్లీకి వినతిపత్రం అందజేశారు. అంగన్‌వాడీ రంగంలో పనిచేస్తున్న యూనియన్ల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు సరిగాదని వారి దృష్టికి తీసుకెళ్లారు. అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల సమస్యల పరిష్కారం కోసం తమ సంఘం క్రియాశీలకంగా పనిచేస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. అంగన్‌వాడీ రంగంపై చర్చలు జరపాలంటే గత ప్రభుత్వం అన్ని సంఘాలకూ రాతపూర్వక సర్క్యులర్‌ను జారీ చేసేదని తెలిపారు. సమావేశం తేదీ, సమయం, సంఘం నుంచి హాజరు కావాల్సిన ప్రతినిధుల సంఖ్యను నిర్దిష్టంగా పేర్కొనేవారని గుర్తుచేశారు. గత ప్రభుత్వం కంటే మెరుగైన పాలన అందించడం అంటే ఇదేనా అని ప్రశ్నించారు. క్రచ్ కేంద్రాలను అంగన్‌వాడీ టీచర్లు స్వాగతిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం సరిగాదనీ, ఈ నిర్ణయాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని నొక్కి చెప్పారు. క్రచ్ కేంద్రాల ఏర్పాటును తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. వాటికి సంబంధించిన విధివిధానాలను వెంటనే విడుదల చేయాలనీ, ఆ తర్వాత అన్ని యూనియన్లతో లోతైన చర్చలు జరిపిన తర్వాతనే అమలుపై ఆలోచించాలని కోరారు. ఈ కేంద్రాల్లో ఎన్జీఓల జోక్యాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రకటనలు అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల సమస్యలను పక్కదారి పట్టించడం తప్ప మరొకటి కాదని తెలిపారు.

నేటినుంచి ఒంటిపూట బడులు

- మధ్యాహ్నం ఒంటిగంట వరకే ప్రాథమిక పాఠశాలలు
- కులగణన సర్వేలో ఎస్జీటీలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే కులగణన సర్వే ప్రక్రియ బుధవారం నుంచి ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు మధ్యాహ్నం ఒంటి గంట వరకే నడుస్తాయి. మధ్యాహ్నం ఒంటిగంట తర్వాత విద్యార్థులకు బడి ఉండదు. కానీ ప్రాథమిక పాఠశాలల్లో పనిచేస్తున్న సెకండరీ గ్రేడ్ టీచర్స్ (ఎస్జీటీ)లు మాత్రం మధ్యాహ్నం నుంచి కులగణన సర్వేలో పాల్గొంటారు. ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో పనిచేసే ఎస్జీటీలకు రాష్ట్ర ప్రభుత్వం మినహాయింపు ఇచ్చింది. ఈనెల 30వ తేదీ వరకు కులగణన సర్వే జరుగుతుంది. దీంతో అప్పటి వరకు ప్రాథమిక పాఠశాలల్లో ఒంటిపూట తరగతులే జరుగుతాయి.

రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక పాఠశాలల్లో పనిచేస్తున్న 36,559 మంది సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్జీటీ), 3,414 మంది ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు (పీఎస్‌హెచ్‌ఎం), 6,256 మంది ఎంఆర్సీ సిబ్బంది, రెండు వేల మంది ప్రభుత్వ, ఎంపీపీ/జెడ్పీపీ, ఎయిడెడ్ పాఠశాలల్లోని మినిస్టీరియల్ సిబ్బంది కులగణన సర్వేలో విధులు నిర్వహిస్తారు. ఉపాధ్యాయులతో సహా 80 వేల మంది ఎంఆర్వో ఉద్యోగులు, ఎండీవో, ఎంపీవోలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ వర్కర్ల సేవలను వినియోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. మధ్యాహ్నం నుంచి చేపట్టబోయే కులగణన సర్వే పట్ల ఉపాధ్యాయ సంఘాలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. వ్యవసాయ సీజన్ కావడంతో గ్రామీణ ప్రాంతాల్లో మధ్యాహ్నం తర్వాత ప్రజలెవరూ ఇండ్లల్లో ఉండబోరని తెలిపాయి. ఇంకోవైపు వ్యవసాయ పనులకు తల్లిదండ్రులు వెళ్లడంతో పిల్లలు మధ్యాహ్నమే ఇంటికి రావడాన్ని కూడా వ్యతిరేకిస్తారన్న అభిప్రాయం వ్యక్తమైంది. ఒంటిపూట బడుల వల్ల ప్రాథమిక పాఠశాలల్లో చదివే విద్యార్థులు బోధనకు దూరమవుతారనీ, తీవ్రంగా నష్టపోతారంటూ పేర్కొన్నాయి. మధ్యాహ్నం నుంచి కులగణన సర్వే ఆచరణ సాధ్యం కాదని వివరించాయి. సెలవు రోజుల్లో, ఉదయం సర్వే చేస్తే ప్రయోజనం ఉంటుందని సూచించాయి. ఇంకోవైపు ఎస్జీటీల పట్ల వివక్ష చూపడం సరైంది కాదనీ, ఉపాధ్యాయులందరినీ భాగస్వామ్యం చేయాలని కోరాయి. పాఠశాలల పనివేళలకు అంతరాయం కలగకుండా చూడాలని సూచించాయి. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండానే సర్వేపై ముందుకు వెళ్తున్నది.

లెక్చరర్‌ను సస్పెండ్ చేశాం

- ఆర్‌జేడీ జయప్రద బాయి
- విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం బాధాకరం
- పెద్దేముల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-పెద్దేముల్



విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన లెక్చరర్ జమీల్‌ను సస్పెండ్ చేశామని ఆర్‌జేడీ జయప్రదబాయి తెలిపారు. ఇలాంటి ఘటనల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఎనిమిది మంది లెక్చరర్స్‌ను సైతం సర్వీస్ నుంచి రీమూవ్ చేసినట్టు చెప్పారు. మంగళవారం వికారాబాద్ జిల్లా పెద్దేముల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి శంకర్‌నాయక్‌తో కలిసి ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యా బోధన నిర్వహణ పట్ల లెక్చరర్స్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆమె మాట్లాడుతూ.. కాలేజీలో ఇటీవల విద్యార్థిని పట్ల లెక్చరర్స్ అసభ్యంగా ప్రవర్తించడం బాధాకరమన్నారు. ఈ ఘటనలో నిందితుడు జమీల్‌ను రిమాండ్ చేసినట్టు తెలిపారు.

కళాశాల ప్రిన్సిపాల్ నర్సింలు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, తనపై కూడా శాఖపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. కళాశాలలో ఉత్తీర్ణత శాతం పెంచాలని లెక్చరర్స్‌ను ఆదేశించారు. మూడు నెలల్లో పరీక్షలు ఉంటాయని, విద్యార్థులు పరీక్షలు రాసేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ కళాశాలలో పేద, బడుగు వర్గాల విద్యార్థుల కోసం మౌలిక వసతులు కల్పించినట్టు చెప్పారు. ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులు యూనిఫామ్ ధరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే లెక్చరర్స్‌పై చర్యలు తప్పవని హెచ్చరించారు.

వరి దిగుబడిలో తెలంగాణా రికార్డు

- 150 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడికి అవకాశం
- భారతదేశంలోనే ఇంత దిగుబడి రావడం ఇదే మొదటిసారి : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



వరి దిగుబడిలో తెలంగాణా రికార్డు నెలకొల్పనుందనీ, 150 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడికి అవకాశమున్నట్టు పౌరసరఫరాలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కతో కలిసి, తన సహచర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భారతదేశంలోనే ఇంత దిగుబడి రావడం ఇదే మొదటిసారని తెలిపారు. 10 నెలల్లో రూ. 11,537.40 కోట్ల రుణభారం తగ్గిందని చెప్పారు. కొనుగోలుకు 30 వేల కోట్లు అంచనా వేసి ఇప్పటికే కొనుగోలుకై 20 వేల కోట్ల నిధులు విడుదల చేసినట్టు వెల్లడించారు. అవసరమైతే మరిన్ని నిధుల విడుదలకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కొనుగోలులో రాజీపడేది లేదని తేల్చి చెప్పారు. 32 జిల్లాల్లో 7,572 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. జిల్లా కలెక్టర్లు ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షించాలని ఆదేశించారు. అవాంతరాలు సంభవిస్తే అధిగమించేందుకు అధికారులు తక్షణమే సన్నద్ధం కావాలనీ, ఉపేక్షిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలులో రైస్‌మిల్లర్లు సహకరించాలని కోరారు. ప్రభుత్వం-మిల్లర్లు పరస్పర అవగాహనతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. రైస్ మిల్లుల పరిశ్రమకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. సీఎంఆర్ బియ్యం మిల్లింగ్ చార్జీలను పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని గుర్తుచేశారు. సన్నాలకు 10 నుంచి 50 రూపాయలు, దొడ్డు రకానికి 10 నుండి 40 రూపాయలకు పెంచినట్టు తెలిపారు. నిబంధనల మేరకే బ్యాంక్ గ్యారెంటీ అని స్పష్టం చేశారు. 60.80 లక్షల ఎకరాలలో ప్రభుత్వం అంచనా వేస్తున్న దిగుబడిలో 91 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు ఆస్కారం ఉందని తెలిపారు. అందులో 47 లక్షల మెట్రిక్ టన్నులు సన్నాలుగా, 44 లక్షలు దొడ్డు రకం ఉంటాయని చెప్పారు. సన్నాలకు బోనస్ గా క్వింటాల్ కు రు. 500 ప్రకటించిన నేపద్యంలో రైతులు సన్నాల వైపు మొగ్గు చూపరన్నారు. తెలంగాణా బియ్యానికి బీహార్,పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో డిమాండ్ ఉందని ఆయన తెలిపారు. రెండుమూడు బయటి దేశాలు కుడా తెలంగాణా బియ్యాన్ని దిగుమతి చేసుకునేందుకు ఆసక్తి కనపరుస్తున్నాయని వెల్లడించారు.

ఉన్నత విద్యకు రోడ్‌మ్యాప్

- తాత్కాలిక, దీర్ఘకాలిక లక్ష్యాలతో రూపకల్పన
- సరసమైన ఫీజులు... అందరికీ అందుబాటులో చదువు
- సీఎస్ఆర్ నిధులతో వర్సిటీల అభివృద్ధి : ఉన్నత విద్యామండలి చైర్మెన్ బాలకిష్టారెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఉన్నత విద్యారంగానికి సంబంధించి రోడ్‌మ్యాప్‌ను తయారు చేస్తామని ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డి చెప్పారు. మంగళవారం హైదరాబాద్‌లో తనను కలిసిన విలేకర్లతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నత విద్యారంగం ఎలా ఉండాలనే దానిపై తాత్కాలిక, దీర్ఘకాలిక లక్ష్యాలతో రోడ్‌మ్యాప్‌ను రూపొందిస్తామని వివరించారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో వీసీలు, ఉన్నత విద్యామండలి అధికారుల సమావేశంలో పలు విషయాలు చర్చకు వచ్చాయన్నారు. వర్సిటీల వారీగా సమస్యలతో కూడిన ప్రాజెక్టులు, అందుకు అవసరమైన బడ్జెట్ అంచనాతో రూపొందించాలని ఆయన ఆదేశించారని చెప్పారు. నెలరోజుల్లో వీసీలతో ప్రత్యేకంగా సమావేశాన్ని నిర్వహించి వర్సిటీ వారీగా విడివిడిగా చర్చిస్తానంటూ సీఎం హామీ ఇచ్చారని అన్నారు. వీసీలు వర్సిటీల వారీగా రోడ్‌మ్యాప్ సిద్ధం చేస్తారని వివరించారు. తాము రాష్ట్రంలో ఉన్నత విద్యారంగం ఎలా ఉండాలో, భవిష్యత్తులో ఎలాంటి చర్యలు చేపట్టాలో పూర్తి వివరాలతో రోడ్‌మ్యాప్ తయారు చేస్తామని చెప్పారు. వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభంలోగా ఎలాంటి మార్పు తేవాలి, ఐదేండ్లు, పదేండ్లు ఇలా రాబోయే కాలానికి తెలంగాణ విద్యారంగ విజన్‌ను రూపొందిస్తామని వివరించారు. ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానంలో వస్తున్న మార్పులు, బోధనలో రావాల్సిన పద్ధతులు, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే విధంగా దాన్ని తయారు చేస్తామని అన్నారు. సరసమైన ఫీజులతో అందరికీ అందుబాటులో విద్యను తెస్తామని చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఇంటింటికీ సమాచారాన్ని చేరుస్తామన్నారు.

మీడియా, సోషల్ మీడియా, ఇతర మార్గాల ద్వారా విద్యార్థులందరికీ ఉన్నత విద్యలో ఉండే కోర్సులు, విద్యార్హతలు, ప్రవేశాలు వంటి వివరాలపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తామని అన్నారు. విశ్వవిద్యాలయాలు అభివృద్ధి కావాలంటే నిధులే కీలకమని చెప్పారు. నిధుల కోసం ప్రభుత్వంపైనే ఆధారపడకుండా ఇతర మార్గాలను అన్వేషించాల్సిన అవసరముందన్నారు. వర్సిటీల్లో చదివిన పూర్వ విద్యార్థులను సంప్రదించి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సబులిటీ (సీఎస్ఆర్) కింద నిధులను సమకూర్చుకోవాలని సూచించారు. త్వరలోనే వీసీలతో సమావేశాన్ని నిర్వహిస్తామని అన్నారు. డిగ్రీ, పీజీ కోర్సులకు సంబంధించి అకడమిక్ క్యాలెండర్ గురించి చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు.

ఇక గ్రామీణ బ్యాంక్‌ల విలీనం

(మొదటిపేజీ తరువాయి)

యోచించింది. ఇందుకోసం ఒకే రాష్ట్రం ఒకే గ్రామీణ బ్యాంక్ నినాదంతో కేంద్రం రోడ్ మ్యాప్‌ను రూపొందిస్తోంది. ఈ సంప్రదింపుల బాధ్యతను నాబార్డుకు అప్పగించినట్టు తెలుస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లోని చిన్న రైతులు, వ్యవసాయ కూలీలు, వ్యాపారులకు సులభంగా రుణాలివ్వడానికి ఆర్ఆర్‌బీ చట్టం-1976 కింద గ్రామీణ బ్యాంకులు ఏర్పడ్డాయి. గ్రామీణ బ్యాంకుల్లో కేంద్ర ప్రభుత్వానికి ప్రస్తుతం 50 శాతం వాటా ఉంది. మరో 35 శాతం స్పాన్సర్ బ్యాంక్‌కు, మిగితా 15 శాతం వాటా రాష్ట్ర ప్రభుత్వం కలిగి ఉంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, బీహార్, గుజరాత్, కర్నాటక, పశ్చిమ బెంగాల్ సహా 12 రాష్ట్రాల్లో ఒక్కటి కంటే ఎక్కువ గ్రామీణ బ్యాంక్‌లు సేవలందిస్తున్నాయి. కాగా తెలంగాణలో మాత్రం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఒక్కటే ఉంది.

విలీన ప్రక్రియలో భాగంగా వివిధ రాష్ట్రాల్లో ఉన్న 15 ఆర్ఆర్‌బీలు విలీనం కానున్నాయి. ఇందులో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి నాలుగు బ్యాంక్‌లు ఉన్నాయి. వీటిలో కెనరా బ్యాంక్‌కు చెందిన ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్ ఆధీనంలోని సప్తగిరి గ్రామీణ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్‌లు విలీన ప్రతిపాదనలో ఉన్నాయి. ఈ నాలుగు బ్యాంక్‌లను ఒక్కటిగా చేసి.. కెనరా బ్యాంక్‌కు కిందకు తీసుకురావాలని భావిస్తోన్నట్టు సమాచారం.

ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌కు చెందిన 3, బీహార్, గుజరాత్, జమ్మూకాశ్మీర్, కర్నాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, రాజస్థాన్‌లో రెండేసి చొప్పున గ్రామీణ బ్యాంక్‌లున్నాయి. 2004-05 నుంచి మూడు దశల్లో విలీనాలు చేపట్టడం ద్వారా 196 గ్రామీణ బ్యాంక్‌లు 43కు తగ్గించబడ్డాయి. దీంతో వాటి వ్యయాలు తగ్గుతాయని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. ఒకే రాష్ట్రం ఒక్క ఆర్ఆర్‌బీ వల్ల ఆయా బ్యాంక్‌ల పనితీరు మెరుగుపడుతుందని ఆర్థిక సేవల శాఖ అధికారి పేర్కొన్నారు. ప్రభుత్వం రూపొందించిన రోడ్‌మ్యాప్‌పై స్పాన్సర్ బ్యాంక్‌ల నుంచి అభిప్రాయాలను సేకరిస్తున్నామన్నారు.

కులం పోతేనే భారత్‌కు బలం

(మొదటిపేజీ తరువాయి)

ఆవేదన వ్యక్తం చేశారు. కుల వివక్ష వల్ల ఎంత ఇబ్బంది ఉంటుందో అర్థం చేసుకోగలనని చెప్పారు. దేశం ఆర్థికంగా ఎదగాలంటే దాన్ని నిర్మూలించాల్సిన అవసరం ఉందన్నారు. భారతదేశంలో కులవ్యవస్థ చాలా బలంగా ఉందని అన్నారు. అగ్రకులాలకు ఎప్పుడూ కుల వ్యవస్థ అనేది కనిపించదని చెప్పారు. కుల వ్యవస్థ కొంత మంది ఆత్మ విశ్వాసాన్ని దెబ్బతీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీని వల్ల యువత సైతం ముందుకు వెళ్లలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. 'దేశంలో కుల వ్యవస్థ, కుల వివక్ష ఉందని అంగీకరిద్దాం. నేను దేశాన్ని విభజించే ప్రయత్నం చేస్తున్నానని ఆరోపణలు చేస్తున్నారు. దేశం గురించి నిజం చెబితే దేశాన్ని విభజించడమా?' అని ప్రశ్నించారు. కులగణన ద్వారా దళితులు, ఓబీసీలు, ఆదివాసీలు, మహిళల సంఖ్యపై స్పష్టత వస్తుందన్నారు. కులవివక్ష, అంటరానితనం, అసమానతల వల్ల భారతదేశం వెనకబడిపోతున్నదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కులగణన ద్వారా ఎవరి దగ్గర ఎన్ని ఆర్థిక వనరులున్నాయో తెలుసుకుందామని చెప్పారు. కులగణన చేస్తామని పార్లమెంట్‌లో స్పష్టంగా చెప్పానని గుర్తు చేశారు. కులగణన తర్వాత రిజర్వేషన్ల 50శాతం పరిమితిని తీసేస్తామని స్పష్టం చేశారు. కులగణనలో ఏ ప్రశ్నలు అడగాలనేది అధికారులు నిర్ణయించకూడదని సూచించారు. ప్రజలే నిర్ణయించాలని చెప్పారు.

కులవివక్ష, కులవ్యవస్థ ఉన్నప్పుడు అసమానతలు కూడా ఎక్కువగా ఉంటాయన్నారు. కులగణన ద్వారా అన్ని కులాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. కులాల వారీగా జనాభా లెక్కిస్తే తరాలుగా నష్టపోతున్న వారికి తగిన ప్రాతినిధ్యం దొరుకుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కులగణన చేసే క్రమంలో కొన్ని పొరపాట్లు జరగవచ్చుననీ, వాటిని పరిష్కరించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, కార్పొరేషన్ చైర్మెన్లు, మేధావులు, ప్రజాసంఘాలు, కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

రూ.11.61 కోట్ల గంజాయి, డ్రగ్స్ కాల్చివేత

- ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అక్టోబర్ నెలలో రాష్ట్రంలోని 10 జిల్లాల్లో పట్టుకున్న రూ.11.61 కోట్ల విలువ గల 7,951 కేజీల గంజాయి, డ్రగ్స్‌ను దహనం చేసినట్టు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించి 703 కేసులు నమోదు చేసినట్టు పేర్కొన్నారు. అత్యధికంగా హైదరాబాద్ జిల్లాలో 206 కేసుల్లో రూ.2,15,56,240 విలువ చేసే 2,167 కేజీలు, ఆ తర్వాత సికింద్రాబాద్ ఎక్సైజ్ జ్యూరిడిక్షన్ పరిధిలో 91 కేసుల్లో రూ. 2,27,80,485 విలువ చేసే 1,923 కేజీలు, భద్రాది కొత్తగూడెం జిల్లాలో 34 కేసుల్లో రూ. 2,79,41,921 విలువ చేసే 1,664 కేజీల గంజాయి, డ్రగ్స్‌ను కాల్చేసినట్టు తెలిపారు. అత్యల్పంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 9 కేసుల్లో రూ.2,21,009 విలువ చేసే 12 కేజీల గంజాయిని దహనం చేసినట్టు పేర్కొ న్నారు.

రాష్ట్రంలోని మిగతా జిల్లాల్లో దాదాపు రూ.75 కోట్ల విలువ గల గంజాయి నిల్వలు ఉన్నాయని తెలిపారు. ఈ నెలాఖరు కల్లా నిల్వ ఉన్న గంజాయి, డ్రగ్స్‌ను డిస్పోజ్ చేయను న్నట్టు తెలిపారు. ఇందుకు సంబంధించి ఆయా జిల్లాల్లోని అబ్కారీ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు.

ఫలించిన రైతు 46 ఏండ్ల నిరీక్షణ

ప్రజావాణితో పట్టాదారు పాసుపుస్తకం

- చిన్నారెడ్డి, దివ్య చేతుల మీదుగా పాసుబుక్కు అందుకున్న రైతు
- సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన లబ్ధిదారుడు పిచ్చయ్య



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

భూమి అతనిదే. ఊరోళ్లందరికీ తెలుసు. కానీ, అధికారుల తప్పిదం వల్ల పాసుబుక్కు లేదు. దాని కోసం రైతు కొమ్మనబోయిన పిచ్చయ్య ఒకటి కాదు..రెండు కాదు కాదు..46 ఏండ్లు నిరీక్షించాడు. కనిపించిన అధికారినల్లా వేడుకున్నాడు. ఎంత తిరిగినా పట్టాబుక్కు రాదని చాలామంది నిరుత్సాహానికి గురిచేసినా ఆయన పట్టు వదల లేదు. ఈ సర్కారైనా న్యాయం చేస్తుందనే మిణు మిణుకు మంటున్న ఆశతో ప్రజావాణి తలుపులు తట్టాడు. ఆ రైతు సుదీర్ఘపోరాటంలో న్యాయ ముండటంతో ప్రజావాణి అధికారులు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. వందరోజుల్లోనే పటా ్దారు పాస్తుపుస్తకం అందేలా చూడటంలో సక్సెస్ అయ్యారు. మంగళవారం మహాత్మా జ్యోతిబాపూలే ప్రజా భవన్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జి.చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య తమ చేతుల మీదుగా తన ఇద్దరు కుమారులు నరసింహ, స్వామి యాదవ్‌లతో కలిసి రైతు పిచ్చయ్య పాసు పుస్తకం అందుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి, తనకు సహకరించిన అధికారులకు ఆ రైతు ధన్యవాదాలు తెలిపారు. నల్లగొండ జిల్లా కట్టంగూరు మండలం ఎర్రసానిగూడెం గ్రామానికి చెందిన కొమ్మన బోయిన పిచ్చయ్యకు 1978 నుంచి సర్వే నెంబర్ 215/3లో ఎకరం భూమి ఉంది. కానీ, దానికి పాసు పుస్తకం లేదు. దానికోసం పిచ్చయ్య రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసిన సీఎం ప్రజావాణి విషయం తెలుసుకున్న పిచ్చయ్య పట్టాదారు పాసు పుస్తకం కోసం గత జూలై నెలలో దరఖాస్తు చేసుకున్నారు. వంద రోజుల్లోనే భూమి పట్టాదారు పాసు పుస్తకం చేతికి అందింది అని పిచ్చయ్య ఆనందాన్ని వ్యక్తం చేశారు.

ప్రజావాణికి 1031 దరఖాస్తులు

మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 1031 దరఖాస్తులు అందాయి. మైనారిటీ వెల్ఫేర్ శాఖకు 580, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు 172, విద్యుత్ శాఖ కు 81, ప్రవాసి ప్రజావాణికి 02, ఇతర శాఖలకు 196 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ డాక్టర్ చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

ఎంపీ, ఎమ్మెల్యేలను అంగట్లో పశువుల్లా కొంటున్నారు

- సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ నారాయణ
- పాలకుర్తిలో నల్ల నరసింహులు విగ్రహావిష్కరణ
- పాల్గొన్న సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అబ్బాస్



నవతెలంగాణ-పాలకుర్తి

ప్రజా సమస్యలను గాలికి వదిలిన గత, నేటి పాలకులు.. ఎంపీ, ఎమ్మెల్యేలను అంగట్లో పశువుల్లా కొనుగోలు చేస్తున్నారని, వీటిని ప్రజలు గమనిస్తున్నారని తిరుగుబాటు చేసే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. నల్ల నరసింహులు పోరాట స్ఫూర్తితో ఉద్యమాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ పోరాట యోధులు నల్ల నరసింహులు వర్ధంతి సందర్భంగా మంగళవారం పాలకుర్తిలో ఆయన విగ్రహాన్ని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ అబ్బాస్, నల్ల నరసింహులు కుమార్తె చింతకింది అరుణ, పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజ్‌కుమార్‌తో కలిసి ఆయన ఆవిష్కరించారు. అనంతరం విగ్రహ కమిటీ అధ్యక్షులు మాచర్ల సారయ్య అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో నారాయణ మాట్లాడారు. భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం ప్రజలను సమీకరించి వీరోచితంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో నల్ల నరసింహులు పాత్ర మరువలేనిదని అన్నారు.

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూసంస్కరణలకు స్ఫూర్తినిచ్చిందని తెలిపారు. దున్నేవాడిదే భూమి కమ్యూనిస్టుల నినాదమని అన్నారు. పాలకుర్తి గడ్డ వీరులకు పుట్టినిల్లు అని, ఈ ప్రాంతంలో జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రపంచ చరిత్ర పుటలో ్కెక్కిందని అన్నారు. భూ సంస్కరణలను స్ఫూర్తిగా తీసుకొని భూదానోద్యమం చేపట్టారని గుర్తు చేశారు. నేడు 'ఒకే దేశం ఒకే ఓటు' అంటున్న బీజేపీ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇది ఎలా సాధ్యమ వుతుందని ప్రశ్నించారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అబ్బాస్ మాట్లాడుతూ.. 10లక్షల ఎకరాల భూ పంపిణీలో నల్ల నరసిం హులు ప్రధాన భూమిక పోషించారని కొనియా డారు. సాయుధ పోరాటంతో సంబంధం లేని బీజేపీ.. సాయుధ పోరాటాన్ని, వీరుల చరిత్రను వక్రీకరిస్తూ అభాసుపాలు చేస్తోందని విమర్శిం చారు. రాబోయే రోజుల్లో బీజేపీని భూస్థాపితం చేయడం ఖాయమని అన్నారు. భూ సమస్య తోపాటు నిరుద్యోగ సమస్య, మహిళలపై దాడులు, ప్రజా సమస్యల పరిష్కారానికి నల్ల నర్సింహులు పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు వీర మోహన్, పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజ్‌కుమార్, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, చింతకింది అరుణ, సోమా సత్యం, విగ్రహ కమిటీ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరోసారి గెలిపించాలి

- ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఆయన అలుపెరగని కృషి : టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య



నవతెలంగాణ-మంగపేట

ఉపాధ్యాయ సమస్యలతో పాటు విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో అలుపెరుగని కృషిచేసిన అలుగుబెల్లి నర్సిరెడ్డిని రాబోయే వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మరోసారి గెలిపించుకోవాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య పిలుపునిచ్చారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా మంగళవారం ములుగు జిల్లా మంగపేట మండలం రాజుపేట, తిమ్మంపేట, కమలాపురం జెడ్పీ పాఠశాలలతో పాటు బ్రాహ్మణపల్లి, చుంచుపల్లి, కోమటిపల్లి ఆశ్రమ పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలను టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డి.. నిత్యం ఉపాధ్యాయ సమస్యలపై పోరాటం చేశారని, మండలిలో ఉపాధ్యాయ సమస్యలను లేవనెత్తి ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపారని తెలిపారు.

317 జీవోపై సబ్ కమిటీ ఇచ్చిన రిపోర్టును వెంటనే విడుదల చేసి బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. కన్వెర్టెడ్ ఆశ్రమ ఉన్నత పాఠశాలకు పోస్టులు మంజూరు చేయాలని, పెండింగ్ డీఏలు విడుదల చేయాలని, ట్రెజరీల్లో ఆమోదం పొంది పెండింగ్‌లో ఉన్న బిల్లుల్ని క్లియర్ చేయాలని కోరారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు కనీసవేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గొప్ప సమ్మారావు, ములుగు జిల్లా అధ్యక్షులు పోడెం సమ్మయ్య, జిల్లా కోశాధికారి ములుకాల వెంకటస్వామి, జిల్లా కార్యదర్శి కొండ చెంచయ్య, మంగపేట మండల అధ్యక్షకార్యదర్శులు గుండం పురుషోత్తం, జాటోతు సురేష్, ఉపాధ్యాయులు గడ్డి శ్రీనివాస్, గడ్డం శ్రీనివాస్, అల్లెం శ్రీనివాస్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

8న సీఎం పర్యటనకు సన్నాహాలు

- యాదాద్రిలో పుట్టిన రోజు వేడుకలు చేసుకోనున్న రేవంత్ రెడ్డి
- అదే రోజు వలిగొండలో మూసీ భరోసా ప్రజాచైతన్య యాత్ర ప్రారంభం
- మూసీ పరివాహకంలో ఎంపీ, ఎమ్మెల్యేలు, అధికార యంత్రాంగం పరిశీలన

నవతెలంగాణ - నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కాంగ్రెస్ ప్రభుత్వంలో తొలి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఈనెల 8న యాదాద్రి లక్ష్మీనర్సింహస్వామిని దర్శించుకోనున్నారు. అక్కడే కుటుంబ సమేతంగా వేడుకలు జరుపుకునేందుకు నిర్ణయించుకున్నారు. అదే రోజు వలిగొండ మండలం సంఘం గ్రామంలో మూసీ భరోసా ప్రజా చైతన్య యాత్రను ప్రారంభించి సీఎం రెండు కిలోమీటర్ల పాదయాత్ర చేయనున్నారు. అందుకు సంబంధించి కాంగ్రెస్ ఎంపీ, ఎమ్మెల్యేలు, అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. మంగళవారం యాదాద్రితోపాటు మూసీ పరివాహక ప్రాంతాల్లో వారు పర్యటించారు. ముఖ్యమంత్రిగా 10 నెలలు పూర్తి చేసుకున్న రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఇలాకాలో ఉన్న యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జరుపుకునేందుకు నిర్ణయించుకోవడం చర్చనీయాం శంగా మారింది. సీఎం కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అనంతరం ఆలయ గోప ురానికి సంబంధించిన బంగారు తాపడం పనులను పరిశీలిస్తారు అని అధికారులు పేర్కొన్నారు.

మూసీ భరోసా ప్రజా చైతన్య యాత్ర

కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీ పునరుజ్జీవన కార్యక్రమాన్ని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యమంత్రి పుట్టిన రోజు సందర్భంగా వలిగొండ మండలం సంఘం గ్రామంలో ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి ఏర్పాటు చేసిన మూసీ పునరుజ్జీవ చైతన్య యాత్రకు మరింత బలం చేకూరుస్తూ సీఎం రెండు కిలోమీటర్ల మేర పాదయాత్ర చేసి మూసీ భరోసా ప్రజా చైతన్య యాత్రగా మలిచేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. హైదరాబాద్‌లో మూసీని 23 కిలోమీటర్లు ప్రక్షాళన చేసే క్రమంలో పరివాహక ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించేందుకు చైతన్య యాత్రలు నిర్వహించనున్నారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో సీఎం పాదయాత్ర చేయడంతోపాటు రైతులతో ముఖాముఖి మాట్లాడనున్నారు. తాము కచ్చితంగా మూసీ పునర్జీవం చేసి తీరుతామని సంకేతం ఇచ్చేందుకు ఈ పాదయాత్ర ఉన్నట్టు తెలుస్తుంది. ముఖ్యమంత్రి మూసీ చైతన్య యాత్రలో పాల్గొనడం వల్ల రైతుల్లో, కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతుందని ఆ పార్టీ నేతలు పేర్కొంటున్నాయి.

ఏర్పాట్లు ముమ్మరం

ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అత్యంత వైభవంగా జరిపే విధంగా కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ అనుచరులు ఇప్పటికే ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసుకొని సన్నాహాలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసే దిశగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మిర్యాలగూడ ఎమ్మెల్యే భత్తుల లక్ష్మారెడ్డి, భువనగిరి కలెక్టర్ హనుమంతరావు, డీసీపీ రాజేష్ చంద్ర, కాంగ్రెస్ నాయకులు మంగళవారం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని, వలిగొండ మండలంలో పాదయాత్ర చేసే సంగం గ్రామాన్ని, మూసీ పరివాహక ప్రాంతాన్ని పరిశీలించారు. జన్మదిన వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించడంతోపాటు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని జాగ్రత్తలూ తీసుకుంటున్నారు.

ధాన్యం అమ్మకాలపై అనుమానాలొద్దు

- రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు
- కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి : రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి, కమిషనర్ డిఎస్.చౌహాన్
- ఆర్జాలబావి వద్ద కొనుగోలు కేంద్రం తనిఖీ



నవతెలంగాణ -నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ధాన్యం కొనుగోళ్లపై ఎలాంటి అనుమానాలూ వద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యాన్ని తీసుకురావాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి, కమిషనర్ డిఎస్.చౌహాన్ అన్నారు. దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని, తాలు, తరుగు, తేమ వంటివి లేకుండా తెస్తే తక్షణమే కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేయడమే కాకుండా మూడు, నాలుగు రోజుల్లో డబ్బులు సైతం జమ చేస్తామని భరోసా ఇచ్చారు. నల్లగొండ జిల్లా ఆర్జాలబావి వద్ద ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. ఎన్ని రోజుల కిందట ధాన్యం తెచ్చారు? ఎంత తెచ్చారు? తేమ శాతం ఎలా ఉందని అడగడమే కాకుండా తనిఖీ చేశారు.

అనంతరం మీడియా ప్రతినిధులతో కమిషనర్ మాట్లాడుతూ.. ఈ సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా 143 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఇందులో 80 లక్షల మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం రానుందని, తెలంగాణ సన్నధాన్యానికి ఇంటర్నేషనల్ మార్కెట్ ఉందని, తెలంగాణ బియ్యానికి ఒక బ్రాండ్ తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి పౌరుడూ, ముఖ్యంగా రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికీ రాష్ట్ర ప్రభుత్వం సన్నధాన్యాన్ని సరఫరా చేయాలని నిర్ణయించిందన్నారు. ఇందులో భాగంగానే సన్న రకాలపై రూ. 500 బోనస్ ఇస్తున్నామని చెప్పారు. ఇందుకోసం అధికారులు, సెంటర్ల ఇన్‌చార్జీలు అంకితభావంతో పనిచేస్తున్నారని, మిల్లర్లు, రైతులు సహకరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విధానం విజయవంత మైనప్పుడే రైతులు, ప్రజలు, మిల్లర్లు అందరూ సంతోషపడతారని అన్నారు. రాష్ట్రంలో పండించిన సన్న రకం ధాన్యాన్ని రాష్ట్ర అవసరాలకు ఉపయోగిస్తామని, మొత్తం 36 లక్షల టన్నుల సన్న ధాన్యం రాష్ట్ర ప్రజలకు అవసరమని చెప్పారు. 80 లక్షల మెట్రిక్ టన్నుల సన్నాల దిగుబడిలో కనీసం 50 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు కేంద్రాలకు వచ్చినా రాష్ట్ర అవసరాలు తీరుతాయని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ధాన్యం సేకరణ వేగవంతంగా జరుగుతున్నదని, రైతులకు చెల్లింపులు సైతం వెంటనే చేస్తున్నామని, అందువల్ల రైతులు దళారీల మాటలు నమ్మి ప్రయివేటు వ్యక్తులకు ధాన్యం అమ్ముకొని మోసపోవద్దని సూచించారు.

నల్లగొండ జిల్లాలో మొత్తం 340 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్టు చెప్పారు. అందులో 80 సన్న రకం ధాన్యం కోసం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఇప్పటివరకు 15,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఖరీదు చేశామన్నారు. ఈ నెలలోనే ఎక్కువగా ధాన్యం వస్తుందని, రైతులకు ఏవైనా సందేహాలు, అనుమానాలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయొచ్చని సూచించారు. ఎక్కడైనా తూకంలో కొనుగోలు కేంద్రం నిర్వాహకులు మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ సెక్రటరీ అనిత రామచంద్రన్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల డిఎం హరీష్, ఆర్‌డిఓ రెడ్డి, డీసీఓ పత్య నాయక్, పీఏసీఎస్ అధ్యక్షులు నాగరత్నం రాజు తదితరులు ఉన్నారు.

మెరుగైన వైద్య చికిత్సను అందించండి

- నిమ్స్ డైరెక్టర్‌కు మంత్రి దామోదర ఆదేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చేరిన కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థినులకు మెరుగైన వైద్య చికిత్సను అందించాలని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్పను ఆదేశించారు. విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిపై మంత్రి టెలిఫోన్‌లో నిమ్స్ డైరెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆ విద్యార్థినులకు ఉచితంగా మెరుగైన చికిత్సను అందించాలని ఆదేశించారు.

కాలుష్య నియంత్రణకు కార్యాచరణ ప్రణాళిక

- పీసీబీ సమీక్ష

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో కాలుష్య నియంత్రణకు, నిరంతర పర్యవేక్షణకు వీలుగా అనువైన కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నట్టు తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) తెలిపింది. పీసీబీ సభ్య కార్యదర్శి రవి గుగులోతు అధ్యక్షతన మంగళవారం హైదరాబాద్‌లో ఇదే అంశంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని ఆయా ప్రాంతాల్లో వాయు నాణ్యతపై చర్చించారు. రాష్ట్రంలో ప్రధానంగా నాలుగు ప్రాంతాల్లో నాణ్యత పరిస్థితి మరీ దారుణంగా ఉందనీ, పటానుచెరు, తాండూరు, పరిగి, నల్లగొండ జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ఈ పరిస్థితి ఉందని అధికారులు తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్న ప్రణాళికలను అధ్యయనం చేస్తున్నట్టు తెలిపారు.

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించండి

- సమాచార శాఖ స్పెషల్ కమిషనర్‌కు ఫెడరేషన్ విజ్ఞప్తి



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

నూతనంగా బాధ్యతలు చేపట్టిన సమాచార, పౌరసంబంధాల శాఖ నూతన స్పెషల్ కమిషనర్ డాక్టర్ ఎస్. హరీశ్‌ను మంగళవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకత్వం కలిసింది. ఈ సందర్భంగా పూలబొకే ఇచ్చి శుభా కాంక్షలు తెలియజేసింది. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య, ఉపాధ్యక్షుడు పులిపలుపుల ఆనందం, కార్యదర్శులు ఎస్ కే సలీమా, కొప్పు నిరంజన్, నాయకులు వనపర్తి సాగర్ తదితరులు కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యలపై స్పెషల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పలు సమస్యలపై దాదాపు అరగంట పాటు చర్చించారు. ముఖ్యంగా జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్య నలభై ఏండ్లుగా పెండింగ్‌లో ఉందన్నారు. జేఎన్‌జే సొసైటీకి జూబ్లీహిల్స్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ, డెక్కన్ సొసైటీ, తెలంగాణ సొసైటీ తదితర సొసైటీలలో సభ్యులుగా ఉన్న జర్నలిస్టులతో పాటు ఏ సొసైటీలో లేని అర్హులైన జర్నలిస్టులకు కూడా ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఫెడరేషన్ నాయకులు కోరారు. అలాగే జర్నలిస్టులకు ప్రభుత్వం హెల్త్ కార్డులు ఇచ్చినప్పటికీ ప్రయివేటు ఆస్పత్రుల్లో పనిచేయడం లేదన్నారు. చిన్న పత్రికలకు సంబంధిం చిన సమస్యలు చాలా ఉన్నాయనీ, ఆ సమస్యలు పరిష్కరించి

వాటిని ఆదుకోవాలని సూచించారు. నూతనంగా అక్రిడిటేషన్ల నిబంధనల రూపొందించే కమిటీలో జీవో 239 ద్వారా గుర్తించిన సంఘా లకు ప్రాతినిధ్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మీడియా అకాడమీ చైర్మెన్ అనుసరిస్తున్న ఏకపక్ష ధోరణిని ఖండించారు. దీనికి స్పందనగా స్పెషల్ కమిషనర్ హరీశ్ మాట్లాడుతూ సాధ్యమైనంత త్వరగా వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్

బుధవారం | నవంబర్ 06, 2024 | www.navatelangana.com

కరాటేలో బంగారు పతకాన్ని సాధించిన భోలక్‌పూర్ వాసి



నవతెలంగాణ-ముషీరాబాద్

ఉస్మానియా యూనివర్సిటీ ఇంటర్ కాలేజ్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలో ముషీరాబాద్ నియోజకవర్గం భోలక్‌పూర్‌కు చెందిన మహ్మద్ అలీ ఉద్దీన్ షహబాజ్ బంగారు పతాకాన్ని సాధించాడు. ఈ పతాకాన్ని మహ్మద్ అలీ ఉద్దీన్ షహబాజ్‌కు ఉస్మానియా యూనివర్శిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ రాజేష్‌కుమార్ చేతుల మీదుగా అందచేశారు. మహ్మద్ అలీ ఉద్దీన్ షహబాజ్ గతంలో జరిగిన అనేక కరాటే పోటీల్లో బంగారు పతాకాలను సాధించాడు. మరొకసారి బంగారు పతాకాన్ని సాధించినం దుకు గాను భోలక్‌పూర్ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

విధుల్లో నిర్లక్ష్యం చేయొద్దు

- ఫలక్‌నుమా డిప్యూటీ కమిషనర్ అరుణ కుమారి



నవతెలంగాణ-ధూల్‌పేట్

విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేయకూడదని ఫలక్ నుమా సర్కిల్ 10 డిప్యూటీ కమిషనర్ అరుణ కుమారి అన్నారు. జీహెచ్ఎంసీ చార్మినార్‌జోన్ ఫలక్‌నుమా సర్కిల్ కార్యాలయంలో మంగళవారం ఎన్యూమరేటర్‌కు స్టేషనరీ కిట్ మెటీరియల్‌ను ఆమె సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించాలన్నారు. సిబ్బంది కిట్టును వాడుకుంటూ విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గం బోలక్‌పూర్ డివిజన్‌కు చెందిన 9 మంది లబ్ధిదారులకు రూ.3,70,000ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గాంధీనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు వై శ్రీనివాస్, మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, మున్వర్ చాంద్, మహమ్మద్, అలీ, మక్బుల్, చాంద్ భాషా, ప్రవీణ్ రాజ్, అస్లాం, గోవిందరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పంచదాయ వృత్తులు చేస్తున్న విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మలను ఒకే కులస్తులుగా పరిగణించాలి

- విశ్వబ్రహ్మణ, విశ్వకర్మ సంఘం అధ్యక్షులు వేములవాడ మదన్మోహన్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

రాష్ట్రంలో నేటి నుంచి చేపడుతున్న బీసీ కులగణనలో కమ్మరం, వడ్రంగం, కంచరి, శిల్పం, స్వర్ణకారం, కంచరి, శిల్పం, స్వర్ణకార వృత్తులు చేస్తున్న తమ సంఘీయులను విడివిడి కులాలుగా పరిగణించకుండా పంచదాయ వృత్తులు చేస్తున్న విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మలను ఒకే కులస్తులుగా పరిగణించి, బీసీ కుల గణనలో ఎన్యుమరేట్ చేసే విధంగా తగు మార్గదర్శకాలు విడుదల చేయాలని బీసీ ప్రత్యేక (డెడికేటెడ్) కమిషన్ చైర్మెన్ బూసాని వెంకటేశ్వరరావుకు తెలంగాణ విశ్వబ్రహ్మణ, విశ్వకర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేములవాడ మదన్మోహన్, గౌరవ అధ్యక్షులు లాలుకోట వెంకటాచారిలు విజ్ఞప్తి చేశారు. బీసీ కులగణనలో పాల్గొనే ఎన్యుమరేటర్లకు, సూపర్ వైజర్లకు తగిన మార్గదర్శకాలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ కమ్మరం, వడ్రంగం, కంచరి, శిల్పం, స్వర్ణకార సాంప్రదాయ వృత్తులను చేస్తున్న వారందరు విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మలేనన్నారు. విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘీయులను గతంలో జరిగిన జనాభా గణనలో వృత్తులనే కులాలుగా భావించి ఎన్యుమరేషన్ జరిగిందన్నారు. ఈ సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమా చారి, కోశాధికారి రాగిఫణి రవీంద్రా చారి, గ్రేటర్ అధ్యక్షులు నాగారం భాస్కర్ చారి తదితరులు పాల్గొన్నారు.

కుల గణనకు సమ్మతి..



నవతెలంగాణ-ధూల్‌పేట్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కులగణన కార్యక్ర మాన్ని అభినందిస్తూ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, తదితర ప్రజాప్రతినిధు లతో పాటు కుల సంఘాల మేధావులతో బోయిన్ పల్లిలోని గాంధీయన్ ఐడియాలజీ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి బయలుదేరి పాల్గొన్న కార్వాన్ డివిజన్ ప్రెసిడెంట్ జగన్ గౌడ్, అదర్శ మౌర్య, ప్రవీణ్ చారీ, సుధాకర్, గిరి, సంతోష్ తదితరులు నాయకులు..

అనాధ పిల్లలకు మంచి విద్య, భవిష్యత్తు అందించడమే లక్ష్యంగా పనిచేయాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- 50 సీసీఐలకు కొత్త లైసెన్స్ పంపిణీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

తల్లిదండ్రులు కోల్పోయిన అనాధ పిల్లలను చైల్డ్ కేర్ సంస్థలు పేరెంట్స్‌గా మారి వారి బాగోగులు చూడడం అభినందనీయమని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో నిర్వహించిన ఐసీపీఎస్, చైల్డ్ కేర్ సంస్థలకు లైసెన్స్ రెన్యువల్ జారీ సమావేశంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూట్‌లో ఉన్న అనాధ పిల్లలకు విద్య, మంచి భవిష్యత్తు అందించేందుకు లక్ష్యం నిర్దేశించుకోవాలని, ప్రతి శుక్రవారం పిల్లల దత్తత కార్యక్రమం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కొత్త భవనాలు, మరమ్మతులు, స్థలం, వేకెన్సీ నివేదికను పంపాలని సూచించారు. పిల్లల పట్ల ఆప్యాయత, ప్రేమ కనబర్చాలని, పిల్లల బాల్యం ఆనందంగా గడిచేలా వారి బాగోగులు చూడాలన్నారు. అనంతరం జిల్లాలోని 50 చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్‌లకు కొత్త లైసెన్స్‌లను కలెక్టర్ అందించారు. తల్లిదండ్రులు కోల్పోయిన పిల్లలకు మీరే తల్లిదండ్రులై వారి బాగోగులు చూస్తున్నందుకు అభినందించారు. చైల్డ్ కేర్ సంస్థలు ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించకుండా నడపాలని సూచించారు. ఏమైనా లోటుపాట్లు ఉంటే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. సీసీఐలు చట్ట ప్రకారం నడపాలని ఆదేశించారు. పిల్లల బాల్యం ఆనందంగా, సాఫీగా ఉండేలా చూడాలని, హైదరాబాద్‌ను ఆదర్శ జిల్లాగా నిలపాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమాధికారి అక్కేశ్వర రావు, డీసీపీవోలు, చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూట్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్ షిప్ బకాయిలు విడుదల చేయాలి

- ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొల్లూరు వెంకటేష్



నవతెలంగాణ-ముషీరాబాద్

పెండింగ్ స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొల్లూరు వెంకటేష్ డిమాండ్ చేశారు. మంగళవారం విద్యానగర్‌లోని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొల్లూరు వెంకటేష్ హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేద వర్గాల విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన సుమారు రూ.7500 కోట్ల బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలి పారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం వారి సంక్షేమం పట్ల నిర్లక్ష్యాన్ని చేస్తూ, ఈ విద్యారంగ అభివృద్ధికి నిధులు కేటా యిం చడంలో ప్రస్తుత ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తుంద న్నారు. గత ప్రభుత్వం విద్యా రంగాన్ని పట్టించుకో కుండా తీవ్ర నిర్లక్ష్యం చేసిందని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బ్రహ్మ రథం పడుతానని గొప్పలు చెప్పిన సీఎం పెండింగ్ ఫీజు బకాయిలపై మాట నిలుపుకోవాలని మాట మార్చడం సరియైన వైఖరి కాదన్నారు. ఇప్ప టికైనా పెండింగ్ స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్, బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమ ంలో ఎంఎస్ఎఫ్ టీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వరిగడ్డి చందు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుమ్మడేళ్లి తిరుమలేశు, రాష్ట్ర యూనివర్సిటీల కో ఆర్డినేటర్ జీవన్, ఓయూ అధ్యక్షు లు నాగరాజు, జిల్లా అధ్యక్షులు కె.సురేష్, మనీ, పనీందర్, భాను, ప్రవీణ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

'నివాస స్థలం ఉండటం జీవించే హక్కులో భాగం'

- మానవ హక్కుల కమిషన్ మాజీ చైర్మెన్, జస్టిస్ చంద్రయ్య



నవతెలంగాణ-హిమాయత్ నగర్

నివాస స్థలం ఉండటం జీవించే హక్కులో భాగమని, దున్నేవాడికి భూమి నినాదం ద్వారానే హక్కు లు వచ్చాయని మానవ హక్కుల కమిషన్ మాజీ చైర్మెన్, జస్టిస్ చంద్రయ్య అన్నారు. భూదాన్ భూములను పేదలకు పంచాలని, అన్యాక్రాంతమైన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలనే డిమాండ్‌తో సీపీఐ హైదరాబాద్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో మంగళవారం హిమాయత్ నగర్‌లోని ఎస్.సత్యనారాయణరెడ్డి భవన్ లో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కమతం యాదగిరి అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జస్టిస్ చంద్రయ్య మాట్లాడుతూ అనేక పోరాటాల ద్వారా భారత రాజ్యాంగంలో పౌరులకు ఉండటానికి ఇల్లు, తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్టతో పాటు స్వేచ్ఛ, సమానత్వం, రక్షణ పొందే హక్కులు కల్పించబడ్డాయని గుర్తు చేశారు. తెలంగాణలో భూస్వా మ్యానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో దున్నేవాడికి భూమి అనే నినాదం అనేక చట్టాలకు రూపకల్పన చేసిందన్నారు. నేడు భూదాన్ భూములు అక్రమంగా అన్యాక్రాం తంకాబడ్డా యని, ప్రభుత్వ అధికారుల కనుసన్నహాల్లో కబ్జాదారులు తప్పుడు పత్రాల ద్వారా భూములను తమ వశం చేసుకున్నారని, వాటిపై సమగ్రమైన విచారణ జరిపి అర్హులైన పేదలందరికీ ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. ప్రభుత్వాలు ఇవ్వని పక్షంలో వామపక్ష పార్టీ లు ప్రజా పోరాటాలకు రూపకల్పన చేసి పేదవాళ్ల పక్షాన నిలబడాలని పిలుపునిచ్చారు. అనంతరం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈ.టి.నరసింహ మాట్లాడుతూ పేద ప్రజలకు నివసించడానికి ఇల్లు, వ్యవసాయం చేసుకోవడానికి భూములు ఇవ్వాలనే ఉద్దేశంతో సర్వ సేవా సంఘం ఏర్పాటు అయిందని గుర్తు చేశారు. రిటైర్డ్ డీఎం హెచ్ఓ డాక్టర్ ఆవులప్ప మాట్లాడుతూ ఆచార్య వినోబా భావేతో కలిసి ఉద్యమంలో పాల్గొనడం చాలా సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఐఏఎల్ జాతీయ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్ మాట్లాడుతూ భూ పోరాటాన్ని జాతీయ ఏజెండాగా మార్చింది కమ్యూనిస్టు పార్టీయేనని, పార్టీ నాయకత్వాన కొనసాగుతున్న భూ పోరాటాన్ని నిర్వీర్యం చేయడానికి భూదాన్ ఉద్యమం వచ్చిందన్నారు. ప్రొఫెసర్ వినాయక్ రెడ్డి, సర్వ సేవా సంఘం జాతీయ కో-ఆర్డినేటర్ కృష్ణ ప్రసాద్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్ర చారి, శ్రామిక మహిళా ఫోరం రాష్ట్ర కన్వీనర్ పి.ప్రేమ్ పావని, ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నరసింహ, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి మారుపాక అనిల్, సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చందు నాయక్, డాక్టర్ చంద్రకాంత్, తెలంగాణ జన సమితి నాయకులు ధారాసత్యం మాట్లాడారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్, జిల్లా కార్యవర్గ సభ్యులు నేర్లకంటి శ్రీకాంత్, కాంపల్లి శ్రీనివాస్, ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి శేఖర్ రెడ్డి, కౌన్సిల్ సభ్యులు చెట్టుకింది శ్రీనివాస్, కొమరెల్లి బాబు, సక్రిబా యి, మహమూద్, దశరథ్, గ్యార నరేష్, చైతన్య, ఇమ్రాన్, కళ్యాణ్, అనిల్, గణేష్, కాశయ్య, కానుగుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కులగణన వల్ల కొన్ని వర్గాలకు తీవ్రమైన అన్యాయం



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

బ్రాహ్మణ సామాజిక వర్గానికి ప్రత్యేక మైనార్టీ హోదా కల్పించాలని, బ్రాహ్మణులను మైనార్టీలుగా గుర్తించాలని పలు బ్రాహ్మణ సంఘాల నేతలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ను డిమాండ్ చేశారు. మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పలు బ్రాహ్మణ సంఘాల నేతలు గిరి ప్రసాద్ శర్మ, ఎం.వెంకటరమణ శర్మ, చింతపల్లి మంగళపతిరావు, మురు కుంట్ల రాజేశ్వర శర్మ, ఉప్పల బాలసుబ్రమణ్యం, దర్శనం శర్మ, బోర్పట్ల హను మంతాచార్య, వీఎస్ఆర్.మూర్తి, మల్లాది చంద్రమౌళి, పి.భీమ్ సేన్ మూర్తి, సత్యనారాయణ మూర్తి తదితరులు మాట్లాడుతూ కులగణన చేసే సందర్భంలో కులాలను విభజించి వివరాలు సేకరించే పద్ధతి సరికాదన్నారు. కుల గణన వల్ల కొన్ని వర్గాలకు తీవ్రమైన అన్యాయం జరిగే అవ కాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అగ్రకులాల జాబితాలో ఉండి కడు పేదరికంతో మగ్గుతున్న బ్రాహ్మణ, వైశ్య ఇతర కులాలకు అన్యాయం జరగడం కాకుండా కులా ల మధ్య విబేధాలు మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. రాజ్యాంగంలో ఎక్కడ ఉపకు లాల ప్రస్తావన లేదని, ప్రభుత్వం ఈ సర్వేను ఆపేసి ముందు ప్రజల అభిప్రాయాలు తీసుకుని తర్వాత కమిషన్‌ను నియమిస్తే బాగుంటుందన్నారు. కులగణన చేసేందుకు ప్రజల అభిప్రాయ సేకరణకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గత ప్రభుత్వం దళిత బంధు పెట్టి నేడు ఆ ప్రభుత్వమే లేకుండా పోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మరో కులానికి పెద్ద పీట వేసి ప్రజల్లో చులకన కావొద్దని సూచించారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వే షన్లను సక్రమంగా అమలు చేయా లని వారు డిమాండ్ చేశారు.

డీపీఎంఆర్ క్యాంప్ ప్రారంభం

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

డీపీఎంఆర్ వైకల్యం నివారణ (వైద్య పునరావాసం ఫిజికల్ మెడిసిన్ పునరావాసంలో డిప్లొమా) చికిత్స, పునర్నిర్మాణ శస్త్రచికిత్స, కుష్టు వ్యాధి నివారణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ రవీందర్ నాయక్, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జాన్ బాబు, డీఎల్ఓ విజయ నిర్మల, హైదరాబాద్ జిల్లా డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటి, పానీపూర క్లస్టర్ ఎస్పిహెచ్ఓ డా.శశి కళ, లెప్రసీ డిప్యూటీ డీపీఎం ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, పురానాపూల్ మెడికల్ ఆఫీసర్ డా. బుష్రా అంజుమ్, తదితరులున్నారు.

'ఛత్ పూజ' పండుగను ఘనంగా నిర్వహిస్తాం



- జన్ సేవా సంఘ్ సోషల్ ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి రాజీవ్ రంజన్ చౌబె

నవతెలంగాణ-హిమాయత్ నగర్

భక్తుల కోర్కెలు నెరవేర్చే ఉత్తర, మధ్య భారతదేశంలోని ప్రధాన పండుగ అయిన 'ఛత్ పూజ' సూర్య భగవానుడికి చేసే ఆరాధన పూజను నగరంలో తెలంగాణ ప్రభుత్వం సహాయంతో అన్ని ఏర్పాట్లు చేసి ఘనంగా నిర్వహించను న్నట్లు జన్ సేవా సంఘ్ సోషల్ ఆర్గనైజేషన్ ప్రధాన కార్య దర్శి రాజీవ్ రంజన్ చౌబె తెలిపారు. మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జన్ సేవా సంఘ్ సోషల్ ఆర్గనైజేషన్ కోశాధికారి బినీత్ సింగ్ తో కలిసి ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర జైళ్ల శాఖ మాజీ డీజీ వి.కె.సింగ్ (ఐపీఎస్) మార్గదర్శకత్వంలో నడుస్తున్న జన్ సేవా సంఘ్ తెలంగాణ సాంస్కృతిక అభివృద్ధికి గొప్ప సహాయకారిగా ఉందన్నారు. 'ఛత్ పండుగ' కార్యక్రమాలలో భాగంగా 7న సాయంత్రం, 8న ఉదయం సూర్య భగవానుడికి నదీ, సరస్సులు, నీటి వనరుల ఒడ్డున ప్రార్థనలు చేయడానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, ప్రెస్, వ్యాపారవేత్తలు, ప్రముఖ నిపుణులను ఛత్ ఘాట్ల వద్ద ప్రార్థనలు చేసేందుకు ఆహ్వానించామని తెలిపారు. ఈ 4 రోజుల పండుగ మొదటి రోజు 5న నహై-ఖాయ్ (స్నా నం చేయడం, తినడం), రెండవ రోజు 6న ఖర్నా (ఉప వాసం, చిన్న సారి ఆహారం), మూడవ రోజు 7న సంధ్యా అర్ఘ్య (సాయంత్రం ప్రార్థనలు), 4వ రోజు 8న ఉషా అర్ఘ్య (ఉదయం ప్రార్థనల సమర్పణ) ఉంటుందన్నారు. నగరంలో 28 ఘాట్‌లలో ఈ పూజ నిర్వహించబడుతుందన్నారు. ఏర్పాట్లకు సహకరించిన ప్రభుత్వానికి, చీఫ్ సెక్రటరికి, డీజీపీకి, పోలీస్ కమిషనర్లకు, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ కమిషనర్, ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, వేలాది మంది సంఘ్ వాలంటీర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో సంఘ్ ఉపాధ్యక్షులు గోవింద్ తివారి, శ్రీకరణ్ శాస్త్రి, ఎల్.ఎం.చౌదరి, జోనల్ అధ్యక్షులు రాధే శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

'ఇండియా గేమ్ డెవలపర్ కాన్ఫరెన్స్'

- 13, 15న హెచ్ఐసీసీలో 3 రోజుల కాన్ఫరెన్స్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఇండియా గేమ్ డెవలపర్ కాన్ఫరెన్స్ (ఐడీజీసీ) తన 16వ వార్షిక ఎడిషన్‌ను ముందుకు తీసుకువస్తున్నట్లు జీడీఏఐ అధ్యక్షులు శ్రీధర్ ముప్పిడి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దక్షిణాసియాలో అతిపెద్ద, పురాతనమైన ఈ సదస్సు నవంబర్ 13 నుంచి 15వ తేదీ వరకు హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో జరగనుందన్నారు. 5 వేల మంది ఆహ్వానితులు, 250 మంది పైచిలుకు వక్తలు ఇందులో పాల్గొంటారని తెలిపారు. దాదాపు 150 సెషన్లలో జరిగే ఈ సదస్సు గేమింగ్ సెక్టార్‌లో లోతైన విషయాలను తెలియజేయనుందని పేర్కొన్నారు. గేమింగ్ ఇండస్ట్రీలో దిగ్గజం జోర్డాన్ వీస్‌మాన్ వంటి ప్రముఖులు ముఖ్య వక్తలు గా ఖాయమైన నేపథ్యంలో ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తు న్న ఈ ఈవెంట్‌కు ఇది మరింత ఆకర్షణను జోడిస్తోందన్నారు. ఆర్‌పీజీ ఇండస్ట్రీలోని దీర్ఘకాల ఫ్రాంచైజీలైన బాటిల్ టెక్, మెచ్‌వారియర్, షాడోరన్ సృష్టికర్తగా జోర్డాన్ పేరు గడించారని తెలిపారు. ఈ ఏడాది ఇండియా గేమ్ డెవల పర్ కాన్ఫరెన్స్ (ఐజీడీసీ) గతంలో కంటే భారీగా ఉంటుం దని, ఇది తాజా గేమ్‌లు, సాంకేతికతను ప్రదర్శించే 100కి పైగా బూత్‌లను కలిగి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో అవార్డ్స్ నైట్, ఇండీ ఇనిషియేటివ్, పాలసీ రౌండ్ టేబుల్‌లు, వర్క్‌షాప్ ఉంటాయని ఆయన తెలిపారు.

అగ్ని ప్రమాదాల నివారణపై మాక్ డ్రిల్



వైద్యులకు, వైద్య సిబ్బందికి అవగాహన

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

అగ్ని ప్రమాదాల నివారణపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని టీజీఎంఎస్ఐడీసీఏ ఈ హరీష్ అన్నారు. మంగళవారం సుల్తాన్ బజార్ ప్రభుత్వ ప్రసూతి దవాఖానలో వైద్యులకు, సిబ్బందికి అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు వాటిని ఎలా నివారించాలనే విషయంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు రోగులను ఆ ప్రమాదం నుంచి రక్షించాలో సిబ్బందికి మాక్ డ్రిల్ ద్వారా అవగాహన కల్పించామన్నారు. అగ్ని ప్రమాదాలు నివారించుటకు ఆస్పత్రిలో నీరు, ఫైర్ ఎక్ స్ టింగ్విషర్లు, ఫైర్ అలారం, ఫైర్ సిలిండర్లు మిషన్లు ఉండాలని సూచించారు. అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు వెంటనే అదుపులోకి తీసుకురావడానికి వీలుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జే.అనురాధ, వైద్యులు, సూపర్వైజర్ బాలరాజు, పోలీసులు, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దేశంలో మతోన్మాద కార్పొరేట్ ఫాసిస్ట్ పాలన

- 7న జాతీయ సెమినార్‌ను విజయవంతం చేయండి



నవతెలంగాణ-ముషీరాబాద్

దేశంలో మతోన్మాద కార్పొరేట్ ఫాసిస్ట్ పాలన జరుగుతుంది. పాలనకు వ్యతిరేకంగా నవంబర్ 7న జాతీయ సెమినార్‌ను విజయవంతం చేయాలని కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ (సీసీసీ) జాతీయ కన్వీనర్లు మద్ది కాయల అశోక్ ఓంకార్, మంగత్ రాం, పిలుపునిచ్చారు. మంగళవారం బాగ్‌లింగంపల్లిలోని ఓంకార భవన్‌లో ఎంసీపీఐ(యు)-ఆర్ఎంపీఐల ఆధ్వర్యంలో ఏర్పడ్డ కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ సమావేశం కామ్రేడ్ గంగాధరన్, కిరణ్ జిత్ సెఖాన్ గారల అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి జాతీయ కన్వీనర్‌లు మద్ది కాయల అశోక్ ఓంకార్, మంగత్ రాం హాజరై మాట్లాడుతూ ప్రపంచ పరిణామాలు తీవ్రంగా ఆందోళన కలిగిస్తోందని మరోవైపు అనేక దేశాల్లో వామపక్ష కమ్యూనిస్టు శక్తులు సాధిస్తున్న విజయాలు ప్రపంచం ముందు నిలబడకుండా యుద్ధోన్మాద సామ్రాజ్య వాదం అటు ఉక్రేయిన్ ఇటు ఇజ్రాయిల్ దేశాలను కొమ్ము కాస్తున్న తీరు యుద్ధ వాతావరణంను తీవ్రం చేస్తూ పాలస్తీనా గాజాపై సాగిస్తున్న దాడులు మానవాళికి ఏలాంటి ప్రయోజనం కలిగించదని దీనికి భారత మోడీ ప్రభుత్వం కొమ్ము కాస్తున్న తీరు యుద్ధ కాంక్ష సామ్రాజ్యవాద కాంక్ష స్పష్టం అవుతోందన్నారు. ఈ మతోన్మాద కార్పోరేట్ శక్తులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు వామ పక్ష శక్తుల కర్తవ్యం నిర్దేశం చేసేందుకు అక్టోబర్ విప్లవ స్ఫూర్తితో దేశం ఉన్న కమ్యూనిస్టు వామపక్ష శక్తులను అన్నింటిని ఆహ్వానించి 7న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు జాతీయ సెమినార్‌ను కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సెమినార్‌కు సీపీఐ, న్యూడెమోక్రసీ రెండు పార్టీలు, మాస్ లైన్, లిబరేషన్, రెడ్ స్టార్, ఎంఎల్‌పిఐ రెడ్ ఫ్లాగ్ సీపీఐ ఎంఎల్, ఆర్‌యస్‌పి, ఫార్వర్డ్ బ్లాక్ ఎస్‌యు సీఐ(సీ)అరుణోదయ విమలక్క, ఇంకా ఇతర కమ్యూనిస్టు పార్టీల జాతీయ కార్యదర్శులు, జాతీయ నేతలు అంతా ఒకే వేదికపైకి వస్తున్న సమయంలో మేదావులు, విద్యార్థి యువజన మహిళా కార్మిక కర్షక అన్ని వర్గాలకు చెందిన మేధావులు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాటం నాగభూషణం, గాదగోని రవి, అనుభవ్ దాస్ శాస్త్రి, చంద్ర మోహన్ ప్రసాద్, మహీపాల్ సత్తి తజీందర్ సింగ్ రహిత శ్రీ కుమార్, కృష్ణ మ్మాల్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ -ఎల్బీనగర్



ఎల్బీనగర్ నియోజకవర్గానికి చెందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులు మంజూరయ్యాయి. ఈ మేరకు ఆ చెక్కులను ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మంగళవారం లబ్ధిదారులకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఓ వరం అని అన్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారికి సీఎం సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

ఫోన్ల రికవరీలో ఎల్బీనగర్‌కు ప్రథమ స్థానం

నవతెలంగాణ-హయత్ నగర్



అధునాతన టెక్నాలజీ టెక్నాలజీ ద్వారా (సీఈఐఆర్) పోర్టల్‌తో అత్యుత్తమ పనితీరుతో సెల్ ఫోన్ల రికవరీలో తెలంగాణ రాష్ట్రంలో రాచకొండ కమిషనరేట్ నుండి ఎల్బీనగర్ ప్రథమ స్థానంలో నిలిచింది. ద్వితీయ స్థానంలో సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ నిలవగా.. ఆ స్టేషన్‌ల ఆఫీసర్లకు తెలంగాణ డీజీపీ జితేందర్ నుండి ఉత్తమ ప్రశంసా పత్రాలను ఇన్‌స్పెక్టర్లు వినోద్ కుమార్, సైది రెడ్డిలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో షీ టీం డీజీపీ షికా గోయల్, సీఐడీ డీజీపీ మహేష్ భగవత్ పాల్గొన్నారు.

తెలంగాణ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా తీగల..?

- సైకిల్ ఎక్కనున్న మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి

వతెలంగాణ- ఎల్బీనగర్



మహేశ్వర నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి త్వరలో తెలంగాణ టీడీపీ పార్టీలో చేరనున్నారు. ఇప్పటికే పలు మార్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబుతో చర్చలు జరిపారు. 2014లో మహేశ్వరం నియోజక వర్గం నుండి తీగల కృష్ణారెడ్డి టీడీపీ తరవున ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో మొదటి సారి అడుగు పెట్టారు. రెండు తెలుగు రాష్ట్రాలు ఏర్పాటుతో తెలంగాణ టీడీపీకి రాష్ట్రంలో సంక్లిష్ట పరిస్థితి నెలకొన్నది. దీంతో తీగల కృష్ణారెడ్డి అప్పటి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరాడు. నందమూరి కుటుంబానికి, నారా కుటుంబానికి అత్యంత సన్నిహితులుగా తీగల కృష్ణారెడ్డి అప్పట్లో ఒక వెలుగు వెలిగారు. తీగల కృష్ణారెడ్డి నగర మేయర్ గా, హుడా చైర్మెన్‌గా, నగర టీడీపీ అధ్యక్షునిగా పనిచేశారు. అప్పట్లో ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు వద్దకు నేరుగా వెళ్లేవారు. అదేవిధంగా చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా నేరుగా ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి కలిసేవారు. బీఆర్ఎస్‌లో చేరిన తీగల ముఖ్యమంత్రిని కలవాలంటే నానా అవస్థలు పడేవారు. రాజకీయంగా ఎంతో భవిష్యత్ ఉంటదని బీఆర్ఎస్‌లో చేరిన తీగలకు అనేక అవమానాలు జరిగాయని తన సన్నిహితుల వద్ద ఆవేదన వ్యక్తం చేసినట్టు తెలిసింది. బీఆర్ఎస్‌లో తనకు భవిష్యత్ లేదని గ్రహించిన తీగల కాంగ్రెస్‌లో చేరి పోయారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలలో వ్యతిరేకత ఉందని గ్రహించిన తీగల.. తిరిగి టీడీపీలో చేరాలని ఆలోచన చేశారు. వచ్చే అసెంబ్లీలో ఎన్నికలకు టీడీపీ తరపున పోటీ చేయాలని ఓ నిర్ణయానికి వచ్చారు. అందులో భాగంగానే చంద్రబాబును కలిసి తెలంగాణలో టీడీపీకి పూర్వ వైభవం తీసుకొస్తానని హామీ ఇచ్చినట్టు తెలిసింది. మంచి రోజులు లేకపోవడంతో తీగల టీడీపీలో చేరలేకపోయారు. కార్తీక మాసం రావడంతో నవంబర్ చివరిలో పెద్ద ఎత్తున అభిమానులతో కలిసి టీడీపీలో చేరడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారు.

చంద్రబాబుకు కూడా తీగల అంటే ఎంతో అభిమానం అందుకే రాష్ట్ర రాజకీయ పగ్గాలను తీగలకు అప్పగించడానికి సిద్ధంగా ఉన్నట్టు తెలిసింది. మహేశ్వరం నియోజక వర్గంలో కాంగ్రెస్‌లో గెలిచిన సబితా ఇంద్రారెడ్డి బీఆర్ఎస్‌లో చేరడంతో తీగలకు ఇబ్బంది పరిణామాలు ఎదురైనాయి. తిరిగి మహేశ్వరం నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేయడానికి ఏమాత్రం అవకాశాలు లేకుండా పోయాయి. మహేశ్వరం నియోజక వర్గం కాంగ్రెస్ ఇంచార్జిగా లక్ష్మారెడ్డికి బాధితులు అప్పగించడంతో తీగలకు కాంగ్రెస్ నుండి కూడా పోటీ చేసే అవకాశం కనుచూపు మేరలో కనబడడం లేదు. ఏదేమైనా తిరిగి ఎమ్మెల్యేగా గెలవాలనే పట్టుదలతో ఉన్న తీగల కృష్ణారెడ్డి తన రాజకీయ భవిష్యత్ తిరిగి టీడీపీలోనే ఉందని గ్రహించాడు. త్వరలో తీగల కృష్ణారెడ్డి సైకిల్ ఎక్కనున్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో బడంగ్‌పేట్, సరూర్ నగర్, ఆర్కేపురం డివిజన్లలో తీగలకు గట్టి పట్టు ఉంది.

సరూర్ నగర్ డివిజన్‌లో తీగల వెంట ఆకుల

సరూర్ నగర్ డివిజన్‌లో ఆకుల అరవింద్ కుమార్ కూడా తీగల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బాబు సమక్షంలో టీడీపీలో చేరనున్నారు. అందుకు కావలసిన ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు తెలిసింది. గతంలో టీడీపీ తరపున కార్పొరేటర్‌గా పోటీ చేసిన ఆకుల అరవింద్ కుమార్‌కు సరూర్ నగర్ డివిజన్‌లో గడ్డి పట్టు ఉంది. బీఆర్ఎస్‌లో ఉన్న ఆకుల అరవింద్ కుమార్ త్వరలో సైకిల్ ఎక్కడానికి సిద్ధంగా ఉన్నట్టు తెలిసింది. అదే విధంగా కాంగ్రెస్‌లో ఉన్న బేర బాలకిషన్ టీడీపీలో చేరడానికి సిద్ధంగా ఉన్నట్టు తెలిసింది. సరూర్‌నగర్ డివిజన్‌లో బీఆర్ఎస్, కాంగ్రెస్‌లో ఉన్న అనేకమంది నాయకులు సైకిల్ ఎక్కడానికి సిద్ధంగా ఉన్నట్టు తెలిసింది. మాజీ కౌన్సిలర్ చిత్తలూరు వెంకటేశ్వర్లు కూడా టీడీపీలోకి వెళ్లే అవకాశాలు ఉన్నాయి. జీహెచ్ఎంసీకి త్వరలో ఎన్నికలు రాబోతున్న వేళ స్థానిక నాయకులు టీడీపీలో చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి.

త్వరలో జల్‌పల్లిలో 30 పడకల

ఆస్పత్రి పనులు ప్రారంభం

- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ- బడంగ్‌పేట్

గత ప్రభుత్వం మాజీ సీఎం కేసీఆర్ అధికారంలో ఉన్న సమయంలో పేద ప్రజలను ఆదుకోవడం కోసమే మహేశ్వరం నియోజక వర్గంలోని జల్‌పల్లి మున్సిపల్‌లో 30 పడకల ప్రభుత్వ ఆస్పత్రిని మంజూరు చేయడం జరిగిందని మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆస్పత్రి భవన నిర్మాణం కోసం కేటాయించిన స్థలాన్ని మంగళవారం ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుమారుగా 75 వేల నుంచి 80,000 వరకు ఉన్న జనాభాలో ఒక్క ఆస్పత్రి కూడా లేదని అప్పటి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు దృష్టికి తీసుకువెళ్లటంతో తక్షణమే 30 పడకల ఆస్పత్రిని 5వ తేది అక్టోబర్ 2023న మంజూరు చేశారని గుర్తుచేశారు. అంతేకాకుండా భవన నిర్మాణం కోసం రూ.10కోట్ల 70 లక్షల రూపాయలు నిధులు కూడా మంజూరైనట్టు పేర్కొన్నారు. ఇప్పటికే టెండర్ పూర్తైందన్నారు. ఈ ఆస్పత్రి నిర్మాణానికి ఐదు ఎకరాల భూమిని ఇవ్వాలని వక్ఫ్ బోర్డ్ అధికారులకు విన్నవించినట్టు తెలిపారు. అందుకు వారు సానుకూలంగా స్పందించారన్నారు. ఆస్పత్రి నిర్మాణ పనులను ఇంచార్జి మంత్రి చేతుల మీదుగా ప్రారంభం చేయించడం జరుగుతుందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ హయాంలో రంగారెడ్డి జిల్లాకు వచ్చిన మెడికల్ కాలేజ్ మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరులో ఏర్పాటు చేయడం జరిగిందని, ఆ మెడికల్ కాలేజీలో 400 పడకల ఆస్పత్రి నిర్మాణ పనులు దాదాపు పూర్తి కావస్తున్నాయని తెలిపారు. అంతేకాకుండా నియోజకవర్గంలో 10 బస్తీ దవఖానాలు, నాలుగు అర్బన్ హెల్త్ సెంటర్లు



ఇప్పటికే ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఆస్పత్రి నిర్మాణ పనులు నెల రోజుల్లో ప్రారంభించాలని జల్‌పల్లి మున్సిపల్ చైర్మెన్ అబ్దుల్లా సాది, కమిషనర్ వెంకట్రాంను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ డీఈఈ జే.రవీందర్, ఏఈ రవీందర్ రెడ్డి, మున్సిపల్ ఏఈ అయేష్, కౌన్సిలర్లు షేక్ పమీద అఫ్జల్, పల్లపు శంకర్, కో ఆప్షన్ సభ్యులు సూరెడ్డి కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల జనార్దన్, యూత్ వింగ్ ప్రెసిడెంట్ యంజాల అర్జున్, పార్టీ సీనియర్ నాయకులు నాసర్ వల్గి, నాయకులు సత్తిరెడ్డి, నాగేష్, పటేల్, ముక్దూం పటేల్, సోషల్ మీడియా ఇంచార్జి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

డ్రయినేజీ లైన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటా

కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ - ఎల్బీనగర్



గడ్డి అన్నారం డివిజన్‌లోని శ్రీకృష్ణ నగర్, శ్రీనగర్ కాలనీల్లో తరచూ డ్రైనేజీ సమస్యతో కాలనీ వాసులు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి మంగళవారం జలమండలి సిబ్బందితో కలిసి ఆ కాలనీల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ డ్రైనేజీ సమస్యను కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ పొంగి పొర్లి రోడ్డుపై పారుతోందని, దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే నూతన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు కోరారు. స్పందించిన కార్పొరేటర్ నూతన డ్రైనేజీ లైన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో జలమండలి మేనేజర్ రజిత, సిబ్బంది ప్రశాంత్, నర్సింగ్, నరేష్, బీజేపీ కార్యకర్తలు సాయి, టింకు, గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

బాలుడి మృతికి

హెడ్ మాస్టర్ బాధ్యత వహించాలని ధర్నా

- ప్రభుత్వం నుంచి రూ.4లక్షలు, డబుల్ బెడ్ రూం ఇండ్లు, ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చిన డీఈఓ

నవతెలంగాణ-హయత్‌నగర్



ఆడుకుంటున్న సమయంలో పాఠశాల గేట్ మీద పడి ఓ పసివాడు మృతి చెందిన ఘటన తెలిసిందే.. హయత్‌నగర్‌లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎదుట బాధిత కుటుంబానికి అండగా ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, బీజేపీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలుడి మృతికి పాఠశాల హెడ్ మాస్టర్ బాధ్యత వహించాలని, అతన్ని అరెస్ట్ చేయాలని నినాదాలు చేశారు. సమాచారం అందుకున్న రంగారెడ్డి జిల్లా డీఈఓ సుశీందర్ రావు ఘటనా స్థలానికి చేరుకొని బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రభుత్వం నుంచి 4లక్షలు రూపాయలు, ఒక డబుల్ బెడ్ రూం ఇండ్లు, అదే పాఠశాలలో ఒక ఉద్యోగం ఇస్తామని డీఈఓ హామీ ఇచ్చారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూస్తామని, విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. అదేవిధంగా అర్బన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డిలు కలిసి చేరో రూ.50వేలు ఇస్తామని హామీ ఇచ్చారు.

ప్రభుత్వం బాధ్యత వహించాలి

రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో గేటు విరిగి పడి ఓ బాలుడి నిండు ప్రాణం పోయిందని, దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు గుండె శివ కుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఎండిపోయిన చెట్లను, పెచ్చులూడుతున్న పాఠశాలలను పరైలు వచ్చి విద్యాధికారులు సందర్శించి.. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. విద్యార్థి కుటుంబానికి రూ.25లక్షల ఎక్స్ గ్రేషియా, డబుల్ బెడ్ రూం ఇండ్లు, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మీసాల స్టాలిన్, నవీన్, ప్రణయ్, ఉదయ్, మహేష్ పాల్గొన్నారు.



పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని మేయర్ పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 31వ డివిజన్ మున్సిపల్ కాలనీలో డ్రైనేజీ, గ్రీన్ రీచ్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి, స్థానికులకు అందుబాటులోకి తీసుకొని రావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఈ నర్సింహా రాజు, ఏఈఈ వినీల్ గౌడ్, సిబ్బంది శ్యామ్ సుందర్ రెడ్డి, సురేశ్, అనిల్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

సంతూర్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన అక్షయ

నవతెలంగాణ-హయత్‌నగర్


ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్‌నగర్‌లో బీకాం మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఆత్మకూరి అక్షయ.. విప్రో సంస్థకు చెందిన విప్రో కన్స్యూమర్ కేర్ విభాగం గర్ల్స్ స్కాలర్‌షిప్-2024-25, సంతూర్ స్కాలర్‌షిప్ ప్రోగ్రాం 2024 -25 పథకం కింద డిగ్రీ మూడు సంవత్సరాలకు గాను ప్రతి



సంవత్సరం రూ.24వేలు చొప్పున సంతూర్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు విప్రో సంతూర్ సంస్థ ప్రకటించినట్లు ప్రిన్సిపాల్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ సంతూర్ స్కాలర్‌షిప్ అవార్డును రాష్ట్రంలోని వెనకబడిన ప్రాంతాలకు చెందిన బాలిక విద్యార్థులకు అందజేస్తామని తెలిపిందని అన్నారు. డిగ్రీ తర్వాత పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్స్‌కు గాను మరో రెండు సంవత్సరాలకు కూడా ఈ స్కాలర్‌షిప్ వస్తుందని సంస్థ నిర్వాహకులు తెలిపారు. అనంతరం అక్షయను.. ప్రిన్సిపల్, ప్రొఫెసర్ సిహెచ్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ నరసింహ, వాణిజ్య శాస్త్ర విభాగ అధ్యాపకులు డాక్టర్ పి. రమాదేవి, డాక్టర్ సుబ్రమణ్యం, డాక్టర్ శారదా దేవి, బాల నాయక్ కళాశాల గ్రంథ పాలకులు డాక్టర్ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ ల్యాండ్‌ను కాపాడాలని వినతి

నవతెలంగాణ- బడంగ్‌పేట్



మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బడంగ్‌పేట్ గ్రామంలోని మారుతి నగర్ కాలనీకి సంబంధించిన ఓపెన్ ల్యాండ్ కబ్జాకు గురి అయిందని, ఆ ల్యాండ్‌ను కాపాడాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ సరస్వతికి మంగళవారం బీజేవైఎం మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఓపెన్ ల్యాండ్‌లో భారీ ఎత్తున భవన నిర్మాణాలు నిర్మిస్తున్నారని, గతంలో ఉన్న కమిషనర్‌కు, టౌన్ ప్లానింగ్ అధికారికి వినతి పత్రాలను అందజేసినా ఇప్పటివరకూ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఈ అక్రమ నిర్మాణాలపై పూర్తిగా విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను కోరారు. కాలనీకి సంబంధించిన స్థలం కాబట్టి దీనిని కాలనీ ప్రయోజనాలకు ఉపయోగపడేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎగిరిశెట్టి సైదులు, మల్లెల మహేందర్, బీజేవైఎం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'నేటి నుంచి సమగ్ర కుటుంబ సర్వే'



నవతెలంగాణ-ఎల్బీనగర్



సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు సర్వం సిద్ధం చేశామని, హయత్‌నగర్ సర్కిల్ పరిధిలో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నట్లు, ఈ సర్వేకు ప్రజలు సహకరించాలని డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 6 నుండి హయత్ నగర్ సర్కిల్‌లో సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ప్రారంభం కానుందని చెప్పారు. సర్కిల్ పరిధిలో 97,456 ఇండ్లు ఉన్నాయని పేర్కొన్నారు. సర్వే కోసం మొత్తం 649 మంది ఎనుమరేటర్లను నియమించినట్లు తెలిపారు. ప్రతి ఇంటికీ తిరిగి గణాంకాల సేకరణ కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. సర్వే కోసం 65 మంది సూపర్వైజర్‌లను ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. నాగోలు డివిజన్‌లో 152 ఎనుమరేటర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నాగోల్‌లో 20368 ఇండ్లు ఉన్నాయన్నారు. మన్సూరాబాద్‌లో 156 మంది ఏనుమరేటర్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మన్సూరాబాద్ డివిజన్‌లో 15581 ఇండ్లు ఉన్నట్టు తెలిపారు. అదేవిధంగా హయత్‌నగర్ సర్కిల్ పరిధిలో 15037 ఇండ్లను ఉన్నాయన్నారు. హయత్ నగర్ డివిజన్‌లో సర్వే కోసం 158 మంది ఎనుమరేటర్లను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్‌లో 18003 ఇండ్లు ఉన్నాయన్నారు. ఈ డివిజన్‌లో సర్వే కోసం 183 మంది ఎన్మరేటర్స్‌ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. జీహెచ్ఎంసీ నుండి వచ్చే సిబ్బందికి ప్రజలు సహకరించి, తగిన సమాచారం అందించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు అందరూ సహకరించాలని కోరారు.

నవతెలంగాణ -అబ్దుల్లాపూర్‌మెట్

నేటి నుంచి సమగ్ర కుటుంబ సర్వే చేపట్టనున్నట్లు మండలం అభివృద్ధి అధికారిని శ్రీవాణి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సర్వేలో సామజిక, ఆర్థిక, విద్య, రాజకీయ, ఉపాధి, కులగణన చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా 15 రెవెన్యూ గ్రామాలను 119 ఎన్యూమరేషన్ బ్లాక్స్‌గా విభజించి.. 150 కుటుంబాలకు ఒక ఎన్యూమరేటర్ చొప్పున 119 మంది ఎన్యూమరేటర్‌లకు ప్రభుత్వ టీచర్స్, ఇతర ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. ప్రతి పది మంది ఎన్యూమరేటర్లకు ఒక సూపర్ వైజర్ చొప్పున 11మందిని నియమించి, వారికి శిక్షణ ఇచ్చినట్టు వెల్లడించారు. సర్వేలో భాగంగా మొదటగా 6వ తేది నుండి 8వ తేది వరకు కుటుంబ జాబితా గుర్తింపు కార్యక్రమం ఉంటుందని చెప్పారు. 9వ తేది నుండి 30వ తేది వరకు జరిగే రెండవ దశలో సమగ్రంగా 56 అంశాలతో కూడిన వివరాలను ప్రతి కుటుంబం నుండి సేకరించి కంప్యూటర్‌లో నిక్షిప్తం చేస్తారని వివరించారు. దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను జయప్రదం చేయండి

నవతెలంగాణ - మీర్‌పేట్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతం చేయాలని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్ కోరారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ సమావేశ మందిరంలో నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్.జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సర్వే యొక్క ఫారంపై అవగాహన కల్పించినట్టు తెలిపారు. ఎన్యుమరేటర్లు చాలా జాగ్రత్తగా ఇచ్చిన సూచనలు పాటిస్తూ ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా సక్రమంగా, సజావుగా నిబద్ధతతో సర్వేను దిగ్విజయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ అధికారులు డీఈఈ వెంకన్న, ఏఈఈ శ్రీనివాసులు, మేనేజర్ చంద్రప్రకాశ్ రెడ్డి, ఆర్‌ఓ చంద్రశేఖర్ రెడ్డి, మెప్మా ఇంచార్జి లక్ష్మయ్య, నరసింహ, బిల్ కలెక్టర్లు, ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే



నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. మంగళవారం 8వ వార్డు కౌన్సిలర్ మర్రి మాధవి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, తెలంగాణ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి, తుర్కయంజాల్ మున్సిపల్ చైర్‌పర్సన్ అనురాధ రామ్ రెడ్డిలతో కలిసి తుర్కయంజాల్ మున్సిపాలిటీ మన్నెగూడ 8వ వార్డు పరిధిలో నాగార్జున సాగర్ రోడ్ నుండి వైట్ ఫీల్డ్ వరకు టీజీఐఐ సీసీ నిధులతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ందాదాపు రూ 2.20 కోట్ల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టనట్టు పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలకులు మున్సిపాలిటీలోని ప్రభుత్వ భూములను అమ్ముకొని వేలకోట్ల రూపాయలు వసూలు చేసుకొని మున్సిపాలిటీకి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని ఆరోపించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ రామ్ రెడ్డి మాట్లాడుతూ..ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, తెలంగాణ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ మల్ రెడ్డి రామ్ రెడ్డిల చొరవతో 100 కోట్ల రూపాయలతో మున్సిపాలిటీని ఆదర్శ మునిపాలిటీగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్త కుర్మా సత్తయ్య, వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోసికే ఐలయ్య, కౌన్సిలర్లు కుంట ఉదయశ్రీ గోపాల్ రెడ్డి, బొక్క రవీందర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఫారెడ్డి నర్సింహారెడ్డి, నాయకులు ఈసీ శేఖర్ గౌడ్, సామా భీమిరెడ్డి, దాసరి సుధాకర్ రెడ్డి, గోదాసు భద్రయ్య, ఆటో జంగయ్య, వివిధ కాలనీల అధ్యక్షులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ పాఠశాలలో చేతిరాతపై శిక్షణ



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి సోమయ్యనగర్‌లోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి వార్షిక పరీక్షలను దృష్టిలో పెట్టుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ రెడ్డి విద్యార్థులకు మంగళవారం చేతిరాతను మెరుగుపరిచేందుకు శిక్షణ తరగతులను ఏర్పాటు చేసారు. జితేందర్ హ్యాండ్ రైటింగ్ (చేతిరాత) అకాడమీ డైరెక్టర్ మల్లయ్య ఆధ్వర్యంలో శిక్షణ కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదువుతోపాటు చేతిరాత కూడా అంతే ముఖ్యమని పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు దోహదపడుతుందని విద్యార్థులకు సూచించారు.

రాహుల్ గాంధీకి స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు



నవతెలంగాణ-కూకట్ పల్లి

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించనున్న, కులగణనపై సలహాలు, సూచనలు స్వీక రించటానికి తెలంగాణకి విచేస్తున్న కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. శేరిలింగంపల్లి శాసనసభ్యులు పీఏసీ చైర్మెన్ అరేకపూడి గాంధీతో కలిసి యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, అల్విన్, కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బేగంపేట విమానాశ్రయానికి తరలివెళ్లి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, షౌకత్ అలీ మున్నా, యాదగిరి, నాగేష్ గౌడ్, మల్లేష్, పి.మహేష్, ఫారూఖ్, ఖలీమ్, భిక్షపతి, వాలి నాగేశ్వరరావు, రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ల ప్రక్రియ వెంటనే ప్రారంభించాలి



- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మంగళవారం కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్ అశోక్, గణేష్ నగర్, పద్మా నగర్ ఫేస్-2 సంక్షేమ సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేనివిధంగా పద్మా నగర్ ఫేస్ -2లో వక్ఫ్ బోర్డ్ పేరుతో పైసా పైసా కూడా బెట్టి కొంటున్న స్థలాలకు, అపార్ట్మెంట్లకు రిజిస్ట్రేషన్ల ప్రక్రియ నిలుపుదల చేయడం సరికాదన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వెంటనే పునఃప్రారంభించాలని పేర్కొన్నారు. వక్ఫ్ బోర్డు సమస్యతో నిలిచిపోయిన రిజిస్ట్రేషన్ల ప్రక్రియపై స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ డీఆర్, డీఐజీలతో ఫోన్లో మాట్లాడిన ఆయన రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వెంటనే పునః ప్రారంభించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పద్మా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సత్తి రెడ్డి, గణేష్ నగర్ సంక్షేమ సంఘం సభ్యులు దుర్గారావు, పద్మా నగర్ ఫేస్-2, సతీష్ రెడ్డి, సత్యం, ఓబుల్ రెడ్డి, అప్పారావు, రామారావు, సత్యనారాయణ, ప్రసాద్, వెంకట్ రావు, ప్రకాష్, రంగారావు, రాజేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి



- మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కూన

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ప్రజా సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కారానికి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నేత కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. మంగళవారం షాపూర్ నగర్‌లోని తన నివాసం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, పలు కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి, వివిధ కాలనీలలో సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. వినతులు స్వీకరించిన ఆయన వాటి పరిష్కారం కోసం సత్వర చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. పలువురు ఆయనకి పలు శుభకార్యాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలు అందజేశారు.

రాత్రివేళ ఇబ్బంది పెడుతున్న యువతను కట్టడి చేయాలి

మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు



నవతెలంగాణ-కూకట్ పల్లి

రాత్రి సమయాల్లో ఇతర ప్రాంతాల నుంచి వచ్చే యువకులు, రోడ్లపై తిరు గుతూ, స్థానిక ప్రజలను ఇబ్బ ంది పెడుతున్నారని మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు మంగళవారం జగద్గిరి గుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫి ర్యాదు చేశాడు. వివేకానంద నగర్ డివిజన్ లోని పలు కాలనీల్లో, బస్తీల్లో రాత్రి సమయాల్లో తిరుగుతూ ఇబ్బంది పెడుతున్నారని, అంతే కాకుండా పోలీస్ స్టేషన్ పరిధిలో, ఇళ్ల మధ్యలో ఉండే కొంతమంది కిరాణా కొట్టు వ్యాపారస్తులు రాత్రి12 గంటల వరకు షాప్‌లు తెరిచి ఉంచడంతో మద్యం తాగి వచ్చి కొందరు అక్కడే ఉన్న ఇండ్ల ముందే సిగరెట్లు, మద్యం సేవిస్తూ స్థానికులను ఇబ్బందికి గురిచేస్తున్నారన్నారు. అందుచేత రాత్రి 12 గంటల వరకు షాపులు తెరిచి ఉంచే వారిపై పెట్రోలింగ్ పోలీసుల ద్వారా గుర్తించి కౌన్సిలింగ్ ఇవ్వాలని, వినని వారిపై యాక్షన్ తీసుకొని ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు.

ప్రజల గుండెల్లో చిరస్మరణీయులు కేఎం.పాండు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

చింతల్ ప్రధాన రహదారి పాండు మార్గ్‌లో కుత్బుల్లాపూర్ మాజీ మున్సిపల్ చైర్మెన్, కే.ఎం.పాండు 6వ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆయన విగ్రహానికి వారి తనయుడు, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు, అభిమానులు మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం- విద్యతోనే అసమానతలను తొలగించవచ్చని నమ్మిన గొప్ప సంఘసంస్కర్త దివంగత నేత కె.ఎం.పాండు అని ఆయనతో వారికి ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. కుల, మత, ప్రాంతాలకతీతంగా జాతీయ సమైక్యత, దేశ రక్షణ కోసం 1965లోనే జాతీయ రక్షణ నిధికి విరాళాలను అందించిన మహా నేతని తెలిపారు. యువ కార్మిక నాయకుడిగా కార్మిక, కర్షక వర్గాల పక్షాన సేవిల్లా నగరంలో జరిగిన మహాసభలకు హాజరై కార్మికుల బాధలను ప్రపంచానికి చాటిన కార్మిక పక్షపాతని గుర్తుచేశారు. కుత్బుల్లాపూర్‌లోని ఎంతోమంది నాయకులకు రాజకీయ ఓనమాలు నేర్పిన రాజకీయ దురంధరుడు పాండు అని పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ఆధ్యాత్మికచింతన తోనే ప్రజలు ప్రశాంత జీవనం పొందుతారని వైఎస్‌సీపీ జంట నగరాల అధ్యక్షులు దంపనబోయిన శ్రీనివాస్ అన్నారు. కార్తీక మాసం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం ప్రాంతంలో నిర్వహించిన కోటి దీపోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ ప్రాంతంలో ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. ఐదు రోజులపాటు జరిగే ఈకార్యక్రమానికి నగర శివారు ప్రాంతాలతో పాటు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై తిలకించడం ఈ ప్రాంతంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆహ్వాన పండితులు పాల్గొన్నారు.

ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి



- ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

నవతెలంగాణ-బాలానగర్

రాష్ట్రంలో నేషనల్ హెల్త్ మిషన్ నందు గత 17 సంవత్సరాలుగా రెండో ఏఎన్ఎంగా పనిచేస్తున్న వారందరినీ రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని పలువురు ఏఎన్ఎంలు డిమాండ్ చేశారు. ఈనెల 17న శంషాబాద్‌లో జరగబోయే రాష్ట్ర రెండవ ఏఎన్ఎంల యూనియన్ (ఏఐటీయూసీ) ప్రథమ మహాసభల గోడపత్రికను బుధవారం బాలానగర్ పిహెచ్‌సిలో విడుదల చేశారు. వారు మాట్లాడుతూ గోడపత్రికలను పిహెచ్సికి అతికించిన అనంతరం వారు మాట్లాడుతూ.. గత 17 సంవత్సరాల నుంచి కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఏ ప్రభుత్వము తమను కనికరించలేదన్నారు. ప్రభుత్వాలు మారుతున్న ప్పటికి తమ జీవితాల్లో మాత్రం ఎటు వంటి మార్పు రాలేదన్నారు. 33 రికార్డులతో పాటు అన్ని ఆన్లైన్ పనులు చేయాల్సి వస్తుందని చాలామంది రిటైర్మెంట్ అయ్యారని మరి కొంతమంది రిటైర్మెంట్‌కి దగ్గరలో ఉన్నారన్నారు. కాంట్రాక్టు పద్ధతిలో వచ్చినవారు చివరికి ఆ కాంట్రాక్ట్ ఉద్యోగిగానే పదవి విమరణనో లేక మరణం తోనే ముగుస్తుందనీ వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యం గురించి పని చేసే తమకు ఎటువంటి హెల్త్ కార్డు లేదన్నారు. నిజానికి రెగ్యులర్ ఉద్యోగులతో పోల్చినప్పుడు తమ వేతనం చాలా తక్కువగా ఉంటుందని కాంట్రాక్టు పద్ధతిలో నెలకు 52000 రావాల్సిన తమకు 27,000 వస్తుందన్నారు. ఆ వచ్చే 27000లలో రికార్డులకు, ఉద్యోగంలోని ఇతర ఖర్చులకు పదివేలకు పైగా హెచ్చించాల్సి వస్తుందన్నారు. మా జీతాన్ని చూపించి మాలో కొంతమందికి రేషన్ కార్డు తొలగించారని తద్వారా ఆరోగ్యశ్రీ సేవలు కూడా మాకు ఉపయోగపడటం లేదన్నారు. హెల్త్ డిపార్ట్మెంట్లో పనిచేసే మాకు ఏ ప్రభుత్వం కూడా కనీసం హెల్త్ కార్డు కూడా ఇవ్వలేని దారుణమైన స్థితిలో మేమున్నామని వారు వాపోయారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గత సంవత్సరంలో నిరవధికా సమ్మె నిర్వహించినప్పుడు మా సమస్యల పరిష్కరిస్తామని గత ప్రభుత్వం హామీ ఇచ్చిందనీ వాటిని సైతం పరిష్కరించలేదని ఆరోపించారు. ఈనెల 17వ తేదీన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ ఎలైట్ హోటల్ నందు జరిగే రాష్ట్ర ప్రథమ మహాసభలో భవిష్యత్తు పోరాటాల గురించి చర్చించి కార్యక్రమాల రూపకల్పన చేసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రెండవ ఏఎన్ఎంల సంఘం (ఏఐటీయూసీ) పీహెచ్‌సీ మహిళ నాయకురాల్లు గుణవతి, రోహిణి, పద్మ, సుమయ, భార్గవి, బేదమ్మ, వెంకటమ్మ, ప్రమీల, సులోచన, సుజాత, జ్యోతి తదితర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

రాజీవ్ గృహకల్పలోని పార్కును అభివృద్ధి చేయాలి



- సీపీఐ(ఎం) నియోజకవర్గ కార్యదర్శి ఈ.ఉమా మహేష్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రాజీవ్ గృహకల్పలో ఉన్న పార్కును అభివృద్ధి చేయాలని సీపీఐ(ఎం) నియోజకవర్గ కార్యదర్శి ఈ.ఉమా మహేష్ అధికారులను కోరారు. ఈ మేరకు సదరు పార్కులను రాష్ట్ర సభ్యులు కే.ఏసురత్నంతో, శ్రేణులతో కలిసి మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి హయాంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పేద ప్రజల కోసం భూపోరాటం చేసి గుడిసెలు వెయిస్తుంటే సీపీఐ(ఎం) నాయకత్వాన్ని పిలిచి ప్రభుత్వమే ప్రజలకు ఇండ్లు కట్టించే బాధ్యత తీసుకుంటామని చెప్పి ఆయన ఆయా ప్రాంతాలో వేలాది రాజీవ్ గృహలను కట్టించి ప్రజలకు ఇచ్చారని తెలిపారు. అదే సందర్భంలో ప్రజల కోసం పార్కులను కూడా ఏర్పాటు చేసారని, నేడు ఇక్కడ రెండు పార్కులు ఉన్నాయని వాటిని అభివృద్ధి చెయ్యాల్సిందిగా సర్కిల్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చామని తెలిపారు. స్థానిక గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ మల్లారెడ్డి ఎంతవరకు పరిశీలించారో చూడాలన్నారు. ప్రజలు ఉదయం, సాయంత్రం వ్యాయామం చేయనుకోవడానికి, చిన్నపిల్లలు ఆడుకోవడానికి ఏర్పాటు చేసిన పార్కులు నేడు వ్యర్థాల వేసుకోవడానికి, వాహనాలు పార్కింగ్ చేసుకోవడానికి ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. రాత్రి సమయంలో మందుబాబులకు, అసంఘిక కార్యకలాపాలకు నిలయమైనదని వ్యాఖ్యానించారు. ఉప కమిషనర్, కమిషనర్ వెంటనే పరిశీలించి పార్కును అభివృద్ధి చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సహాయ కార్యదర్శి కత్తుల దుర్గయ్య, కార్యవర్గ సభ్యులు సదానంద్, సహదేవరెడ్డి, ప్రజానాట్యమండలి బాబు, స్థానిక నాయకులు సాయి రెడ్డి, డేనియల్, ఇమామ్, వంశీ, మహేష్‌లు పాల్గొన్నారు.

పేదల గుండెచప్పుడు కేఎం.పాండు

- ఐఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పేద ప్రజల గుండెచప్పుడు గృహవసతి ఉపాధి సృష్టికర్త మాజీ మున్సిపల్ చైర్మెన్ కేఎం.పాండు అని ఐఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ అన్నారు. మంగళవారం కేఎం.పాండు వర్ధంతి పురస్కరించుకొని చింతల్ ప్రధాన రహదారిలో ఆయన విగ్రహానికి ఐఎన్టీయూసీ, కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రాంత పేదప్రజల సంక్షేమానికి నిరంతరం కృషిచేసిన మహానేత కేఎం.పాండు అని కొనియాడారు. సూర్యచంద్రులు ఉన్నంతవరకు కేయం.పాండు పేరు ఈ ప్రాంతంలో చిరస్థాయిగా ఉంటుందని తెలిపారు. కుత్బుల్లాపూర్ గ్రామపంచాయతీ మున్సిపల్ చైర్మెన్‌గా, కార్మిక నాయకుడిగా ఆయన ఈ ప్రాంతంలో పారిశ్రామిక అభివృద్ధికి ఎంతోకృషి చేశారన్నారు. ఆయన తనయుడు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కేఎం.పాండు చరిత్ర ను యువతకు తెలియపరచాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ మున్సిపల్ అధ్యక్షులు ఎం.జనార్ధన్, కార్యనిర్వాహక కార్యదర్శి నడిమింటి నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు కే.మహేష్, శ్రీనివాస్, హెచ్ఎంటీ కార్మిక నాయకులు రామకృష్ణ తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

కుటుంబ సమస్యలతో మహిళ ఆత్మహత్య



నవ తెలంగాణ బాలానగర్

కుటుంబ సమస్యల కారణంగా మనస్థాపంతో ఓ మహిళ సోమవారం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. సీఐ నరసింహారాజు తెలిపిన వివరాల ప్రకారం బాలానగర్ డివిజన్ పరిధిలోని దామోదర సంజీవయ్య నగర్ కాలనీ, రాజు కాలనీ ప్రాంతానికి చెందిన పుష్పలత(39) కొంతకాలంగా ఇఎస్ఐ ఆసుపత్రిలో హౌజ్ కీపింగ్ చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటుంది. ఇటీవల కాలంగా పుష్పలత రెండువ కుమారుడు సరిగా చదువుకోవడం లేదని భార్యాభర్తల మధ్య మనస్పర్థలు కారణంగా తీవ్ర మనస్థాపానికి గురై ఎవరూ లేని సమయంలో సున్నితో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు పార్థీవ దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మర్చురీకి తరలించారు. సీఐ నరసింహ రాజు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయితో వ్యక్తి పట్టివేత



నవతెలంగాణ-కూకట్ పల్లి

కూకట్ పల్లి పోలీసులు సోమవారం సాయంత్రం ఐదు గంటల సమయంలో గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తిని అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కూకట్ పల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజ్ వద్ద బస్‌స్టాప్‌లో, సుమారు 50 సంవత్సరాలు వ్యక్తి, గంజయి రవాణా చేస్తున్నాడనే పక్కా సమాచారం రావడంతో, అక్కడికి వెళ్లి ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా, అతని వద్ద రెండు కిలోల మూడు వందల గ్రాముల గంజాయి లభించిందని వెల్లడించారు. అతను విశాఖపట్నంకు చెందిన గుడెపు రాజు అని అతన్ని విచారించి గంజాయి స్వాధీనం చేసుకుని కోర్టులో హాజరు పరచడం జరిగిందని తెలిపారు. ఇతని మీద గతంలోనూ జీడిమెట్ల పోలీసు స్టేషన్‌లో కూడా గంజాయి కేసు నమోదు కావడంతో, జైలుకి వెళ్లి ఎనిమిది నెలలు జైల్‌లో ఉండి మూడు నెలల క్రితం విడుదలై వచ్చాడని పేర్కొన్నారు.

డివిజన్ సమస్యలు పరిష్కరించండి

- కార్పొరేటర్ మహేందర్ కొడిచెర్ల

నవతెలంగాణ-కూకట్ పల్లి

స్థానిక సమస్యలను పరిష్కరించాలని మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ మహేందర్ కొడిచెర్ల కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌ను కలిసారు. మంగళవారం కూకట్ పల్లి జోనల్ కమిషనర్ కార్యాలయంలో, మూసాపేట్ డివిజన్లో ఉన్న పలు సమస్యలను, వివరించి వాటిని త్వరితగతిన పూర్తిచేయాలని కోరుతూ, వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటుగా, బీజేపీ సీనియర్ నాయకులు సురేష్, రవి గౌడ్, బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మత్స్యకారుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

రాష్ట్రంలోని మత్స్యకార కుటుంబాల అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మెన్ మెట్టు సాయికుమార్ మంగళవారం నాడు అన్ని జిల్లాల అధ్యక్షులతో ఏర్పాటు చేసిన సమావేశంలో అన్నారు. ఈ సమావేశ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కోపరేటివ్ సొసైటీ చైర్మెన్ మన్నె రాజు మాట్లాడుతూ.. తెలంగాణలో భూముల ధరలు విపరీతంగా పెరిగినందున రియల్ మాఫియా చెరువులు, కుంటలను కబ్జాలు చేస్తుందన్నారు. పారిశ్రామికాభివృద్ధి పేరిట పట్టణాల నుంచి రసాయనిక డ్రైనేజీ నీరు చెరువులు, కుంటల్లో కలువడంతో మత్స్య సంపద అంతరించిపోయిందన్నారు. జలవనరులను కబ్జాల, కాలుష్యం కోరల్లోంచి మత్స్య సంపదను, వృత్తిదారులను కాపాడాలని కోరారు. మత్స్య వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కార్మికుల, మత్స్యకారుల కుటుంబాలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. తన దృష్టికి వచ్చిన సమస్యలన్నీ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

ఆరోగ్య కేంద్రంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలి



- మంత్రికి కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి వినతి

నవ తెలంగాణ-బాలానగర్

కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు మందుల కొరత వల్ల రోగులు ఇబ్బందులు పడుతున్నారని బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి మంగళవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను కలిసారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న సమస్య పరిష్కరించాలని వినతిపత్రాన్ని అందజేశారు. అదేవిధంగా ఆరోగ్య కేంద్రంలో సరైన సౌకర్యాలు లేక రోగులు పడరాని పాట్లు పడవలసి వస్తుందని స్థానిక ప్రజల నుంచి పిర్యాదులు వస్తున్నాయని అన్నారు. ముఖ్యంగా ఆరోగ్య కేంద్రంలో మహిళలు అనేక సమస్యలతో బాధపడుతున్నారు. సరైన సదుపాయాలు లేక గర్భిణీ స్త్రీలకు ప్రసవ సమయంలో సౌకర్యం లేమితో కష్టంగా మారిందని తెలిపారు. గత ప్రభుత్వంలో ఉన్న సౌకర్యాలు ప్రస్తుతం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లేకపోవడం వల్ల మహిళా రోగులు పడరాని పాట్లు పడుతున్నారని, దీని వల్ల గర్భిణీ స్త్రీల ప్రవాసుల సంఖ్య 51 నుంచి 19 కి పడిపోయింది. కావున బాలానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సామాన్య ప్రజలతో పాటు మహిళా రోగులు పడుతున్న అవస్థలను దృష్టిలో ఉంచుకుని సౌకర్యాలు కల్పించాలని మంగళవారం గౌరవ అతిథిగా వచ్చిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహను కలిసి ఆయన వినతి పత్రం అందజేశారు.

విద్య, వైద్యంలో రాజకీయాలకు తావు లేదు



- వైద్య శాఖ మంత్రి దామోదర రాజానర్సింహా

నవ తెలంగాణ-బాలానగర్

కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని లయన్స్ క్లబ్ లో సభ్యుడుగా ఉన్న వ్యక్తి కమిట్మెంట్‌తో పనిచేయడం అంత ఆశామాషి కాదని, స్వార్థన్ని పక్కన బెట్టి సుమారు 40 సంవత్సరాలుగా నిరుపేదలకు సేవచేయడం ఎంతో అభినందనీయమని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజానర్సింహా అన్నారు. మంగళవారం బాలానగర్‌లోని వై.శంకర్ లయన్స్ క్లబ్ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ అనేది గొప్ప చరిత్ర ఉన్న సంస్థ అని జోగిపేట ప్రాంతంలో కంటి పరీక్షలు ఎక్కువగా జరుగుతుంటాయని అన్నారు. సామాన్యుడికి సంబంధించి కేవలం రెండు ప్రధాన అంశాలు ప్రాధాన్యతను సంతరించుకుంటాయని, ప్రధానంగా విద్య, వైద్యం అన్నారు. తల్లిదండ్రులు తమ బిడ్డలకు మంచి ప్రమాణాలతో కూడిన విద్య కావాలని కోరుకుంటూ, విద్య భారం కాకూడదని ఆలోచిస్తారని అన్నారు. వైద్య సేవ ప్రభుత్వం అందించాలని ప్రతీ ఒక్క సామాన్యుడు ఆశిస్తాడని అన్నారు. విద్య, వైద్యంలో రాజకీయాలకు తావులేదని, ఏ ప్రభుత్వం ఉన్నా ఇవి తప్పకుండా చేయాల్సిన అవసరం చాలా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, కొప్పిశెట్టి దినేష్ కుమార్, బాలానగర్ డివిజన్ ప్రెసిడెంట్ మధు గౌడ్, గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, కాంగ్రెస్ నాయకులు పులి శివకుమార్ గౌడ్, దళిత నాయకులు బందిగ నర్సింహ, సంజీవ రావు, మదన్ మోహన్, జెల్లా శివ, ఆకుల నరేందర్, బాతుల అనిల్, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ హేమకు ఓయూ డాక్టరేట్



నవతెలంగాణ-ఓయూ

సీతాఫల్ మండి కార్పొరేటర్ సామల హేమకు ఓయూ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం నుంచి డాక్టరేట్ దక్కింది. ప్రొ. సంపత్ కుమార్ పర్యవేక్షణ లో " ఎ స్టడీ ఆన్ రోల్ ఆఫ్ టీ హబ్ (టెక్నాలజీ హెబ్) అండ్ ఉమెన్ ఎంటర్ ప్రియున్యూర్స్ హబ్ ఇన్ ప్రమోటింగ్ ది ఐటీ ఎంటర్ ప్రియునుర్ ఇన్ తెలంగాణ స్టేట్ " అనే అంశంపై పరిశోధనను పూర్తి చేయడంతో ఆమెకు ఓయూ డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రిసెర్చ్ చేయడానికి సహకరించిన టీ హబ్, వీ హబ్ వారికి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. తన డాక్టరేట్ పొందేందుకు సహకరించిన ఓయూ వీసీ, బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం స్టాఫ్ ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు చెప్పారు. హేమ సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని సీతాఫల్ మండి కార్పొరేటర్‌గా రెండసారి గెలుపొంది పలువురు మన్నలు పొందారు. ఆమెకు స్థానికులు, బీఆర్ఎస్ నేతలు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఓయూ డీన్ యూజీసీగా ప్రొ.బి.లావణ్య బాధ్యతలు..



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం డీన్ యూజీసీగా ప్రొ.బి. లావణ్య మంగళవారం పరిపాలనా భవన్‌లోని తన కార్యలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆమెకు పలువురు ప్రొఫెసర్లు, విద్యార్థులు ,ఉద్యోగులు శుభాకాంక్షలు తెలియజేశారు.

జీహెచ్ఎంసీ సర్కిల్ 19లో

700 మందితో కుల గణన సర్వేకు ఏర్పాట్లు

- సిబ్బందికి శిక్షణనిచ్చిన అధికారులు
- జీహెచ్ఎంసీ సర్కిల్ 19

డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

జీహెచ్ఎంసీ సర్కిల్ 19 పరిధిలో ప్రభుత్వం ఆదేశాల మేరకు నవంబర్ 6వ తారీఖు నుంచి 30వ తారీఖు వరకు ప్రతి ఇంటినీ సందర్శించి కుల గణన సర్వే చేసేందుకు 700 మంది సిబ్బందికి పూర్తి శిక్షణ ఇచ్చినట్టు సర్కిల్ 19 డిప్యూటీ కమిషనర్ జికియ సుల్తానా తెలిపారు. మంగళవారం మీడియాతో వారు మాట్లా డుతూ "ఈ సర్వేలో ప్రభుత్వ పాఠశాలల ఎలిమెంటరీ స్కూల్, ప్రయివేటు స్కూల్ ఉపాధ్యాయులు, జీహెచ్ఎంసీ అన్ని శాఖల సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు పాల్గొంటున్నారు. మొదటి మూడు రోజులు కుటుంబాలతో పొయ్యి వెలిగించి నివాసం ఉంటున్న ఇంటి యజమానులను, కిరాయి దారులను గుర్తించి ఆ ఇంటి తలుపులకు స్టిక్కర్లు వేస్తాము. 150 ఇండ్లకు ఒక ఈ న్యుమరేటర్ ఆఫీసర్‌ను ఏర్పాటు చేశాము. సర్వే పూర్తయ్యే వరకు అతను బాధ్యత తీసుకుంటాడు. 56 ప్రశ్నలతో కూడిన పత్రాలను తీసుకుని వెళ్లి కుటుంబ యజమాని నుండి సమాచారం సేకరిస్తారు." అని తెలిపారు.

సర్వే ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహిస్తారని, ఆదివారం కూడా సర్వే జరుగుతుందని, ఎవరైనా ఇంటికి తాళం వేసి వెళ్లిన యెడల పక్కవారికి చెప్పి వెళ్లాలని ,మీరు ఉన్న సమయంలో వచ్చి సర్వే చేస్తారని ,వచ్చిన వారికి సరైన వివరాలు చెప్పాలని, ఎలాంటి జిరాక్స్ కాపీలు ఇవ్వవలసిన అవసరం లేదని తెలిపారు. ఆధార్ కార్డు చూపిస్తే అందులో ఉన్న విధంగా పేర్లు తప్పు రాకుండా చూసి రాసుకుని తిరిగి ఇస్తారన్నారు. బ్యాంకు ఎకౌంటు ఉన్న యెడల ఎకౌంటు ఉన్నట్టు చెప్పాలని, ఓటర్ కార్డు ఉన్న యెడల తెలియపరచాలని చెప్పారు. కుటుంబ సభ్యుల వివరాలు కులము, చేస్తున్న వత్తి వివరాలు మాత్రమే సేకరిస్తారని, రేషన్ కార్డు ఉన్న యెడల ఉన్నట్టు చెబితే సరిపోతుందని, ఇంటి యజమాని అయితే యజమాని అని చెప్పాలన్నారు. కిరాయిదారులు అయితే కిరాయికి ఉన్నట్లు చెప్పాలని, అన్ని వివరాలు గోప్యంగానే ఉంచబడతాయని, సర్వేకు వచ్చిన వారికి సహకరించి అన్ని వివరాలు తెలపాలని కోరారు.

అమీన్‌పూర్‌లో హైడ్రా సర్వే



నవతెలంగాణ-సిటీబ్యూరో

అమీన్‌పూర్‌లో హైడ్రా సర్వే నిర్వహించింది. పార్కులు, రహదారులు కబ్జాకు గురైనట్టు స్థానికుల నుంచి ఫిర్యాదులు రావడంతో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాలతో జాయింట్ డైరెక్టర్ నేతృత్వంతో హైడ్రా అధికారులు సర్వే నిర్వహించారు. ఎకరాకుపైగా ఉన్న పార్కు స్థలంతోపాటు, రహదారులను గోల్డెన్ కీ వెంచర్ వాళ్లు కబ్జాచేశారంటూ ఫిర్యాదు చేశారు. ఇరు పక్షాల వాళ్లు కోర్టును ఆశ్రయించడంతో హైకోర్టు ఆదేశాల మేరకు హైడ్రా సర్వే జరిపించారు. 5 సర్వే నంబర్లలోని 150 ఎకరాలకు పైగా ఉన్న స్థలాన్ని సర్వే చేశారు. వెంకటరమణ కాలనీ, చక్రపురి కాలనీ వాసులు, గోల్డెన్ కీ వెంచర్ నిర్వాహకులతోపాటు, పరిసర కాలనీ వాసులు, గ్రామస్థుల సమక్షంలో సర్వే కొనసాగింది. ఈ సందర్భంగా హైడ్రా అధికారులు లే ఔట్లను పరిశీలించారు. సర్వే నంబర్ల ఆధారంగా, పార్కు స్థలాలతో పాటు, రహదారులను పరిగణలోకి తీసుకున్నారు. సర్వే నంబర్లు, హద్దు రాళ్ల ఆధారంగా భూముల సరిహద్దులను నిర్ధారించి, ఎవరి లే ఔట్‌లోకి ఎవరు చొరబడ్డారన్నా విషయాన్ని తేల్చేందుకు హైడ్రా అధికారుల ప్రయత్నిస్తున్నారు. సర్వేలో హైడ్రా, హెచ్ ఎండీఏ, మున్సిపాలిటీ, రెవెన్యూ, సర్వే శాఖల అధికారులు పాల్గొన్నారు.



పనులు పరిశీలించిన కార్పొరేటర్

నవతెలంగాణ-ఓయూ

హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ డివిజన్‌లోని వెంకట్ రెడ్డి నగర్ వీధి నెంబర్ 9లో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ప్రజలకు ఇబ్బందిగా కలగకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానికులు చాలా సంతోషంగా ఉందని.. సుమారు 20 సంవత్సరాల క్రితం రోడ్డు నిర్మాణం చేశారని.. ఇప్పుడు మళ్లీ కొత్త సీసీ రోడ్డు నిర్మించారని కార్పొరేటర్‌కు శాలువాతో సత్కరించారు. ఏఈ సాయికిరణ్ ,వర్క్ ఇన్‌స్పెక్టర్ రమేష్ స్థానికులు పాల్గొన్నారు.

తిరుమలగిరిలో ప్రజా పాలన కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-కంటోన్మెంట్

కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలన్నీ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మంగళవారం తిరుమలగిరి తహశీల్దార్ కార్యాలయంలో ప్రజా పాలన సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ మేరకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, స్థానికులు ప్రజా పాలన కేంద్రం ఉపయోగించుకోవాలని సూచించారు. ఆర్డీవో సాయి ఎమ్మార్వో అశోక్ కుమార్, కాంగ్రెస్ నాయకులు సదానంద,బలవంత రెడ్డి, అశ్రఫ్, మారుతి గౌడ్, బీజేపీ నాయకులు మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-బేగంపేట్

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రకటించిన తులం బంగారం ఎప్పుడు ఇస్తారని లబ్దిదారులు ప్రశ్నిస్తున్నారని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం సికింద్రాబాద్ తహశీల్దార్ కార్యాలయంలో బేగంపేట, రాంగోపాల్ పేట, మోండా మార్కెట్, బన్సీలాల్ పేట డివిజన్ లకు చెందిన 70 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మీ 58, షాదీముబారక్ 12 చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడపడుచు పెండ్లికి ఆర్థిక సహాయం అందించి అండగా నిలవాలనే ఆలోచన తో బీఆర్ఎస్ ప్రభుత్వం కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ కార్యక్రమాన్ని చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. కానీ అసెంబ్లీ ఎన్నికల ముందు కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ లబ్ధిదారులకు తులం బంగారం కూడా ఇస్తామని ప్రకటించి ఏడాది కావస్తున్నా ఇవ్వడం లేదని, ఎప్పుడు ఇస్తారనేది ప్రభుత్వం స్పష్టం చేయాలని లబ్దిదారులు అడుగుతున్నారన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఆర్డీఓ, తహశీల్దార్ లను ఎమ్మెల్యే కోరారు. లబ్దిదారులకు ఆర్థిక సహాయం అందించడంలో జాప్యం జరుగుతుందని, ఆలస్యం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ ఆర్డీఓ సాయిరామ్, బేగంపేట, బన్సీలాల్ పేట కార్పొరేటర్ లు టి. మహేశ్వరి, కుర్మ హేమలత, మాజీ కార్పొరేటర్ అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, తహశీల్దార్ పాండు నాయక్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు ఆకుల హరికృష్ణ, అత్తిలి శ్రీనివాస్ గౌడ్, వెంకటేషన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు గర్వించదగ్గ ప్రపంచ మేధావి ప్రొ.సాయిబాబా



- సాయిబాబా సంస్మరణ సభలో వక్తలు

నవతెలంగాణ -ఓయూ

ప్రపంచ గర్వించదగ్గ ప్రపంచ మేధావి ప్రొ. సాయిబాబా అని వక్తలు అన్నారు. ఇటీవలే మృతి చెందిన ప్రొ. జి.ఎన్.సాయి బాబా సంస్మరణ సభను మంగళవారం ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల లో ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఓయూ రీసెర్చ్ స్కాలర్ ఆజాద్ అధ్యక్షత వహించగా ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ 90 శాతం అంగవైకల్యం ఉన్న వ్యక్తి ని రాజ్యం ఎందుకు 10 సంవత్సరాలు అండసెల్ లో నిర్బం ధించిందో ప్రతి ఒక్కరూ ఆలోచించాలన్నారు. ఆదివాసుల హక్కుల కోసం పోరాడినందుకు, జాతుల సమస్యపై పోరాటం చేసినందుకు, దోపిడీ లేని సమాజాన్ని కల గన్నందుకు సాయిబాబా ను రాజ్యం నిర్బంధించిందన్నారు. చివరకు 10 సంవత్సరాల తర్వాత నిర్దోషి అని తీర్పు నివ్వటం ద్వారా అతని విలువైన సమయాన్ని వృధా చేయటంతో ఈ దేశంలో ఎవరు నేరస్థులో తేలిందన్నారు. పాఠాలు చెప్పే అధ్యాపకుల పై ఇలాంటి కేసులు పెట్టి వేధించడం తక్షణమే మానుకోవాలన్నారు. సాయిబాబా ను హత్య చేయడం ఉద్యమాలను అణచివేయడం కాదని.. సాధ్యమైతే ఆకలిని, అసమానతలు లేకుండా చేయాలన్నారు .ఆదివాసుల పై ప్రభుత్వాలు చేసే దుర్మార్గ దాడులను అడ్డుకోవడమే సాయిబాబా కు మనమిచ్చే అసలైన నివాళి అన్నారు.

ఓయూ ప్రొఫెసర్ ప్రొ. కాశిం మాట్లాడుతూ. విద్యార్థి దశ నుంచి అలుపెరుగకుండా 30 సంవత్సరంలు ప్రజల కోసం పోరాటం చేసిన మహా విప్లవ కారుడు సాయిబాబా అన్నారు. జైలు లో రాజకీయ ఖైదీల హక్కుల కోసం, కులవివక్షకు వ్యతిరేకంగా సాయిబాబా తీవ్రమైన పోరాటాన్ని కొనసాగించడన్నారు.జాతుల సమస్యపై ఎఐపీఆర్ ఎఫ్ ఆధ్వర్యంలో చారిత్రాత్మక ఐక్య సంఘటన ఉద్యమ నిర్మాణం చేశారన్నారు. ప్రత్యేక తెలంగాణ ప్రజాస్వామిక ఆకాంక్షలు అనే నినాదం తో1997 లో వరంగల్ డిక్లరేషన్ సభ 2 లక్షల మందితో నిర్వహించాడన్నారు. అతని పై తప్పుడు కేసు పెట్టి అనారోగ్యానికి గురయ్యేలా చేసి తన మరణానికి రాజ్యమే ప్రధాన కారణం అన్నారు. ప్రస్తుత ఫాసిస్ట్ సందర్భం లో విశాల ప్రజా ఉద్యమాల ఐక్య సంఘటన ఎంతో అవసరం ఉందన్నారు. సాయిబాబా స్ఫూర్తితో ఉపా రద్దు కోసం పోరాడాలన్నారు. ప్రజా ఉద్యమాలు బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొ. గడ్డం లక్ష్మణ్, ప్రొ. కొండ నాగేశ్వరరావు, ప్రొ. ఆమంచి నాగేశ్వరరావు, సాయిబాబా కూతురు మంజీర, సాయిబాబా తమ్ముడు రాందేవ్, విద్యార్థి సంఘాల నాయకులు వరంగల్ రవి, శరత్ చమర్, సునీల్ శెట్టి,రవినాయక్ సత్య, ఎస్. నాగేశ్వరరావు, అఖిల్ ,శ్రీకాంత్,బట్టు వెంకటేశ్వర్లు, ఉదయ్, సునీల్ నీరడి, వేదంత మౌర్య పాల్గొన్నారు.

డి సన్స్ పటోలా ఆర్ట్స్ వస్త్ర ప్రదర్శన షురూ...



నవతెలంగాణ - బంజారాహిల్స్

బంజారాహిల్స్‌లోని రోడ్ నెంబర్ 1లో గల లేబుల్స్ పాప్-అప్ స్పేస్‌లో కొలువుదీరిన డి సన్స్ పటోలా ఆర్ట్స్ వస్త్ర ప్రదర్శనను నగర సోషలైట్ సుషీల బొకడియా మంగళవారం ప్రారంభించారు. విభిన్నమైన హ్యాండ్లూమ్ చీరలతో పాటు ముఖ్యంగా పటోలా ఆర్ట్ చీరలు, పటోలా హ్యాండ్లూమ్, సిల్క్ వస్త్రోత్పత్తులను ఒకే వేదికలో ప్రదర్శించడం అభినందనీయమని ఆమె అన్నారు. నేరుగా వీవర్ నుంచి వినియోగదారునికి అందించేందుకు ఏర్పాటైన ఈ ప్రదర్శన ప్రతి ఒక్కరూ సందర్శించి, చేనేతకారులను ప్రోత్సహించాలని కోరారు. డి సన్స్ పటోలా ఆర్ట్స్ ఎక్స్‌పో నిర్వాహకుడు భవిన్ మక్వానా మాట్లాడుతూ...నేత కార్మికులను ప్రోత్సహించడంతో పాటు చేనేత పరిశ్రమకు మార్కెట్‌ను అందించడమే ఈ ఎగ్జిబిషన్ ప్రధాన సామాజిక లక్ష్యం అని వివరించారు. వెడ్డింగ్ ప్రత్యేక కలెక్షన్స్ వేదికగా ఈ షోలో రాజ్‌కోట , పటోలా దుపట్టా,పటోలా శాలువాలు, సింగిల్ పటాన్ చీరలు,సింగిల్ పటోలా దుప్పట, పటాన్ పటోలా చీరలు, సిల్క్ టష్యూ పటోలా వంటి 10 వేల రకాల ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయని, సిల్క్ కో-ఆపరేటివ్ సొసైటీలు తమ ఉత్పత్తులను వివిధ రాష్ట్రాల నుంచి ప్రదర్శిస్తున్నాయని, ఈ నెల 11 వ తేదీ వరకు ప్రదర్శన కొనసాగుతుందని నిర్వహకులు తెలిపారు.



నూతన నియామకాలు

నవతెలంగాణ-ఓయూ

ఓయూ వీసీ ప్రొ.ఎం.కుమార్ మంగళవారం జువలజీ విభాగం ప్రొఫెసర్ ప్రొ.సి.శ్రీనివాసులును నోడల్ ఆఫీసర్ రుసా 2.0గా, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం మాజీ హెడ్ ప్రొ. ఆర్.రాజేంద్రను డీన్ సీడీసీగా, ప్రొ.బి.శ్రీనగేష్ ను ఇన్‌చార్జి ఆర్‌సీయూఈఎస్‌గా నియమించారు. వీసీ ఈ మేరకు నియామక పత్రాలు అందజేశారు. వీరు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు..

ఐఏఎస్ అమోయ్ కుమార్‌పై ఎందుకీ కక్ష..?

- అమోయ్ కుమార్‌కు మద్దతుగా పోరుకు బీసీ సంఘాలు

సిద్ధం కావాలని బీసీ నేత లింగంగౌడ్ పిలుపు



నవతెలంగాణ-ఓయూ

ఒక బీసీ బిడ్డ ఐఏఎస్ అమోయ్ కుమార్ పై ఆరోపణలు తగదని, పనిచేసిన ప్రతి జిల్లాలోనూ తన నిష్పక్షపాత నిధుల నిర్వహణతో అందరి మన్ననలు అందుకున్న ఆయన ఇప్పుడు ప్రభుత్వానికి ఎందుకు లక్ష్యంగా మారి అవినీతి మరక వేయించుకోవాల్సి వచ్చిందిని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగం గౌడ్ ప్రశ్నించారు. ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీ పెద్ద తలలను బయటకు లాగేందుకు అమోయ్ కుమార్‌ను పావుగా వాడుకుంటుందా అనే ప్రశ్న బీసీ వర్గాల్లో ఉందన్నారు. వాస్తవంగా గత ప్రభుత్వ హయాంలో అక్రమంగా భూములకు అధికారిగా క్లియరెన్స్ ఇచ్చి ఉంటే ఇప్పటి ప్రభుత్వం రద్దు చేసే అవకాశం ఉందన్నారు. కానీ అతన్ని ఒంటరిని చేసి కోట్ల రూపాయల అవినీతికి పాల్పడినట్టుగా బదనాం చేసి అతని సిన్సియార్టీని అపహాస్యం చేయడం ఏ మేరకు సమంజసమని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో పెద్దల ఆదేశాలు లేకుండా ఏ అధికారి అయినా పని చేశారా అనే ప్రశ్నకు ఎప్పటికైనా సమాధానం లభిస్తుందా అన్నారు. అట్లాంటి పరిస్థితుల్లో ఉన్నత స్థాయి అధికారిగా అప్పటి ప్రభుత్వ పెద్దల ఒత్తిళ్లకు తలొగ్గి ఏదైనా పొరపాటు చేసి ఉంటే.. ఆ భూముల హక్కుల రద్దు చేయవచ్చు. కానీ ఇలా టార్గెట్ చేసి అతడిని అవినీతిపరుడిగా చిత్రీకరించే ప్రయత్నం చేయడం బీసీ వర్గాలను విస్మయానికి గురిచేస్తుందన్నారు. అందుకే రాష్ట్రంలోని బీసీ సంఘాలు ఐఏఎస్ అమోయ్ కుమార్ కు జరిగిన అన్యాయంపై పోరాడేందుకు సమాయత్తమవుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో బీసీల ఉద్యమం ఊపందుకున్న నేపథ్యంలో ఒక బీసీ కలెక్టర్‌ను కాపాడుకునేందుకు ఆయనకు అండగా నిలిచేందుకు బీసీ సంఘాల పెద్దలు సంసిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు.

ఓయూలో జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ వర్ధంతి



నవతెలంగాణ-ఓయూ

పీడీఎస్‌యూ (విజంభణ) ఓయూ ఆధ్వర్యంలో పీడీఎస్‌యూ నిర్మాత కామ్రేడ్ జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ వర్ధంతిని ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ (విజంభణ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లూరి విజయ్ మాట్లాడుతూ జార్జిరెడ్డి అమరత్వం పొందిన తర్వాత జేసీఎస్ ప్రసాద్ పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం బాధ్యతలను తన భుజస్కందాలపై వేసుకొని సమ సమాజ స్థాపన కోసం అంతరాలు లేని, అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం కషి చేశారని తెలిపారు. పీడీఎస్‌యూ సంఘాన్ని తెలుగు నేలపై రెపరెపలాడించాం న్నారు.. 1975 నవంబర్ 5న ఖమ్మం జిల్లా ఇల్లందు తాలూకా చీకటి గండ్ల అడవుల్లో బూటకపు ఎన్‌కౌంటర్ పేరుతో రాజ్యం అతన్ని హత్యగావించిందన్నారు. నేటికీ 49 సంవత్సరాలు కావస్తున్నా విద్యార్థులు ఆయన ప్రేరణ స్ఫూర్తితో జార్జిరెడ్డి జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ ఆశయాల సాధన కోసం ఉద్యమాలు కొనసాగిస్తున్నారని తెలిపారు.

ఎమర్జెన్సీలో ఏ విధమైన పరిస్థితులు ఉన్నాయో నేడు కూడా అదే విధంగా బీజేపీ ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను, ఆదివాసీలకు అండగా నిలబడుతున్న వారిపై అక్రమ కేసులు, క్రూరమైన చట్టాలు బనాయించి జైల్లో నిర్బంధిస్తున్నారన్నారు. విద్యారంగాన్ని కాషాయకరించి పాఠ్యాంశాల్లో పురాణాలు మతోన్మాదుల చరిత్ర చేర్పిస్తున్నారన్నారు. విద్యార్థులందరూ జార్జి రెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, స్ఫూర్తితో విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రాయి సిడం బాపూరావు, హైదరాబాద్ కన్వీనర్ దుర్గం దిలీప్, ఓయూ నాయకులు జస్వంత్, నవీన్, సుధాకర్, సంతోష్, మనోజ్, అరుణోదయ నాయకులు రాకేష్, అరుంధతి సరస్వతి పాల్గొన్నారు.

'ఆర్టీసీ కార్మికుల సమస్యలకు పరిష్కారమేది..?'

- కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత



నవతెలంగాణ-సిటీబ్యూరో

11 నెలలు గడిచినా ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల పెండింగ్ సమస్యలు పరిష్కరించ లేదని తెలంగాణ ఆర్టీసీ జేఏసీ చైర్మెన్ వెంకన్న, తెలంగాణ ఆర్టీసీ మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రటరీ, ఆర్టీసీ జేఏసీ వైస్ చైర్మెన్ థామస్ రెడ్డి మరంరెడ్డి విమర్శించారు. హైదరా బాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని తెలంగాణ ఆర్టీసీ జేఏసీ ప్రతినిధులు మంగళవారం కలసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 మాసాలైనా ఇచ్చిన హామీలు అమలు చేయలేక పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యల పరిస్కారం కోసం నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శనలు, సామూహిక నిరాహార దీక్షలు చేసినా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో దశల వారీగా ఉద్యమాలకు శ్రీకారం చుట్టిన్నట్టు వెల్లడించారు. అంతేకాకుండా రాష్ట్రంలో ఉన్న జిల్లా కలెక్టర్లందరికీ వినతి పత్రాలు సమర్పించనున్నట్టు తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయడం, ట్రేడ్ యూనియన్లను పునరుద్ధరించడం, 2021 వేతన సవరణ చేయడం, ప్రయివేటు బస్సులు రద్దు చేస్తూ, ఆర్టీసీ కొత్త బస్సులు కొనుగోలు చేసి కొత్త నియమాలు చేపట్టడం, మహాలక్ష్మి పథకానికి సంబంధించి ప్రతి నెలా రూ. 350 కోట్లు విడుదల చేయడం తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. తమ డిమాండ్లపై రాష్ట్ర ప్రభుత్వం దిగిరాక పోతే సచివాలయం ముట్టడితో పాటు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.కమలాకర్ గౌడ్, ఎండి. అహ్మద్ అలీ, వి.రాములు, ఆర్. ఎస్. రెడ్డి, బి. ధనుంజయ్, ఎం. ఐలయ్య సి.కె.రెడ్డి, ఎం.రాఘవయ్య, బి.మల్లయ్య, డి.రవి, కె.లక్ష్మయ్య ఎల్. ఎస్.గౌడ్, బి.నాగరాజు, సి. నరేష్ గౌడ్, ఆంటోని, స్వామి, వెంకటేష్, సురేందర్, నర్సింలు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.


ప్రభుత్వ అధికారుల పనితీరుపై సర్వే

- రాష్ట్ర వ్యాప్తంగా అభిప్రాయ సేకరణ.
- యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఆధ్వర్యంలో నిర్వహణ



నవతెలంగాణ- అమీర్‌పేట

ప్రభుత్వ అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉంటూ సేవకులుగా పనిచేయాలని యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సలహాదారులు ఆర్పీ పట్నాయక్ అన్నారు. మంగళవారం యూత్ పర్ యాంటీ కరప్షన్ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వ అధికారుల పనితీరు, రాజకీయ నాయకుల అవినీతిపై సర్వే కార్యక్రమాన్ని అమీర్ పేటలోని తన ఆఫీసులో ప్రారంభించారు. ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ, వారికి నిస్వార్థంగా సేవ చేయాల్సిన ప్రభుత్వ అధికారులు కొంతమంది అవినీతికి పాల్పడుతూ సామాన్యులను ఇబ్బందికి గురిచేస్తున్నారన్నారు. ఏఏ ప్రభుత్వ శాఖలలో ఎంత అవినీతి ఉంది, అధికారుల పనితీరు ఎలా ఉంది అనే పలు అంశాలపై సర్వే జరుగుతుందన్నారు. యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో నవంబర్ 5 నుంచి డిసెంబర్ 5వరకు సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. సర్వేలో యువతను, రైతులను, మహిళలను అన్ని వర్గాల ప్రజలను కలిసి వారి అభిప్రాయం సేకరిస్తున్నామన్నారు. సర్వే ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రెండు రకాలుగా చేస్తున్నామన్నారు. నెలరోజుల పాటు సర్వే చేసిన తర్వాత సర్వే రిపోర్టును యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ప్రధాన సలహాదారులు మాజీ సీబీఐ జేడీ లక్ష్మీనారాయణ విడుదల చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్రవంతి గాధిరాజు, కొన్నె దేవేందర్, వరికుప్పల గంగాధర్, బత్తిని రాజేశ్, కోమటి రమేశ్ బాబు, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.



టీటీడీ పాలకమండలి సభ్యునికి శుభాకాంక్షలు

నవతెలంగాణ-కంటోన్మెంట్

తెలుగుదేశం పార్టీ సీనియర్ యువ నాయకులు నన్నూరి నర్సిరెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యునిగా నియమితులైన సందర్భంగా ఆయనను పార్టీ సీనియర్ కార్యకర్త, మేడ్చల్ మల్కాజిగిరి పద్మశాలి సంఘం జాయింట్ సెక్రెటరీ గుర్రం రామకష్ణ మంగళవారం ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం శాలువాతో సన్మానించారు. గుర్రం రామకష్ణ మాట్లాడుతూ తెలుగుదేశంలో పార్టీని నమ్ముకున్న వారికి సముచితస్థానం లభిస్తుందనడానికి నర్సిరెడ్డి నియామకం నిదర్శనమన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రామాంజనేయులు యాదవ్ పాల్గొన్నారు

రాహుల్‌గాంధీ సమావేశానికి తరలిన నాయకులు



నవతెలంగాణ-కంటోన్మెంట్.

బోయిన్‌పల్లిలోని గాంధీ ఐడియల్ కార్యాలయంలో సమావేశానికి హాజరైన రాహుల్ గాంధీకి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ మేరకు అడుగడుగునా స్వాగత ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. కార్యకర్తలు భారీ సంఖ్యలో తాడిపంట చౌరస్తాకు మధ్యాహ్నం చేరుకొని చేరుకుని స్వాగతం పలికేందుకు బారులు తీరారు.. కంటోన్మెంట్ నియోజకవర్గం నుంచి భారీ స్థాయిలో కార్యకర్తలు సమావేశ ప్రాంగణానికి తరలి వెళ్లారు. తాడ్బండ్ చౌరస్తాలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ భారీ జన సందోహంతో రాహుల్ గాంధీకి ఘన స్వాగతం పలికారు

కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ నాయకులు ఎంపీ రాహుల్ గాంధీ, అపార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, తెలంగాణ రాష్ట్రానికి విచ్చేసిన సందర్భంగా ఖైరతాబాద్ ఎమ్మె ల్యే దానం నాగేందర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి విజయరెడ్డిలు, ఆ పార్టీ శ్రేణులతో భారీ సంఖ్యలో ర్యాలీగా బయలుదేరుతున్న దృశ్యం.
నవతెలంగాణ - బంజారా హిల్స్...





నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
బుధవారం | నవంబర్ 06, 2024 | www.navatelangana.com

IN THE COURT OF THE HON'BLE XVI ADDL. DISTRICT JUDGE: RANGA REDDY DISTRICT, AT :MALKAJGIRI
O.S.No.80 OF 2018

BETWEEN:
1.E.S.S.R.Rama Chander and 2 ors
...Plaintiffs
And
1.Mrs.N.S.V.Lakshmi Rohini and 2 ors.
...Defendants

To,
1.All concerned
2.Greater Hyderabad Municipal Corporation, Represented by its Additional Commissioner, Malkajgiri Circle, Medchal Malkajgiri Dist.
Sir/Madam/s,
Take notice that the above suit was filed seeking a declaration that the plaintiffs are the only surviving legal heirs to their deceased parents namely Eranki Subba Rao and Eranki Jayalakshmi who expired on 21.06.2014 and 17.06.2017 respectively and succeeded to their estate. The hon'ble court directed the plaintiffs to take out publication to serve notice against defendant no.2 and 3 for appearance on 11.11.2024 at 10:30 am either in person or through counsel, duly instructed, who are interested to oppose or support the claim of the plaintiffs else, the matter will be heard on merits and decided based on the material available on record.

(BY ORDER OF THE COURT)
VIJAYA LAKSHMI, ADVOCATE
#101, Ground Floor, CH.XENO SUMMIT APARTMENTS JAIHIND ENCLAVE ROAD, MADHAPUR, HYDERABAD-500081
8790271233

IN THE COURT OF HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE : RANGA REDDY DISTRICT AT: IBRAHIMPATNAM
I.A.No.25 OF 2024 IN O.S.No.26 OF 2024

BETWEEN:-
T.Lathasree
...Petitioner/Plaintiff
AND
M/s.Sri Saimitra Housing Corporation" and others
...Respondents/Defendants

TO
1.M/s.Sri Saimitra Housing Corporation" Rep. by its authorized Agent O/o H.No.18-97, IInd Floor, Flat No.212, Rajani Gandha Apartment, Chaitanyapuri, Hyderabad-500 060.
...Respondent No.1/ Defendant No.1

Please take notice that the above suit is filed by the plaintiff for declaration to declare the Plaintiff as owner and possessor of the suit schedule property and perpetual injunction, in respect of land admeasuring Ac 3-00 gts in Sy.No. 80/ఆ/ఆ(80ఆ/1) situated at Nerra pally Village, Ibrahimpatnam Mandal, R.R.District. against you and others and in the said suit she also filed an application for restraining you and others from interfering in Petitioner's peaceful possession and enjoyment over the petition schedule property till the disposal of the suit and the same is posted for your appearance on 14-11-2024, kindly make it convenient to appear either in person or through an advocate in the above said court at 10-30 a.m. on the above said date, as otherwise the matter will be decided in your absence.

// By Order of Court//
T.NARSIMHA REDDY ADVOCATE,
H.No.42-593/3, Plot No.1 Part, Green Hills Colony, Moula-ali, Hyderabad – 040.
9963038686

IN THE COURT OF THE HONOURABLE V SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD. TS.
E.P.No.242 of 2023 in O.S.No. 1069 of 2016.

Between:
S.Ravi Kumar.
...Decree Holder/Plaintiff
AND
Smt.Kasturi Venku Bai G.Venkubai & others
...Judgement Debtors/Defendants

To,
1.Smt.Kasturi Venku Bai G.Venkubai W/o Late K.Raghunath Major, Occ:Service.
2.Kasturi Laxmi D/o Late K.Raghunath, aged about 23 yrs, Occ: Student.
3.Kasturi Gayatri D/o Late Raghunath aged about 21yrs, Occ: Student. All R/o H.No.5-4-1110, Road No.4, Subhdra Nagar, Vanasthali Puram, Hyderabad. TS.
(Judgement Debtors/ Defendants)

Take Notice that the Decree Holder/Plaintiff has filed the above E.P.No.242/2023 in O.S.No.1069/2016 before the above Court for the attachment of Eastern Portion of the First Floor to the Extent of 800 Sft (including common area) in premises No. 3-5-107, situated at Narayanguda Hyd. and the said E.P.is posted to 27-11-2024 for your appearance, in case if you fails to appear before the above E.P. in the above Court on 27-11-2024 at 10-30 A.M. inperson or through the Counse, the matter will be decided as per Law.

//BY ORDER OF THE COURT//
S.W.HYDRI
Advocate.
Office:11-4-638/A/6, Flat No.6 A.C.GUARDS HYDERABAD-500001
Cell No. 9908000020.

మహారాజు శ్రీ కర్నూలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో
O.S.NO-1196 / 2021

N. నాగప్రసాద్
...వాది
VS
B.V. సుబ్బన్న S/O B.అంబన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఉద్యోగం A.O హైదరాబాద్, సికింద్రాబాద్. తెలంగాణ రాష్ట్రం.
... ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్సు
పై నెంబర్ దావాలో వాది, ప్రతివాది నుండి దావా మొత్తం-రూ॥3,75,000-00 ముందు వడ్డీ. కోర్టు ఖర్చులు రాగోరి దావా దాఖలు చేసినాడు. ఇందులో ప్రతివాది అయిన నీకు ఆక్షేపణ ఉన్న 20-12-2024 తేదిన పగలు-10-30గం॥కు పై కోర్టులో హాజరై తెలుపు కోనవలమును లేని యెడల నీ పరోక్షమున విచారించి తీర్మానింపబడును.

కోర్టువారి ఉత్తు మేరకు
C. లక్షణ స్వామి
వాది పరం అడ్వకేటు
కర్నూలు
Ph-9491200966

IN THE COURT OF III ADDITIONAL SENIOR CIVIL JUDGE: RANG REDDY DISTRICT: AT: L.B.NAGAR
I.P.No. 27 of 2014

BETWEEN:
Pemmaraju Nagarjuna .Petitioner
AND
Ambati Satyanarayana & others ...Respondents

To,
Respondent No.1,3 TO 5,14,15,17 And 19
1. **Ambati Satyanarayana**, Aged Major, R/o Plot No.265, Bharadwaj Nilayam, Snehapuri Colony, Nagole, Uppal Mandal, Hyderabad, R.R.District
...Respondent No.1
2. **K.P.Sharat Chandra**, Aged Major, R/o Plot No.587, S.K.D. Nagar, Opp. Kartikeya Concept School, Vanasthalipuram, R.R.District **...Respondent No.3**
3. **M.Sudheer**, Aged Major, R/o H.No.8-2-609/K, Avenue-4, Banjara Hills, Hyderabad, R.R. District-79 **..Respondent No.4**
4. **Miryala Srinivas**, Aged Major, R/o H.No.3-6-105/A, Venkat Reddy Nagar, Ramanthpur, Uppal Mandal, R.R.District.
...Respondent No.5
5. **HDFC Bank Ltd.**, H.No.1-1-60/3, Suryodaya Building, Opp.Shoppers Stop, Berglumpet, Hyderabad-16
...Respondent No.14
6. **P.Narasimha Rao**, Aged Major, Bank of America Employee, Continuum Solutions, 5-B, Building Mind Space, Hitech City, Hyderabad-81.
...Respondent No.15
7. **Sriram City Union Finance Ltd.**, D.No.5-1/5/2, 1St Floor, Durga Nagar, Dilsukhnagar, Hyde-rabad-36
...Respondent No.17
8. **Sampala Srinivas**, Aged Major, R/oTCS C-Park, Hitech City Road, Land Mark Residency, Kothaguda, Hyderabad.
...Respondent No.19

NOTICE
The above named Petitioner filed the above Insolvent Petition against you and others to declare him as insolvent by discharging from the liabilities due and payable by him to you and other respondents. Said I.P. stands posted to **21-11-2024** at **10.30 A.M.** for appearance, objections/Claims. If you fail to appear on the said date before the said Court, the matter will be disposed of in accordance with law.

// By Order of the Court//
D.VIJAYENDER RAO
Advocate
G-2, H.No.2-2-18/31/B/1, D.D.Colony, Bagh Amberpet, Hyderabad-13.
Cell No.98489 21224

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE CUM XIV ADDL MM AT: HAYATHNAGAR.
O.S.No.799 of 2024

Between:
CIRABOINA MANGAMMA and others
...Plaintiffs
And
1.PANDI MURALI KRISHNA
2.All Concerned
...Defendants

NOTICE
To,
All Concerned ...Defendant No.2
Please take notice that the above named plaintiffs filed a suit for declare the plaintiffs are the absolute owner and possessor of the Open Land bearing Plot No: 28, admeasuring 200 Sq.Yards, equivalent to 167.22 Sq. Meters, in Survey No.12/7, situated at PIGLIPUR Village, presently ABDULLAPURMET Mandal, RANGA REDDY and bounded by: North: Plot No.29, South: Plot No. 27, East:Plot No. 25, West: 40 Feet Wide Road.
If any persons are having objection or right, title, interest and claim whatsoever in and over the aforementioned property and the legal heir of Late CIRABOINA NARSING RAO S/o Late MUTHYALU they may appear before the Hon'ble Court on Dt: 14/11/2024 at 10:30 A.M., if you fails to appear before the Hon'ble Court on the above said date and time, the case will be decided in your absence as per Law.

//BY ORDER OF THE HON'BLE COURT//
Sd/-
M/s.CH.SURESH, K.RAMA MURTHY
Advocates,
Plot No.149, H.No.4-13-86/11, Huda Sai Nagar Colony, Vanasthalipuram, Hyderabad-70.
Cell:98485 97228.
Counsel for the Plaintiffs

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT: AT: L.B.NAGAR
S.O.P.No.21 of 2024

Between :
1.Nukala Srinivasa Rao, S/o.Late. N.Satyanarayana
2.N.Annapurneshwara Rao, S/o. Late.N.Satyanarayana 1&2 are R/o.H.No.11-5-206/1, Plot No.17, Road No.3, Venkateshwara Colony, Saroornagar, R.R.Dist-500035, T.S.
3.U.Lalitha Kameshwari, W/o. U.Srinivas Shivnag, D/o.Late. N.Satyanarayana, R/o.Flat No.203, Plot No.112, Road No.3, Sookanya Homes, R.K.Puram, Saroornagar, Ranga Reddy District-500035, T.S.
...Petitioners
And
1.Bank of Baroda (Dena Bank) Venkateshwara Colony, Saroornagar Branch,
2.All Concerned
...Respondents

NOTICE
TO,
ALL CONCERNED
Take notice that the Petitioners hare in above have filed above succession O.P.to declare them as Successors of their mother Late. NUKALA BALA TRIPURA SUNDARI, W/o.Late.NUKALA SATYANARAYANA against All concerned. The Hon'ble Court pleased to post the case on 21-11-2024 for appearance of all concerned. Therefore, this notice is issued to All Concenred persons having any objections, claims, right or interest shall appear in person or through advocate before the above Hon'ble Court on 21-11-2024 at 10:30 AM. Failing which the matter will be decided accordingly.

"By the order of Hon'ble Court"
K.V.Kondal Rao
Advocate
Sudhershan Enclave, Alakapuri Colony, SRK Puram, Kothapet, R.R.District.
Mobile No: 8374232138

IN THE COURT OF THE HON'BLE II ADDL.JUNIOR CIVIL JUDGE CUM VI ADDL. M.MAGISTRATE: MEDCHAL-MALKAJGIRI: AT L.B.NAGAR
O.S.NO.2661 OF 2022

BETWEEN:
Mr.Ch.Jaipal Reddy
...PLAINTIFF
AND
Sri.Ch.Mohan Reddy & Others
...DEFENDANTS

TO.
D-2.Sri.L.Hemanth Kumar, S/o. Eswardas, aged about 54yrs, Occ: Service, R/o.H.No.12-11-309, Warasiguda, Secunderabad-500361.
D-3.Sri.M.Krishna Reddy, S/o. Late.Venkat Ram Reddy, aged about 49yrs, Occ: Business, R/o. H.No.2-2-647/278, Srinivas Nagar Colony, Bhag Ambarpet, Hyderabad-500013.
D-4.Smt.M.Rukmini, W/o. M.Srinivasa Chary, aged about 49yrs, Occ: House-wife, R/o. H.No.7-17/1/2, Nacharam, Hyderabad-50076

NOTICE
Whereas the above named Plaintiff have filed the above O.S against you for cancellation of sale deeds vide O.S.NO.2661/2022 on the file of Hon'ble II ADDL.JUNIOR CIVIL JUDGE : MEDCHAL-MALKAJGIRI: AT L.B.NAGAR which stands posted on.02-12-2024 for your appearance and you required to appear before the above said Court on the above said date at 10.30 A.M. either in person or through an Advocate duly instructed, failing which the matter will be decided in your absence.

// BY ORDER OF THE HONOURABLE COURT //
Sd/-
G.Pavan Kumar
Advocate
H.NO.3-11-473/1, Shiva Mahindra Nilayam, Shiva Ganga Colony, L.B.Nagar, Hyderabad-74.
Mob: 8142601555

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL SENIOR CIVIL MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: MALKAJGIRI
O.S.NO.149 OF 2024

Between:
Ramesh Bhadur Nigam and another
...Plaintiffs
AND
K.Gopinath Goud and others
...Defendants

To
Dandla Nagamani W/o Dandla Ravi, aged about 27yrs, Occ: Business, R/o.3-67, Vivekananda nagar, Near Raithubazar, Medipally Village and Mandal, Medchal Malkajgiri District.
Take notice that Plaintiffs filed above suit for Declaration and Injunction. You are hereby directed to appear before the Hon'ble II Additional Senior Civil Judge-cum-Assistant Sessions Judge, Medchal-Malkajgiri District, at Kushaiguda on 20/11/2024 at 10-30 A.M. in respect of the above case as otherwise, the matter will be decided in your absence.

//By order of the Court//
M.ARJUN REDDY
Advocate
#A2, 3-6-674, Lalitha Avenue, Street No. 10, Himayathnagar, Hyderabad-500029.
Ph: 9848933988

మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్ గారి కోర్టు.
ఐపి. నెం. 25/2023

బిట్వీన్:
తాతా రంగారావు ..... పిటీషనర్
మరియు
మేద సత్యసాయి బాబు మరియు ఇతరులు.
....రెస్పాండెంట్స్

R3) పులిపాటి చౌదరి S/o దేవి కన్న R/o L.B నగర్, మెయిన్ రోడ్, రంగారెడ్డి జిల్లా.
సెల్ నెం:- 9133535525.
సదరు పై నెంబర్ ఇన్సాల్వెన్సీ పిటీషన్ లో రెస్పాండెంట్లకు పిటీషనర్ బాకీలు చెల్లించలేని పరిస్థితులలో వుండి సదరు పిటీషన్ దాఖలు చేసినందున సదరు ఇన్సాల్వెన్సీ పిటీషన్ లో మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను మీరు తీసుకోనందున చివరి సారిగా పేపర్ ప్రకటన ద్వారా నోటీసులు పంపించమని శ్రీ కోర్టు వారు ఆర్డర్ వేసినారు. కావున ది.21-11-2024 న ఉదయం 10:30 గం.ని.లకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీకు పరోక్షంగా తీర్పు చెప్పబడును.

యస్.జి.యస్.పి. నాగేశ్వరరావు,
పి.చంద్రకళ అడ్వకేట్స్, నరసరావుపేట.

IN THE COURT OF HON'BLE ADDL.I ADDL. SENIOR CIVIL JUDGE MEDCHAL- MALKAJGIRI DISTRICT, AT: MEDCHAL
O.S.No.200 OF 2024

Between:
1.Parne Swetha and others
...Plaintiffs
And
1.K.Jayasimha Reddy
2.All concerned
...Defendants

To,
All concerned.
Please take notice that the above named Plaintiffs herein filed the above said suit for declaration to declare them as a legal heirs of late Parne Rams Krishna Reddy S/o.Parne Narsi Reddy who died on 25.07.2024 to claim All that Flat No.103, in first floor, in the complex known as "Subba Laxmi Residency " with a plinth Area of 1323.5 Sq.yards (including common areal and car parking, together with undivided share of land admeasuring 41.44 Sq.yards out of total land of 477.22 Sq.yards on plot No.168/ Part (west side Portion) in survey No.109, situated at Quthbullapur village, Municipal circle and Mandal, GHMC, Medchal-Malkajgiri District as such the person or persons who are interested in the above said matter they may approach the above said Hon'ble court on 25.11.2024 at 10.30 A.M either in person or through advocate failing which the matter will be heard and disposed off as per law.

//By order of the court//
M/s.J.Rama Krishna
A.Hussain, Paranjith Singh, Pinki Jha, M.Nagasahith,
Advocates
H.No. 48-19, Rami Reddy Nagar, Quthbullapur Municipal circle and Mandal, GHMC, Medchal District.

IN THE COURT OF THE HON'BLE II ADDL.JUNIOR CIVIL JUDGE CUM VI ADDL. METROPOLITAN MAGISTRATE: MEDCHAL-MALKAJGIRI: AT: L.B.NAGAR
O.S.NO.2351 OF 2022

BETWEEN:
Banoth Hari Singh,
...PLAINTIFF
AND
Late Banoth Rathan, Died By LRS. B.Lalitha, and others
...DEFENDANTS

TO.
D-1.Late Banoth Rathan, S/o. Chinna Bikku, @ Bikya, Died By LRS. B.Lalitha, W/o.Banoth Rathan, Aged about 55 yrs, Occ: Housewife,
D-2.B.Padma, D/o.Banoth Rathan, Aged about 43yrs, Occ:Housewife,
D-3.B.Raju,S/o.Banoth Rathan, Aged about 41 yrs, Occ: Business,
D-4.B.Rakesh, S/o.Banoth Rathan, Aged about 39yrs, Occ: Business, All R/o.H.No.8-326, Annojiguda Village, under Pocharam G.P, Ghatkesar Mandal, M.M. Dist.
D-6.N.Bichcha, S/o.Pedda Bikku, aged about 70yrs, Occ: Business, R/o.Annojiguda Village, under Pocharam G.P, Ghatkesar Mandal, M.M.Dist.
D-7.N.Vali, S/o.Pedda Bikku, aged about 80yrs, Occ: Business, R/o. Annojiguda Village, under Pocharam G.P, Ghatkesar Mandal, M.M.Dist.
D-8.Soli Chakru, S/o.Jodya, aged about 68yrs, Occ: Business, R/o. Annojiguda Village, under Pocharam G.P, Ghatkesar Mandal, M.M. Dist.
D-9.M.Shankar Reddy, S/o.Late Malla Reddy. aged about 58yrs, Occ:Business, R/o.H.No.12-15/C, Ramanthapur Uppal Medchal-Malkajgiri Dist.,
D-10.Sri Pentaiah, S/o.kistaiah. aged about 78yrs, Occ: Business, R/o.H.No.16-9-681, Old Malakpet, Hyderabad.
D-14.Bijjiga Alfred, S/o.Manikyam. aged about 64yrs, Occ: Business, R/o.Flat No.202, Rohit Avenue, Vijayapuri Colony, South Lalaguda, Secundrabad.

NOTICE
Whereas the above named Plaintiff have filed the above O.S against you for Declaration and to declare the Sale Deeds as null and void, non- est, illegal and not binding on the plaintiff vide O.S.No. 2351/2022 on the file of Hon'ble II ADDL. JUNIOR CIVIL JUDGE CUM VI ADDL. METROPOLITAN MAGISTRATE MEDCHAL-MALKAJGIRI: AT L.B.NAGAR which stands posted on.20-11-2024 for your appearance and you required to appear before the above said Court on the above said date at 10.30 A.M. either in person or through an Advocate duly instructed, failing which the matter will be decided in your absence.

//BY ORDER OF THE HONOURABLE COURT //
Sd/-
G.PAVAN KUMAR
J.RANGA REDDY
Advocate
H.NO.3-11-473/1, Shiva Mahindra Nilayam, Shiva Ganga Colony, L.B.Nagar, Hyderabad-74.

IN THE COURT OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURTS: AT: HYDERABAD.
O.S. No. 4266 of 2024

Between:
K Rama Devi & Others
...Plaintiffs
And
To All Concerned & Another
...Defendants

To,
All Concerned

NOTICE
Please take notice that the above named Plaintiffs have filed the above suit to Declare the Plaintiffs as Legal Heirs of Late Sri. Koyakar Srinivas, and the same is posted on 11-11-2024. That if any person/s has got any kind of objection in the above matter may appear before the Hon'ble Court on **11-11-2024** at 10.30 A.M. either personally or through an Advocate, failing the matter will be decided on the material available.

By the Order of the Court
Valentina
Advocate
Counsel for the Plaintiffs
Flat.101, 1st Floor, & Miss SWATHI SOMAN VINAR SOHANI ENCLAVE MEHDIPATNAM, HYD-28
Phone: 9505641119

In The Court of the VII th Addl Dt, Judge Kurnool
M.V.O.P No . 431/2023

K.Umadevi and others
... Petitioners
-VS-
P. Yasmeen and others
...Respondents

Notice to IIIrd Respondent
S.Shaikshavali, s/o s.Allabakash,driver of the Lorry bearing No-AP-39-TB-6612, H.No-12-8-585-42-1A, Mahaboob Colony,Varsiguda,Secenderabad
పై నెంబర్ m.v.o.p లో K.వెంకటేశ్వర్లు అనునతడు 14-03-2023 తేదిన రోడ్డు ప్రమాదములో చనిపోయినాడని అతనికి నష్టపరిహారంగా రూ॥2,00000/-ప్రమాదము జరిగిన రోజు నుండి (అర్జీదాఖలు చేసిన రోజు నుండి) 12%.P.A.ప్రకారము మరియు కోర్టు ఖర్చులు ఇప్పించుమని అర్జీ దాఖలు చేసినారు. ఇందులో 3వ రెస్పాండెంటు అయిన నీకు ఆక్షేపణ ఉన్న 14.11. 2024 తేదిన పగలు 10-30 గం॥కు పై కోర్టులో హాజరై తెలుపు కోనవలయును. లేని యెడల నీపరోక్షమున విచారించి తీర్మానింపబడును

కోర్టు వారి ఉత్తర్వు మేరకు
G. శ్రీనివాసులు
అర్జీదారు పరం
అడ్వకేటు
కర్నూలు
సెల్ నెం.98852 11736

Before the Hon'ble Deputy Registrar of Chits, Guntur
Dispute No. 66 / 2023

Between :
M/s.Margadarsi Chit Fund Pvt.Ltd., Market Centre, Guntur. ...Disputant
And
Mr. V.T.Krishna Manohar and Others
...Opponents

To:
OPP. No.3: Mr.P.Sridhar, S/o.P.Durga Rao, Res:F.No.501, Aarthipride, Gayatri Nagar Colony, Godavari Hema Quthubullapur, Hyderabad-500 045.
OPP.No.4: Mr.Ch.Venkatesh, S/o. Ch.V.V.Satyanarayana,Res:Villa 19, Bhavya's Nandanam, Nizampet, Hyderabad-500 085.
Please take notice that the above dispute is filed against Opponent No.3 & 4 for Recovery of Rs. 20,56,133/- (Rupees Twenty Lakhs Fifty Six Thousand One Hundered and Thirty Three Only) and the same is posted to **Dt. 26-11-2024** for the appearance of you before the Deputy Registrar of Chits O/o.District Registrar, Guntur at **10:30 a.m.** If you fail to attend the office of Deputy Registrar of Chits on that day the matter will be heard and decided exparte basis on the material available.
(By order of the Deputy Registrar of Chits)

Foreman / Branch Senior Manager, Margadarsi Chit Fund Pvt, Ltd., Market Centre, Guntur.

BEFORE THE MOTOR VEHICLES ACCIDENTS CLAIMS TRIBUNAL-CUM- PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE, AT MEDAK
M.V.O.P.NO. 07 OF 2023

Between:
Manda Santhosha
...Petitioner(s)/Claimant(s)
AND
K. Mallesham & Others
...Respondent(s)/Respondent(s)

To
R2. The Managing Director. M/s. Sneha Farms Pvt. Ltd Occ: Owner of the crime vehicle Ashok Leyland DCM Bearing No. TS07 UA 4475 R/o. H.No. 2-40/30/1 PLOT NO. 30 SY No.22 and 17A, Jublee garden Harsha Toyota Backside Kondapur Hyderabad Pin 500081
Whereas the petitioner herein filed the above MVOP, for grant of compensation for the Death of Manda Mallesh s/o. Venkaiah, met with motor vehicle accident involving your vehicle. The same is posted on 16-12-2024 for your appearance. You are hereby required to appear on that day at 10.30 AM either by person or through pleader, failing which the matter will be decided as per law.

//BY THE ORDER OF THE COURT//
V. Raji Reddy
Advocate,
Opp. Post Office Medak

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT NALGONDA
S.O.P.NO: 42 OF 2017

Between:
Ambati Muralidar & Another
...Petitioners/Petitioners.
AND
The Commissioner, Printing, Stationary & Stores purchases,(PTG Wing) Department, Chenchalguda, Hyderabad & Others.
...Respondents/Respondents.

To,
Ambati @ Chaya Smitha W/o Late Ambati Ram Venkateshwarlu,D/o Chaya Ravindragiri R/o H.No.15-7-155, Begum Bazar, Hyderabad.

NOTICE
You have been added as respondent No.5 in the above S.O.P. NO.42 of 2017 and inspite of sending summons you are not appearing before the Hon'ble Court. Therefore, the Hon'ble Court directed to publish the Court notice in Nava Telangana daily news paper at Hyderabad Edition vide I.A.No. 36 of 2024 dt.28-10-2024. Take notice that the above case stands posted on 20-11-2024 for your appearance as per the Court order, in S.O.P.NO.42 of 2017, on the file of Senior Civil Judge, Nalgonda. You have to appear before the said Court on 20-11-2024 either in person or by advocate failing which the matter will be decided set expartee. The notice is published as per the orders of the Hon'ble Court on or before 20-11-2024 at 10:30 A.M. Hence this notice.

//BY ORDER OF THE COURT//
M.RAMACHANDRA RAO
ADVOCATE
DATED: 06.11.2024
NALGONDA.

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT: L B NAGAR
O.S.NO. 320 OF 2024

Between:
M/s. Janmabhoomi Homes (P) Ltd., Rep. by its Director, Sri. N. Srinivasa Rao ...Plaintiffs
AND
V.Jothin Reddy & 2 Others
...Defendants

To,
Defendant No. 2,
Sri. N.Appa Rao, S/o: Late Narsimaiah,Aged about 83 Yrs, Occ: Business,R/o: 6-3-668/10/7, Durga Nagar Colony,Panjagutta, Hyderabad.

NOTICE
Please take notice that, the Plaintiff, M/s. Janmabhoomi Homes (P) Ltd., Rep. by its Director, Sri. N. Srinivasa Rao filed a suit bearing O.S. No. 320 of 2024 on the file of the Hon'ble II Addl. Senior Civil Judge, R.R. Dist. At L.B.Nagar, seeking declaration and other reliefs. Please take notice that the said matter is posted to 25-11-2024 for your appearance and counter/ Written Statement and you are hereby directed to appear either in person or through counsel along with all related documents, if any, at 10.30 A.M before the Hon'ble II Addl. Senior Civil Judge, R.R. Dist. At L.B.Nagar on 25-11-2024, failing which the matter will be heard and decided ex-parte.

(By Order of the Hon'ble Court)
[Counsel For Plaintiff]
Sri G. BHARATH REDDY
Advocate
First floor, Plot. No. 33, Road No.2, Vasthu Colony, Siris Road, L.B.Nagar Hyderabad.

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT: L B NAGAR
O.S.NO. 321 OF 2024

Between:
M/s. Janmabhoomi Homes (P) Ltd., Rep. by its Director, Sri. N. Srinivasa Rao ...Plaintiffs
AND
T. Padma & 2 Others
...Defendants

To,
Defendant No. 2,
Sri. N.Appa Rao, S/o: Late Narsimaiah,Aged about 83 Yrs, Occ: Business,R/o: 6-3-668/10/7, Durga Nagar Colony,Panjagutta, Hyderabad.

NOTICE
Please take notice that, the Plaintiff, M/s. Janmabhoomi Homes (P) Ltd., Rep. by its Director, Sri. N. Srinivasa Rao filed a suit bearing O.S. No. 321 of 2024 on the file of the Hon'ble II Addl. Senior Civil Judge, R.R. Dist. At L.B.Nagar, seeking declaration and other reliefs. Please take notice that the said matter is posted to 25-11-2024 for your appearance and counter/ Written Statement and you are hereby directed to appear either in person or through counsel along with all related documents, if any, at 10.30 A.M before the Hon'ble II Addl. Senior Civil Judge, R.R. Dist. At L.B.Nagar on 25-11-2024, failing which the matter will be heard and decided ex-parte.

(By Order of the Hon'ble Court)
[Counsel For Plaintiff]
Sri G. BHARATH REDDY
Advocate
First floor, Plot. No. 33, Road No.2, Vasthu Colony, Siris Road, L.B.Nagar Hyderabad.

IN THE COURT OF THE HON'BLE CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD.
Tr.OP.No. 61 OF 2024

Between:
Gaddam Papaiah Yadav, S/o. Late Gaddam Laxmaiah Yadaiah, Aged 58 yrs, Occ: Business, R/o. Plot No. 34, in Sy.No. 1 to 4, GL Yadav Nagar, Seetharampur, New Bowenpally, Secunderabad Cantt.
...Petitioner
A N D
Smt. G. Pentamma Yadav & Ors ... Respondents

To,
1) **Smt. B. Vijayalaxmi,** W/o. B. Narsing Rao, Aged 57 years, Occ: Business,
...13th Respondent
2) **B. Abhishek,** S/o. B. Narsing Rao, Aged 28 years, Occ: Business **...14th Respondent**
3) **Smt. P. Priyanka,** W/o. Aswin Chakravarthy, Aged 29 years, Occ: Housewife,
...16th Respondent
Above Respondents No.13,14 and 16 are R/o. H.No. 6-6-429/1, Sairam Nilayam, Gandhinagar, Secunderabad.

Please take notice that the Petitioner above named filed the above Petition for Transfer of the Arb.OP.No. 78 of 2019 pending on the file of the Hon'ble III Addl. Chief Judge, City Civil Court, Hyderabad to the Court of the Hon'ble XXVII Addl. Chief Judge, City Civil Court, Secunderabad to be disposed along with O.S.No. 39 of 2021. The said case stands posted to **25.11.2024** for your appearance at 10.30 A.M. either in person or through your Advocate, failing which the matter will be heard and decided exparte.

(BY ORDER OF THE HON'BLE COURT)
Sd/- **P. RAMCHANDER,**
Advocate,
F.No.B, Ist Floor, Chiranjeevi Apts., West Marredpally, Secunderabad-500026.
Cell: 92465 37118, 92462 45917
COUNSEL FOR PETITIONER

IN THE COURT OF THE HON'BLE XII ADDL. DIST. JUDGE, RANGA REDDY DISTRICT, AT:: L.B.NAGAR.
O.S.No. 1635 OF 2013

BETWEEN
Mohd. Haji Miya (Being Died), & Others ....Plaintiffs
AND
MA.Aziz & others.
...Defendants.

To.
Variganti Venkatesh, S/o. Chandraiah, Aged about 72 yrs, Occ: Business, R/o. H.No: 17-1-383/A, Vinay Nagar Colony, Saidabad, Hyderabad, 500059.
..Defendant No. 13

NOTICE
The above named Plaintiffs have filed the present suit for Cancellation of Regd. Agreement of sale-cum GPA & Perpetual Injunction in respect of suit schedule property against You and others. The said suit is stands posted on 12-11-2024 at 10-30 A.M before the said Hon'ble Court. Therefore, You please make it convenient yourself to attend the Hon'ble Court on **12-11-2024** at 10-30 AM by person or through Advocate, failing which the matter will be decided on merits.

By order of Hon'ble Court.
GAFAR MAHAMMAD ADVOCATE/HYD.
#10-4-125/P/4, LB Nagar.
Counsel for the Plaintiffs
Ph:94410-77060

IN THE COURT OF THE XIX JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No.4878 OF 2024

Between:
1. Sri. Ajay Sharma S/o. Late Ganeshlal Sharma, Aged about: 46 years, Occ: Business
2. Sri. Susheel Sharma S/o. Late Ganeshlal Sharma, Aged about: 47 years, Occ: Business
3. Smt. Sandhya Sharma W/o. Late Chanrakant Sharma, D/o. Late Ganeshlal Sharma, Aged about: 51 years, Occ: LIC Agent, all are R/o.H.No.16-11-16/4/A, Saleem Nagar Colony,Malakpet, Hyd -36. Telangana ....Plaintiffs
And
1. Tahsildar, Amberpet Revenue Mandal Police Quarters, Police Colony, AmberpetHyderabad –500013. Telangana
2. All Concerned.
...Defendants

To,
All Concerned
WHEREAS, the Plaintiffs have filed the suit for declaration to declare them as legal heirs of deceased Smt. Bhagwati Sharma @ Bhagwati Devi Sharma W/o. Late Ganeshlal Sharma. You All Concerned are hereby summoned to appear in person or by pleader on 18.11.2024 at 10:30 O'clock in the forenoon before the Hon'ble Court, with your objection and documents, if any. Take notice that in default of your appearance the suit will be heard and determined in your absence.

//BY ORDER OF THE COURT //
M/s. Girija Shankar Sharma
B.Com., LLB., PGDCLIPR
Advocate
Flat No.501, 5 th Floor, 14-1-399 Aghapura, Hyderabad
Phone: 9848033429

IN THE COURT OF THE HON'BLE VI ADDL. METROPOLITAN MAGISTRATE CUM II ADDL. JUNIOR CIVIL JUDGE RANGAREDDY DISTRICT :: AT :: LB NAGAR
O.S.No. 716 OF 2024

Between:
Savalla Rekha & another ..... Plaintiffs
And
The Tahsildar, Medipally Mandal & All Concerned
....Defendants

To,
ALL CONCERNED
Please take notice that the above named Plaintiffs filed the above plaint against the Defendants stating that the Plaintiffs are the only legal heirs of Late Sri Savalla Ramachandraiah and they are praying the Hon'ble court to declare them as Legal Heirs and pass decree in their favour. If anybody are having any objection or claims to declare the Plaintiffs as legal heirs, they shall appear before the HON'BLE VI ADDL. METROPOLITAN MAGISTRATE CUM II ADDL. JUNIOR CIVIL JUDGE, RANGAREDDY DISTRICT, LB NAGAR on 18-11-2024 at 10.30 AM along with relevant documents, Otherwise the above matter will be decided according to law. Hence this notice.

//By Order of the Hon'ble Court//
Sd/- **M/S. SV LAW FIRM,**
Rep. by Swamy Venkatesh, Advocate & Associates,
O/o. Flat No.703, 6th Floor, Vasavi MPM Grand, Ameerpet, Hyderabad-500016
Cell No. 9666359180

IN THE COURT OF HON'BLE X ADDITIONAL CHIEF JUDGE: CITY CIVIL COURT AT: Hyderabad
I.A.No. 1371 OF 2024 IN O.S. NO.278 OF 2013

BETWEEN:
Dr. P. Vishal and Anr
...Petitioners/Plaintiff No.1 & 2
And
P. Venkateshwar Rao (Died per LRs) and Other
...Respondents/Defendants

To,
K.L.V.S. Lakshmi, D/o Sunder Rao, Aged About 59 Years, Occ: Business,R/o. 3-6-702 & 703, Street No.11, Ratna Cottage, Himayatnagar, Hyderabad.
WHEREAS the above named Petitioners filed Petition under Order 6 Rule 17 of CPC vide IA No. 1371 of 2024.
You are hereby wanted to appear in this court in person or by a pleader duly instructed on this 2nd day of December, 2024 at 10.30 AM to show cause of adjudication against the application, failing which the said application will be heard and determined ex parte.

By Order of Court
M/S DMA Advocates
DAMODAR MUNDRA,
DINESH K GILDA
G VENKATESH,
SHREYA MUNDRA,
DIVYA MUNDRA.
Advocates
102, II Floor, KGN Plaza, Street No.8, Himayatnagar, Hyderabad

---

BEFORE THE ADDL COLLECTOR MEDCHAL-MALKAJGIRI DIST. AT: ANTHAIPALLY
F1. No. 1057 OF 2019

BETWEEN:
D. Papi Reddy S/o Late Laxmi Narayana Reddy, Khairatabad.
... Appellant
A N D
1) Sri.D. Venkata Ranga Reddy died as per L.Rs
2) Sri.B. Satyanarayana S/o Tulasaiah R/o H.No. 1-17, Gajularamaram Village Quthbullapur Mandal, Medchal-Malkajgiri District
3) Sri.B.Ramesh S/o Tulasaiah R/o H.No. 1-17, Gajularamaram Village Quthbullapur Mandal, Medchal-Malkajgiri District
4) Sri.B.Narasimhulu S/o Tulasaiah R/o H.No. 1-17, Gajularamaram Village Quthbullapur Mandal, Medchal-Malkajgiri District
5) Sri.Venkatiah S/o Narasaiah R/o H.No. 1-44, Gajularamaram Village Quthbullapur Mandal, Medchal-Malkajgiri District
6) Sri.Jaihind S/o Narasaiah R/o H.No. 1-44, Gajularamaram Village Quthbullapur Mandal, Medchal-Malkajgiri District
7) Sri.Satyanarayana, S/o Narasaiah R/o H.No. 1-44, Gajularamaram Village Quthbullapur Mandal, Medchal-Malkajgiri District
8) Sri Sarala,W/o Krishna,R/o H.No. 1-44, Gajularamaram Village Quthbullapur Mandal, Medchal-Malkajgiri District
9) The Revenue Divisional Officer (RDO),Malkajgiri Division (EAST) Sainikpuri, Secunderabad.
10) Smt.A.R Vijaya Lakshmi W/o Late D. Venkata Ranga Reddy R/o Flat No. 205, 5-16, Sita Towers, Brahmanwadi, Hyderabad-16

Please take notice that the above appeal is filed by the appellant challenging the INAM ORC orders in file No. J/3925/2001 dt. 04-08-2003 passed by R.D.O. East Division against Respondent Nos.1 to 9. The Respondent Nos.2 to 8 & 10 are here by directed to appear before the Addl Collector, Medchal- Malkajgiri Dist in person or through an advocate on **16-11-2024** at 11-00 a.m. at the above said Collector office on the above mentioned date, as otherwise the matter will be decided as per law.

(As per the order of the Addl Collector Medchal-Malkajgiri Dist)
A.Ram Mohan Reddy
ADVOCATE
OFF.1-31-943/23, Lotus Pond Colony Khanajiguda, Secunderabad – 15.
Ph:9959145067

కుల గణనకు అన్ని ఏర్పాట్లు పూర్తి

● బోడుప్పల్ కమిషనర్ జీ. రామలింగం



నవతెలంగాణ-బోడుప్పల్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణనకు అన్ని ఏర్పాట్లు చేశామని బోడుప్పల్ కమిషనర్ జీ.రామలింగం అన్నారు. మంగళవారం బోడుప్పల్ ఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లకు సర్వే ఎలా చేయాలనేదానిపై శిక్షణా తరగతులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ముందుగా కార్పొరేషన్‌లోని కుటుంబాలను గుర్తించి వాటికి స్టిక్కర్లు అతికించి నిర్దేశించిన తేదీన వారి వారి ఇండ్లకు వెళ్లి సమగ్ర వివరాలను తెలుసుకుని కుల గణన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



నవతెలంగాణ నేరేడ్‌మెట్

వినాయక్ నగర్ డివిజన్‌కు చెందిన పలువురు అనారోగ్యంతో బాధపడుతూ సహాయం నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం నవ్యకు రూ.8500, జ్ఞానేశ్వర్ గౌడ్‌కు రూ.13500, పాండుకు రూ.60 వేల చెక్కులు మంజూరయ్యాయి. మంగళవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి లబ్దిదారులకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బద్దం పరశురాం రెడ్డి, డివిజన్ అధ్యక్షులు తులసి సురేష్, డివిజన్ కార్యదర్శి బాలకృష్ణ గుప్తా, ఫరీద్, గుత్తి రామచందర్, సర్వేశ్ యాదవ్, సాయి ముదిరాజ్, రమేష్, ఉస్మాన్, పాల్గొన్నారు.

పేదలకు సీఎం సహాయ నిధి వరం



● కార్పొరేటర్ మునిగాల సతీష్ కుమార్

నవతెలంగాణ-జవహర్ నగర్

సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరం లాంటిదని కార్పొరేటర్ మునిగాల సతీష్ కుమార్ అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన లక్ష్మణ్, లింగంపల్లి శ్రీనువాస్ అనారోగ్యంతో బాధపడుతూ వారి ఆర్థిక సమస్యను కార్పొరేటర్ సతీష్ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో కార్పొరేటర్ మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి చొరవతో సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేయించారు. కాగా లక్ష్మణ్‌కు రూ.48వేలు, శ్రీనివాస్‌కు రూ.27వేలు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు కార్పొరేటర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి సహకారంతో గతంలో 250 మందికి ఉచిత కంటి ఆపరేషన్ చేయించిన విషయాన్ని గుర్తు చేశారు. సీఎం సహాయనిధి ద్వారా పేదలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. డివిజన్ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు యాదగిరి, యూత్ అధ్యక్షులు భానుకృష్ణ, వైస్‌ప్రెసిడెంట్ బాబు, కాలనీవాసులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-కాప్రా

ఏఎస్ రావు నగర్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కాప్రా కాల్ పబ్లిక్ స్కూల్లో మంగళవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని క్లబ్ ఛార్టర్ మెంబర్ లయన్ ఆర్పీసేథ్ ప్రారంభించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యా సంస్థలతో పాటు పేద ప్రజల నివాస ప్రాంతాల్లో లయన్స్ క్లబ్ సేవలను అందిస్తున్నామని చెప్పారు. కాగా వైద్య శిబిరంలో 102 మంది పరీక్షలు చేయించుకున్నారు. సౌత్ కమలానగర్ ప్లానెట్ ఆప్టికల్స్ ఆప్తామాలజిస్టు అనిల్ బృందం కండ్ల పరీక్షలు నిర్వహించారు. దమ్మాయిగూడ పద్మసాయి డెంటల్ డాక్టర్ దినేష్ బృందం దంతాల పరీక్షలు, సియాన్ కాన్సర్ క్లినిక్ డాక్టర్లు కాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు ఎం.శ్రీదేవి, కార్యదర్శి చనమోలు వరప్రసాద్, కంతేటి విజయకుమార్, సునీల్, మోహన్, ప్రవీణ్, కాల్ పబ్లిక్ స్కూల్ యజమాని అఖిలేష్, స్టాఫ్ పాల్గొన్నారు.

రాజీవ్ పార్కులో మరమ్మతు పనులు పరిశీలన



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని రాజీవ్ పార్క్‌లో మరమ్మత్తు పనుల దృష్ట్యా స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజీవ్ పార్కులో పాడైన జిమ్ పరికరాల స్థానంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పార్కును పూర్తిగా అభివృద్ధి చేసి స్థానిక ప్రజలకు అన్ని సదుపాయాలతో అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ నాగేందర్, డీఈ రూప, ఏఈ శ్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ చారి పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి




నవతెలంగాణ-కాప్రా

సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని నాచారం కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ అన్నారు. నాచారం వార్డు కార్యాలయం నుంచి ఎర్రగుంట పోచమ్మ గుడి నుంచి ఎస్సీ, ఎస్టీ కమ్యూనిటీ హాల్ వరకు రూ. 54 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ రూప వర్క్ ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు సాయి చంద్రశేఖర్, టేకులపల్లి రామ చందర్, దాసరి కర్ణ, శివ, విఠల్ యాదవ్, కట్ట బుచ్చన్న గౌడ్, మల్లేష్, చిలుక శంకర్, దానం వాసు కుమార్, లడ్డు, కెప్టెన్ చిరు, తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్స్‌కు ఇచ్చిన మాటను సీఎం నిలబెట్టుకోవాలి

● వీహెచ్‌పీఎస్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు ఎన్.వినయ్

● 26న హైదరాబాద్‌లో పెన్షన్‌దారుల ఆవేదన సభ



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

సీఎం రేవంత్‌రెడ్డి పెన్షనర్స్‌కు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని వీహెచ్‌పీఎస్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు ఎన్.వినయ్ అన్నారు. ఈ నెల 26వ తేదీన హైదరాబాద్‌లో జరిగే పెన్షనదారుల ఆవేదన సభకు వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పతంగి మంగమ్మ పిలుపు మేరపు మంగళవారం మల్కాజిగిరి జీహెచ్ఎంసీ కార్యాలయం వద్ద నరసన చేశారు. ఈ సందర్భంగా ఎన్.వినయ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు వికలాంగులకు రూ.6 వేలు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు రూ. 4వేలు ఇస్తామని చెప్పారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి10 నెలలు గడుస్తున్నా నేటికీ ఇవ్వడం లేదన్నారు. జులైలో కలెక్టర్ కార్యాలయాల ఎదుట రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు చేస్తే వికలాంగుల శిశు సంక్షేమ, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఆగస్టు 1వ తేదీ నుండి కొత్త పెన్షన్ ఇస్తామని ప్రకటన చేశారని గుర్తు చేశారు. ఆ ప్రకటన చేసి మూడు నెలలు గడుస్తున్నా ప్రభుత్వంలో ఎలాంటి స్పందన లేదన్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డి పెన్షన్స్‌ను పెంచిమాట నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెన్షనదారులు అందరూ ఉద్యమించాల్సి వస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం ఏర్పాటైన 15 రోజులలోనే పెన్షన్‌ను పెంచి ఇస్తున్నారని తెలిపారు.

సర్వేకు సర్వం సిద్ధం

● నేటి నుంచి సమగ్ర కుటుంబ సర్వే

● ఎన్యుమరేటర్లుగా ఆయా శాఖల సిబ్బంది

● దాదాపు 50కి పైగా ప్రశ్నలు అడిగే ఛాన్స్



నవతెలంగాణ-సిటీబ్యూరో

సమగ్ర కుటుంబ సర్వేకు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధికార యంత్రాంగం అంతా సిద్ధం చేసింది. ఈ మేరకు నేటి నుంచి ఇంటింటి సర్వే ప్రారంభం కానుంది. ఇప్పటికే హౌస్ స్టిక్కరింగ్ ప్రక్రియ పూర్తయింది. కాగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2014 ఆగస్టు 19వ తేదీన ఒక్క రోజులో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించిన విషయం తెలిసిందే. మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం సైతం సర్వేకు శ్రీకారం చుట్టింది. అయితే, ఈ సర్వేలో కుటుంబ సభ్యులందరూ ఉండాల్సిన అవసరం లేదు. కుటుంబానికి సంబంధించిన వారు ఎవరో ఒకరు వివరాలు చెబితే సరిపోతుంది. ఈ సర్వేలో భాగంగా 150 ఇండ్లకు ఒక ఎన్యూమరేటర్ చొప్పున భాగస్వామ్యం కానున్నారు. 10 మంది ఎన్యూమరేటర్లకు ఒక సూపర్‌వైజర్ సర్వేను పర్యవేక్షిస్తారు. ఈ నెల 25వ తేదీ వరకు సర్వేను పూర్తి చేసేలా అధికార యంత్రాంగం కార్యాచరణ రూపొందించింది. ఈ సర్వే మొత్తంగా సామాజిక, విద్య, ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ, కుల అంశాల ఆధారంగా కొనసాగనుంది. ఇందుకుగాను మొత్తం 50కి పైగా ప్రశ్నలతో కూడిన ప్రొఫార్మాను రూపొందించారు. ఈ సర్వేలో భాగంగా సేకరించిన సమాచారాన్ని క్రోడీకరించి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి నివేదించనున్నారు. ఉపకులాలను సైతం పొందుపర్చనున్నారు.

సమగ్ర వివరాల సేకరణ

రాష్ట్ర ఆవిర్భావం సమయంలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం 2014లో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించింది. జనాభా దామాషా ప్రకారం ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు ఉండాలని కొన్నాళ్ల నుంచి బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘాలు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో పదేండ్ల అనంతరం మరోసారి సమగ్ర కుటుంబ సర్వేకు కాంగ్రెస్ ప్రభుత్వం పూనుకుంది. ఈ సర్వేలో ప్రధానంగా కులం, ఉపకులంతో మొదలై ఇంట్లో ఎంత మంది ఉంటారు..? ఆధార్ కార్డు నెంబర్, సైకిల్ ఉందా..? బైక్ ఉందా..? కారు ఉందా..? అనే వివరాల దగ్గర నుంచి.. ఎంత భూమి ఉంది..? ఎలాంటి భూమి ఉంది..? ఏం పని చేస్తారు..? ఇంట్లో ఎంతమంది పని చేస్తారు..? చదువు వివరాలు ఏమిటి..? అనే విషయాలను సూక్ష్మంగా తెలుసుకుంటారు. ఎక్కడ..? ఏం ఉద్యోగం చేస్తారు..? ఎలాంటి ఇంట్లో ఉంటున్నారు..? సొంత ఇల్లా..? కిరాయి ఇల్లా..? బతుకుదెరువు ఏమిటి..? సంపాదన వివరాలు, వ్యక్తిగత ఆదాయం లాంటి వివరాలను సేకరించనున్నారు. ఈ వివరాల సేకరణకుగాను 2,28 మంది ఎన్యుమరేటర్లు, 279 మంది సూపర్‌వైజర్లు పని చేయనున్నారు.

2011, 2014లో సర్వే

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా 2011 జనాభా లెక్కల ప్రకారం మొత్తం జనాభా 24,60,095 కాగా, 5,86,112 కుటుంబాలు ఉన్నాయి. ఆ తర్వాత 2014లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించగా.. జిల్లాలో మొత్తం జనాభా 28,05,365 ఉండగా, ఇందులో కుటుంబాల సంఖ్య 7,69,313గా తేలింది. దాదాపు నాలుగేండ్ల వ్యవధిలో జిల్లా జనాభా 3,45,270, కుటుంబాల సంఖ్య 1,71,201కు పెరిగింది. దాదాపు పదేండ్ల తర్వాత మరోసారి సర్వే చేపట్టడంతో జనాభా, కుటుంబాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. కాగా జిల్లాలో బీసీ సంఖ్య ఎక్కువగా ఉన్నట్టు సమాచారం.

50కిపైగా ప్రశ్నలు

ఈ సర్వేను ప్రశ్నావళి రూపంలో నిర్వహిస్తారు. ఇందుకోసం 50కి పైగా ప్రశ్నలకు సమాచారం సేకరిస్తారు. పార్ట్-1లో కుటుంబ యజమాని, సభ్యుల వ్యక్తిగత వివరాల కింద సాధారణ, విద్య, ఉద్యోగ, ఉపాధి, భూములు, రిజర్వే షన్ ప్రయోజనాలు, రాజకీయ, వలసల సమాచారం అడుగుతారు. పార్ట్-2 కింద కుటుంబ వివరాలు సేకరిస్తారు. సర్వే సమయంలో ఆధార్ కార్డు, రైతులైతే ధరణి పాసుపుస్తకం, స్థిరాస్తి, చరాస్తి వివరాలు దగ్గర ఉంచుకుంటే ఎన్యుమరేటర్లకు సర్వే సులువవుతుంది. భూ వివరాలు సేకరించే క్రమంలో ధరణి పట్టాదారు పాసుపుస్తకం నెంబర్, భూముల రకం, ఎకరాల సమాచారం చెప్పాల్సి ఉంటుంది. నీటి పారుదల వనరు, కౌలు భూమి సాగు చేస్తే సాగు విస్తీర్ణ వివరాలు నమోదు చేస్తారు.

ఘనంగా ఏఎస్‌రావు విజ్ఞానోత్సవాలు ముగింపు

● ముఖ్యతిథులుగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కాప్రా

డాక్టర్ ఏఎస్ రావు విజ్ఞాన వేదిక, విజ్ఞాన దర్శిని, తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ ఏఎస్‌రావు విజ్ఞానోత్సవాలు ముగింపు సభ కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ ఏఎస్‌రావు విజ్ఞాన వేదిక అధ్యక్షులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. ముందుగా స్ఫూర్తి గ్రూపు సీనియర్ నాయకులు అతిథులను వేదికపైకి ఆహ్వానించారు. విజ్ఞాన దర్శిని వ్యవస్థాపకులు టి. రమేష్ , కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాఘవ రెడ్డి లు డాక్టర్ ఏఎస్‌రావు చిత్రపటానికి పూలమాల వేశారు. ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఏఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ శిరీషా సోమశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, ఎస్ఎఫ్ఐ నాయకులు శ్యామ్ డాక్టర్ ఏఎస్‌రావు చిత్రపటానికి నివాళులర్పించారు. స్ఫూర్తి గ్రూపు నాయకులు రుక్కయ్య ప్రారంభ గీతంగా దేశభక్తి గీతం ఆలపించారు. మాజీ కౌన్సిలర్ చల్లా లీలావతి డాక్టర్ ఏఎస్ రావుపై తాను రాసిన పాటను పాడి వినిపించారు. విజ్ఞాన దర్శిని వ్యవస్థాపకులు రమేష్ మాట్లాడుతూ.. డాక్టర్ ఏఎస్‌రావు కడు పేదరికం అనుభవించి ఉన్నత చదువులు చదివారని అన్నారు. చివరకు అమెరికాలో విద్యను అభ్యసించి చివరికి భారతదేశానికి వచ్చి దేశ స్వావలంబన కొరకు పనిచేసారని చెప్పారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా గట్టిగా నిలబడ్డారని, శాస్త్రీయ దృక్పథంతో అందరినీ జీవించాలని చెప్పారని తెలిపారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. విజ్ఞానోత్సవాలు జయప్రదం అయ్యాయని, దాంట్లో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ అభినందనలు చెప్పారు. తాను మొదట నుండి పార్టీలకతీతంగా ప్రజలకు సేవ చేస్తున్నానన్నారు. మీలో ఎవరైనా మంచి ర్యాంకులు తెచ్చుకొని పై చదువులకు ఇబ్బంది పడితే వారికి పూర్తిగా సహాయం చేస్తానని చెప్పారు. పేదలకు వైద్య సహకారం కావాలన్నా సహకరం అందిస్తామని చెప్పారు. డాక్టర్ ఏఎస్ రావుపై తీసిన బయోపిక్ విజయవంతమైనందుకు అభినందనలు చెప్పారు. విద్యార్థులకు పోటీలు పెట్టటం వారికి బహుమతులు ప్రదానం చేయటం ఎంతో ఆనందం కలిగించిందన్నారు. విజ్ఞాన వేదిక అధ్యక్షులు యాదగిరిరావు మాట్లాడుతూ.. సెప్టెంబర్ 20 నుండి నవంబర్ 4వ తేదీ వరకు విజ్ఞాన ఉత్సవాలు నిర్వహించామన్నారు. ఇందులో 20 నివాస ప్రాంతాలలో, పది విద్యాసంస్థలలో దాదాపు 3,000 మంది భాగస్వామ్యంతో 35 ప్రదర్శనలు చేశామన్నారు. భవిష్యత్తులో కూడా ఇది కొనసాగిస్తామని చెప్పారు. మహా మనిషి ఏఎస్ రావు బయోపిక్ సినిమాకు ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ ఒరిస్సా వారిచే ఉత్తమ బయోపిక్‌గా అవార్డును సాధించామని చెప్పారు. అక్టోబర్ 17వ తేదీన భువనేశ్వర్ వెళ్లి అవార్డును స్వీకరించామని తెలిపారు. అనంతరం వివిధ విద్యాసంస్థల్లో డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలో విజేతలకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శిరీష బహుమతులు ప్రదానం చేశారు. హాజరైన అతిథులకు విజ్ఞానోత్సవాల నిర్వహణ కమిటీ చేనేత వస్త్రాలతో గౌరవించారు. కమలా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు అతిథులకు చేనేత వస్త్రాలతో సత్కరించారు. హాజరైన విద్యార్థులందరికీ శతవసంతాల నవ యువకుడు రామ్ శెట్టి రోశయ్య రచించిన పుస్తకాలను అంజేశారు. డాక్టర్ ఏఎస్‌రావు విజ్ఞాన వేదిక ఉపాధ్యక్షులు శివరామకృష్ణ వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో శ్రీమన్నారాయణ, గిరీష్, రహీం, గగన్ కుమార్, నారాయణ రావు, సీఎస్‌రావు, రుక్కయ్య, శారద, వివిధ విద్యా సంస్థల విద్యార్థులు పాల్గొన్నారు.

జీఎంఆర్ కాలనీలో పార్కు అభివృద్ధికి శంకుస్థాపన



నవతెలంగాణ-ఆల్వాల్

మచ్చబొల్లారంలోని 133వ డివిజన్ జీఎంఆర్ కాలనీలోని పార్కు అభివృద్ధి పనులకు స్థానిక కార్పొరేటర్ రాజు జితేంద్రనాథ్ శంకుస్థాపన చేశారు. బోర్‌వెల్‌కు కొబ్బరికాయ కోటి పనులకు శ్రీకారం చుట్టారు. రూ.13 లక్షలతో పార్కులో అన్ని రకాల వసతులు కల్పించి త్వరలో కాలనీ వాసులకు అందుబాటులోకి తీసుకు వస్తామని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్, ఆనంద్ కాలనీ అధ్యక్షుడు రమేష్, గురునాథ్, రమేష్ రావు, నరేందర్ రెడ్డి, బబ్లు, రామ్నాథ్, జనార్ధన్, రావత్, రమేష్ జాంగ్ర, పాండు రంగారెడ్డి, చంద్రకళ, నరసమ్మ, పాల్గొన్నారు.

కుల గణనతో అన్ని వర్గాలకు న్యాయం

● ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నాం ● టీపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేష్ యాదవ్



నవతెలంగాణ-బోడుప్పల్

తెలంగాణ ప్రభుత్వం నేటి నుండి చేపట్టనున్న కుల గణనతో రాష్ట్రంలోని అన్ని వర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ అసెంబ్లీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. మంగళవారం బోయినపల్లి నాలెడ్జ్ సెంటర్‌లో జరిగే సదస్సుకు కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ పక్ష నేత రాహుల్ గాంధీ వస్తున్న సందర్భంగా ఆయనకు స్వాగతం పలికేందుకు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులతో భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ కుల గణన చేపడుతామని కామరెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీని నేడు నిలబెట్టుకుందన్నారు. కుల గణనతో అన్ని వర్గాలకు అన్ని రకాల ప్రయోజనాలు అందుతాయన్నారు. ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ సర్కారు ఖచ్చితంగా అమలు చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో బోడుప్పల్, పీర్జాదిగూడ మేయర్లు తోటకూర అజయ్ యాదవ్, అమర్ సింగ్, కాంగ్రెస్ జంట కార్పొరేషన్ల అధ్యక్షులు పోగుల నరసింహ రెడ్డి, తుంగతుర్తి రవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నారాయణ ప్రీమియర్ లీగ్

● ఈ చాంప్స్,ఈ కిడ్స్ స్పోర్ట్స్ డే



నవతెలంగాణ-కాప్రా

ఈసీఐఎల్ నారాయణ సీబీఎస్ఈ పాఠశాలలో నారాయణ ప్రీమియర్ లీగ్, ఈ చాంప్స్ ఈ కిడ్స్ ఆటల పోటీలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ చాంప్స్ ఈ కిడ్స్ విద్యార్థినీ, విద్యార్థులు ఆటల పోటీలలో పాల్గొని తమదైన రీతిలో తమ సత్తాను చాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా రిటైర్డ్ కమిషనర్ ఆఫ్ కస్టమ్స్ జీసీ రవి కుమార్ హాజరై మాట్లాడుతూ.. ఆటల పోటీలు విద్యార్థుల మనో వికాసానికి, శారీరక ఎదుగుదలకు తోడ్పుతాయన్నారు. పోటీ పడడం ద్వారా తమ తమ శక్తి సామర్థ్యాలను తెలుసుకోవచ్చని చెప్పారు. ఓటమికి భయపడవద్దని పోటీ పడడం ద్వారా ఎప్పటికైనా గెలుపు సిద్ధిస్తుందని విద్యార్థులకు ప్రేరణ కల్పించారు. ఆటల పోటీల అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యతోపాటు మానసిక ఉల్లాసానికి ఆటల పోటీలు ఎంతో అవసరమని ఈ నారాయణ ప్రీమియర్ లీగ్, ఈ చాంప్స్ ఈకిడ్స్ స్పోర్ట్స్ డేను ప్రతి ఏడాది నిర్వహిస్తున్నామని ప్రిన్సిపాల్ మంజు భార్గవి, ఏజీఎం పురుషోత్తం రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఉన్నారు.

చక్కని విద్యా, నాణ్యమైన భోజనం అందించాలి



నవతెలంగాణ - పోచారం

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు చక్కని విద్యను అందించడంతో పాటు నాణ్యమైన భోజనాన్ని వడ్డించాలని విద్యాశాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ జి. రమేష్ అన్నారు. డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఈవీ. నర్సింహా రెడ్డి, రీజినల్ జాయింట్ డైరెక్టర్ జి. రమేష్, జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారి మంగళవారం ప్రతాప సింగారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. 9వ తరగతి విద్యార్థులను నేషనల్ అచివ్‌మెంట్ సర్వేపై వివిధ ప్రశ్నలను అడిగి తెలుసుకుని విద్యార్థుల పర్ఫామెన్స్‌ను అభినందించారు. 10వ తరగతి విద్యార్థులను ఎస్ఏ-1 పర్ఫామెన్స్ తెలుసుకొని అభినందించారు. మధ్యాహ్న భోజనం పర్యవేక్షించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లాలో పాఠశాలలను చక్కగా పర్యవేక్షణ చేస్తున్నందుకు జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారిని అభినందించారు. పాఠశాల నిర్వహణ బాధ్యతలను చక్కగా నిర్వహిస్తున్నందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం. రవికుమార్‌ను శాలువాతో సత్కరించారు. బోధన సిబ్బందిని అభినందించారు.

జంక్షన్ అభివృద్ధి పనుల పరిశీలన



నవతెలంగాణ - పోచారం

పోచారం మున్సిపల్ పరిధిలోని ప్రతాప సింగారంలో మార్నింగ్ వాక్‌లో భాగంగా మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు జంక్షన్ అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్మెన్ బోయపల్లి కొండల్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా శానిటేషన్, గోడలపై చిత్రాలు, పచ్చదనం పెంచే చెట్లు పెట్టాలని సూచించారు. తేజశ్రీ కాలనీలో డోజర్‌తో రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి చెట్లను తొలగించే పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్‌తో పాటు నాయకులు జాబేదా బేగం, ప్రభాకర్ గౌడ్, బద్దం కుమార్, నత్తి కృష్ణ, జోగు మల్లేష్, దశరథ్, శ్రీనివాస్, చందు గణేష్, రమణరెడ్డి, మహిపాల్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్లు లేకుండానే భవనాలు, అపార్టుమెంట్లు నిర్మాణం



నవతెలంగాణ-అల్వాల్

అల్వాల్‌లోని 133,134 డివిజన్లలో రోడ్లు లేకుండానే భవనాలు, అపార్టుమెంట్ల నిర్మాణం చేపడుతున్నారు. హెచ్ఎండీఏ నుంచి తుది అనుమతి పొందిన ప్రాజెక్టులు అన్ని రకాల మౌలిక సదుపాయాలతో పూర్తి కావాల్సి ఉంటుంది. అయితే అల్వాల్‌లో మాత్రం ఇందుకు విరుద్ధంగా నిర్మాణాలు సాగుతున్నాయి. రోడ్లు, డ్రయినేజీ వ్యవస్థ పూర్తి కాకుండానే ఫైనల్ వెంచర్ లేఅవుట్ అనుమతులు పొందుతున్నారు. మున్సిపాలిటీ, టౌన్ ప్లానింగ్ అధికారులు వెంచర్లలో రోడ్లు పూర్తి స్థాయిలో లేకున్నా తమకు ఏమీ పట్టనట్టుగా భవనాలకు, అపార్టుమెంట్‌ల నిర్మాణానికి అనుమతి ఇస్తుండడంతో సమస్యలు తీవ్రం అవుతున్నాయి. ఇండ్లు కొనుగోలు చేసిన వారు స్థానిక రాజకీయ నాయకులు, మున్సిపాలిటీ అధికారుల చుట్టూ తిరిగి రోడ్లు వేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. అల్వాల్‌లో గంగా అవెన్యూ, బృందావన్ కాలనీ, బొల్లారంలో రైల్వే ఎంప్లాయీస్ కాలనీ ఫేజ్-1, కొత్త బొల్లారంలో వీబీ సిటీ వద్ద ఇలాంటి సమస్యలున్నాయి.



ప్రపంచం సాంకేతిక రంగంలో ఎంతగా దూసుకుపోతున్నా మహిళలకు మాత్రం ఆ రంగంలో సముచిత స్థానం లేదు. మహిళలకు, ట్రాన్స్‌జెండర్స్‌కు ఆ స్థానాన్ని అందించాలని నిత్యం కృషిచేస్తున్న వ్యక్తి శ్రేయ కృష్ణన్. దాని కోసమే ఆమె AnitaB.org ఇండియాతో కలిసి పని చేస్తున్నారు. దీనితో కలిసి యువత, మహిళలు, ట్రాన్స్‌జెండర్స్, వికలాంగులకు సాంకేతిక విద్యలో అవసరమైన శిక్షణా తరగతులు ఏర్పాటు చేస్తున్నారు. టెక్నాలజీని ఉపయోగించుకొని ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు సహకరిస్తున్నారు. ఇలా తన వ్యక్తిగత, వృత్తి జీవితాన్ని మహిళల అభ్యున్నతి కోసమే అంకితం చేసిన ఆమె పరిచయం నేటి మానవిలో...



సాంకేతికతలో సమానత్వానికై...

పర్యావరణ శాస్త్రాలలో గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన శ్రేయ కృష్ణన్ ప్రపంచాన్ని మార్చాలని నిర్ణయించుకున్నారు. 'నేను గ్రీన్‌పీస్ జనరేషన్‌లో భాగమయ్యాను. పర్యావరణ జర్నలిస్టుగా మారాలనుకున్నాను. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పర్యావరణ సమస్యలపై కథనాలను కవర్ చేయాలని నిర్ణయించుకున్నాను. దీనికోసం జర్నలిజం కోర్సులు పూర్తి చేసి ది హిందూలో చేరాను' అని ఆమె ఓ ఆంగ్ల వెబ్‌సైట్‌తో పంచుకున్నారు.

సమానత్వం కోసం...

శ్రేయ ప్రస్తుతం AnitaB.org ఇండియా మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉన్నారు. ఆమె జీవితం, వృత్తి ఎల్లప్పుడూ సామాజిక అంశాలతో ముడిపడి ఉంటుంది. యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్‌మెంట్ ప్రోగ్రామ్, ఫస్ట్ అడ్వాంటేజ్‌తో కలిసి పని చేశారు. అలాగే అనేక లాభాపేక్ష లేని సంస్థల సలహా బోర్డులో కూడా ఉన్నారు. AnitaB.orgలో చేరే ముందు ఆమె అయాన్‌లో మార్కెటింగ్, కమ్యూనికేషన్స్, సీఎస్ఆర్, డి అండ్ ఐ హెడ్‌గా పని చేశారు. 'వివిధ మార్గాల్లో నేను AnitaB.orgలో భాగమయ్యాను. 2019లో బెంగళూరులో జరిగిన దాని గ్రేస్ హాప్పర్ సెలబ్రేషన్‌లో యాంకర్‌గా ఉన్నాను. 2022లో యుఎస్‌కి హోస్ట్‌గా వ్యవహరించాను. గత ఏడాది ఏప్రిల్‌లో అడ్వైజరీ బోర్డులో చేరాను. నెలరోజుల్లోనే వారు నన్ను ఫుల్‌టైమ్‌లో చేరమని అడిగారు' అని శ్రేయ అన్నారు. చికాగోకు చెందిన AnitaB.org అనేది ప్రపంచవ్యాప్త లాభాపేక్ష లేని సామాజిక ప్రభావ సంస్థ. ఇది సాంకేతికతలో మహిళలు, ట్రాన్స్ జెండర్స్‌ని అభివృద్ధి చేయడం కోసం పని చేస్తోంది. సాంకేతిక పరిశ్రమలో వారి సమానత్వం కోసం కృషి చేస్తుంది. వారు కెరీర్‌లో రాణించడానికి, సాధికారత కల్పించడానికి వివిధ కార్యక్రమాలు రూపొందిస్తుంది.



సమ్మిళిత సాంకేతికత వైపు

సాంకేతికత నేడు ప్రతి ఒక్కరిపై ప్రభావం చూపుతుందని శ్రేయ బలంగా నమ్ముతున్నారు. సాంకేతికత ఎవరి ద్వారా నిర్మించబడిందనేది మాత్రమే కాదు, ఎవరి కోసం నిర్మించబడిందనే విషయాన్ని కూడా ఆమె ప్రస్తావిస్తున్నారు. 'టెక్, ఇది చాలా కఠినమైనదే. అయితే ఇది ఎల్లప్పుడూ ప్రత్యేకమైనది. ఎందుకంటే ఇది సజాతీయమైన వ్యక్తులచే నిర్మించబడింది. ఇది అందరికీ సమానమైన, ఉపయోగించలేని సాంకేతికతను సృష్టిస్తుంది. అందుకే మేము మహిళలు, ట్రాన్స్‌జెండర్స్‌కు ఇందులో సముచిత స్థానం కల్పించేందుకు ప్రయత్నిస్తున్నాము' అంటున్నారు ఆమె.

సంఘాలు, సంస్థల కోసం

AnitaB.org లాభాపేక్షతో కూడిన సామాజిక సంస్థ. పర్యావరణ వ్యవస్థలోని వివిధ భాగాలతో పనిచేస్తుంది. ఇది 1,06,000 మంది మహిళలు, భారతదేశంలో 6,000 మందితో కూడిన గ్లోబల్ కమ్యూనిటీని కలిగి ఉంది. ఇది మహిళలు, ట్రాన్స్‌జెండర్స్ కోసం ప్రతి మూడు నెలలకు ఓసారి ప్రత్యక్షంగా కలుసుకుంటుంది. ప్లాట్‌ఫారమ్‌లో లెర్నింగ్ మాడ్యూల్స్‌తో పాటు టెక్, నాన్-టెక్ కంటెంట్ అందుబాటులో ఉంది. దేశంలోని టైర్ III, IV పట్టణాలలో యువతుల కోసం పాఠ్యాంశాలను కూడా సిద్ధం చేస్తోంది. 'మా క్లయింట్ నెట్‌వర్క్ వారి లక్ష్యాలు నెరవేరేలా చూసే సంస్థలు. మా భాగస్వామి నెట్‌వర్క్‌లో షీరోస్, ఆస్పైర్ ఫర్ హర్ ఫౌండేషన్, హర్ కీ, ఇంటర్‌వీవ్ వంటి సంస్థలు ఉన్నాయి. వారితో మేము పరిశోధనలు చేస్తాం' అని ఆమె వివరించారు. అంతేకాకుండా AnitaB.org "రిటర్న్ టు వర్క్" ప్రోగ్రామ్ ద్వారా కెరీర్‌ల నుండి విరామం తీసుకున్న మహిళలకు మెంటార్‌షిప్, లెర్నింగ్ ప్రోగ్రామ్‌లను అందిస్తుంది. ఇది 'అప్రెంటిస్‌షిప్ పాత్‌వే'ని కూడా కలిగి ఉంది. దీనిలో యువతను భాగస్వామ్యం చేస్తారు. ఈ ప్లాట్‌ఫారమ్ మహిళలకు, ట్రాన్స్ జెండర్స్‌కు, వికలాంగులకు కెరీర్ సవాళ్లపై పరిశోధనపై అవగాహన కల్పిస్తుంది. కాలేజీలలో ఇంటరాక్టివ్ సెషన్‌లు, మీట్‌అప్‌ల ద్వారా అకాడెమియాతో పని చేస్తుంది.

ఉద్యోగం ఎందుకు?

సంస్థ ఐదేండ్ల విరామం తర్వాత నవంబర్ 20-22 వరకు గ్రేస్ హాపర్ సెలబ్రేషన్ ఇండియాని నిర్వహిస్తోంది. బెంగళూరు ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగే ఈ కార్యక్రమానికి 15,000 మంది మహిళలు, 240 మంది వక్తలు హాజరవుతారని అంచనా. దీని ప్రచారం కోసం 11 నగరాల్లో రోడ్‌షోలను నిర్వహిస్తోంది. వచ్చే ఏడాది పిచ్ హర్‌ను భారతదేశానికి తీసుకురావాలని యోచిస్తోంది. ఇక్కడ మహిళా పారిశ్రామికవేత్తలు తమ ఆలోచనలను రూపొందించుకుంటారు. పెట్టుబడిదారుల నుండి నిధులు అందుకుంటారు. 'మీరు మీ పిల్లల పట్ల శ్రద్ధ వహించాలి. పర్యావరణ వ్యవస్థపై అవగాహన కల్పించాలి. మీకు ఉద్యోగం ఎందుకు అవసరం? అనేవి వారికి చెప్పాలి. సమాజికంగా అభివృద్ధి చెందకుండా మహిళలను నిలువరించేందుకు ఉపయోగించే అతి పెద్ద మార్గం వారికి ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించకుండా చేయడమే. కనుక అటువంటి మార్గాన్ని మనం ఎవ్వరికీ ఇవ్వకూడదు' అంటూ ఆమె తన మాటలు ముగించారు.

కుదిరితే ఒక కప్పు బుల్లెట్ కాఫీ

నెయ్యి కాఫీ.. దీనిని బుల్లెట్ ప్రూఫ్ కాఫీ అని కూడా పిలుస్తారు. ఇది నెయ్యి లేదా శుద్ధి చేయబడిన వెన్నతో తయారు చేస్తారు. దీనికి మన దేశంలో చాలా డిమాండ్ ఉంది. ఈ రిచ్ కాఫీ మనకు తక్షణ శక్తిని అందిస్తుంది. ఏకాగ్రతను మెరుగుపరుస్తుంది. అలాగే బరువు తగ్గడానికి ఎంతగానో సహాయపడుతుంది.

దీనివల్ల ఎలాంటి ప్రయోజనాలున్నాయో చూద్దాం.



- నెయ్యిలోని ఆరోగ్యకరమైన కొవ్వులు కెఫీన్ విడుదలను నెమ్మదిస్తాయి. దీని కారణంగా ఈ కాఫీ తాగిన వారికి రోజంతా శక్తి లభిస్తుంది.
- ఈ నెయ్యి కాఫీలో కీటో కార్బ్ డైట్‌లు తక్కువగా ఉంటాయి. దీనిని తాగడం వల్ల.. శరీరంలోని కొవ్వు కరిగిపోతుంది. కొవ్వును కరిగించేందుకు ఈ బుల్లెట్ ప్రూఫ్ కాఫీ ఎంతగానో ఉపయోగపడుతుంది.
- నెయ్యిలో బ్యూటిరేట్ అనే కొవ్వు ఆమ్లం ఉంటుంది, ఇది గట్ ఆరోగ్యానికి మేలు చేస్తుంది, ఈ కాఫీని గట్-ఫ్రెండ్లీగా కూడా పిలుస్తుంటారు
- నెయ్యిలో ఆరోగ్యానికి అవసరమైన ఎ, డీ, ఈ, కె వంటి విటమిన్స్ ఉంటాయి. ఇవి సులువుగా కొవ్వులో కరిగిపోతాయి.

ఎలా తయారు చేసుకోవాలి?

ఈ కాఫీ తయారు చేయడం చాలా సులభం. ఈ కాఫీని ఇంట్లోనే ఎలా తయారుచేసుకోవాలో చూద్దాం..

మీకు నచ్చిన పద్ధతిని ఉపయోగించి ఒక కప్పు బ్లాక్ కాఫీని తయారు చేసుకోవాలి. అనంతరం ఆ వేడి వేడి బ్లాక్ కాఫీని బ్లెండర్‌లో పోయాలి. ఆ బ్లెండర్‌లో ఒక టేబుల్ స్పూన్ నెయ్యి కలపాలి. కావాలనుకునేవారు అదనంగా పాల క్రీమ్ కూడా వేసుకోవచ్చు. అందులో ఒక స్పూన్ కొబ్బరి నూనె వేసుకుంటే ఇంకా మంచిది. పైన చెప్పినవన్నీ బ్లెండర్‌లో వేసుకున్న తరువాత కాఫీ స్మూత్‌గా, నురువు వచ్చేంత వరకు సుమారు 20 నుంచి 30 సెకన్ల పాటు బ్లెండ్ చేసుకోవాలి. అనంతరం కాఫీని ఒక గ్లాస్‌లో తీసుకొని దానికి రుచికి తగ్గట్టు స్టెవియా లేదా మాంక్ ఫ్రూట్ జ్యూస్‌ను కలుపుకుంటే ఆ కాఫీని బాగా ఆస్వాదించొచ్చు.

జార్ఖండ్‌లో ఏడు గ్యారంటీలు

రాంచీ : జార్ఖండ్ ఎన్నికలకు మరికొద్ది రోజుల సమయం మాత్రమే మిగిలి ఉంది. ఈ నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీలు ప్రజలను మభ్యపెట్టే పనిలో నిమగ్నమయ్యాయి. ఈ క్రమంలో బీజేపీ తర్వాత ఇప్పుడు ఇండియా బ్లాక్ ఎన్నికల హామీలను ప్రకటించింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాష్ట్ర ముఖ్యమంత్రి, జేఎంఎం అధ్యక్షుడు హేమంత్ సోరెన్‌తో సహా భారతదేశ బ్లాక్ నాయకులు తమ మ్యానిఫెస్టోను విడుదల చేశారు, ఇందులో ఏడు గ్యారంటీలను ప్రకటించారు. వీటిలో రూ. 15 లక్షల బీమా, మహిళలకు రూ.2500, పేద కుటుంబాలకు రూ.450, గ్యాస్ సిలిండర్, ఏడు కిలోల రేషన్ తదితరాలు ఉన్నాయి.

ఇండియా బ్లాక్ ఏడు గ్యారంటీలివే..

1. స్థానికత విధానం.. : 1932 నాటి ఖతియాన్ ఆధారంగా స్థానికత విధానాన్ని తీసుకువస్తాం, సర్వ ధర్మ కోడ్‌ను అమలు చేయడంతోపాటు ప్రాంతీయ భాష , సంస్కృతిని పరిరక్షించేందుకు కృషి.
2. మహిళా సమ్మాన్ : మహిళా సమ్మాన్ పథకం కింద, డిసెంబర్ 2024 నుంచి మహిళలకు రూ. 2500 గౌరవ వేతనం
3. సామాజిక న్యాయానికి హామీ: ఎస్టీ-28 శాతం, ఎస్సీ..12 శాతం, ఓబీసీ 27 శాతం, మైనారిటీల ప్రయోజనాల పరిరక్షణ, వెనుకబడిన తరగతుల సంక్షేమ మంత్రిత్వ శాఖ ఏర్పాటు.
4. ఆహార భద్రత: రాష్ట్రంలోని ప్రతి వ్యక్తికి ఏడు కిలోల రేషన్ పంపిణీ, ప్రతి పేద కుటుంబానికి రూ.450కే గ్యాస్ సిలిండర్ .
5. ఉపాధి, ఆరోగ్య భద్రత : జార్ఖండ్‌లోని 10 లక్షల మంది యువతీ, యువకులకు ఉద్యోగాలు, ఉపాధి. ఈ హామీ కింద రూ.15 లక్షల వరకు కుటుంబ ఆరోగ్య బీమా .
6. విద్యకు ప్రాధాన్యత: రాష్ట్రంలోని అన్ని బ్లాకుల్లో డిగ్రీ కాలేజీలు, జిల్లా కేంద్రంలో ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీలు, యూనివర్సిటీలు ఏర్పాటు. ఉపాధి అవకాశాల కల్పనకు పారిశ్రామిక ప్రోత్సాహక విధానాన్ని తీసుకువస్తూనే రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో ఒక్కొక్కటి 500 ఎకరాల్లో పారిశ్రామిక పార్కుల ఏర్పాటు.
7. రైతు సంక్షేమం: ఈ హామీలో వరి ఎంఎస్‌పీని రూ.2400 నుంచి రూ. 3200కి పెంపు. చింతపండు, మహువా, చిరోంజి, సాల్ విత్తనాలు తదితరాల మద్దతు ధర 50 శాతం పెంపు.

26న దేశవ్యాప్త నిరసనలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తోన్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 26న దేశవ్యాప్త నిరసనలకు పిలుపునిస్తున్నట్టు కేంద్ర కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారు. మంగళవారం హైదరాబాద్‌లో సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ పశ్యపద్మ అధ్యక్షతన ఆ సంఘాల సంయుక్త సమావేశం జరిగింది. అందులో ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు, ఉపాధ్యక్షులు బి.ప్రసాద్, సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్లు టి.సాగర్, వేములపల్లి వెంకట్రామయ్య, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, టీయూసీఐ ప్రధాన కార్యదర్శి సూర్యం, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, రైతు స్వరాజ్య వేదిక విస్సా కిరణ్ కుమార్, బీకేఎంయూ నాయకులు కె.కాంతయ్య, హెచ్ఎంఎస్ నాయకులు యం.డి.అంజద్ మాట్లాడారు. అనేక పోరాటాలు, ఉద్యమాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాల్లో 29 చట్టాలను సమూలంగా సవరించి నాలుగు కోడ్‌లు తెచ్చి, కార్మికుల హక్కులను కాలరాయటం దుర్మార్గమన్నారు. ఇప్పటికే 27 సార్లు దేశవ్యాప్త సమ్మెలు జరిగినా, 30 కోట్ల మంది కార్మికులు స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొన్నా కేంద్ర ప్రభుత్వం దున్నపోతుపై వర్షం పడ్డట్టుగా వ్యవహరిస్తున్నదని వారు విమర్శించారు. రైతులకు పంట గిట్టుబాటు ధర పొందే హక్కు లేకుండా చేసిందని తెలిపారు. మరోవైపు కార్పొరేట్లకు వ్యవసాయ రంగాన్ని అప్పగించడంలో భాగంగా తీసుకొచ్చిన మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని ఢిల్లీలో ఏడాదిన్నరపాటు అన్నదాతలు ఆందోళనలు చేసినా మోడీ సర్కారు పట్టించుకోలేదని విమర్శించారు. దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ఈ నెల 18న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మధ్యాహ్నం రెండు గంటల నుంచి రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ సదస్సులో జూమ్ యాప్ ద్వారా లక్షలాది మంది కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు పాల్గొంటారని చెప్పారు. 15న జిల్లా స్థాయి రౌండ్‌టేబుల్ సమావేశాలు నిర్వహిస్తామన్నారు. గ్రామాలలో 20 నుంచి 25వ తేదీ వరకు ఆటో, మోటార్ సైకిళ్ల ర్యాలీల ద్వారా ప్రచారం చేస్తామని తెలిపారు. నవంబర్ 26న ఇందిరాపార్కు వద్ద బహిరంగ సభను, జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలను చేపట్టనున్నట్టు ప్రకటించారు. ఈ సమావేశంలో పి.ప్రేంపావని, ఓరుగంటి యాదయ్య (ఏఐటీయూసీ), ఎస్.ఎల్.పద్మ (టీయూసీఐ), పెద్దారపు రమేష్ (ఏఐకేఎఫ్), జక్కుల నర్సింహ్మా (ఏఐకెకెఎస్), జి.గోపాల్ (తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి), కె.ఈశ్వర్ రావు, వంగూరు రాములు (సీఐటీయూ), బి.సత్యనారాయణ (ఐఎఫ్‌టీయూ), భూమన్న (ఐఎఫ్‌టీయూ), ఆకుల పాపయ్య, వి.కోటేశ్వర రావు, ఎం.వెంకన్న (ఏఐకేఎంఎస్), వి.ప్రభాకర్ (ఏఐపీకేఎస్), టి.అనిల్ కుమార్ (ఏఐసీటీయూ) తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి సమగ్ర కుటుంబ సర్వే

(మొదటిపేజీ తరువాయి)

నిక్షిప్తం చేస్తారు. డేటా ఎంట్రీ సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రణాళికశాఖ జిల్లా, మండలాల్లో అవసరమైన డేటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించి, వారికి శిక్షణ పూర్తిచేసింది. ప్రతి రోజూ గణకులు సేకరించిన వివరాలను నమోదు చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఆపరేటర్లు నమోదు చేస్తున్న వివరాలను సూపర్‌వైజర్ స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించనున్నారు.

సమాచారం లీకైతే కఠిన చర్యలు

సర్వే నిర్వహణలో కుటుంబాల నుంచి సేకరించిన సమాచారం గోప్యంగా ఉంచాలని ప్రభుత్వం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. వివరాలను జాగ్రత్తగా భద్రపరచాలి. గణకులు వివరాలను డేటా ఎంట్రీ కేంద్రంలోకి తీసుకెళ్లే సమయంలో కూడా ఫారాలను గోప్యంగా ఉంచడంతో పాటు, ఆ డేటాను ఇతరులతో పంచుకోకుండా జాగ్రత్త వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. ప్రతి రోజూ నిర్వహించిన సర్వే వివరాలు, పురోగతిని సాయంత్రం 6 గంటల లోపు ప్రణాళికశాఖకు పంపనున్నారు. ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ, సర్వే వివరాలు లీకైతే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటారు.



సమస్యలపై ఆటో డ్రైవర్ల మహాధర్నా

(మొదటిపేజీ తరువాయి)

ఇచ్చిన హామీలను నెరవేర్చాలని నినాదాలు చేశారు. ఈ ధర్నాలో సీఐటీయూ, ఏఐసీయూటీ, బీఆర్టీయూ, టీయూసీఐ, జీయూసీఐ, యూటీఏడీడబ్ల్యూఏ, టీఏడీఎస్ సంఘాలు పాల్గొన్నాయి.

ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ యూనియన్ రాష్ట్ర జేఏసీ కన్వీనర్ వెంకటేశం మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్ల హామీలను నెరవేర్చుతామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తమను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.12వేల ఆర్థిక సహాయం చెల్లిస్తామన్న హామీని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పథకం వల్ల ఆర్థికంగా నష్టపోయి ఆత్మహత్య చేసుకున్న ఆటోడ్రైవర్ల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం ప్రకటించాలని కోరారు. గ్రేటర్ హైదరాబాద్‌లో 20వేల కొత్త ఆటో పర్మిట్లు ఇవ్వాలని, ఆటోలకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ చెల్లించాలని అన్నారు. యాక్సిడెంట్ బీమాను రూ.10లక్షలకు పెంచాలని, 2019 మోటారు వాహనాల చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేయొద్దని విజ్ఞప్తి చేశారు. ఈ ధర్నాకు ఏ రాజకీయ పార్టీకీ సంబంధం లేదని, కేటీఆర్‌ను ఆహ్వానించకపోయినా ధర్నాకు వచ్చారని అన్నారు. రాజకీయ లబ్ది కోసమే కేటీఆర్ ధర్నాలో పాల్గొన్నారని విమర్శించారు. పదేండ్లలో ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించలేదని, ఇప్పుడు రాజకీయాల కోసం తమ ధర్నాను అడ్డుపెట్టుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి సిద్ధంగా ఉందని, దీనిని రాజకీయ కోణంలో కాకుండా సామాజిక దృక్పథంతో చూడాలని, కుటిల రాజకీయాలను తమకు అంటగట్టొద్దని కోరారు.

రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి : కేటీఆర్

ఈ ధర్నాలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. పలువురు ఎమ్మెల్యేలతో కలిసి కేటీఆర్ లోయర్ ట్యాంక్ బండ్ కనకాల కట్ట మైసమ్మ దేవాలయం నుంచి ధర్నా చౌక్ వరకు ఆటోలో వచ్చి ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో డ్రైవర్ల జీవితాలు అస్తవ్యస్తం అయ్యాయన్నారు. ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలకు కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్లకు నెలకు రూ.5వేలు ఇవ్వాలని, ఆటోలకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ ప్రభుత్వమే కల్పించాలని అన్నారు. బీఆర్ఎస్‌కు ఆటో డ్రైవర్ల సామర్థ్యం తెలుసని, తమను ఓడించడంలో వారి పాత్ర కూడా ఉందని అన్నారు. సీఐటీయూ వంటి సంఘాలూ ఉద్యమాలు చేస్తున్నాయని, ఏఐటీయూసీ ప్రభుత్వంతో కలిసి ఉన్నా ప్రజల పక్షాన పోరాటం చేసేందుకు రోడ్డెక్కిందని అభినందించారు. కార్మిక సంఘాలన్నీ ఐక్యంగా పోరాడాలన్నారు. మీరు చేసే ప్రతి పోరాటంలో బీఆర్‌టీయూ తోడుగా ఉంటుందన్నారు.

బీఆర్ఎస్ నాయకులకు చేదు అనుభవం

మహాధర్నా చేస్తున్న ఆటోడ్రైవర్లకు సంఘీభావం తెలిపేందుకు వెళ్లిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, ముఠా గోపాల్‌లకు చేదు అనుభవం ఎదురైంది. ముందుగా ముఠా గోపాల్ అక్కడికి చేరుకోగా.. తాము రాజకీయ నాయకులను పిలువలేదని, కొంతమంది ధర్నాను విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నారని డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేశారు. తమను ప్రశాంతంగా ధర్నా చేసుకోనివ్వాలని చెప్పడంతో ఎమ్మెల్యే అక్కడ్నుంచి వెళ్లిపోయారు. అలాగే కేటీఆర్ విషయంలోనూ వారు ఇలాగే స్పందించారు. "మిమ్మల్ని రమ్మని ఎవరు పిలిచారు. మీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడే ఉబర్, ఓలాలు వచ్చాయి. మీ ప్రభుత్వంలో ఆటోడ్రైవర్లకు ఏం చేశారు" అని ప్రశ్నించారు. కేటీఆర్ మాట్లాడుతుండగా.. పలువురు ఆటో డ్రైవర్లు ప్రశ్నల వర్షం కురిపించారు. అందుకు బదులుగా కేటీఆర్ ఆటో డ్రైవర్లకు మద్దతు తెలపడానికి వచ్చిన తనపై ఈ విధంగా మాట్లాడటం సరికాదన్నారు. సమస్య పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలని కోరారు.

జేఏసీ నాయకులు పి.శ్రీకాంత్ (సీఐటీయూ), బి.వెంకటేశం, ఎండి.ఇమ్రాన్ (ఏఐటీయూసీ), వి.మారయ్య (బీఆర్ఎస్) లింగం గౌడ్ (ఐ.ఎఫ్.టి యు) వి.ప్రవీణ్ (టీయుసిఐ), డి.శ్రీనివాస్ (జీయూటీఎస్), ఎం.ఎ.సలీమ్ (యుటీఏడీడబ్ల్యూఏ), ఎ.సత్తిరెడ్డి (టీఏడీఎస్), మీర్జా రఫాత్ బేగ్ (ఆటో ఓనర్స్ అసోసియేషన్) తదితర నాయకులు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

అమెరికా అధ్యక్షులు ఎవరు ?

వాషింగ్టన్ :అమెరికా ఎన్నికలు ముగిశాయి. ఇక అధ్యక్షుడు ఎవరనే ఉత్కంఠ మొదలైంది. డొనాల్డ్ ట్రంప్, కమలా హారిస్ మధ్య హెూరాహెూరీ పోటీ ఉన్నట్టు సర్వేలు చెబుతున్నాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికతో పాటు సెనేట్‌లో 34 సీట్లు, ప్రతినిధుల సభలో 435 సీట్లు ఉన్నాయి. ఇందులో 270 సీట్లు సాధిస్తే వారు అధ్యక్ష పీఠాన్ని అందుకున్నట్టే. అయితే అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజేత పేరును కొన్నిసార్లు ఎన్నికలు జరిగిన రోజు రాత్రికి లేదంటే మరుసటి రోజు ఉదయానికే ప్రకటించేవారు. కానీ ఈసారి తీవ్ర పోటీ కారణంగా ఎవరు గెలిచారో తెలుసుకోడానికి మీడియా సంస్థలు ఎక్కువ సమయం ఎదురుచూడాల్సి ఉంటుంది. దేశవ్యాపితంగా అభ్యర్థికి లభించిన పాపులర్ ఓట్లను బట్టి విజేతను నిర్ణయించరు. ఎలక్టోరల్ కాలేజీలో 270 ఎలక్టొరల్ల ఓట్లు లభించినవారే విజేత అవుతారు. కొత్త ఎలక్టొరల్ కాలేజిలో ఎలక్టొరర్లు డిసెంబరు 17న ఆయా రాష్ట్ర కేంద్రాల్లో నిర్వహించే ఓటింగ్‌లో పాల్గొనడం ద్వారా అధ్యక్షుణ్ణి ఎన్నుకుంటారు. జనవరి 6న కొత్త కాంగ్రెస్ సమావేశమై ఎలక్టొరల్ కాలేజీలో ఓట్లను పరిశీలించి అధ్యక్ష ఎన్నికను ధ్రువీకరిస్తుంది. జనవరి 20 అమెరికా నూతన అధ్యక్షుడు ప్రమాణస్వీకారం చేస్తారు.

ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ డెమొక్రాట్ అభ్యర్థిగా, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రిపబ్లికన్ అభ్యర్థిగా అధ్యక్షపదవి కోసం కొన్ని వారాల నుంచి పోటాపోటీగా తలపడుతున్నారు. తక్కువ మెజార్టీతో విజయం నమోదైతే రీకౌంటింగ్ జరగాల్సిన పరిస్థితులుంటాయి. కీలక స్వింగ్ రాష్ట్రమైన పెన్సిల్వేనియా విషయానికొస్తే...గెలిచిన వారికి, ఓడిన వారికి మధ్య అర పాయింట్ శాతం తేడా వస్తే రాష్ట్రవ్యాప్తంగా రీ కౌంటింగ్ జరపాల్సివస్తుంది.న్యాయపరమైన సవాళ్లు తలెత్తే అవకాశమూ ఉంది. ఇప్పటికే ఎన్నికలకు సంబంధించి వందకుపైగా న్యాయపరమైన పిటిషన్లు దాఖలయ్యాయి. ఓటర్ల అర్హత, రిపబ్లికన్ల ఓటర్ల నమోదు కార్యక్రమం సహా అనేక అంశాలపై ఈ పిటిషన్లు దాఖలయ్యాయి.పోలింగ్ కేంద్రాల్లో తలెత్తే ఇబ్బందులు సహా ఇతర ఎన్నికల సంబంధమైన సమస్యలూ ఫలితాల జాప్యానికి ఆస్కారమివ్వొచ్చు. అదే సమయంలో మిషిగన్ వంటి కీలక రాష్ట్రంతో పాటు ఇంకొన్ని ప్రాంతాల్లో ఓట్ల లెక్కింపు వేగంగా జరిగే అవకాశముంది. కరోనా కారణంగా గత ఎన్నికల్లో మెయిల్ ద్వారా ఓటువేసే అవకాశం కల్పించారు. అయితే కిందటి ఎన్నికలతో పోలిస్తే ఈసారి మెయిల్ ద్వారా ఓట్లు వేసేవారి సంఖ్య చాలా తక్కువగా ఉంది.

కిందటిసారి అమెరికా అధ్యక్ష ఎన్నికలు 2020లో మంగళవారం నవంబరు 3న జరిగాయి. కానీ శనివారం నవంబరు 7వతేదీ ఉదయం పెన్సిల్వేనియా ఫలితాలపై స్పష్టత వచ్చేవరకు అమెరికా టీవీ నెట్‌వర్క్ జో బైడెన్‌ను విజేతగా ప్రకటించలేదు.అంతకుముందు జరిగిన ఎన్నికల్లో ఫలితాల కోసం ఇంతసేపు ఎదురుచూడాల్సిన అవసరం రాలేదు.2016లో ట్రంప్ అధ్యక్షునిగా గెలిచినప్పుడు ఎన్నికలు జరిగిన రోజు సాయంత్రానికే ఆయన అధ్యక్షునిగా ఎన్నికైనట్టు ప్రకటించారు.

2012లో బరాక్ ఒబామా రెండోసారి అధ్యక్షునిగా గెలిచినప్పుడు పోలింగ్ జరిగిన రోజు అర్ధరాత్రికే ఫలితాలు వచ్చేశాయి.2000లో జార్జి డబ్ల్యు బుష్, అల్ గోర్‌కు మధ్య జరిగిన ఎన్నికలు మాత్రం ఇందుకు మినహాయింపు. ఫ్లోరిడాలో రెండు పార్టీల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. దీంతో డిసెంబరు 12వరకు విజేత ఎవరో నిర్ణయించలేదు. అయితే అమెరికా సుప్రీం కోర్టు రీకౌంటింగ్ ప్రక్రియను నిలిపివేయాలని ఆదేశాలు ఇచ్చిన తరువాతే బుష్‌ను విజేతగా ప్రకటించారు.

అమెరికా రాజకీయాల్లో భారతీయుల సంఖ్య ఎలా పెరుగుతోంది?

అమెరికా వ్యాప్తంగా మంగళవారం సాయంత్రం ఆరుగంటల సమయానికి మొదటిదశ పోలింగ్ ముగుస్తుంది బుధవారం అర్ధరాత్రి ఒంటిగంటకు చివరిదశ పోలింగ్ ముగుస్తుంది.సాధారణంగా ఎన్నికలు జరిగిన రోజే పోలైన ఓట్లను మొదట లెక్కిస్తారు. తర్వాత మెయిల్ బ్యాలెట్లను లెక్కిస్తారు. ఆ తర్వాత విదేశాల నుంచి వచ్చిన ఓట్లను, మిలటరీ బ్యాలెట్లను లెక్కిస్తారు. కాన్వాసింగ్ అనే ప్రక్రియ ద్వారా ఎన్నికైన స్థానిక ఎన్నికల అధికారులు (కొన్నిసార్లు ఈ అధికారులను నియమిస్తారు, కొన్నిసార్లు ఎన్నుకుంటారు) ఓట్లను పరిశీలించి లెక్కిస్తారు. అర్హత గల ప్రతి ఓటునూ లెక్కించేలా చూడటమే వీరి పని.ఎన్ని ఓట్లు పోలయ్యాయి, ఓటర్ల జాబితాలో ఎన్ని పేర్లున్నాయి అనేది కూడా పోలుస్తూ బ్యాలెట్లను పరిశీలిస్తారు. ప్రతి బ్యాలెట్‌ను క్షుణ్ణంగా పరీక్షిస్తారు. బ్యాలెట్‌పై కన్నీళ్లు, మరకలు వంటివి ఉన్నాయా..వేరే రూపంలో బ్యాలెట్ ఏమన్నా పాడయిందా వంటివన్నీ గమనిస్తారు. ఏవైనా అభ్యంతరాలుంటే డాక్యుమెంటేషన్ చేసి దర్యాప్తు చేస్తారు.కౌంటింగ్ బ్యాలెట్లను ఎలక్ట్రానిక్ స్కానర్లతో జతచేస్తారు. దీనివల్ల ఫలితాల పట్టిక కనిపిస్తుంది. కొన్ని పరిస్థితుల్లో ఎలక్ట్రానిక్ స్కానర్లతో కాకుండా మాన్యువల్‌గానూ లెక్కిస్తారు. కొన్ని సమయాల్లో రెండుసార్లు కౌంటింగ్ జరుపుతారు.

ఫలితాలను సవాల్ చేస్తే ..?

అర్హత ఉన్న ప్రతి ఓటునూ లెక్కించిన తర్వాత ఎలక్టోరల్ కాలేజీ అనే ప్రక్రియ రంగంలోకి వస్తుంది. అమెరికాలో అధ్యక్ష పదవిని గెలుచుకోవడం అంటే ఎక్కువ ఓట్లు పొందడమే కాకుండా ప్రతి రాష్ట్రానికి జనాభా ప్రాతిపదికన కేటాయించే ఎలక్టోరల్ కాలేజీ ఓట్లలో మెజారిటీని సాధించడం.సాధారణంగా ఎక్కువ ఓట్లు సాధించినవారికి రాష్ట్రాల ఎలక్టోరల్ కాలేజీ ఓట్లన్నీ దక్కుతాయి. అమెరికా కొత్త కాంగ్రెస్ జనవరి 6న సమావేశమై ఎలక్టోరల్ కాలేజీ ఓట్లు లెక్కించి కొత్త ప్రెసిడెంట్ గెలుపును ధ్రువీకరిస్తుంది.

2020 ఎన్నికల ఫలితాల వేళ, బైడెన్ విజయాన్ని ధ్రువీకరించడానికి కాంగ్రెస్ సమావేశమైనప్పుడు ట్రంప్ అంగీకరించలేదు. ట్రంప్ మద్దతుదారులు యుఎస్ క్యాపిటల్స్‌పైకి దండెత్తారు. ఈ ఫలితాలను తిరస్కరించాల్సిందిగా ట్రంప్ తన ఉపాధ్యక్ష అభ్యర్థి మైక్ పెన్స్‌ను కోరినప్పటికీ ఆయన అంగీకరించలేదు.అల్లర్లు సద్దుమణిగి, కాంగ్రెస్ సభ్యులు తిరిగి సమావేశమైన తర్వాత కూడా 147 మంది రిపబ్లికన్లు ట్రంప్ ఓటమిని అంగీకరించమంటూ ప్రకటన చేశారు.

ఏదేమైనా 2024 ఓట్ల లెక్కింపును జాప్యం చేసే ప్రయత్నాలు స్థానికంగా, రాష్ట్ర స్థాయిలో జరిగే అవకాశం ఉందని ఎన్నికల పరిశీలకులు భావిస్తున్నారు.తాను ఓడిపోతే ఫలితాలను అంగీకరిస్తామనే విషయాన్ని ట్రంప్, ఆయన సహచరుడు జేడీ వాన్స్, క్యాపిటల్ హిల్ లోని రిపబ్లికన్ అగ్రనేతలు పలు సందర్భాల్లో నిరాకరించారు.

గిరిజనుల హక్కులు కాలరాసే కుట్ర



(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్ర కార్యదర్శి ఆర్.శ్రీరాంనాయక్ మాట్లాడుతూ.. ధర్మా స్ఫూర్తితో రాష్ట్ర వ్యాప్తంగా గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై గిరిజన సంఘం పోరాడుతుందని అన్నారు. గిరిజన హక్కులు, చట్టాలు, సంస్కృతి సంప్రదాయాలు వంటి అంశాలపై చర్చించడం కోసం ఈ గిరిజన సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ.. గిరిజన సమస్యలపై పోరాడేందుకు గిరిజన నాయకులు, మేధావులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు ఐక్యంగా కలిసి రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్త గిరిజన సమ్మేళనానికి హాజరై జయప్రదం చేసిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమ్మేళనంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, నాయకులు పి.సోమయ్య, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మూడ్ ధర్మనాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ రామచందర్ నాయక్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, బండి రమేష్, గుగులోత్ ధర్మా సతీమణి కౌసల్య, కొడుకు, కూతురు గుగులోతు రవి కిరణ్, బానోతు విజయబాయి, తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా రామ్మూర్తి, జిల్లా కార్యదర్శి బోడ వీరన్న, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు బానోత్ కిషన్ నాయక్, ఏబీఎస్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బస్కీ నాయక్, బానోత్ రామ్మూర్తి నాయక్, హైకోర్టు న్యాయవాది జోగ్రామ్ నాయక్, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు బానోత్ శ్రీకాంత్, ఎల్ఎస్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ భీమా నాయక్, బానోత్ రమేష్ నాయక్, టీపీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్, నాయకులు రాములు నాయక్, సభావత్ బాలకృష్ణ, మాజీ సమాచార శాఖ కమిషనర్ గుగులోత్ శంకర్, గోర్ బంజారా టీచర్స్ అసోసియేషన్ నాయకులు భూక్యా శోభన్‌నాయక్, సుశీల భాయి, బీపీ నాయక్, నెహ్రూ నాయక్, వీరు నాయక్, కిషన్‌నాయక్, గిరిజన సంఘం నాయకులు మూడ్ గన్యా, బాదావత్ శ్రీను, భూక్య కృష్ణ, అమర్ సింగ్, కున్సోత్ షణ్ముఖ్, కున్సోత్ ధర్మా, భూక్యా నాగేశ్వరరావు, బోడ మోహన్, డుంగ్రోత్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బ్రాండెడ్ కవర్‌లో.. కారం కల్తీ

- ప్రముఖ కంపెనీల పేరుతో విక్రయం
- నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు

నవతెలంగాణ-సిటీబ్యూరో



ప్రముఖ కంపెనీల బ్రాండెడ్ కవర్ చూపిస్తూ.. కల్తీ కారం పొడిని సరఫరా చేస్తున్న నిందితుడిని హైదరాబాద్ సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్సు పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. రూ.4 లక్షల విలువ గల కారం పొడితోపాటు ప్రముఖ కంపెనీలకు చెందిన కవర్లు, రసాయనాలు, గిర్ని తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్సు డీసీపీ వైవీఎస్ సుధీంద్ర తెలిపిన వివరాల ప్రకారం... రాజస్థాన్‌కు చెందిన రూపారామ్ ఖత్రి కొన్నేండ్ల కిందట హైదరాబాద్‌కు వచ్చాడు. అఫ్జల్‌గంజ్‌లో నివాసముంటూ ఉస్మాన్‌గంజ్‌లో గార్మెంట్స్ వ్యాపారం చేస్తున్నాడు. సులువుగా డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకున్నాడు. ఇందులో భాగంగా రెడ్ చిల్లీ, స్వస్తిక్‌తోపాటు ఇతర ప్రముఖ కంపెనీలకు చెందిన కొన్ని కారం ప్యాకెట్లను కొనుగోలు చేసి అదే పేరుతో కవర్లను తయారు చేయిస్తున్నాడు. కెమికల్స్, రెడ్ కలర్, గోల్డ్‌డ్రాప్ నూనెతో పిండి గిర్నిలో వేస్తారు. మొత్తం మిక్స్ అయిన తర్వాత ప్రముఖ కంపెనీలకు చెందిన ఖాళీ కవర్స్‌లో ఆ కారాన్ని నింపి ప్యాక్ చేస్తాడు. ఎవరికీ అనుమానం రాకుండా మార్కెట్‌లో సరఫరా చేస్తున్నాడు. సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్సు పోలీసులు ప్రత్యేక నిఘా వేశారు. అన్ని కోణాల్లో విచారించి నిందితుడిని అరెస్టు చేశారు. నకిలీ వస్తువులతో నగర వాసులు జాగ్రత్తగా ఉండాలని, నకిలీ మసాలాలు, కారంపొడిని ఉపయోగిస్తే ఆరోగ్య సమస్యలు వస్తాయని డీసీపీ తెలిపారు. ఎవరైనా నిత్యావసరాలను, ఇతర వస్తువులను నకిలీ చేస్తున్నట్టు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

ఇంటర్ పరీక్షల ఫీజు చెల్లింపు గడువు 26

- ఆలస్య రుసుంతో డిసెంబర్ 27 వరకు అవకాశం : ఇంటర్ బోర్డు వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంటర్మీడియెట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 2025, మార్చిలో నిర్వహించే వార్షిక పరీక్షల ఫీజు చెల్లింపునకు గడువు ఈనెల 26వ తేదీ వరకు ఉన్నది. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి శ్రీదేవసేన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ (జనరల్, ఒకేషనల్) రెగ్యులర్, ఫెయిలైన విద్యార్థులతోపాటు హాజరు మినహాయింపు ఉన్న ప్రయివేటు విద్యార్థులు కూడా ఫీజు చెల్లించాలని కోరారు. ఆలస్య రుసుం లేకుండా బుధవారం నుంచి ఫీజు చెల్లింపు ప్రక్రియ ప్రారంభమవుతుందని వివరించారు. ఆలస్య రుసుం రూ.100తో ఈనెల 27 నుంచి వచ్చేనెల నాలుగో తేదీ వరకు, రూ.500తో అదేనెల ఐదు నుంచి 11 వరకు, రూ.వెయ్యితో 12 నుంచి 18 వరకు, రూ.రెండు వేలతో వచ్చేనెల 19 నుంచి 27వ తేదీ వరకు ఫీజు చెల్లించేందుకు అవకాశముందని పేర్కొన్నారు. విద్యార్థులు సకాలంలో ఫీజు చెల్లించాలని కోరారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం థియరీ సబ్జెక్టులకు జనరల్ విద్యార్థులు రూ.520, ఒకేషనల్ విద్యార్థులు రూ.750 (థియరీకి రూ.520, ప్రాక్టికల్స్‌కు రూ.230) చెల్లించాలని తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఆర్ట్స్ విద్యార్థులు థియరీ సబ్జెక్టులకు రూ.520, సైన్స్ విద్యార్థులు రూ.750 (థియరీకి రూ.520, ప్రాక్టికల్స్‌కు రూ.230) ఫీజు చెల్లించాలని పేర్కొన్నారు. ద్వితీయ సంవత్సరం ఒకేషనల్ విద్యార్థులు రూ.750 (థియరీకి రూ.520, ప్రాక్టికల్స్‌కు రూ.230) ఫీజు కట్టాలని వివరించారు. ఇతర వివరాలకు tsbie.cgg.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు. అయితే గతేడాది కంటే ఈ ఏడాది ఇంటర్ పరీక్షల ఫీజు స్వల్పంగా పెరగడం గమనార్హం. అంటే థియరీ సబ్జెక్టులకు రూ.10, ప్రాక్టికల్ పరీక్షలకు రూ.10 చొప్పున ప్రభుత్వం పెంచింది. గతేడాది కంటే ప్రథమ సంవత్సరం ఆర్ట్స్, సైన్స్ విద్యార్థులు రూ.10, ద్వితీయ సంవత్సరంలో సైన్స్, ఒకేషనల్ విద్యార్థులు రూ.20 అదనంగా ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.



మళ్లీ ఆఫ్రో-ఆసియా కప్?

ఆఫ్రికా క్రికెట్ సంఘం ప్రతిపాదన

న్యూఢిల్లీ : ప్రపంచ క్రికెట్‌లో మరో ఆసక్తికర టోర్నమెంట్‌కు అడుగులు పడుతున్నాయి. 2005, 2007లో అభిమానులను విశేషంగా అలరించిన ఆఫ్రో-ఆసియా కప్ మళ్లీ జీవం పోసుకోనుంది!. ఇందుకోసం ఆఫ్రికా క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) పావులు కదుపుతోంది. శనివారం జరిగిన ఆఫ్రికా క్రికెట్ సంఘం వార్షిక సర్వ సభ్య సమావేశంలో ఈ మేరకు ప్రతిపాదనలు చేసినట్టు సమాచారం. ఆఫ్రికా దేశాలన్నీ ఒక జట్టుగా.. ఆసియా దేశాలన్నీ ఓ జట్టు ఏర్పడి తలపడే ఈ టోర్నీలో ఇప్పటివరకు రెండు సార్లు జరిగింది. 2009లో కెన్యాలో షెడ్యూల్ చేసిన టోర్నమెంట్ జరగలేదు. రెండు దశాబ్దాల అనంతరం ఆఫ్రో ఆసియా కప్ మళ్లీ మొదలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. భారత్, పాకిస్థాన్ క్రికెటర్లు ఐసీసీ ఈవెంట్లలో మినహా ద్వైపాక్షిక సిరీస్‌ల్లో ఆడటం లేదు. ఆఫ్రో ఆసియా కప్ కార్యరూపం దాల్చితే.. భారత్, పాకిస్థాన్ క్రికెటర్లు కలిసి డ్రెస్సింగ్‌రూమ్ పంచుకోవాల్సి ఉంటుంది. నిధుల కొరతను అధిగమించేందుకు ఆదాయ మార్గాలు అన్వేషిస్తున్న ఆఫ్రికా క్రికెట్ సంఘం.. త్వరలోనే ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) ఆఫీస్ బేరర్లతో సమావేశం అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఏసీసీ అంగీకారం తెలిపితే.. ఆఫ్రో ఆసియా కప్ మళ్లీ అభిమానులను అలరించటం ఖాయమే. గతంలో జరిగిన ఆఫ్రో ఆసియా కప్‌లో భారత క్రికెట్ దిగ్గజాలు సచిన్ టెండూల్కర్, రాహుల్ ద్రవిడ్, అనిల్ కుంబ్లే, సౌరభ్ గంగూలీ, ఎం.ఎస్ ధోని, వీరేందర్ సెహ్వాగ్, జహీర్ ఖాన్, యువరాజ్ సింగ్‌లు షోయబ్ అక్తర్, మహ్మద్ యూసుఫ్, మహ్మద్ ఆసిఫ్‌లతో కలిసి డ్రెస్సింగ్‌రూమ్ పంచుకున్న సంగతి తెలిసిందే.

ఆతిథ్యానికి సిద్ధం!

- 2036 ఒలింపిక్స్‌పై భారత్ ఆసక్తి
- ఈ మేరకు ఐఓసీకి లేఖ రాసిన ఐఓఏ



న్యూఢిల్లీ : 2010 కామన్‌వెల్త్ క్రీడల తర్వాత భారత్ అతిపెద్ద క్రీడా సంగ్రామానికి ఆతిథ్యం ఇచ్చేందుకు ఆసక్తి కనబరుస్తోంది. అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) అధ్యక్షుడు థామస్ బాచ్ గతంలో భారత ప్రధాని నరేంద్ర మోడితో సమావేశమైన సందర్భంగా.. ఒలింపిక్స్ ఆతిథ్యానికి భారత్ సిద్ధమని స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ మేరకు భారత క్రీడా మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన మిషన్ ఒలింపిక్ సెల్ (ఎంఓసి) సమగ్ర నివేదిక సిద్ధం చేయగా.. ఆతిథ్య హక్కులు దక్కితే కొత్తగా ఏ క్రీడలను చేర్చాలనే అంశంపై సైతం రిపోర్టు తయారు చేసిందని సమాచారం. యోగా, కబడ్డీ, ఖోఖో, చెస్, స్క్వాష్, క్రికెట్‌లను ఒలింపిక్స్‌లో చేర్చాలనే ప్రణాళికలను సైతం రూపొందించారు. ఇందులో భాగంగా 2036 ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని భారత ఒలింపిక్ కమిటీ (ఓఐఏ) అక్టోబర్ 1న అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ)కి 'లెటర్ ఆఫ్ ఇంటెట్' (ఆసక్తి వ్యక్తీకరణ లేఖ)ను సైతం అందజేసినట్టు విశ్వసనీయ సమాచారం. 2036 సమ్మర్ ఒలింపిక్స్, 2036 పారాలింపిక్స్ ఆతిథ్యం అందించేందుకు ఆసక్తి వ్యక్తపరుస్తూ లేఖ రాసింది. అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ ఫ్యూచర్ హోస్ట్ కమిషన్ ఈ అంశంలో తదుపరి చర్యలు తీసుకోనుంది. వచ్చే ఏడాది ఐఓసీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల అనంతరం 2036 ఒలింపిక్స్ ఆతిథ్య నగరం ఎంపిక ప్రక్రియ ఉండనుంది. సౌదీ అరేబియా, ఖతార్, టర్కీ సహా ఆస్ట్రేలియా, ఇండోనేషియా, జర్మనీ 2036 ఒలింపిక్స్ ఆతిథ్య హక్కుల కోసం పోటీపడుతున్నాయి.

రియాద్ కాదు జెడ్డా

- ఐపీఎల్ వేలం వేదిక ఖరారు
- ఈ నెల 24, 25న ఆటగాళ్ల వేలం



ముంబయి : ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025 ఆటగాళ్ల మెగా వేలం సౌదీ అరేబియాలోని జెడ్డా నగరంలో జరుగనుంది. సౌదీ అరేబియా రాజధాని రియాద్ అనుకున్నప్పటికీ.. చివరి నిమిషంలో వేదికగా జెడ్డాను ఖరారు చేశారు. ఈ నెల 24, 25న జెడ్డాలో రెండు రోజుల పాటు ఐపీఎల్ 2025 ఆటగాళ్ల మెగా వేలం జరుగనుంది. వేలానికి 1574 మంది క్రికెటర్లు పేర్లు నమోదు చేసుకోగా..పది ఫ్రాంచైజీలు గరిష్ఠంగా 204 మంది ఆటగాళ్లను మాత్రమే కొనుగోలు చేయనున్నాయి. 1574 మంది ఆటగాళ్లలో 1165 మంది భారత క్రికెటర్లు కాగా 409 మంది విదేశీ ఆటగాళ్లు ఉన్నారు. భారత్ నుంచి 48 మంది క్యాప్డ్, 1172 అన్‌క్యాప్డ్ (భారత జట్టుకు ప్రాతినిథ్యం వహించని) ప్లేయర్లు ఉన్నారు. దక్షిణాఫ్రికా నుంచి అత్యధికంగా 91 మంది వేలంలోకి రానుండగా.. ఆస్ట్రేలియా నుంచి 76, ఇంగ్లాండ్ నుంచి 52, న్యూజిలాండ్ నుంచి 39, వెస్టిండీస్ నుంచి 33, అఫ్గనిస్థాన్ నుంచి 29 మంది క్రికెటర్లు వేలంలో అదృష్టం పరీక్షించుకోనున్నారు. ఇప్పటికే పది ఫ్రాంచైజీలు రిటెన్షన్ జాబితా సమర్పించాయి. ప్రతి ఫ్రాంచైజీ గరిష్ఠంగా 25 మంది ఆటగాళ్లను తీసుకోవచ్చు.

జోరు కొనసాగేనా?

రాజస్థాన్‌తో హైదరాబాద్ రంజీ పోరు

జైపూర్ : రంజీ ట్రోఫీలో హైదరాబాద్ రెండో విజయంపై కన్నేసింది. గత మ్యాచ్‌లో పుదుచ్చేరిపై ఇన్నింగ్స్ విజయం సాధించిన ఉత్సాహంలో నేడు రాజస్థాన్‌తో తలపడేందుకు సిద్ధమైంది. రెగ్యులర్ కెప్టెన్ తిలక్ వర్మ లేకుండానే నాల్గో మ్యాచ్‌లో ఆడుతున్న హైదరాబాద్‌కు రాహుల్ సింగ్, తన్మయ్ అగర్వాల్, హిమతేజ, సివి మిలింద్, తనయ్ త్యాగరాజన్‌లు కీలకం కానున్నారు. ఎలైట్ గ్రూప్-బిలో రాజస్థాన్, హైదరాబాద్ గత మూడు మ్యాచుల్లో పుదుచ్చేరి, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్‌తో తలపడ్డాయి. రాజస్థాన్ ఓ విజయం, రెండు డ్రాలతో ఉండగా.. హైదరాబాద్ రెండింట ఓడి, ఓ విజయం సాధించింది.

నవచిత్రం

'రెడీ'లా బ్లాక్‌బస్టర్ ఖాయం : దర్శకుడు శ్రీనువైట్ల



హెబ్బా పటేల్, చేతన్ కృష్ణ, శ్రీనువైట్ల

చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్ హీరో హీరోయిన్లుగా నటించిన సినిమా 'ధూం ధాం'. ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స్ బ్యానర్ పై ఎంఎస్ రామ్ కుమార్ నిర్మించారు. సాయి కిషోర్ మచ్చా దర్శకుడు. ఈ నెల 8న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

ఈ నేపథ్యంలో ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. గీత రచయితగా 20 వసంతాలు పూర్తి చేసుకున్న తరుణంలో రామజోగయ్య శాస్త్రిని చిత్ర బృందం సన్మానించింది.

నిర్మాత రామ్ కుమార్ మాట్లాడుతూ, 'మా అబ్బాయి చేతన్‌ను హీరోగా ఈ సినిమా మరో మెట్టు ఎక్కిస్తుంది. మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. మీరంతా సకుటుంబంగా వచ్చి సినిమా చూడండి' అని అన్నారు.

'ఈ సినిమా చూసి బాగా నవ్వుకుంటారు. మీ టికెట్ ధరకు సరిపడా నవ్వులు అందిస్తాం. శ్రీను వైట్ల కామెడీని, వైవీఎస్ సాంగ్స్ స్టైల్‌ను స్ఫూర్తిగా తీసుకుని ఈ మూవీ చేశాను' అని డైరెక్టర్ సాయికిషోర్ మచ్చా చెప్పారు.

హీరో చేతన్ కృష్ణ మాట్లాడుతూ, 'హిలేరియస్ ఎంటర్‌టైనర్ మూవీ ఇది. మా సినిమాకు ప్రేక్షకులు ఒక్క అవకాశం ఇవ్వండి. సినిమా బాగా లేకపోతే అందరికీ చెప్పండి, బాగుంటే పది మందికి చెప్పండి. మౌత్ టాక్ కంటే గొప్ప ప్రచారం లేదు. మీకు నవ్వులు గ్యారెంటీ' అని చెప్పారు.

టాలీవుడ్‌లో 20 ఏళ్ల జర్నీ పూర్తి చేసుకున్న మా రామజోగయ్య శాస్త్రికి శుభాకాంక్షలు. ఈ సినిమా సాంగ్స్ చాలా బాగున్నాయి. ఫస్టాఫ్ ప్లెజంట్‌గా ఉండి, సెకండాఫ్ హిలేరియస్‌గా ఉందని ఈ సినిమాకు వర్క్ చేసిన నా ఫ్రెండ్స్ చెప్పారు. మా 'రెడీ' సినిమా అప్పుడు కూడా సెకండాఫ్ హిలేరియస్‌గా ఉందనే టాక్ బిఫోర్ రిలీజ్‌కే వచ్చింది. రెడీ సినిమాలా ఈ సినిమా కూడా బ్లాక్ బస్టర్ ఎంటర్‌టైనర్ కావాలి.

- డైరెక్టర్ శ్రీను వైట్ల

ఎర్రగుడి నేపథ్యంలో ఆదిపర్వం



సంజీవ్ మేగోటి

రావుల వెంకటేశ్వర్ రావు సమర్పణలో అన్విక ఆర్ట్స్ పతాకంపై ఏఐ ఎంటర్‌టైన్‌మెంట్స్ కలయికలో నిర్మించిన చిత్రం 'ఆదిపర్వం'. మంచు లక్ష్మి, ఎస్తేర్, శివ కంఠమనేని ప్రధాన పాత్రల్లో నటించారు. మరో కీలక పాత్రను ఆదిత్య ఓం పోషించారు. సంజీవ్ మేగోటి దర్శకత్వంలో రూపొందిన ఈచిత్రం ఈ నెల 8న 500కు పైగా థియేటర్స్‌లో విడుదల కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు సంజీవ్ మేగోటి మీడియాతో మాట్లాడుతూ, 'నటుడిగా, నిర్మాతగా, దర్శకుడిగా, లిరిసిస్ట్‌గా, మ్యూజిక్ డైరెక్టర్‌గా ఇన్నాళ్ళు నా జర్నీ సాగింది. ఈ సినిమా నా రీఎంట్రీ మూవీ. కడప దగ్గరలోని ఎర్రగుడి నేపథ్యంలో అమ్మవారి సినిమాగా రూపొందించాను. 1974-90 మధ్య కాలంలో జరిగిన యదార్థ ఘటనలను ఆధారంగా తీసుకున్నాను. అప్పట్లో నిధి నిక్షేపాల కోసం విగ్రహాలు ధ్వంసం చేసేవారు. వాటికి ఫిక్షన్ యాడ్ చేసి చూపిస్తున్నాం. 'అమ్మోరు, అరుంధతి' చిత్రాల తరహాలో ఉంటుంది. గ్రాఫిక్స్‌కు ప్రాధాన్యత ఇచ్చాం. ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచేలా ఉండే సినిమా ఇది. మంచు లక్ష్మితో సహా ప్రతి పాత్రను కొత్తగా స్ర్కీన్ మీద చూస్తారు. కన్నడలో మంచి రిలీజ్ డేట్ దొరికింది. తెలుగులోనూ ప్రతి ఏరియా నుంచి డబ్బులు కట్టి సినిమాను డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారు. ఇది మా సక్సెస్ అని భావిస్తా. అలాగే ఓటీటీ ప్లాట్ ఫామ్ కూడా కన్ఫర్మ్ అయ్యింది. ప్రస్తుతం 'సర్పయాగం' సినిమాని డైరెక్ట్ చేస్తున్నాను. మరో వెబ్ సిరీస్‌కు సంప్రదింపులు జరుగుతున్నాయి' అని అన్నారు.

ఆ రోజు పండగే..



నాగ చైతన్య, సాయిపల్లవి

నాగ చైతన్య హీరోగా, చందూ మొండేటి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'తండేల్'. అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీ వాస్ నిర్మిస్తున్న ఈ సినిమా రిలీజ్ డేట్‌ని అధికారికంగా అనౌన్స్ చేశారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 7న ఇది ప్రేక్షకుల ముందుకు రానుంది.

ఈ సందర్భంగా హీరోయిన్ సాయి పల్లవి మాట్లాడుతూ,'మంచి కంటెంట్ ఎప్పుడు వచ్చినా అది జనాలకి కచ్చితంగా నచ్చేస్తుంది. ఈ సినిమా అందరికీ నచ్చాలని కోరుకుంటాను. చాలా ఎఫర్ట్ పెట్టి సినిమా చేశాం' అని తెలిపారు.

నిర్మాత బన్నీ వాస్ మాట్లాడుతూ,'సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. అక్కినేని అభిమానులందరూ కాలర్ ఎగరేసేలా ఉంటుంది. చైతన్య '100% లవ్' సినిమాలో ఫస్ట్ టైం నిర్మాతగా నా పేరు వేసిన వ్యక్తి. దానికి బదులుగా నేను ఈ సినిమాను తీసుకెళ్లి 100 కోట్ల క్లబ్‌లో కూర్చోబెడతానని మాట ఇస్తున్నాను' అని అన్నారు.

డైరెక్టర్ చందూ మొండేటి మాట్లాడుతూ,'ఈ సినిమాకి ది బెస్ట్ రెవిన్యూ, నెంబర్స్ మనం చూడబోతున్నాం' అని తెలిపారు.

నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ, 'ఈ సినిమా రిలీజ్ డేట్ చెప్పడం మాకు ఎంతో ప్రత్యేకం. ఫిబ్రవరి 14వ తేదీ ఇంపార్టెన్స్ మనకు తెలుసు. దాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 7న మీ ముందుకు తీసుకొస్తున్నాం' అని చెప్పారు.

శ్రీకాకుళంలో కొంతమంది మత్స్యకారుల జీవితమే ఈ సినిమా. వారి కష్టం దేశం అంతా షేక్ చేసింది. ఈ సినిమా ఎప్పుడు రిలీజ్ చేసినా అది పండగే అవుతుంది. నన్ను తెరపై నెక్ట్స్ లెవెల్‌లో చూపించాలని డైరెక్టర్ చాలా కష్టపడ్డారు. ఫిబ్రవరి 7.. దుల్లకొట్టేదాం.

- హీరో నాగ చైతన్య

మదర్ సెంటిమెంట్‌తో 'ఎర్ర చీర'



కారుణ్య చౌదరి

బేబీ డమరి సమర్పణలో శ్రీ పద్మాలయా ఎంటర్టైన్మెంట్స్, శ్రీ సుమన్ వెంకటాద్రి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'ఎర్ర చీర - ది బిగినింగ్'. నటుడు రాజేంద్రప్రసాద్ మనవరాలు బేబీ సాయి తేజస్విని నటిస్తోంది. సుమన్ బాబు స్వీయ దర్శకత్వం వహిస్తూ, ఒక ముఖ్య పాత్ర పోషించారు. డిసెంబర్ 20న తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో ఈ సినిమా విడుదల కానుంది.

ఈ నేపథ్యంలో మంగళవారం చిత్ర గ్లింప్స్ రిలీజ్ వేడుకను ప్రసాద్‌ల్యాబ్స్‌లో నిర్వహించారు. దర్శకుడు, నిర్మాత, నటుడు సుమన్‌బాబు మాట్లాడుతూ, 'యాక్షన్, మదర్ సెంటిమెంట్‌తో ఈ సినిమాను రూపొందించాను. సినిమాలోని 22 పాత్రలతో పాటు ఎర్రచీర కూడా 23వ పాత్ర పోషిస్తుంది. మొత్తం 45 నిమిషాలు గ్రాఫిక్స్ ఉంటాయి. ఈ కథలో డివోషనల్ టచ్ కూడా ఉంటుంది. ఈ సినిమాకు సీక్వెల్ కూడా ప్లాన్ చేస్తున్నాం' అని తెలిపారు.

'ఈ కథలో మదర్ సెంటిమెంట్ ఆకట్టుకునేలా ఉంటుంది. సినిమా చూసిన వాళ్లు కన్నీళ్లు పెట్టుకుంటారు. రిలీజైన గ్లింప్స్ అందర్నీ అలరించడం ఆనందంగా ఉంది' అని హీరోయిన్ కారుణ్య చౌదరి అన్నారు.

ఓ తల్లి సంఘర్షణ



ఓ తల్లి తన జీవిత గమనంలో ఎలాంటి భావోద్వేగాలకు గురైంది అనే ఇతివృత్తంతో 'తల్లి మనసు' చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.

రచిత మహాలక్ష్మి, కమల్ కామరాజు, సాత్విక్, సాహిత్య ప్రధాన పాత్రధారులు. వి.శ్రీనివాస్ (సిప్పీ) దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ముత్యాల మూవీ మేకర్స్ పతాకంపై దర్శకుడు ముత్యాల సుబ్బయ్య సమర్పణలో ఆయన తనయుడు ముత్యాల అనంత కిషోర్ తొలిసారి నిర్మాతగా మారి, నిర్మిస్తున్న చిత్రమిది.

ఈ చిత్రం గురించి నిర్మాత ముత్యాల అనంత కిషోర్ మాట్లాడుతూ, 'షూటింగ్ పార్ట్‌తోపాటు డబ్బింగ్, రీ రికార్డింగ్ వంటి పోస్ట్ ప్రొడక్షన్ సైతం పూర్తి చేసుకుని మా చిత్రం తుది మెరుగులు దిద్దుకుంటోంది. సెన్సార్ పూర్తి చేసి ఈనెలలోనే విడుదల చేస్తాం. డబ్బింగ్, రీ రికార్డింగ్ దశలో పలువురు మా చిత్రాన్ని చూసి ఓ మంచి చిత్రాన్ని తీశారని ప్రశంసించడం ఆనందంగా ఉంది. సంగీత దర్శకుడు కోటి కూడా చాలా మంచి చిత్రాన్ని నిర్మించారని అభినందించారు' అని చెప్పారు. 'మంచి కథ, కథనాలు ఒక ప్లస్ పాయింట్ అయితే, వాటిని తెరపైన తీర్చిదిద్దిన విధానం మరొక ప్లస్ పాయింట్. మాకు చాలా సంతృప్తినిచ్చిన ఈ చిత్రం తప్పకుండా ప్రేక్షకులను అలరింపచేస్తుందన్న నమ్మకం ఉంది' అని చిత్ర సమర్పకులు ముత్యాల సుబ్బయ్య అన్నారు.

దర్శకుడు వి.శ్రీనివాస్ (సిప్పీ) మాట్లాడుతూ, 'ఓ మధ్య తరగతి తల్లి ఎలాంటి సంఘర్షణలకు గురైందనే అంశాన్ని ప్రేక్షకులకు హత్తుకునేలా తెరకెక్కించాం' అని తెలిపారు.

ఎవరూ టచ్ చేయని పాయింట్



కోమల్ ఆర్ భరద్వాజ్

సైన్స్ ఫిక్షన్, మైథలాజికల్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న చిత్రం 'రహస్యం ఇదం జగత్'. రాకేష్ గలేబి, స్రవంతి పత్తిపాటి, మానస వీణ, భార్గవ్ గోపీనాథం ముఖ్య తారలుగా సింగిల్ సెల్ యూనివర్స్ ప్రొడక్షన్ పతాకంపై కోమల్ ఆర్ భరద్వాజ్ దర్శకత్వంలో పద్మ రావినూతుల, హిరణ్య రావినూతుల ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈనెల 8న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా దర్శకుడు కోమల్ ఆర్ భరద్వాజ్ మీడియాతో ముచ్చటించారు.

'మా నాన్న స్టేజీ షోలకు రైటర్. అమ్మ కూడా కవితలు రాస్తుండేవారు. మా ఇంటి వాతావరణం నుంచే నాకు సినిమాలపై ఆసక్తి పెరిగింది. చాలా షార్ట్ ఫిలింస్ చేశాను. పలు అవార్డులు కూడా దక్కాయి. ఇక సినిమా తీయగలను అనే నమ్మకం వచ్చిన తరువాత ఈ సినిమాకి డైరెక్ట్ చేశాను. బ్యూటీఫుల్ కంటెంట్, వండర్‌ఫుల్ విజువల్స్, టెక్నికల్‌గా చాలా సౌండ్‌తో ఈ సినిమా చేశాను. దర్శకుడిగా ఒక వైవిధ్యమైన కొత్త కథలో రావాలని అనుకున్నాను. ఆ సమయంలోనే ఈ కథ నన్ను వెతుక్కుంటూ వచ్చింది. ఇండియాకు చెందిన శ్రీ చక్రం గురించి అమెరికాలో అన్వేషణ జరిగింది. శ్రీ చక్రం గురించి తవ్వకాలు జరిగిన ప్రదేశం నేను ఉండే ప్లేస్‌కు చాలా దగ్గరగా ఉంటుంది. శ్రీ చక్రం కోసం జరిగిన అన్వేషణ నన్ను బాగా ఇన్‌స్పైయిర్ చేసింది. దీంతోపాటు వామ్ హోల్ కాన్సెప్ట్‌తో ఇతర లోకాలకు ట్రావెల్ కావొచ్చు అని చెప్పే కథ కూడా ఇది. ఈ కథలో ఆడియన్స్ బాగా థ్రిల్‌గా ఫీలయ్యే అంశాలు చాలా ఉన్నాయి. ఈ జగతే ఒక రహస్యం, అందులో మేము టచ్ చేసింది చిన్న పాయింట్. అయితే ఈ పాయింట్‌ని ఎవ్వరూ టచ్ చేయలేదు'.

చివరి 20 నిమిషాలు



సృజన్ కుమార్ బొజ్జంతో కలిసి లక్కీ మీడియా అధినేత బెక్కెం వేణుగోపాల్ నిర్మించిన చిత్రం 'రోటి కపడా రొమాన్స్'. హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బూ చౌదరి హీరో, హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి విక్రమ్ రెడ్డి దర్శకుడు. ఈనెల 22న ఈ చిత్రం విడుదల కానుంది.

ఈ సందర్భంగా మంగళవారం మీడియాతో నిర్మాత బెక్కెం వేణుగోపాల్ మాట్లాడుతూ, 'రొమాన్స్, ఎంటర్‌టైన్‌మెంట్, ఎమోషన్స్ ఈ చిత్రానికి ప్రధాన బలాలు. మా సినిమా నచ్చి డిస్ట్రిబ్యూటర్స్ కూడా ఫ్యాన్సీ రేట్లు ఇచ్చి తీసుకున్నారు. ఈటీవీ విన్ మా సినిమా డిజిటల్ రైట్స్ కొనుగోలు చేసి మాకు ధైర్యానిచ్చారు. ఈ మధ్య కాలంలో విడుదలకి ముందే ఓ చిన్న సినిమా అన్ని హక్కులు సేల్ అవ్వడం రికార్డే అని చెప్పాలి. ఈ నెల 21న ప్రీమియర్స్ వేస్తున్నాం' అని అన్నారు. 'ఇదొక సరికొత్త యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్. ఎమోషనల్ రైడ్. సినిమాలో లాస్ట్ 20 నిమిషాలు అందరి హృదయాలను హత్తుకుంటుంది' అని దర్శకుడు విక్రమ్‌రెడ్డి తెలిపారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

మారుత్ డ్రోన్స్‌కు రూ.52 కోట్ల నిధులు



హైదరాబాద్ : సిరీస్ ఎ ఫండింగ్‌లో భాగంగా రూ.52 కోట్ల (6.2 మిలియన్ డాలర్లు) నిధులు అందుకున్నట్లు మారుత్ డ్రోన్ టెక్ ప్రయివేట్ లిమిటెడ్ వెల్లడించింది. హైదరాబాద్ కేంద్రంగా పని చేస్తోన్న ఈ సంస్థ లోక్ క్యాపిటల్ నుంచి ఈ ఫండ్స్‌ను సేకరించింది. నైపుణ్యం కలిగిన నిపుణులకు శిక్షణ ఇవ్వడానికి 17 కొత్త డ్రోన్ అకాడమీలను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మారుత్ డ్రోన్స్ సీఈఓ, సహ వ్యవస్థాపకుడు ప్రేమ్ కుమార్ విస్లావత్ పేర్కొన్నారు. భారతీయ రైతులను శక్తివంతం చేయడానికి, అన్ని రంగాలలోని సంస్థల కోసం డ్రోన్ ఆధారిత సేవలను సమగ్రపరచడానికి అప్లికేషన్‌లను అభివృద్ధి చేయడానికి ఈ నిధులు మద్దతును ఇవ్వనున్నాయన్నారు. తయారీ సామర్థ్యాన్ని ఏడాదికి 3000 డ్రోన్‌లకు పెంచడానికి, వచ్చే ఐదేళ్లలో రూ.1000 కోట్ల ఆదాయ లక్ష్యాన్ని చేరుకోవడానికి వీలు కల్పించనున్నాయన్నారు.

థాయ్ ఎయిర్ ఏసియాతో సెలెబి భాగస్వామ్యం

హైదరాబాద్ : థాయ్ ఎయిర్ ఏసియా కొత్తగా ప్రారంభించిన హైదరాబాద్-బ్యాంకాక్ విమానాలకు సంబంధించి గ్రౌండ్ హ్యాండ్లింగ్ బాధ్యతలను సెలెబి ఇండియాకు అప్పగించింది. ఇందుకోసం థాయ్ ఏయిర్ ఆసియాతో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు సెలెబి తెలిపింది. ఈ ఒప్పందం ప్రకారం హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో థాయ్ ఎయిర్‌ఏషియా కార్యకలాపాల కోసం సమగ్రమైన గ్రౌండ్ హ్యాండ్లింగ్ సేవలు అందించనున్నట్లు వెల్లడించింది.

భారత్ బెంజ్‌కు వెల్‌నోన్ ట్రేడ్ మార్క్ హోదా

ముంబయి : జర్మనీకి చెందిన ట్రక్కుల కంపెనీ భారత్ బెంజ్ భారత్‌లోని ఇంటలెక్చువల్ ప్రాపర్టీ కార్యాలయం నుంచి 'వెల్‌నోన్ ట్రేడ్‌మార్క్' హోదాను పొందినట్లు ప్రకటించింది. ఇది ప్రత్యేకమైన బ్రాండ్ విలువను సూచిస్తుందని డైమ్లర్ ఇండియా కమర్షియల్ వెహికల్స్ ఎండీ, సీఈఓ సత్యకం ఆర్య పేర్కొన్నారు. ఈ ట్రేడ్‌మార్క్‌తో భారత్‌లో తమ సంస్థకు మరింత చట్టపరమైన రక్షణ లభించనుందన్నారు.

ఎంటర్‌ప్రైజ్ గ్రోత్ అవార్డ్‌కు ఎంట్రీల అహ్వానం : డెలాయిట్

న్యూఢిల్లీ : భారత్‌లో అసాధారణమైన కుటుంబ యాజమాన్య వ్యాపారాలు, యునికార్న్‌లు అందిస్తున్న తోడ్పాటును గుర్తించే లక్ష్యంతో కొత్తగా ఎంటర్‌ప్రైజ్ గ్రోత్ అవార్డ్స్ 2024 (ఈజీఏ 2024) ఎడిషన్‌కు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు డెలాయిట్ ఇండియా ప్రకటించింది. అత్యుత్తమ నాయకత్వం, వృద్ధిని ప్రదర్శించే, తమ స్థానిక కమ్యూనిటీల అభివృద్ధికి భారీ సహకారాన్ని అందించే కంపెనీలను ఈ అవార్డుల ద్వారా గుర్తించనున్నట్లు పేర్కొంది. రూ.1000 కోట్ల నుంచి రూ.5,000 కోట్ల టర్నోవర్ కలిగిన కుటుంబ వ్యాపార సంస్థలు దరఖాస్తుకు అర్హత కలిగి ఉంటాయని పేర్కొంది.

షావోమి ఇండియా ప్రెసిడెంట్ మురళీ కృష్ణన్ రాజీనామా



న్యూఢిల్లీ : దిగ్గజ స్మార్ట్‌ఫోన్ల కంపెనీ షావోమి ఇండియా ప్రెసిడెంట్ బి మురళీకృష్ణన్ తన పదవికి రాజీనామా చేశారు. ఈ ఏడాది చివరి వరకు అధ్యక్ష హోదా నుంచి తప్పుకుంటారని ఆ కంపెనీ మంగళవారం వెల్లడించింది. ఆరేళ్లు పైగా షావోమిలో పని చేసిన ఆయన అకడమిక్ రీసెర్చ్ వైపు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. మేనేజ్‌మెంట్‌లో డాక్టరేట్ పట్టా అందుకోవాలని భావిస్తున్నారు. 'టెక్నాలజీ ప్లాట్‌ఫామ్స్‌పై కన్స్యూమర్ బిహేవియర్' అనే అంశంపై అధ్యయనం చేయనున్నట్లు తెలిపారు.

ఆహారాన్ని కల్తీ చేస్తే కఠిన చర్యలు

మంత్రి దామోదర రాజనర్సింహ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆహారాన్ని కల్తీ చేసేందుకు ప్రయత్నిస్తే ఎట్టి పరిస్థితుల్లో వదలబోమనీ, కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హెచ్చరించారు. మంగళవారం హైదరాబాద్ వెంగళరావు నగర్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్‌లో ఫుడ్ సేఫ్టీ విభాగం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కొంత మంది స్ట్రీట్ ఫుడ్ వెండర్లకు ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్సులు, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఫుడ్ సేఫ్టీ విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం.. వ్యాపారం చేసుకునే వారికి ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని తెలిపారు. వసతి గృహాల్లో పిల్లలకు మంచి భోజనం పెట్టకుండా ఇబ్బంది పెట్టేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పెరిగిన హెూటళ్ల సంఖ్య, జనాభాకు అనుగుణంగా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ల సంఖ్యను పెంచనున్నట్టు మంత్రి ప్రకటించారు. ఫుడ్ బిజినెస్ చేస్తున్న ప్రతి ఒక్కరూ ఫుడ్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్ నిర్వహిస్తున్న అవగాహన, ట్రైనింగ్ సదస్సులలో పాల్గొనాలని మంత్రి సూచించారు. హైదరాబాద్ బిర్యానీకి విశ్వవ్యాప్తంగా మంచి పేరు ఉందని, ఆ పేరును నిలబెట్టేలా రాష్ట్రంలో ఫుడ్ ఇండస్ట్రీ ఉండాలని మంత్రి ఆకాంక్షించారు. నిబంధనల మేరకు వ్యాపారం చేసుకునే వారికి అండగా ఉంటూనే, తప్పు చేస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టబోమని మంత్రి హెచ్చరించారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే చట్టప్రకారం చర్యలు తప్పవన్నారు. హెూటల్స్, స్ట్రీట్ ఫుడ్ వెండర్స్ మాత్రమే కాదు అని, హాస్టళ్లు, హాస్పిటల్స్, వర్క్ ప్లేస్‌లో ఉండే క్యాంటీన్లు కూడా ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రభుత్వ, ప్రయివేటు హాస్టళ్లలోనూ పిల్లలకు మంచి భోజనం పెట్టనివారిని కూడా తప్పకుండా శిక్షిస్తాం అని మంత్రి తెలిపారు. ప్రతి హెూటల్, రెస్టారెంట్, స్ట్రీట్ సైడ్ ఫుడ్ స్టాల్స్, హాస్టల్స్, హాస్పిటల్స్, ఆఫీసులలో ఉండే క్యాంటీన్లను ఫుడ్ అధికారులు తనిఖీలు చేస్తున్నారనీ, నిబంధనలు ఉల్లంఘించినట్టు తేలితే చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

ఉచితంగా ట్రైనింగ్, హైజీన్ కిట్లు

రాష్ట్రంలో ఫుడ్ సేఫ్టీ విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నామని ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ అన్నారు. స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నెల రోజుల్లో 3,774 హెూటళ్లు, స్ట్రీట్ ఫుడ్ వెండర్స్‌కు ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్‌లు, రిజిస్ట్రేషన్లు నమోదు చేసినట్టు తెలిపారు. జీహెచ్ఎంసీ, జిల్లాల్లో సదస్సులు నిర్వహించి, ఫుడ్ సేఫ్టీపై అవగాహన కల్పిస్తున్నామనీ, ట్రైనింగ్ ఇస్తున్నామని ఆయన చెప్పారు. మహబూబ్‌నగర్, సంగారెడ్డి, కరీంనగర్, నల్లగొండ జిల్లాల్లో సదస్సులు నిర్వహించి 1,500 మంది స్ట్రీట్ ఫుడ్ వెండర్స్, హెూటల్ వర్కర్స్, ఓనర్స్‌కు అవగాహన కల్పించినట్టు తెలిపారు. మిగిలిన జిల్లాల్లోనూ సెషన్స్ నిర్వహిస్తున్నామన్నారు. రాబోయే ఒకట్రెండు నెలల్లో 3000 మందికి అవేర్‌నెస్ కల్పించేందుకు 60 సెషన్స్ ప్లాన్ చేశామని తెలిపారు. ట్రైనింగ్, అవేర్‌నెస్ కార్యక్రమాల్లో పాల్గొంటున్న స్ట్రీట్ ఫుడ్ వెండర్స్‌కు హైజీన్ కిట్స్, ఆప్రాన్స్, హెడ్ క్యాప్స్, గ్లౌజ్‌లు ఉచితంగా అందజేస్తున్నామని కర్ణన్ వెల్లడించారు.

భద్రకాళి టెంపుల్‌కు భోగ్ సర్టిఫికేషన్

వరంగల్‌లోని భద్రకాళి దేవస్థానానికి, హైదరాబాద్‌లోని శ్రీజయలక్ష్మి మాతా యోగా సెంటర్ ట్రస్ట్‌కు భోగ్ సర్టిఫికెట్లను మంత్రి దామోదర రాజ నర్సింహ అందజేశారు. హైజీనిక్ కండీషన్‌లో ఫుడ్ తయారు చేస్తూ, ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించే దేవస్థానాలు, మందిరాలకు ఫుడ్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ అథారిటీ ఆఫ్ ఇండియా నుంచి భోగ్(బ్లిస్ ఫుల్ అండ్ హైజీన్ ఆఫరింగ్ టు గాడ్) సర్టిఫికెట్ ఇస్తారు. భోగ్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న ఆలయాల ప్రసాద తయారీ కేంద్రాలను పలుమార్లు పరిశీలించిన అనంతరం, అన్ని రకాల నిబంధనలు పాటిస్తున్నట్టు నిర్ధారించుకుని ఈ సర్టిఫికెట్లను ఇస్తారు. మన రాష్ట్రంలో యాదగిరి గుట్ట లక్ష్మీనర్సింహ స్వామి టెంపుల్, సికింద్రాబాద్ మహంకాళి టెంపుల్, బల్కంపేట్ ఎల్లమ్మ టెంపుల్ సహా సుమారు పది ఆలయాలు, ధ్యాన మందిరాలకు భోగ్ సర్టిఫికేషన్ ఉంది.

కలెక్టరేట్లలో ఫిర్యాదు కేంద్రాలు

గత పదేండ్లలో పెరిగిన హెూటళ్ల సంఖ్య, జనాభా సంఖ్యకు అనుగుణంగా ఫుడ్ సేఫ్టీ విభాగం బలోపేతం కాలేదని మంత్రి తెలిపారు. ప్రస్తుతం ఆ డిపార్ట్‌మెంట్ బలోపేతానికి కృషి చేస్తున్నామన్నారు. హెూటళ్లు, జనాభా సంఖ్యకు అనుగుణంగా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ల సంఖ్యను పెంచబోతున్నట్టు వెల్లడించారు. నాచారం ఫుడ్ సేఫ్టీ ల్యాబ్‌ను ఆధునీకరిస్తున్నామనీ, వరంగల్, నిజామాబాద్, మహబూబ్‌నగర్‌లో కొత్తగా మరో మూడు ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఇవేకాకుండా కొత్తగా ఐదు మొబైల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్స్ తీసుకొస్తున్నామన్నారు. ఇప్పటికే వాహనాల కొనుగోలు ప్రక్రియ ప్రారంభించామని ఆయన వెల్లడించారు. సంవత్సరానికి కనీసం 24 వేల ఫుడ్ శాంపిల్స్ టెస్ట్ చేసేలా ల్యాబ్‌లను అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ఫుడ్ సేఫ్టీకి సంబంధించిన ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారం కోసం కలెక్టరేట్లలోనే స్పెషల్ సెల్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

ఇదేం చోద్యం..!

- గోదాముల్లో ముక్కిపోయిన బియ్యం, పంచదార
- పౌర సరఫరాల శాఖ అధికారుల నిర్లక్ష్యం



నవతెలంగాణ-వైరా

రేషన్‌కార్డుదారులకు పంపిణీ కావాల్సిన 125.23 క్వింటాళ్ల పంచదార మూడేండ్లుగా వైరా మార్కెట్ యార్డులోని సివిల్ సప్లయ్ అద్దె గోదాముల్లో ముక్కిపోయింది. రంగుమారి చెడిపోయినా అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన రేషన్ బియ్యం కూడా ముక్కిపోయాయి. వీటిని లెక్కల్లో చూపించడమే కాని.. సమయానుకూలంగా అధికారులు వీటిపై నిర్ణయం తీసుకోకపోవడంతో లక్షల విలువ చేసే బియ్యం, పంచదార పనికి రాకుండా పోయాయి. అసలు విషయం బయటపడటంతో వైరాకు వచ్చినప్పటికే పాడైపోయి ఉన్నాయని అధికారులు చెబుతున్నారు.

మూడేండ్లుగా గోదాములోనే పంచదార..

పంపిణీ కోసం వచ్చిన పంచదారను సమయానుకూలంగా చౌక ధరల దుకాణాలకు తరలించకపోవటమో, తరలించే సమయానికి చెడిపోయి ఉండటమో, మొత్తానికి 125 క్వింటాళ్లకు పైగా పంచదార ఏండ్ల తరబడి గోదాములో ఉండిపోయింది. సివిల్ సప్లయ్ ఆర్ఐలు, అధికారులు బదిలీ అయినప్పుడల్లా దాన్ని రికార్డుల పరంగా స్వాధీనం చేసుకోవటం, జిల్లా అధికారులకు నివేదికలు ఇవ్వటం తప్ప, వాటిని కదిలించిన పాపానపోలేదు. నిల్వ ఉంచిన పంచదార బస్తాలు రంగుమారాయి. అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలించే సమయంలో స్క్వాడ్, విజిలెన్స్ దాడుల్లో 2,830 క్వింటాళ్ల బియ్యం పట్టుబడింది. అవి కూడా ఏండ్ల తరబడి గోదాములో ముక్కిపోతున్నాయి. ఇలాంటి వాటిపై అధికారులు సమయానుకూలంగా నిర్ణయాలు తీసుకోవడం లేదు. ఇటీవలే గోదాముకు వచ్చిన మరో 10 క్వింటాళ్ల పంచదార కూడా రంగు మారింది. దీనికి కారణం ఏమిటని వైరా సివిల్ సప్లయ్ ఆర్ఐను వివరణ కోరగా ఫ్యాక్టరీ నుండే నాసిరకం పంచదార వచ్చి ఉంటుందని, దాన్ని తిరిగి షుగర్ ఫ్యాక్టరీకి తరలిస్తే కెమికలైజ్ చేయవచ్చునేమో తెలియదని సమాధానం ఇచ్చారు. ముక్కిపోయిన బియ్యం, చెడిపోయిన పంచదార నిల్వల వల్ల కొత్త స్టాక్ వేయటానికి స్థలం లేక ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఏర్పడింది. అధికారులు ఇప్పటికైనా ఈ నిల్వలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఫుడ్ పాయిజన్‌తో యువతి మృతి

- నలుగురు ఉపాధ్యాయులకు అస్వస్థత

నవతెలంగాణ-బోథ్

రెస్టారెంట్‌లో భోజనం చేశాక.. ఫుడ్ పాయిజన్ అయ్యి ఓ యువతి మృతిచెందింది. మరో నలుగురు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటన ఆదిలాబాద్ జిల్లాలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బోథ్ మండలం పొచ్చెర గ్రామ సెయింట్ థామస్ పాఠశాలకు చెందిన ప్రిన్సిపాల్ స్మితా, వైస్ ప్రిన్సిపాల్ దీపక్, ఉపాధ్యాయులు సీజీ, సోఫీ, వంట మనిషి ఫుల్‌కలిబాయ్ ఈ నెల 2న నిర్మల్ జిల్లా కేంద్రానికి వెళ్లారు. డీమార్ట్‌లో షాపింగ్ ముగించుకొని సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఏఎన్‌రెడ్డి కాలనీలోని గ్రిల్ నైన్ రెస్టారెంట్‌కు వెళ్లారు. చికెన్-65, తందూరి చికెన్, ఫ్రైడ్ రైస్ చికెన్ భోజనం చేశారు. తిరిగి పాఠశాలకు చేరుకున్నారు. అదేరోజు రాత్రి ఒంటి గంట సమయంలో ప్రిన్సిపాల్ స్మితాకు వాంతులు, విరోచనాలు ప్రారంభమయ్యాయి. అనంతరం మిగతా వారికి కూడా వాంతులు, విరోచనాలు అయ్యాయి. ఈనెల 3న ఉదయం బోథ్ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందారు. ఫుడ్ పాయిజన్ అయిందని డాక్టర్ తెలిపారు. చికిత్స పొందుతూ వంట మనిషి ఫుల్‌కలిబయ్(19) మంగళవారం మృతిచెందింది. మిగతా నలుగురి ఆరోగ్య పరిస్థితి మెరుగైంది. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎఎస్ఐ ప్రవీణ్ తెలిపారు.

బైక్‌ను ఢీకొట్టి.. రైతులపైకి దూసుకెళ్లిన కారు

- మహిళ మృతి, నలుగురికి గాయాలు

నవతెలంగాణ-మునగాల

వేగంగా వచ్చిన ఓ కారు బైకును ఢీకొట్టి.. అనంతరం రైతులపైకి దూసుకెళ్లడంతో ఓ మహిళ మృతిచెందింది. నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన సూర్యాపేట జిల్లా, మునగాల మండల పరిధిలో మంగళవారం జరిగింది. ఎస్ఐ బి.ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మాధవరం గ్రామానికి చెందిన నల్లగొండ పిచ్చమ్మ(48), ఆమె కుమారుడు నవీన్ టీవీఎస్ బైక్‌పై పొలం వద్దకు పోతుండగా.. హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్తున్న కారు అతివేగం బైకును వెనుక నుంచి ఢీకొట్టింది. అనంతరం రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న రైతులు ఎల్లావుల వెంకన్న, ఎల్లావుల మధు, మన్యం లింగయ్యను కూడా ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన వారిని సూర్యాపేట ఏరియాస్పత్రికి తరలిస్తుండగా నల్లగొండ పిచ్చమ్మ మార్గమధ్యలోనే మృతిచెందింది. మరో నలుగురు చిక్సిత పొందుతున్నారు. మృతురాలి భర్త నల్లగొండ వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు కేసును దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

36 మంది గురుకుల విద్యార్థుల మరణాలు

- ఆహార కల్తీ బారినపడ్డ 600 మంది
- అయినా మొద్దనిద్ర వీడని రేవంత్ సర్కార్ : మాజీ మంత్రి హరీశ్‌రావు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వివిధ కారణాలతో 36 మంది గురుకుల విద్యార్థులు మరణించారనీ, మరో 600 మంది వరకు ఫుడ్ పాయిజనింగ్ బారిన పడ్డారని వైద్యారోగ్యశాఖ మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. వాంకిడి గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ బారినపడి హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను ఆయన మంగళవారం పరామర్శించారు. వరుస ఘటనలు జరుగుతున్నా రేవంత్ రెడ్డి సర్కారు మొద్దునిద్ర వీడడం లేదని విమర్శించారు. పిల్లలకు కరెంట్ షాక్‌లు కూడా కామన్ అయిపోయాయని తెలిపారు. ఇంత జరుగుతున్నా.. ముఖ్యమంత్రి, మంత్రులు మహారాష్ట్ర ,ఝార్కండ్ ఎన్నికల బిజీలో ఉన్నారే తప్ప రెసిడెన్షియల్ ప్రభుత్వ పాఠశాలల దుస్థితిపై పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరణాలపై ప్రభుత్వంలో ఏ స్థాయిలోనూ సమీక్షలు నిర్వహించడం లేదని తప్పుపట్టారు. శాశ్వత నివారణ చర్యలేవని ప్రశ్నించారు. చలికాలం వచ్చిన రెసిడెన్షియల్ స్కూళ్లలో విద్యార్థులకు రగ్గులు కూడా ఇవ్వలేదని తెలిపారు. గురుకులాలను సమీక్షించేందుకు గతంలో సెంట్రల్ కమాండ్ సిస్టం ఉండేదనీ, ఇపుడు అలాంటి కమాండ్ సిస్టం లేదని చెప్పారు.మౌలిక సదుపాయాల కల్పనలో కాంగ్రెస్ సర్కారు వైఫల్యంతో పిల్లల తల్లిదండ్రులు వాటిపై నమ్మకాన్ని కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి రెసిడెన్షియల్ స్కూల్‌కు ఓ హెల్త్ సూపర్‌వైజర్‌ను అందుబాటులో ఉంచాలని కోరారు. విద్యార్థులు జబ్బు పడితే కనీస మందులు అందుబాటులో లేవనీ,విద్యార్థులు పాములు ,ఎలుకల బారిన పడుతున్నారు ..వాటిని నియంత్రించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

విద్యార్థులు పడుకునేందుకు కనీసం మంచాలు లేక కింద పడుకోవడం వల్ల పాము కాట్ల బారిన పడుతున్నారని తెలిపారు .ప్రస్తుతం చికిత్స పొందుతున్న ఎనిమిదో తరగతి బాలిక మహాలక్ష్మి కోలుకుందనీ, జ్యోతి ఆరోగ్య పరిస్థితి మెరుగుపరిచేందుకు వైద్యులు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. తొమ్మిదో దరగతి విద్యార్థినీ శైలజ వెంటిలేటర్‌పై చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె తల్లిదండ్రులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని చెప్పారు.

మూసీ బాధితులకు అండగా సంతకాల సేకరణ

- ఆప్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మూసీ బాధితులకు అండగా ఈ నెల 6న హైదరాబాద్ లోని లిబర్టీ వద్ద సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ తెలిపారు. మంగళవారం హైదరాబాద్ లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రొఫెసర్ కె.నాగేశ్వర్, ప్రముఖ పాత్రికేయులు పాశం యాదగిరిలు ప్రారంభిస్తారని తెలిపారు. ప్రక్షాళన, సుందరీకరణ పేరుతో మూసి పరీవాహక ప్రాంతంలో దశాబ్దాలుగా నివసిస్తున్న పేదలను బలవంతంగా ఖాళీ చేయించడాన్ని ఆప్ అడ్డు కుంటుందని తెలిపారు. శాశ్వత పునరావాసం కల్పించాకే మూసి బాధితులను ఖాళీ చేయించాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగేవరకు దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తుందని అందులో భాగంగానే బుధవారం సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టినట్టు వెల్లడించారు. ఈ సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాముగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

50వేలకు పైగా సెల్‌ఫోన్ల రికవరీ

- సీఐడీ, ఇతర విభాగాల పోలీసులను ప్రశంసించిన డీజీపీ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్రంలో రికార్డు స్థాయిలో చోరీలపాలైన 50 వేలకుపైగా సెల్‌ఫోన్లను రికవరీ చేసిన సీఐడీతో పాటు ఇతర పోలీసు విభాగాలను డీజీపీ జితేందర్ అభినందించారు. ఈ సందర్భంగా సీఐడీ డీజీపీ శిఖాగోయెల్‌తో పాటు సంబంధిత అధికారులకు డీజీపీ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ..సెల్‌ఫోన్ల చోరీలు విపరీతంగా పెరిగిపోయాయనీ, దీనివల్ల విలువైన ఫోన్లను పోగొట్టుకుని అనేక మంది బాధితులు ఇబ్బందుల పాలవుతున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర టెలికాంశాఖతో కలిసి సీఐడీ విభాగం అభివృద్ధి చేసిన సీఈఐఎఫ్ పోర్టల్ సెల్‌ఫోన్లను గుర్తించడంలో ఎంతో దోహదపడుతున్నదని చెప్పారు.

ఐరోపాపై ముగిసిన అమెరికా భౌగోళిక రాజకీయ నియంత్రణ

పోలిష్ ప్రధాని



అమెరికాకు తమ భద్రతను 'ఔట్‌సోర్సింగ్' చేసే యూరోపియన్ దేశాల యుగం ముగిసిందని పోలిష్ ప్రధాన మంత్రి డొనాల్డ్ టస్క్ హెచ్చరించాడు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమొక్రాట్ కమలా హారిస్ లేదా ఆమె రిపబ్లికన్ ప్రత్యర్థి డొనాల్డ్ ట్రంప్‌లలో ఎవరు గెలుస్తారన్నది ముఖ్యం కాదని ఆయన అన్నాడు. 2014 నుంచి 2019 వరకు యూరోపియన్ కౌన్సిల్ ప్రెసిడెంట్‌గా పనిచేసిన టస్క్ అమెరికాలో నవంబర్ 5న ఓటింగ్ జరగడానికి కొద్ది రోజుల ముందు శనివారం ఎక్స్‌లో చేసిన పోస్ట్‌లో ఈ వ్యాఖ్యలు చేశాడు.

"హారిస్ లేదా ట్రంప్? యూరప్ భవిష్యత్తు అమెరికా ఎన్నికలపై ఆధారపడి ఉంటుందని కొందరు పేర్కొంటారు. అయితే అది మొదటగా మనపై ఆధారపడి ఉంటుంది" అని ఆయన రాశాడు. కానీ యూరోపియన్ యూనియన్ "తనకు తానుగా ఎదిగి, తన స్వంత బలాన్ని విశ్వసించినప్పుడు మాత్రమే విషయాలను తన చేతుల్లోకి తీసుకోగలుగుతుంది" అని ప్రధాన మంత్రి నొక్కిచెప్పాడు. "అమెరికాలో ఎన్నికల ఫలితం ఏమైనప్పటికీ, ఐరోపాలో భౌగోళిక రాజకీయ అవుట్‌సోర్సింగ్ యుగం ముగిసింది" అని టస్క్ ప్రకటించాడు.

ఫైనాన్షియల్ టైమ్స్ శనివారం ఒక కథనంలో డొనాల్డ్ ట్రంప్ ఎన్నికల్లో గెలుపొందడం, అణు గొడుగు రూపంలో వ్యక్తీకరించబడిన రక్షణను నాటోకు, దాని మిత్రదేశాలకు అమెరికా ఇస్తున్న భద్రతా హామీలను విస్మరించడంపై చాలా మంది యూరోపియన్లు రాత్రి నిద్రను కోల్పోతారు అని రాసింది. "ఉక్రెయిన్ యూరోపియన్ మద్దతుదారులు కూడా ట్రంప్ ఉక్రెయిన్ యుద్ధాన్ని పరిష్కరించడానికి ప్రయత్నించవచ్చని ఆందోళన చెందుతున్నారు. అది వ్లాదిమిర్ పుతిన్ రష్యాకు విజయాన్ని చేకూరుస్తుంది" అని ఆ వ్యాసం పేర్కొంది.

ఫైనాన్షియల్ టైమ్స్ ప్రకారం, చాలా మంది యూరోపియన్లు హారిస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైతే "మరింత సుఖంగా ఉంటారు". ప్రచారం సమయంలో, డెమోక్రాటిక్ అభ్యర్థి నాటోకు బలమైన మద్దతును వ్యక్తం చేసింది. ఉక్రెయిన్‌కు మద్దతు ఇస్తానని హామీ ఇచ్చింది. అమెరికా పొత్తుల ప్రాముఖ్యతను నొక్కిచెప్పింది. గత నెలలో స్పెయిన్, ఇటలీ, ఫ్రాన్స్, జర్మనీ, నెదర్లాండ్స్, పోలాండ్‌లలో సావంత పరిశోధనా సంస్థ నిర్వహించిన పోల్‌లో హారిస్ ప్రెసిడెన్సీ 'యూరోపియన్ భద్రతకు ఉత్తమమైనది' అని ఆ దేశాల్లోని చాలా మంది ప్రజలు విశ్వసించారు. సర్వే చేసిన ఆరు దేశాల్లో డెమోక్రాటిక్ అభ్యర్థిపై నమ్మకం స్థాయి స్పెయిన్‌లో అత్యధికంగా70 శాతంగాను, పోలాండ్‌లో అత్యల్పంగా 58 శాతం గాను ఉంది.

ఈ వారం ప్రారంభంలో యురోపియన్ పార్లమెంట్ ఫారిన్ అఫైర్స్ కమిటీ అధిపతి డేవిడ్ మెక్‌అలిస్టర్ డ్యుయిష్ వెల్లేతో మాట్లాడుతూ, అమెరికాలో ఓటుకు సంబంధించిన రెండు ఫలితాలకు కూటమి సిద్ధంగా ఉండాలని చెప్పాడు. "స్వరం భిన్నంగా ఉంటుంది కానీ మా స్వంత భద్రత, రక్షణ కోసం యూరోపియన్లు మరింత చేయమని హారిస్ పరిపాలన కూడా పిలుపునిస్తుందని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను" అని మెక్‌అలిస్టర్ చెప్పాడు.

అమెరికన్ డాలర్‌పై ఆంక్షల ప్రభావం

లావ్రోవ్



అమెరికా, దాని మిత్రదేశాలు రష్యాపై హైబ్రిడ్ యుద్ధం చేస్తున్నాయి. అయితే వారి తీవ్ర ఆంక్షలు ప్రపంచంలోని పేద దేశాలను ఎక్కువగా దెబ్బ తీస్తున్నాయని, పర్యవసానంగా వాషింగ్టన్‌కు ఎదురుదెబ్బ తగిలిందని రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్ వాదించాడు. సోమవారం మాస్కోలో జరిగిన "ఇన్వెంటింగ్ ది ఫ్యూచర్" సింపోజియంలో లావ్‌రోవ్ ఈ వ్యాఖ్యలు చేశాడు. అమెరికా, దాని మిత్రదేశాలు స్వతంత్ర జాతీయ విధానాలను అనుసరిస్తున్న రష్యా, చైనా, ఇతర దేశాల నుంచి తమ ఆధిపత్యానికి ఏర్పడిన ప్రమాదాన్ని నివారించడానికి ప్రచ్ఛన్న యుద్ధ స్ఫూర్తిని పునరుజ్జీవింపజేస్తున్నాయని ఆయన అన్నాడు.

లావ్రోవ్ ప్రకారం, వాషింగ్టన్ తన 'విశిష్ట స్థానాన్ని' కాపాడుకునే ప్రయత్నంలో 'తాను కూర్చున్న కొమ్మను తానే నరికివేస్తోంది', 'ప్రపంచంలో తాను పెంచి, పోషించిన ప్రపంచీకరణ వ్యవస్థను తానే నాశనం చేస్తోంది'. 'దశాబ్దాలుగా మనకు మొత్తం మానవాళి ఉమ్మడి ఆస్తిగా ప్రచారం చేయబడిన డాలర్, భౌగోళిక రాజకీయ పోటీదారులు, అసమ్మతివాదులపై అణచివేతకు ఆయుధంగా మార్చబడింది. అలా చేయడం ద్వారా, ప్రపంచ రిజర్వ్ కరెన్సీగా, అంతర్జాతీయ ఆర్థిక లావాదేవీల సాధనంగా వున్న డాలర్‌కు ఉరిశిక్ష విధించారు' అని లావ్‌రోవ్ చెప్పాడు.

డాలర్‌ను ఆయుధీకరించడం ద్వారా వాషింగ్టన్ 'పెద్ద తప్పు' చేసిందని, మాస్కో అమెరికా కరెన్సీని అణగ దొక్కడానికి ప్రయత్నించడం లేదని అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ గత నెలలో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో నొక్కిచెప్పాడు. కానీ దాని భాగస్వాములతో వాణిజ్యంలో 'ప్రత్యామ్నాయాల కోసం వెతకవలసి వస్తుంది' అని ఉద్ఘాటించాడు. 'అమెరికా డాలర్‌ను సర్క్యులేషన్ నుంచి తానే ఉపసంహరించుకుంటుంది. ఎందుకంటే మరిన్ని దేశాలు తమ తర్వాతి స్థానాల్లో ఉంటాయని భయపడటం ప్రారంభించింది. అమెరికా ఎవరిని ఎందుకు శిక్షిస్తుందో ఎవరికీ తెలియదు' అని లావ్రోవ్ సోమవారం పుతిన్ మాటలను గుర్తుచేశాడు. 'ఏకపక్ష ఆంక్షల గ్రహాంతర అనువర్తనం పేద రాష్ట్రాలకు హాని కలిగిస్తుంది. వారికి సరసమైన ధరకు ఇంధన వనరులు, ఆహారం, ఎరువులు మరియు ప్రాథమిక సాంకేతికతలు అందవు. అధునాతన శాస్త్రీయ విజయాలు, అభివృద్ధి గురించి చెప్పనవసరం లేదు' అని లావ్‌రోవ్ అన్నాడు.

ఆసియా, ఆఫ్రికా వంటి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో లాటిన్ అమెరికా ఎక్కువగా బాధపడుతోంది. 'పాశ్చాత్య దేశాలు అకస్మాత్తుగా న్యాయమైన పోటీ, ఆస్తి అనుల్లంఘన, అమాయకత్వం ఊహ, అనేక ఇతర సూత్రాలను మరచిపోయాయి' అని లవ్రోవ్ పేర్కొన్నాడు. లావ్రోవ్ ప్రకారం, గత పదేండ్లలో, రష్యా ఆర్థిక వ్యవస్థ, వాణిజ్యం, సంస్కృతి, క్రీడల వరకు వివిధ రంగాల్లో 21,000 కంటే ఎక్కువ ఆంక్షలను ఎదుర్కొంది. ఉక్రెయిన్‌లో రష్యా సైనిక చర్యకు ప్రతిస్పందనగా 2022లో రష్యా ఆర్థిక సంస్థలు పాశ్చాత్య వ్యవస్థ నుంచి చాలా వరకు వేరు పడ్డాయి. ఫలితంగా, మాస్కో వారి జాతీయ కరెన్సీలను ఉపయోగించి అంతర్జాతీయ భాగస్వాములతో వాణిజ్యాన్ని వేగవంతం చేసింది. ఈ ధోరణికి బ్రిక్స్ సభ్యులు మద్దతు ఇస్తున్నారు. వారు వాణిజ్య అవసరాల కోసం డాలర్, యూరోలను ఉపయోగించటం మానేశారు.

బాల కార్మికుల హక్కుల పరిరక్షణపై సమన్వయ కమిటీ సమావేశం

- నేతృత్వం వహించిన సీఐడీ డీజీపీ శిఖాగోయెల్



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్రంలో విధివంచితులై బాలకార్మికులుగా మారిన వారి హక్కుల పరిరక్షణ కోసం చేపట్టవలసిన చర్యలపై రాష్ట్ర మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం జరిగింది. డీజీపీ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర సీఐడీ విభాగంతో పాటు రాష్ట్ర కార్మిక విభాగం ఉన్నతాధికారులు, లేబర్ కమిషనర్, వివిధ జిల్లాల స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులు, వివిధ జిల్లాల్లోని బాలకార్మికుల హక్కుల పరిరక్షణ కమిటీల అధికారులు పాల్గొన్నారు. ముఖ్యంగా బాలకార్మికులను పసిగట్టి వారికి రక్షణ కల్పించడమే కాకుండా వారి భవిష్యత్ పునరావాసం కోసం తీసుకోవాల్సిన సురక్షితమైన చర్యలపై ఈ సమావేశంలో చర్చించారు. అక్టోబర్ 21 నుంచి 28వ తేదీ వరకు బాల కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం సమన్వయ కమిటీలో విభాగాలన్ని కూడా ఒక ప్రణాళిక ప్రకారం పనిచేస్తున్నాయని శిఖాగోయెల్ తెలిపారు. ఇందుకోసం తగిన వ్యూహరచన చేసుకోవడమే కాకుండా రక్షించబడ్డ బాలకార్మికులు తిరిగి ఆ పనుల్లోకి వెళ్లకుండా తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సారించాలని కోరారు.

న్యాయవాది సమక్షంలో విచారణ చేయండి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జన్వాడ ఫాం హౌస్ కేసు నిందితుడు మద్దూరి విజయ్‌ను పోలీసులు విచారణ చేసేప్పుడు ఆయన న్యాయవాది హాజరయ్యేందుకు అనుమతించాలని పోలీసులకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. మోకిల పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ విజయ్ దాఖలు చేసిన పిటిషన్‌ను మంగళవారం జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి విచారించారు. న్యాయవాది సమక్షంలోనే పిటిషనర్‌ను విచారించాలని ఆదేశించారు. పిటిషనర్‌కు మూత్ర పరీక్ష చేస్తే కొకైన్ వినియోగించి నట్లు తేలిందని పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు కొట్టివేతకు నిరాకరించిన న్యాయమూర్తి, విచారణ చేసేటప్పుడు పిటిషనర్‌తోపాటు ఆయన న్యాయవాదిని కూడా అనుమతించాలంటూ. విచారణను వాయిదా వేశారు.

పత్తి కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రైతులపై భారం పడకుండా పత్తి కొనుగోళ్లను మరింత వేగవంతం చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు. ఇప్పటి వరకు రూ. 82.44 కోట్ల విలువైన 11,255 టన్నుల పత్తిని 5,251 మంది రైతుల నుంచి కొనుగోలు చేసినట్టు మంత్రి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతేడాది ఇదే సమయానికి 560.37 టన్నుల పత్తిని 233 మంది రైతుల నుంచి రూ.3.91కోట్లతో కొనుగోలు చేసిందని తెలిపారు. ఇంతకుముందెన్నడు లేనంతగా ఈసమయానికి సీసీఐ ఎక్కువ పత్తిని కొనుగోలు చేసిందని పేర్కొన్నారు. సీసీఐ నిబంధనలను అనుసరించి తేమ శాతం 8 నుంచి 12 శాతం ఉండే విధంగా చూసుకుని అధిక మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. మార్కెట్ యార్డుకు లూస్ కాటన్ తెచ్చినా అక్కడి నుంచి జిన్నింగ్ మిల్లులకు వెళ్లే రవాణా ఖర్చుతోపాటు లోడింగ్, అన్‌లోడింగ్ ఖర్చులు కూడా రైతుల మీదే పడుతుందని తెలిపారు. ఈ భారం రైతులపై పడకుండా సీసీఐ నోటిఫై చేసిన ప్రతి ఒక్క జిన్నింగ్ మిల్లు పని చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు, మార్కెటింగ్ అధికారులు విధిగా పర్యవేక్షించాలని కోరారు. వాట్సాప్ యాప్ (8897281111) ద్వారా వచ్చే ప్రతి ఒక్క ఫిర్యాదును మార్కెటింగ్ శాఖ సంచాలకులు పరిశీలించి, తిరిగి ఫోన్ ద్వారా రైతుల ఫిర్యాదులు పరిష్కరించాలని ఆదేశించారు. ఇప్పటికే 188 ఫిర్యాదుల్లో 157 ఫిర్యాదులను పరిష్కరించినట్టు తెలిపారు.

'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'కు కేంద్రం సుముఖం :మంత్రి తుమ్మల

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో సహజ, సేంద్రియ వ్యవసాయ సాగు కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ప్రయివేటు భాగస్వామ్యంతో వాటిని ఏర్పాటు చేస్తామని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర పామాయిల్ రైతుల సంక్షేమంపై మంత్రి తుమ్మల రాసిన లేఖకు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు స్పందించారు. ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ ప్రభుత్వ కృషిని ఆయన అభినందించారని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడం జిల్లాలో సహజ, సేంద్రీయ వ్యవసాయం కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కోసం రూ.10 కోట్లు సాయం చేయాల్సిందిగా మంత్రి కోరారు.

విద్యాసాగర్ బెయిల్ పిటిషన్‌పై మూడువారాల్లో నిర్ణయం తీసుకోవాలి

- లోయర్ కోర్టుకు సుప్రీం ఆదేశం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

సినీనటి కాదంబరి జత్వాని వ్యవహారంలో కుక్కల విద్యా సాగర్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై మూడు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని లోయర్ కోర్టుకు సుప్రీంకోర్టు ఆదేశించింది. సినీనటి కాదంబరి జత్వాని కేసులో ప్రధాన నిందితుడు కుక్కల విద్యా సాగర్ సుప్రీంను ఆశ్రయించారు. తన అరెస్టును సమర్థిస్తూ అంధ్రప్రదేశ్ హైకోర్టు అక్టోబర్ 10న ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టులో సవాలు చేశారు. ఈ పిటిషన్ మంగళవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఎం.ఎం. సుందరేష్, జస్టిస్ అరవింద్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది. ట్రయల్ కోర్టులో ఇప్పటికే బెయిల్ అప్లికేషన్ దాఖలు చేసినట్టు విద్యాసాగర్ తరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. బెయిల్ అప్లికేషన్‌పై త్వరగా నిర్ణయం తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. మూడు వారాల్లో బెయిల్ అప్లికేషన్‌పై నిర్ణయం తీసుకోవాలని లోయర్ కోర్టుకు సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశించింది. అలాగే ప్రతివాదులకు సుప్రీం ధర్మాసనం నోటీసులు జారీ చేసింది.

సీఎం సోరెన్ హెలికాప్టర్ టేకాఫ్‌కు అనుమతిలో జాప్యం

- రాష్ట్రపతి జోక్యం కోరిన జేఎంఎం

రాంచీ : జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ టేకాఫ్‌కు అనుమతి ఇవ్వడంలో దాదాపు గంటన్నపాటు జాప్యం చేయడంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జోక్యం చేసుకోవాలని జేఎంఎం విజ్ఞప్తి చేసింది. ప్రధాని మోడీ పర్యటన కారణంగానే ఈ జాప్యం జరిగిందని, అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో స్టార్ క్యాంపెనర్ల భద్రతకు, గౌరవానికి హామీ ఇవ్వాలని కోరింది. ఈ మేరకు రాష్ట్రపతికి లేఖ రాసింది. సోమవారం రాష్ట్రంలోని గర్వా చైబసల్లో మోడీ పర్యటన సందర్భంగా నో-ఫ్లై జోన్ అమలు చేశారని తెలిపింది. సిమ్‌డేగలోని బజార్ టండ్‌లో సోమవారం మధ్యాహ్నం 2:25 గంటలకు బహిరంగ సభలో మా స్టార్ క్యాంపైనర్ హేమంత్ సోరెన్ హాజరుకావాల్సి ఉంది. ఈ సభకు ఇసి కూడా అనుమతించింది. అయితే ఇక్కడకు 90 కిలోమీటర్ల దూరంలోని చైబసలో మోడీ పర్యటన కారణంగా సోరెన్ హెలికాప్టర్ టేకాఫ్‌కు గంటన్నర పాటు అనుమతి ఇవ్వలేదు' అని లేఖలో జెఎంఎం పేర్కొంది. ఎన్నికల కమిషన్ నియమాల ప్రకారమే భద్రతా కారణాల దృష్ట్యా నో-ఫ్లై జోన్‌ను 50 కిలోమీటర్ల రేడియస్‌లో కేవలం 15 నిమిషాలపాటు మాత్రమే అమలు చేయాలని గుర్తు చేసింది. 'గిరిజన సంఘం నుంచి వచ్చిన మా సిఎం ఎంతో పోరాటం తరువాత ఈ స్థానానికి చేరుకున్నారు. మీరు కూడా గిరిజన సామాజిక వర్గానికి చెందిన వారే. సుదీర్ఘ పోరాటం తరువాత దేశంలో అత్యున్నత పదవికి చేరుకున్నారు' అని లేఖలో జెఎంఎం రాష్ట్రపతిని అభ్యర్థించింది.

జస్టిస్ కృష్ణయ్యర్‌పై విమర్శలు సరికావు

- అభ్యంతరం వ్యక్తం చేసిన జస్టిస్ నాగరత్న, జస్టిస్ ధూలియా

న్యూఢిల్లీ : ప్రైవేటు ఆస్తులన్నీ సమాజ వనరులు కాబోవంటూ సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం మంగళవారం మెజారిటీ తీర్పు ఇచ్చిన సందర్భంగా జస్టిస్ వి.ఆర్.కృష్ణయ్యర్ గురించి ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ చేసిన విమర్శల పట్ల ఆ బెంచ్‌కు చెందిన ఇద్దరు న్యాయమూర్తులు జస్టిస్ నాగరత్న, జస్టిస్ ధూలియాలు అభ్యంతరం వ్యక్తం చేశారు.

జస్టిస్ అయ్యర్ సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి. ఆయన మానవతావాదం, క్రిమినల్ జస్టిస్‌లో సంస్కరణలు గమనిస్తే ఆయనొక లెజెండ్ అని స్పష్టమవుతుంది. 'బెయిల్ అనేది ఒక రూల్, జైలు అనేది మినహాయింపు' అంటూ ఆయన చేసిన వ్యాఖ్య ఇప్పటికీ సుప్రీం కోర్టు తీర్పుల సందర్భంగా విరివిగా ఉపయోగిస్తూ వుంటారు.

"కృష్ణయ్యర్ సిద్ధాంతం రాజ్యాంగం యొక్క స్థూలమైన, వెసులుబాటుతో కూడిన స్ఫూర్తికి అపచారం చేస్తోంది." అని ప్రతిపాదిత తీర్పు సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ చేసిన వ్యాఖ్యల గురించి జస్టిస్ నాగరత్న, జస్టిస్ సుధాంశు ధూలియా విడివిడిగా తమ అభ్యంతరాలను వ్యక్తం చేశారు. అయితే తొమ్మిది మంది సభ్యులు గల రాజ్యాంగ ధర్మాసనం ప్రకటించిన తీర్పులో, సుప్రీం కోర్టు వెబ్‌సైట్‌లో ఈ 'డిస్ సర్వీస్(అపచారం)' వ్యాఖ్య లేదు. అయితే, చీఫ్ జస్టిస్ రూపొందించిన, ప్రచురితమైన తీర్పులో కృష్ణయ్యర్ సిద్ధాంతాన్ని ప్రస్తావించారు. ఆర్థిక, సామాజిక విధాన ప్రాధాన్యతను వివరించడానికి సంబంధించి ఈ ప్రస్తావన వచ్చింది. కోర్టులు ఆర్థిక విధాన డొమైన్‌లోకి ప్రవేశించరాదని చీఫ్ జస్టిస్ తన తుది అభిప్రాయంలో పేర్కొన్నారు. సాధారణంగా ముసాయిదా అభిప్రాయాలన్నీ బెంచ్ సభ్యుల్లోనే చెలామణి అవుతూ వుంటాయి. కానీ ప్రతిపాదిత తీర్పు నుండి న్యాయమూర్తులు ఉటంకించడమనేది చాలా అరుదుగా జరుగుతూ వుంటుంది.

భావితరాల న్యాయమూర్తులు తమ కాలానికి అనుగుణమైన దృష్టిని కోల్పోరాదని జస్టిస్ నాగరత్న అభిప్రాయపడ్డారు. జస్టిస్ కృష్ణయ్యర్ వంటి న్యాయమూర్తులు తమ కాలంలో అప్పటి ప్రభుత్వాలు అనుసరించిన సామాజిక, ఆర్థిక విధానాలను అనుసరించి తమ విధులను నిర్వర్తించారని పేర్కొన్నారు.

బెంచ్ ఇచ్చిన తీర్పుకు అసమ్మతి తెలిపిన న్యాయమూర్తి జస్టిస్ ధూలియా ప్రతిపాదిత తీర్పులో కృష్ణయ్యర్ గురించి చేసిన విమర్శను నివారించి వుంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు. బలమైన మానవతా విలువలు, సిద్ధాంతాలు, సమానత్వం, పారదర్శకత ప్రాతిపదికన కృష్ణయ్యర్ సిద్ధాంతం వుంది. క్లిష్టమైన సమయాల్లో మా బాటను ప్రకాశవంతం చేసే సిద్ధాంతం అది అని ఆయన పేర్కొన్నారు. కేవలం వారి మేధస్సుతోనే కృష్ణయ్యర్ వంటి మహానుభావులు ప్రముఖులు కాలేదని, ప్రజల పట్ల వారికి గల సహానుభూతే వారిని అంతటివారిని చేసిందని వ్యాఖ్యానించారు. వారి న్యాయ సిద్ధాంతాల్లో మానవుడే కీలకమని పేర్కొన్నారు.

గత 24గంటల్లో 33మంది మృతి

- గాజాలో కమల్ అద్వాన్ ఆస్పత్రిపై ఆగని దాడులు
- లెబనాన్‌లో 16మంది మృతి
- ముమ్మర దాడుల్లో తుడిచిపెట్టుకుపోయిన 37 లెబనాన్ పట్టణాలు



గాజా, బీరుట్ : గాజావ్యాప్తంగా ఇజ్రాయిల్ మిలటరీ సాగిస్తున వైమానిక దాడుల్లో గత 24 గంటల్లో 33మంది మరణించారు. 86మంది గాయపడ్డారు. ప్రధానంగా ఉత్తర గాజాలోని బెయిట్ లాహియా పట్టణంలో 20మంది మృతి చెందారు. ఆ ప్రాంతంలో పాక్షికంగా పనిచేస్తున్న కమల్ అద్వాన్ ఆస్పత్రిపై మళ్లీ దాడులు జరిగాయి. ఇప్పటికే నీరు, మందులు లేకుండా తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న ఆస్పత్రిలో పిల్లల వార్డుపై ఇజ్రాయిల్ జెట్‌లు, డ్రోన్‌లతో దాడి జరిపిందని, వైద్య సిబ్బంది, రోగులు కూడా తీవ్రంగా గాయపడ్డారని ఆస్పత్రి డైరెక్టర్ ఈద్ సాబా తెలిపారు. ఈ దాడిలో ఆస్పత్రి పై అంతస్తులు బాగా దెబ్బతిన్నాయని, నవజాత శిశువులు కూడా గాయపడిన వారిలో వున్నారని ఆయన తెలిపారు. ఆస్పత్రిపై వరుసగా రెండు రోజుల నుండి దాడులు కొనసాగుతున్నాయి. మరోవైపు ఆర్మీ కొనసాగించిన దాడుల్లో గాజా నగరంలో నలుగురు, సెంట్రల్ ఏరియాలో ఆరుగురు, ఖాన్ యూనిస్ నగరంలో ముగ్గురు చనిపోయారు. ఇప్పటివరకు గాజావ్యాప్తంగా 43,391మంది మరణించగా, 1,02,347మంది గాయపడ్డారు. బెయిట్ లాహియాలో జరిగిన దాడుల్లో 13మంది చిన్నారులు మరణించారు. ఆ ప్రాంతం నుండి ఖాళీ చేయాలని ఆదేశాలు జారీ అయిన నేపథ్యంలో దాడులు జరిగాయి. మరోవైపు లెబనాన్‌పై కొనసాగుతున్న దాడుల్లో సోమవారం 16మంది మరణించగా, 90మంది గాయపడ్డారు. టైర్, బింట్ జెబియల్ జిల్లాల్లోని గ్రామాలపై దాడులు కొనసాగుతున్నాయి. శిథిలాల్లో చిక్కుకున్నవారిని వెలికితీయడానికి ప్రయత్నాలు సాగుతున్నాయి. ఇప్పటివరకు లెబనాన్‌లో 3,002మంది మరణించారు. 13,492మంది గాయపడ్డారు. ఇప్పటివరకు ఇజ్రాయిల్ కొనసాగించిన ముమ్మర దాడుల్లో దక్షిణ లెబనాన్‌లో 37 పట్టణాలు పూర్తిగా తుడచిపెట్టుకుపోయాయని లెబనాన్ జాతీయ వార్తా సంస్థ తెలిపింది. 40వేలకు పైగా ఇళ్లు ధ్వంసమయ్యాయని పేర్కొంది.

గాజాకు యూఎన్‌ఆర్‌డబ్ల్యూఏ అందించే సాయం నిలిచిపోతే అక్కడ వున్న ప్రజలు కరువు కాటకాలతో అలమటించిపోతారని ఆ సంస్థ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ జూలియట్ టూమా హెచ్చరించారు. యుఎన్‌ఆర్‌డబ్ల్యుఎను మూసివేస్తే పాలస్తీనా శరణార్థుల సమస్యను నిర్మూలించగలమని భావించడం తెలివతక్కువ ఆలోచన అని వ్యాఖ్యానించారు. గాజా దాడుల్లో తీవ్రంగా గాయపడిన, తీవ్రమైన వ్యాధులతో ఇబ్బందులు పడుతున్న వంద మందికి పైగా రోగులను గాజా నుండి తరలించనున్నట్లు డబ్ల్యుహెచ్‌ఓ తెలిపింది. ఇటువంటి సాయం అవసరమైన వారు దాదాపు 12వేల మంది వున్నారని, ఇలాంటి తరలింపులు నిరంతరంగా కొనసాగుతూ వుండాల్సిన అవసరం వుందని కూడా తాము చెబుతునే వున్నామని డబ్ల్యుహెచ్‌ఓ ప్రతినిధి రిక్ పీపర్‌కార్న్ చెప్పారు.

ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో, లెబనాన్‌లో పాపులర్ ఫ్రంట్ ఫర్ ది లిబరేషన్ ఆఫ్ పాలస్తీన్ (పిఎఫ్‌ఎల్‌పి)కి చెందిన 60మందిని అరెస్టు చేసినట్లు ఇజ్రాయిల్ ఆర్మీ తెలిపింది.

కేంద్ర ప్రభుత్వ పథకాలను అడ్డుకోవడం తగదు

ఎస్సీ మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బోలాసింగ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలను సక్రమంగా అమలు చేయకుండా, ప్రజలకు లబ్ది చేకూరకుండా అడ్డుకోవడం తగదని ఎస్సీ మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బోలాసింగ్ అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. అందులో ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్రాంతి కిరణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.అంబేద్కర్, అధికార ప్రతినిధి తులసి, ఉపాధ్యక్షులు శివుడు, బండారి సుభాష్ మీడియాతో మాట్లాడారు. ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో తెలంగాణలో లక్షా 50 వేల సభ్యత్వాలు చేయించడాన్ని అభినందించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఓటు షేరింగ్ బాగా పెరిగిందనీ, 8 సీట్లు దక్కాయని చెప్పారు. మరింత కష్టపడితే తెలంగాణలో విజయం సాధ్యమన్నారు. జనవరిలో బీజేపీకి కొత్త అధ్యక్షులు నియమితులవుతారని తెలిపారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో తెలంగాణ అభివృద్ధి సాధ్యమన్నారు. రాహుల్‌గాంధీ ఎప్పుడేం మాట్లాడుతారో తెలియదని విమర్శిం చారు. రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేలా మాట్లాడారనీ, విదేశాలకు వెళ్లి భారత్‌లో రిజర్వేషన్లు రద్దు చేస్తామని చెప్పారని గుర్తు చేశారు. అంబేద్కర్ ఆశయాల కోసం బీజేపీ పని చేస్తోందన్నారు.

గిరిజన విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి



నవతెలంగాణ-ఉట్నూర్

- ఎంపీ గొడెం నగేష్
- ఉట్నూర్‌లో రాష్ట్ర స్థాయి గిరిజన క్రీడోత్సవాలు ప్రారంభం
- 33జిల్లాల నుంచి పాల్గొన్న గిరిజన ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు

గిరిజన విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ఎంపీ గొడెం నగేష్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్‌లోని కేబీ కాంప్లెక్స్‌లో మంగళవారం రాష్ట్ర స్థాయి 5వ గిరిజన క్రీడోత్సవాలు-2024 ప్రారంభవయ్యాయి. నవంబర్ 5 నుంచి 7 వరకు జరిగే క్రీడా పోటీలను ఎంపీ గొడెం నగేష్ ఎమ్మెల్యేలు వెడ్మ బొజ్జు పటేల్, అనిల్ జాదవ్, ఐటీడీఏ పీఓ ఖుష్బూగుప్తాతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. గిరిజన విద్యార్థులు క్రీడల్లోనూ రాణించి జాతీయ స్థాయిలో విజయాలు సొంతం చేసుకోవాలని సూచించారు.

విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి పట్టుదలతో ఏదైనా సాధించొచ్చన్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించామని, విద్యార్థులు చదువుతోపాటు ఆటలపై శ్రద్ధ కనబర్చి అన్నింటిలోనూ ముందుండాలని చెప్పారు. మూడ్రోజుల పాటు జరిగే పోటీల్లో తమ ప్రతిభను చాటుకోవాలన్నారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ.. ఉట్నూర్‌లో రాష్ట్ర స్థాయి గిరిజన క్రీడోత్సవాలను రెండోసారి జరుపుకుంటున్నామని చెప్పారు. ఈ పోటీల్లో చక్కటి ప్రతిభ కనబరిచి మెడల్స్ సాధించాలని ఊచించారు.

ఎమ్మెల్యేలు బొజ్జు, అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రభుత్వం కల్పించే సౌకర్యాలు వినియోగించుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని సత్తా చాటాలన్నారు. గిరిజన విద్యార్థులు ఇప్పటి వరకు జాతీయ స్థాయిలో 47 పతకాలు సాధించారని, లక్ష్యంతో బరిలోకి దిగితే ఏదైనా సాధించొచ్చని చెప్పారు.

రన్నింగ్ పోటీలు

రన్నింగ్ బాలుర విభాగంలో ఉట్నూర్‌కు చెందిన విద్యార్థి పరుశురాం మొదటి స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించాడు. బజార్‌హత్నూర్ మండలం జాతర్లకు చెందిన మహేష్ రెండో స్థానంలో, ఏటూరు నాగారానికి చెందిన సతీష్ మూడో స్థానంలో నిలిచారు. బాలికల విభాగంలో భద్రాచలం నుంచి లిఖిత గోల్డ్ మెడల్ సాధిం చగా, రెండు, మూడో స్థానాల్లో చిన్నూ బాయి, ప్రసన్న నిలిచారు. వారికి మెడల్స్ బహూకరిం చారు. 33 జిల్లాల నుంచి 1600 వందల మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో మహిళా కమిషన్ సభ్యులు ఈశ్వరి బాయి, ట్రైబల్ వెల్ఫేర్ డీడీ చందన, పార్థసారథి, భూక్యా రమేశ్, వివిధ జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

2028 మార్చికి పోలవరం పూర్తి

- సమీక్షలో ముఖ్యమంత్రి ఆదేశం
- జనవరి నుండి డయాఫ్రం వాల్ పనులు : అధికారులు
- నేటి నుండి సాంకేతిక అంశాలపై మేధోమథనం



అమరావతి : పూర్తి నాణ్యతతో పోలవరం ప్రాజెక్టు పనులు 2028 మార్చి నాటికి పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు. బుధవారం (నేటి) నుండి నాలుగురోజుల పాటు పోలవరం ప్రాజెక్టు సాంకేతిక అంశాలపై మేధోమథన సదస్సు జరగనున్న నేపథ్యంలో అధికారులతో రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి మంగళవారం సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. పోలవరం ప్రాజెక్టు వద్ద జరగనున్న ఈ మేధోమథనంలో కేంద్ర జలశక్తి శాఖ,సిడబ్ల్యుసి, పోలవరం ప్రాజెక్టు అథారిటీ అధికారులతో పాటు జియో టెక్నికల్ రంగంలో నిపుణులైన విదేశీ బృందం, ఢిల్లీ, చెన్నై, తిరుపతిలకు చెందిన ఐఐటి నిపుణులు పాల్గొననున్నారు. డయాఫ్రం వాల్, ఎర్త్ రాక్ ఫాల్ డ్యామ్‌లతో పాటు ప్రాజెక్టు నిర్మాణాలపై ఈ సదస్సులో చర్చ జరగనున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి ఆ అంశాలపై తాజా సమీక్షలో దృష్టి సారించారు. కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం, డిజైన్లు, ప్రణాళికపైనా చర్చించారు. అనుమతులు, సాంకేతిక, ఆర్థిక, సమస్యలు, సవాళ్లపై అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులతో సిఎం సుదీర్ఘంగా మాట్లాడారు. 2028 మార్చి నాటికి పనులు పూర్తిచేయడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.. వీలైనంత త్వరగా ఎడమకాలువ పనులు పూర్తి చేయాలని, కుడికాలువ విస్తరణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. పునరావాసం, పునర్నిర్మాణం పనులకు సంబంధించి ఎప్పటికప్పుడు నిధులు విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టుతో పాటు అన్ని రకాల పనులూ సమాంతరంగా చేయాలని సూచించారు. ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టుపై ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. ఉన్న కాలువ కట్టలను బలోపేతం చేసి నీటి తరలింపునకు సిద్ధం చేయాలని చెప్పారు. పవర్ ప్రాజెక్టును కూడా వీలైనంత త్వరగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. పోలవరం పనులు వెంటనే ప్రారంభించేందుకు వీలుగా అన్ని అనుమతులూ పొందాలని సూచించారు.

అధికారులు ఏం చెప్పారు ?

అంతకుముందు అధికారులు మాట్లాడుతూ ఇసిఆర్‌ఎఫ్ డ్యామ్ గ్యాప్ 2 పనుల్లో డీవాటరింగ్ పనుల ద్వారా డయాఫ్రం వాల్ నిర్మాణం చేపట్టడానికి అనువైన పరిస్థితి ఉందని వివరించారు. వాల్ డిజైన్లను అనుమతి కోసం గతనెల 24న సిడబ్ల్యుసికి పంపించినట్లు, 1,396 మీటర్ల పొడవునా కొత్త డయాఫ్రం వాల్ నిర్మించాల్సి ఉందని తెలిపారు. డిజైన్లకు అనుమతి వస్తే జనవరి నుండి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ అంశాలపై సదస్సులో స్పష్టత వస్తుందని చెప్పారు. జనవరిలో డయాఫ్రం వాల్ పనులు చేపడితే పూర్తయ్యేందుకు ఖచ్చితంగా ఏడాది పడుతుందని నిర్మాణ సంస్థ ప్రతినిధులు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు ఫేజ్-1లో భూసేకరణ, ఆర్అండ్‌ఆర్ పనులకు రూ.7,213 కోట్లు అవసరమని అధికారులు చెప్పారు. ఫేజ్-1లో ఇంకా 16,440 ఎకరాల భూసే కరణ జరపాల్సి ఉందని, 2025 ఏప్రిల్ నాటికి, భూసే కరణ, 2026 ఏప్రిల్ నాటికి ఆర్‌అండ్ ఆర్ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సిఎంకు తెలిపారు. కుడికాలువ సామర్థ్యాన్ని 30 వేల క్యూసెక్కులకు తీసుకెళ్లాలనే అంశంపైనా అధికారులు చర్చించారు.

కొత్తగా మారో కాలువను నిర్మించడమా, లేక ఉన్న కాలువను విస్తరించడమా అనే అంశంపై చర్చిస్తు న్నామని అధికారులు పేర్కొన్నారు. చింతల పూడి లిఫ్ట్ ద్వారా మూడు లక్షల ఎకరాలకు సాగునీరు అందించేం దుకు రూ.2,463 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుందని అధికారులు చెప్పగా వెంటనే పనులు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. వెలిగొండ ప్రాజెక్టు పనులపై మాట్లాడుతూ రూ.2200 కోట్లు ఖర్చవుతుందని మంత్రి రామానాయుడు తెలపగా వెంటనే పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గోదావరి పెన్నా లింకేజ్ పనులకు అవసరమైన భూసేకరణ పనులు చేపట్టాలని సిఎం సూచించారు.

సర్వే నుంచి ప్రభుత్వ ఉపాధ్యాయులను మినహాయించాలి

సీఎంకు హరీశ్‌రావు లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

"సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే" నుంచి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను మినహాయించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు. సర్వే కోసం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల సేవలను వినియోగించుకోవడం విద్యాహక్కు చట్టం ఉల్లంఘించినట్టేనని స్పష్టం చేశారు. 36,559 ఎస్జీటీలను, 3,414 మంది ప్రధానోపాధ్యాయులను ఈ సర్వేలో భాగం చేస్తూ విద్యాశాఖ విడుదల చేసిన ఉత్తర్వులు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని తెలిపారు. నిర్లక్ష్యం, అనాలోచిత నిర్ణయాలతో విద్యావ్యవస్థను నిర్వీర్యంగా మారుస్తున్నారని విమర్శించారు. విద్యాహక్కు చట్టం ప్రకారం, ఉపాధ్యాయులను జనాభా గణన లెక్కలు, ప్రకృతి వైపరీత్యాలలో సహాయ విధులు, పార్లమెంటు, రాష్ట్ర శాసనసభ, స్థానిక ప్రభుత్వాలకు జరిగే ఎన్నికలకు సంబంధించిన విధులకు మాత్రమే వినియోగించాలని గుర్తుచేశారు. అకస్మాత్తుగా ఒంటి పూట బడులు నడపడం వల్ల పిల్లల చదువులు కుంటుపడటంతో పాటు వారి భవిష్యత్తుపై ప్రభావం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

గుజరాత్‌లో రెచ్చిపోయిన లిక్కర్ మాఫియా

- అక్రమ రవాణాను అడ్డుబోయిన ఎస్ఐ హత్య

గాంధీనగర్ : గుజరాత్‌లో లిక్కర్ మాఫియా రెచ్చిపోయింది. అక్రమంగా మద్యం రవాణా చేస్తున్న ఎస్‌యువిను ఆపే ప్రయత్నం చేసిన ఒక ఎస్ఐ మరణానికి కారణమయింది. ఈ ఘటన సురేంద్రనగర్ జిల్లాలో మంగళవారం తెల్లవారుజామున 2:30 గంటల సమయంలో సంభవించింది. పోలీసు అధికారులు తెలిపిన పూర్తి వివరాల ప్రకారం అక్రమంగా మద్యం సరఫరా అవుతుందనే పక్కా సమచారంతో దాసడ-పట్టి రహదారిపై కథాడ గ్రామ సమీపంలో రాష్ట్ర మానిటరింగ్ సెల్ (ఎస్ఎంసి) సభ్యులు, ఎస్ఐ జెఎం పఠాన్ తన బృందంతో కాపు కాసారు. మద్యం రవాణా చేస్తున్న ఎస్‌యువిని అడ్డుకునేందుకు బారికేడ్లతో రోడ్‌బ్లాక్ కూడా చేశారు. అయితే ఎస్‌యువి, తన ట్రైలర్‌తో పాటు వీటిని ఢీకొట్టుకుని ముందుకు దూసుకొచ్చింది. దీంతో ఎస్‌యువిను అడ్డుకునే ప్రయత్నం చేశారు పఠాన్. అయితే దాని హెడ్‌లైట్ల కాంతికి పఠాన్ కళ్లుమూసుకున్నాయి.

దీని వలన పఠాన్ తన వాహనంపై నియంత్రణ కోల్పోయి ట్రైలర్ వెనుక భాగాన్ని ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో పఠాన్ తలకు బలమైన గాయమయింది. వెంటనే ఆయన్ను సమీపంలో ప్రాథమిక వైద్యశాలకు తరలించారు. అప్పటికే పఠాన్ మరణించినట్లు వైద్యులు చెప్పారు. ఎస్ఐ జెఎం పఠాన్ ధైర్యసాహసాలను ప్రశంసిస్తూ రాష్ట్ర హోం శాఖ సహాయ మంత్రి హర్ష్ సంఘవి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. 'ఎస్ఎంసి అధికారి పఠాన్ అక్రమ మద్యం రవాణా వాహనాన్ని ఆపే ప్రయత్నంలో ప్రాణాలు కోల్పోయారు. గుజరాత్ పోలీసులు ఒక ధైర్యవంతుడు, కష్టపడి పనిచేసే అధికారిని కోల్పోయారు. మద్య నిషేధ వ్యతిరేక పోరాటంలో ప్రాణత్యాగం చేసిన ఈ వీరుడికి హృదయపూర్వక నివాళి. పఠాన్ కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి' అని పేర్కొన్నారు. గుజరాత్ ప్రొహిబిషన్ యాక్ట్ ప్రకారం ఆ రాష్ట్రంలో మద్యం తయారీ, విక్రయం, రవాణాను నిషేధించారు.

జార్ఖండ్ అక్రమ మైనింగ్ స్కామ్ కేసు

- మూడు రాష్ట్రాల్లో సీబీఐ సోదాలు

న్యూఢిల్లీ : జార్ఖండ్ అక్రమ స్టోన్ మైనింగ్ స్కామ్ కేసు విచారణలో భాగంగా సీబీఐ మంగళవారం మూడు రాష్ట్రాల్లో సోదాలు నిర్వహించింది. ఈ సోదాల్లో నగదు, బంగారం, వెండిని సీబీఐ స్వాధీనం చేసుకుంది. జార్ఖండ్‌లోని రాంచీ, సాహిబ్‌గంజ్ పట్టణాల్లోని 11 ప్రాంతాల్లోనూ, బీహార్‌లోని పాట్నాలో ఒక ప్రాంతంలోనూ, పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలో ఒక ప్రాంతంలోనూ సీబీఐ సోదాలు జరిపింది. రూ. 50 లక్షల నగదు, ఒక కేజీ బంగారం, ఒక కేజి వెండిను స్వాధీనం చేసుకుంది. సోదాల్లో కోట్ల విలువైన ఆస్తుల పత్రాలు కూడా లభ్యమైనట్లు సీబీఐ అధికారులు తెలిపారు. తవ్విన రాళ్లను విదేశాలకు కూడా అక్రమంగా తరలిస్తున్నట్లు అధికారులు చెప్పారు. జార్ఖండ్ హైకోర్టు ఆదేశాల మేరకు 2023, నవంబర్ 23న సీబీఐ ఈ కేసు నమోదు చేసింది.

ఐపీఎస్‌ను బెదిరించిన కేసు

- కుమార స్వామి, కుమారుడుపై ఎఫ్ఐఆర్

బెంగళూరు : సీనియర్ ఐపీఎస్ అధికారిని బెదిరించిన ఆరోపణలతో కేంద్ర మంత్రి కుమార స్వామి, అతని కుమారుడు నిఖిల్ కుమారస్వామి, జేడీ(ఎస్) నాయకుడు సురేష్ బాబులపై సంజయ్ నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదయింది. అడిషనల్ డీజీపీ ఎం చంద్రశేఖర్ ఫిర్యాదుతో బిఎన్ఎస్ చట్టం సెక్షన్ 224 ప్రకారం ఈ ముగ్గురిపై కేసు నమోదు చేశారు. కుమారస్వామి నిందితుడిగా ఉన్న కేసును విచారిస్తున్న కర్నాటక లోకాయుక్త దర్యాప్తు బృందానికి చంద్రశేఖర్ నేతృత్వం వహిస్తున్నారు. కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి కుమారస్వామిని విచారించడానికి కర్నాటక గవర్నర్ అనుమతిని చంద్రశేఖర్ కోరారు. ఈ సందర్భంలోనే కుమారస్వామి తనపై అసత్య ఆరోపణలు చేశారని చంద్రశేఖర్ ఫిర్యాదు చేశారు. కుమారస్వామి సెప్టెంబర్ 28,29 తేదీల్లో నిర్వహించిన మీడియా సమావేశాల్లో ఈ ఆరోపణలు చేశారని చెప్పారు.

వృద్ధి చెందుతున్న భారత్-ఆస్ట్రేలియా సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం

- ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రితో జై శంకర్ భేటీ

కాన్‌బెర్రా : ఆస్ట్రేలియాతో భారత్ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం నిలకడగా వృద్ధి చెందుతోందని విదేశాంగ మంత్రి జై శంకర్ వ్యాఖ్యానించారు. బలమైన రాజకీయ సంబంధాలు, రక్షణ, భద్రతా సహకారం, విస్తరించిన వాణిజ్యం, లోతైన విద్యా సంబంధాల్లో ఈ విషయం స్పష్టమవుతోందన్నారు. కాన్‌బెర్రాలో 15వ భారత్-ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రుల చర్చల సందర్భంగా ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి పెన్నీ వాంగ్‌తో జైశంకర్ భేటీ అయ్యారు. ఇరు దేశాల పొరుగు ప్రాంతాలు, ఇండో-పసిఫిక్, పశ్చిమాసియా, ఉక్రెయిన్‌లతో సహా అంతర్జాతీయ పరిస్థితులపై ఇరువురు నేతలు కూలంకషంగా చర్చించారు. అనంతరం ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. అనంతరం ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి మాట్లాడుతూ, ఇరు దేశాల భాగస్వామ్యం మన ప్రాంత శాంతి సుస్థిరతలకు, సంక్షేమానికి కీలకమని వ్యాఖ్యానించారు. వచ్చే ఏడాది భారత్‌కు 'ఫస్ట్ నేషన్స్ బిజినెస్ మిషన్' ను పంపించనున్నట్లు వాంగ్ ప్రకటించారు. విదేశాల్లో కొత్త మార్కెట్లకు, కొత్త వాణిజ్య భాగస్వామ్యాలకు ఈ మిషన్‌మ మద్దతుగా నిలుస్తుందన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీ, పరిశుద్ధమైన ఇంధనం, వ్యవసాయం, విద్య, నైపుణ్యాలు, పర్యాటకంతో సహా పలు కీలక రంగాల్లో పరస్పరం సహకరించుకుంటామని చెప్పారు. ఆస్ట్రేలియా-భారత్ సైబర్, క్రిటికల్ టెక్నాలజీ భాగస్వామ్యం కింద ఆరు ప్రాజెక్టులకు తమ ప్రభుత్వం నిధులు అందిస్తోందని చెప్పారు. ముఖ్యమైన రంగాల్లో సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంపై చర్చించినట్లు చెప్పారు.

చైనాలో తొలిసారిగా మయన్మార్ మిలటరీ అధ్యక్షుడి పర్యటన

బ్యాంకాక్ : మయన్మార్ మిలటరీ ప్రభుత్వ అధ్యక్షుడు జనరల్ మిన్ ఆంగ్ హ్లెయింగ్ మొదటిసారిగా చైనాలో అధికారికంగా పర్యటిస్తున్నారు. మంగళవారం ఉదయం ఆయన రాజధాని నెపిటా నుండి బయలుదేరి వెళ్లారు. ఎన్నికైన ఆంగ్ సాన్ సూకీ ప్రభుత్వం నుండి 2021 ఫిబ్రవరిలో అధికారాన్ని ఆర్మీ హస్తగతం చేసుకున్న తర్వాత తొలిసారిగా పొరుగు దేశమైన చైనాలో జనరల్ మిన్ ఆంగ్ పర్యటిస్తున్నారు. గతేడాది కాలంగా మయన్మార్ ఆర్మీ కదనరంగంలో ముఖ్యంగా చైనా సరిహద్దుతో గల ప్రాంతాల్లో అనూహ్యమైన రీతిలో పరాజయాలను మూటగట్టుకుంటోంది. మయన్మార్‌లో తమకు గల వ్యూహాత్మకమైన, వ్యాపార ప్రయోజనాలకు ఈ అస్థిరత వల్ల ముప్పు కలుగుతుందని చైనా ఆందోళన చెందుతోంది. బుధ, గురువారాల్లో ఆయన కున్‌మింగ్ నగరంలో పర్యటిస్తారు. మూడు సదస్సుల్లో పాల్గొంటారు. ఇరు దేశాల మధ్య వివిధ రంగాల్లో ఆర్థిక సంబంధాలను, ప్రజల మధ్య సత్సంబంధాలను పెంపొందించుకోవడానికి గల మార్గాలపై చైనా ప్రభుత్వ అధికారులతో చర్చలు జరుపుతారు.